సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+40 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 6.00 | సంపుటి: 10 సంచిక: 328

SUNDAY Special | ఆదివారం 18-2-2018

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | WARANGAL | KHAMMAM | MAHABOOBNAGAR | KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM





'రాష్ట్రంలో నిరుపేదలెవరూ డబ్బులేని కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదు. అందుకే ఫీజుల చెల్లింపు పథకాన్ని చేపట్టాం'



ఇక పొట్టి ఫార్మాట్ పోరు...

నేడు దక్షిణాఫ్రికాతో భారత్ తొలి టి20 మ్యాచ్.

- స్పోర్ట్స్‌లో



మళ్లీ శిఖరాన...

ఆరేళ్ల తర్వాత ప్రపంచ నంబర్‌వన్‌గా ఫెడరర్.. ఈ ఘనత సాధించిన పెద్ద వయస్కుడిగా రికార్డు

- స్పోర్ట్స్‌లో



## పీఎన్‌బీ స్కాం పుట్టలో.. బయటపడని పాములెన్నో!

**నీరవ్ మోదీ - పీఎన్‌బీ కుంభకోణంలో అన్నీ ప్రశ్నలే**

- ఇద్దరు ఉద్యోగులు ఏడేళ్ల ఒకేచోట ఎలా ఉన్నారు?
- వారి స్థాయికి మించి వేల కోట్ల ఎల్‌ఓయూలు ఎలా జారీ చేశారు?
- మార్జిన్ మనీగా రూపాయి కూడా తీసుకోలేదు ఎందుకు?
- ఎన్నో ఉల్లంఘనలున్నా నోరెత్తకుండా ఆమోదించిన విదేశీ బ్రాంచీలు
- ఇన్నేళ్లలో ఒక్కసారి కూడా ఆడిటింగ్‌లో సైతం వెలుగుచూడని వైనం
- నీరవ్ దేశం దాటిపోయాకే బయటపడటంపై విస్మయం

12 లో

**WWW sakshi.comలో**

నేను శక్తి

అవకాశం లభించాలేగానీ ఆకాశమే మాకు హద్దు అంటూ అడుగులు వేశారు భారత మహిళామణులు. అవనీ చతుర్వేది, భావనా కాంత్, మోహనా సింగ్. దేశంలోనే మొదటి మహిళా సూపర్‌సోనిక్ జెట్ ఫైటర్లుగా చరిత్ర సృష్టించబోతున్నారు. ప్రస్తుతం భారత వాయు సేనలో శిక్షణ పొందుతూ త్వరలో యుద్ధ విమానాలను నడపడానికి సన్నద్ధమవుతున్న ఆ నలుగురి గురించి www.sakshi.com చదవండి.

**స్పెషల్ ఎడిషన్..**

ఉదయం 10:30 ని॥లకు సాక్షి టీవీలో




- ఫ్యామిలీలో

## నేషనల్ పూల్‌లోకి పీజీ మెడికల్

- తొలిసారి వర్తింపు.. వారంలో షెడ్యూల్
- దేశవ్యాప్తంగా 15% కోటాకు రాష్ట్ర విద్యార్థుల పోటీ

- 2లో












# పాతిక మంది ఔట్!

## సిట్టింగ్ ఎమ్మెల్యేలను తప్పించే యోచనలో టీఆర్‌ఎస్

- ప్రతికూల పరిస్థితులు, సర్వే నివేదికల ఆధారంగానే..
- ఎన్నికలకు ఏడాది ముందే అభ్యర్థుల ఎంపికపై పార్టీ కసరత్తు
- పార్టీ సీనియర్లతో కేసీఆర్ చర్చలు
- తప్పించే జాబితాలో 'ఫిరాయింపు' ఎమ్మెల్యేలు కూడా!
- రెబెల్‌గా దిగితే ఓట్లు చీలే ఐదారు చోట్ల కుటుంబ సభ్యులకు చాన్స్
- కాంగ్రెస్ నుంచి ముకేశ్, నాగేందర్ గులాబీ గూటికి వచ్చే అవకాశం

సాక్షి, హైదరాబాద్

వచ్చే ఎన్నికల కోసం అధికార పార్టీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఇంకా ఏడాది సమయం ఉండగానే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుత ఎమ్మెల్యేల పనితీరు, గెలుపు అవకాశాలను సమీక్షించడంతోపాటు విపక్ష ఎమ్మెల్యేలున్న చోట దీటైన అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు సర్వేలు చేయిస్తోంది. గత ఏడాదిన్నరగా పలు సంస్థలతో సర్వేలు చేయిస్తున్న సీఎం కె.చంద్రశేఖర్‌రావు వాటి వివరాలు బయటికి రాకుండా జాగ్రత్త తీసుకుంటున్నారు. పలు నియోజకవర్గాల్లో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలను ఇప్పటికే వ్యక్తిగతంగా పిలిపించుకుని హెచ్చరించిన ముఖ్యమంత్రి... కొంతకాలంగా సర్వే వివరాలను తానే స్వయంగా సమీక్షించుకుంటున్నారు. కొందరిని హెచ్చరించినా ఫలితం లేదని గుర్తించిన ఆయన.. వారికి వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వకూడదని నిర్ణయానికి వచ్చినట్లు పార్టీ విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి.

**నాలుగు సర్వేల సమీక్షతో..**

నాలుగు సర్వేలను సమీక్షించిన తరువాత పాతిక మంది ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు సీఎం కేసీఆర్ గుర్తించినట్లు తెలిసింది. అందులో

మిగతా 2వ పేజీలో ▶



శనివారం ప్రగతి భవన్ ప్రాంగణంలోని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- వివరాలు 16లో

## ఆర్టీసీలో 280 కానిస్టేబుల్ పోస్టులు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్‌ఆర్టీసీ)లో 280 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి అనుమతిస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శివశంకర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్‌ఎల్‌పీఆర్బీ) ద్వారా ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో పోస్టుల భర్తీకి సత్వరమే నోటిఫికేషన్ జారీ చేయాలని పేర్కొన్నారు.



విశ్వక్సేనుడి ఆరాధనతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడుతున్న అర్చకులు

## యాదాద్రిలో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

- వివరాలు 14లో

## ఎన్పీడీసీఎల్‌లో 2,553 లైన్‌మెన్ పోస్టులు

సాక్షి, హైదరాబాద్: వరంగల్ కేంద్రంగా పనిచేస్తున్న ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్)లో ఖాళీగా ఉన్న 2,553 జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీకి సంస్థ సీఎండీ ఎ.గోపాల్‌రావు శనివారం ప్రకటన విడుదల చేశారు. పదో తరగతితో పాటు ఐటీఐ (ఎలక్ట్రికల్/వైర్‌మెన్) లేదా ఇంటర్మీడియట్‌లో రెండేళ్ల ఎలక్ట్రికల్ ట్రేడ్ ఒకేషనల్ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులు. ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 19 వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 8న రాతపరీక్ష ఉంటుంది. అభ్యర్థులు tsnpdcl.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సంస్థ యాజమాన్యం తెలిపింది.

**విద్యుత్ సర్కిళ్ల వారీగా ఖాళీలు**

| సర్కిల్ | పోస్టులు |
|---|---|
| వరంగల్ | 575 |
| కరీంనగర్ | 674 |
| ఖమ్మం | 365 |
| నిజామాబాద్ | 500 |
| ఆదిలాబాద్ | 439 |
| మొత్తం | 2,553 |

# కాంగ్రెస్ శంఖారావం!

## ఈ నెల 26 నుంచి బస్సుయాత్ర



- ఎన్నికల వేడి రగిల్చిన టీపీసీసీ
- వైఎస్సార్ పాదయాత్ర ప్రారంభించిన చేవెళ్ల నుంచి మొదలు
- తొలి దశలో 22 నియోజకవర్గాల్లో యాత్ర.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం మలి దశ
- మేలో భట్టి, పొన్నం, రేవంత్ పాదయాత్ర, వీహెచ్ రథయాత్ర
- అన్ని యాత్రలు హైదరాబాద్‌లో ముగిసేలా ప్రణాళిక
- జూన్ 1న హైదరాబాద్ లేదా వరంగల్‌లో బహిరంగ సభ
- ముఖ్యఅతిథిగా రాహుల్ గాంధీ

- వివరాలు 6లో


## కల్తీ లేని కారం.. అచ్చమైన అల్లం

- 8 రకాల సుగంధ ద్రవ్యాల ఉత్పత్తికి ఉద్యాన సంస్థ శ్రీకారం
- కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధన సంస్థ సహకారం
- తొలుత రూ. 10 కోట్లతో జీడిమెట్లలో ప్రాసెసింగ్ యూనిట్లు
- 2,400 టన్నులు ఉత్పత్తి సాధించే లక్ష్యం
- రైతులతో ప్రత్యేకంగా సాగు చేయించి కొనుగోలు

- వివరాలు 6లో







# సాక్షి రౌండప్

నల్లగొండ
ఆదివారం | ఫిబ్రవరి | 18 | 2018

2

ఫ్రాన్స్‌లో రెండో అతిపెద్ద బ్యాంక్ సొసైటీ జనరల్ బ్యాంకులో భారీ స్కాం జరిగింది. 2007-2008 మధ్య కాలంలో దాదాపు రూ.39 వేల కోట్లు కుంభకోణం జరిగింది.






ప్రపంచంలో అతిపెద్ద చెక్క ఆకాశహర్మ్యాన్ని జపాన్‌కు చెందిన ఓ కంపెనీ నిర్మించనుంది. 1,148 అడుగులు (350 మీటర్లు) ఎత్తు ఉండే చెక్క భవనంలో షాపులు, ఇళ్లు, కార్యాలయాలు, హోటల్స్ ఉంటాయట. నగరాన్ని అడవిగా మార్చే చర్యల్లో భాగంగా సెంట్రల్ టోక్యోలో దీన్ని నిర్మించనున్నారు. భవిష్యత్‌లో ప్రతి భవనాన్ని పర్యావరణహితంగా మార్చేయాలని కూడా భావిస్తున్నారు. అయితే ఈ భవనాన్ని 2041 కల్లా పూర్తి చేస్తారట. ఈ భవంతి నిర్మాణానికి 90 శాతానికి పైగా కలపను వినియోగించనున్నారు. దీని నిర్మాణానికి దాదాపు 37 వేల కోట్లు ఖర్చు అవుతుందట. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును డబ్ల్యు 350గా పిలుస్తున్నారు. 70 అంతస్తులు ఉండే భవంతి నిర్మాణానికి ఏ రకపు కలపను వినియోగిస్తారను విషయంపై ఇంకా స్పష్టత రాలేదు.



## అడవుల్లో నీటి వసతి కల్పన

### అటవీ శాఖ కొత్త ప్రయత్నం

సాక్షి, హైదరాబాద్: వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో వన్యప్రాణులకు నీటి వసతి కల్పనపై అటవీ శాఖ దృష్టి పెట్టింది. అడవుల్లో సహజసిద్ధంగా ఏర్పడిన మడుగులు, దోనల్లోని నీటిని పరిరక్షణలో భాగంగా ఉంచటంతో పాటు జంతువులకు సమీపంలో తాగునీరు ఉండేలా సాసర్‌పిట్లు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ నెల 24, 25న అడవుల్లో నీటి వసతిపై సర్వే చేయాలని నిర్ణయించారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులతో పాటు, రక్షిత అడవులు, ఏటూరు నాగారం, కిన్నెరసాని, పోచారం అభయారణ్యాల్లో రెండ్రోజుల పాటు సర్వే చేయనున్నారు. అటవీ అధికారులు, సిబ్బందితో సహా ఇటీవల పులులగణనలో పాల్గొన్న వాలంటీర్లను సర్వేలో భాగస్వామ్యం చేయనున్నారు. ఎక్కడెక్కడ సహజ నీటి వనరులు ఉన్నాయి? అవి ఏ దశలో ఉన్నాయి? నీరు స్వచ్ఛంగా ఉందా? కాలుష్యం అవుతుందా? సమీపంలో మానవ ఆవాసాలు ఉన్నాయా? జంతువులుండే ప్రాంతానికి ఎంత దూరంలో నీటి వసతి ఉంది? కృత్రిమ నీటి వసతి ఎన్ని చోట్ల అవసరం అన్న విషయాలను నమోదు చేయనున్నారు. దీని ఆధారంగా నీటి వసతిపై కార్యాచరణ రూపొందించనున్నారు.


**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**
**మార్కెటింగ్ శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

Roc. No: M3/81/MRKT/2018 తేది : 16-02-2018

దిగువ తెలిపిన ఐటం సేకరణ కోసం మార్కెటింగ్ శాఖ, T.T.D. తిరుపతి వారిచే 6 నెలల కాలానికి ఇ-టెండర్లు కోరబడుచున్నవి.

| క్ర. సం. | ఐటం పేరు | డౌన్‌లోడ్ ప్రారంభ మరియు ముగింపు తేదీలు |
|---|---|---|
| 1 | ఆరు నెలల కాలానికి 30 సెం.మీ.లు మరియు ఆపై (చుట్టుకొలత/పెరీమీటర్) గల కొబ్బరి కాయలు 30,00,000 నం.లు | 17-02-2018<br>03-03-2018 |

టెండరు డాక్యుమెంట్లను వెబ్‌సైట్ https://tender.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. తదుపరి వివరాల కోసం సంప్రదించండి ఫోన్ నంబర్లు: 0877-2264079, 2264555, ఫ్యాక్స్ నం: 2264554 మరియు మెయిల్ id : gmpttd@gmail.com

Roc No: PR4/1018/Adv.No.440/PRO/2018, Dated: 17-02-2018 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



**తెలంగాణ ప్రభుత్వం**
**సాగునీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ**
**పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయం, నీటిపారుదల శాఖ సర్కిల్, వరంగల్**

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ సంఖ్య : 60,61 & 62/2017-18, తేది : 10-02-2018

మిషన్ కాకతీయ -III & IV - వరంగల్ అర్బన్ జిల్లాలోని (02) రెండు చెరువులు మరియు మహబూబాబాద్ జిల్లాలోని (01) ఒక చెరువు మరమ్మతు పనులు కొరకు తేది : **16-02-2018 నుండి 23-02-2018 వరకు** బిడ్స్‌ను ఆహ్వానించడమైనది.

మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ http://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సం/- పి.వి.ఏ ప్రసాద్., పర్యవేక్షక ఇంజనీరు, ఐ అండ్ సి ఎసిడిడి., నీటిపారుదల శాఖ సర్కిల్, వరంగల్, ఫోన్ నెం. 0870-2577221

DIPR RO.No. 604PP/CL/Advt/1/1/2017-18, Dt: 17-02-2018



**తెలంగాణ ప్రభుత్వం**
**పంచాయతీ రాజ్ శాఖ, ఖమ్మం**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

NIT No. 101-112/2017-18, తేది: 12-01-2018 (2వ పిలుపు)

P.R. సర్కిల్, ఖమ్మంలో 2 BHK ఇళ్ళ నిర్మాణం చేపట్టేందుకు క్రింది సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. **మొత్తం ECV: రూ. 463.68 లక్షలు.** టెండరు నిబంధనలు, SBD & షెడ్యూల్ **20-02-2018 నుండి** ఇ-మార్కెట్‌ప్లేస్ అనగా **https://tender.telangana.gov.in/login.html** వద్ద లభిస్తాయి. టెండరు ఆన్‌లైన్ దాఖలు కోసం ఆఖరి తేది: **28-02-2018,** తదుపరి వివరాల కోసం దర్శించండి **https://tender.telangana.gov.in/login.html.**

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, P.R. సర్కిల్, ఖమ్మం

DIPR Ro. No.3057/CL/ADVT/1/1/2017-18, Dt: 17-02-2018



**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
**(A Government Company)**
**R.O : Kothagudem Collieries - 507101, Telangana.**
**e-Procurement TENDER NOTICE**

Tenders have been published for the following works through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in or http://www.sccImines.com

Tender Notice No.. - Name of the work - ECV - Last date and time for Submission of bids

CRP/CVL/BPA/TN-64/2017-18, Dt. 15-02-2018 - Widening of existing Asphalt road and providing Dense Bituminous Macadam & Bituminous Concrete on the existing road from Service road end point near Goleti Township to Goleti Cross road connecting R&B road in Bellampalli area, Kumram Bheem Asifabad Dist., Telangana State - Rs. 6,47,90,846/- upto 04.30 PM on 02-03-2018.

CRP/CVL/STPP/TN-58/2017-18, Dt. 16-02-2018 - Construction of Bridge over diverted Nala in front of Time office at STPP, Jaipur (V&M), Mancherial District, Telangana State - Rs. 1,92,77,101/- upto 04.30 PM on 03-03-2018.

PR/2017-18/CVL/SLK/170 General Manager (Civil)







# పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం

## 96 వేలకు పెరగనున్న వార్డులు ● ఒక్కో వార్డుకు ఒక బ్యాలెట్ బాక్సు

సాక్షి, హైదరాబాద్:

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ప్రభుత్వం వేల సంఖ్యలో కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తుండటంతో ఆ మేరకు అవసరమైన ఏర్పాట్లను చేసుకోవడంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిమగ్నమైంది. పోలింగ్‌కు అవసరమైన అన్ని ప్రక్రియలను దాదాపుగా పూర్తి చేసింది. ఎన్నికల నిర్వహణలో కీలకమైన బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకునే ప్రక్రియ సైతం పూర్తవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తండాలను, సాధారణ జనావాసాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మారుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 8,684 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 4,122 గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయి. దాదాపు అన్నింటినీ ప్రభుత్వం ఆమోదించే అవకాశం ఉంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు ఇప్పటికే అన్ని జిల్లాల్లో స్వయంగా పర్యటించి అక్కడి అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవసరమైన నిర్ణయాలను తీసుకుంటున్నారు. సామగ్రిని సమకూర్చుతున్నారు.



### వార్డుకో బ్యాలెట్ బాక్సు...

దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికల్లోనూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం)లనే వినియోగిస్తుండగా సర్పంచ్ ఎన్నికల్లో మాత్రం బ్యాలెట్ బాక్సులతో పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలు ఉంటుండటంతో ఈ పరిస్థితి ఉంటోంది. 2013లో చివరిసారి గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. అప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 8,778 గ్రామ పంచాయతీలు ఉండేవి. 94 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగలేదు. తర్వాత వాటిని సమీపంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో విలీనం చేశారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం జూలై 31తో ముగుస్తోంది. అప్పటిలోగా ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాతవి, కొత్తగా ఏర్పాటు చేసేవి కలిపి రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంఖ్య 12,806కు పెరగనుంది. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం ఆరు నుంచి ఎనిమిది వార్డులు ఉండనున్నాయి. పంచాయతీరాజ్‌శాఖ ప్రతిపాదనల ప్రకారం మొత్తం వార్డుల సంఖ్య కనీసం 96 వేలకు చేరనుందని తెలుస్తోంది. ఒక్కో వార్డుకు ఒక బ్యాలెట్ బాక్సును ఏర్పాటు చేస్తారు. వేర్వేరు రంగులలో ఉండే సర్పంచ్, వార్డు మెంబరు ఎన్నికల బ్యాలెట్ పత్రాలను ఒకే బాక్సులో వేస్తారు. అనంతరం వేరు చేసి లెక్కిస్తారు. ఇలా వార్డుకు ఒకటి చొప్పున అయినా కనీసం 96 వేల బ్యాలెట్ బాక్సులు అవసరమవనున్నాయి. అలాగే అత్యవసర వినియోగం కోసం మరికొన్ని బాక్సులను సిద్ధంగా పెట్టాల్సి ఉంటుంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోసం లక్ష బ్యాలెట్ బాక్సులు అవసరమవుతాయని రాష్ట్ర ఎన్నికల సంఘం అంచనా వేసింది. కర్ణాటక, తమిళనాడు నుంచి భారీగా బ్యాలెట్ బాక్సులను సేకరిస్తోంది.

**2013 గ్రామ పంచాయతీ ఎన్నికల స్వరూపం...**

| జిల్లా పేరు | ఓటర్లు | జీపీలు | వార్డులు | పోలింగ్ స్టేషన్లు |
|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 13,39,393 | 866 | 8,732 | 8,544 |
| కరీంనగర్ | 20,65,514 | 1,207 | 11,928 | 11,700 |
| ఖమ్మం | 14,42,248 | 758 | 7886 | 7,920 |
| మహబూబ్‌నగర్ | 23,12,512 | 1,331 | 13,566 | 13,098 |
| మెదక్ | 16,57,342 | 1,077 | 10,548 | 10,332 |
| నల్లగొండ | 20,37,617 | 1,169 | 11,686 | 11,532 |
| నిజామాబాద్ | 13,47,724 | 718 | 7424 | 7,298 |
| రంగారెడ్డి | 15,13,066 | 690 | 7138 | 7,164 |
| వరంగల్ | 17,62,755 | 962 | 9774 | 9,718 |
| మొత్తం | 1,54,78,171 | 8778 | 88,682 | 87,306 |

# సైబర్ నేరాల నియంత్రణకు యంత్రాంగం!

## ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర పోలీసు శాఖ ● ప్రతీ జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్

సాక్షి, హైదరాబాద్: పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్నాయి. ఏటా సైబర్ నేరాల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో వీటి నియంత్రణకు పోలీస్ శాఖ కార్యాచరణ రూపొందించింది. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు సిబ్బందికి సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు మాడ్యూల్‌ను రూపొందించింది. సైబర్ నేరం ఎలా జరుగుతుందనే దగ్గరి నుంచి దాన్ని సృష్టిస్తున్న వారి వరకు గుర్తించేందుకు తగిన మాడ్యూల్ శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

### ఇదీ ట్రైనింగ్ మాడ్యూల్..

ప్రతీ జిల్లాలో కొత్త కానిస్టేబుళ్లు కాకుండా మిగతా సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు మాడ్యూల్ తయారుచేశారు. అందులో కంప్యూటర్-వైరస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ చాలెంజెస్, రిస్క్ అండ్ మేనేజ్‌మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్‌నెట్ డేటా సెంటర్, నెట్‌వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్, ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్-కంప్లెన్స్, ఐవోటీ, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్స్, మొబైల్ అప్లికేషన్స్-సెక్యూరిటీ, సోషల్ మీడియా ఇన్ ఈ-గవర్నెన్స్, ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ తదితరాలపై రెండు వారాలపాటు శిక్షణ ఇవ్వనున్నారు.

### కొత్త కుర్రాళ్లు.. టెక్నాలజీ జోష్..

గతంలో పోలీస్ శాఖలో నియమితులైన సిబ్బందికి టెక్నాలజీపై పెద్దగా అవగాహన లేదు. దీంతో టెక్నాలజీకి తగ్గట్టుగా కొత్త సిబ్బందిని పోలీస్ శాఖ నియమించుకుంది. గతేడాది జరిగిన నియామకాల్లో పూర్తి స్థాయిలో టెక్నాలజీపై పట్టున్న వారిని పోలీస్ శాఖలోకి తీసుకువచ్చింది. దీంతో సైబర్ నేరాల నియంత్రణ, ప్రజలకు త్వరితగతిన సేవలించేందుకు టెక్నాలజీని అధికంగా వినియోగిస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా శిక్షణ పూర్తి చేసుకున్న కొత్త కానిస్టేబుళ్లను ఈ రెండు కార్యక్రమాల కోసం ఉపయోగిస్తున్నట్టు ఉన్నతాధికారులు తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ శిక్షణలో భాగంగానే క్రాష్ కోర్సు ప్రారంభించినట్లు అకాడమీ అధికారులు 'సాక్షి'తో తెలిపారు.

### రాష్ట్రవ్యాప్తంగా సైబర్ క్రైమ్ స్టేషన్లు

కొత్త కానిస్టేబుళ్లు, ఎస్‌ఐలను దృష్టిలో పెట్టుకొని సైబర్ నేరాల నియంత్రణకు ప్రతీ జిల్లా పోలీస్ యూనిట్‌లో సైబర్ క్రైమ్ విభాగాలను తీసుకువచ్చేందుకు పోలీస్ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం అన్ని జిల్లాల్లో సెంట్రల్ క్రైమ్ స్టేషన్లున్నాయి. వీటి ఆధ్వర్యంలో ప్రత్యేక సైబర్ సెల్ లేదా యూనిట్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. జిల్లాల్లో జరిగే సైబర్ నేరాలను అక్కడికక్కడే నియంత్రించేందుకు ఈ విభాగాలు కృషి చేస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర పోలీస్ శాఖలో సీఐడీ సైబర్ క్రైమ్ యూనిట్, సిటీ, సైబరాబాద్, రాచకొండలో మాత్రమే



పూర్తి స్థాయిలో సైబర్ క్రైమ్ యూనిట్లు పని చేస్తున్నాయి. మిగిలిన చోట్ల ప్రత్యేక యూనిట్లు లేకపోవడంతో సీఐడీ యూనిట్‌పై భారం పడుతోంది. జిల్లాకో సైబర్ ల్యాబ్ కూడా ఉంటే నియంత్రణకు ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు నిర్ణయించారు. ఇక 2016లో 513 సైబర్ నేరాలు నమోదు కాగా, 2017లో 1,136 నమోదయ్యాయి. ఈ 1,136 కేసుల్లో కేవలం రెండింటిలో మాత్రమే శిక్ష పడింది. మిగతా కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాల సేకరణ క్లిష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే సిబ్బంది శిక్షణ, టెక్నాలజీ మెళకువలు అవసరమని పోలీస్ శాఖ భావిస్తోంది.

## తొలి దశలో ఐదు ఎర్రజొన్న

# కొనుగోలు కేంద్రాలు

### వ్యవసాయ మంత్రి పోచారం వెల్లడి



సాక్షి, హైదరాబాద్: ఎర్రజొన్న కొనుగోలుకు మొదటిదశలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, అవసరాన్ని బట్టి వాటి సంఖ్య పెంచుతామని వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్, ఆర్మూర్, వేల్పూర్, కమ్మరపల్లి, బాల్కొండ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఈ కేంద్రాలు ఏర్పాటవుతాయని తెలిపారు. ఎర్రజొన్నల కొనుగోలుకు అనుసరించాల్సిన విధివిధానాలపై శనివారం ఆయన వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థసారథి, కమిషనర్ ఎం.జగన్మోహన్, అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్, మార్క్‌ఫెడ్ జీఎం రాములుతో సమావేశమయ్యారు. పోచారం మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ ద్వారా సోమవారం నుంచి ఎర్రజొన్నలను క్వింటాకు రూ.2,300తో కొనుగోలు చేస్తామని, రైతులు ఎర్రజొన్నలను మార్కెట్‌కు తీసుకురావడానికి టోకెన్ పద్ధతిని అమలు చేస్తామని చెప్పారు. వ్యవసాయ విస్తరణాధికారులు గ్రామాల్లో పర్యటించి పంట విస్తీర్ణం, దిగుబడి ఆధారంగా టోకెన్లను జారీ చేస్తామని, టోకెన్‌లో ఉన్న తేదీ ఆధారంగా రైతులు తమ సరుకును కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను అధికారులకు చూపాలన్నారు. రైతులు మధ్యవర్తులను, బ్రోకర్లను నమ్మొద్దని, వారికి సహకరించొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది పండిన పంటను మాత్రమే కొనుగోలు చేస్తామని, గోదాములు, కోల్డ్ స్టోరేజీల్లోని గత ఏడాది నిల్వలను కొనుగోలు చేయబోమని స్పష్టం చేశారు. ఎవరైనా పాత నిల్వలను అమ్మడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ఎర్రజొన్నల దిగుమతులను అనుమతించబోమన్నారు. నిజమైన రైతులు ఆందోళన చెందవద్దని, చివరి గింజ కొనే వరకు కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తామని హామీ యిచ్చారు.

▶ మొదటిపేజీ తరువాయి

# పాతిక మంది ఔట్!

ఆరుగురు మంత్రులు కూడా ఉన్నట్లు సమాచారం. మంత్రుల్లో కొందరిని పార్లమెంట్‌కు పంపే ప్రతిపాదనను కూడా కేసీఆర్ పరిశీలిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న మంత్రి చందూలాల్ స్థానంలో ఆయన కుటుంబ సభ్యుల్లో ఒకరికి టికెట్ ఇచ్చే అవకాశముంది. మరో ఐదుగురు మంత్రుల్లో ముగ్గురిని పార్లమెంట్‌కు పోటీ చేయించడం దాదాపుగా ఖాయమైందన్న ప్రచారం జరుగుతోంది. మిగతా ఇద్దరు మంత్రులకు టికెట్లు ఇచ్చే విషయంలో తుది దాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవచ్చని అంటున్నారు. అవసరమైతే వారిని ఇతర నియోజకవర్గాల నుంచి పోటీ చేయించే యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

### ఉత్తర తెలంగాణ ఎమ్మెల్యేలే ఎక్కువగా..

ప్రభుత్వపరంగా టీఆర్‌ఎస్ పరిస్థితి బాగుందని సర్వేలు చెబుతున్నా.. పార్టీ బలంగా ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనే పలువురు ఎమ్మెల్యేలు తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ సీనియర్ ఎమ్మెల్యే భూవివాదాల్లో తలదూర్చి ప్రజల్లో చులకన అయ్యారని నిఘా విభాగం నివేదిక ఇచ్చిందని తెలిసింది. అదే జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇక ఉత్తర తెలంగాణలో వ్యతిరేకత ఎదుర్కొంటున్న వారిలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. వారికి మళ్లీ టికెట్ ఇస్తే గెలుపు అవకాశాలు తక్కువేనని సర్వేల్లో వెల్లడైనట్లు సమాచారం. ఖమ్మం జిల్లాలో ఫిరాయించి వచ్చిన ఎమ్మెల్యేల్లోనూ ఇద్దరి పరిస్థితి దారుణంగా ఉందని, వారు గెలిచే అవకాశం లేదని నిర్ధారించుకున్నట్లు తెలిసింది. మొత్తంగా ఉత్తర తెలంగాణలో 15 నుంచి 18 మంది సిట్టింగులకు తిరిగి టికెట్లు దక్కకపోవచ్చని అంటున్నారు. వారిలో ఇద్దరు ముగ్గురు రెబల్‌గా పోటీచేస్తే భారీగా ఓట్లు చీల్చే అవకాశమున్న దృష్ట్యా.. వారి కుటుంబ సభ్యులకు టికెట్ ఇవ్వవచ్చని అంటున్నారు.

### గ్రేటర్‌లో బలోపేతానికి ప్రణాళిక

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అత్యధిక శాసనసభ స్థానాలను కైవసం చేసుకునేందుకు టీఆర్‌ఎస్ వ్యూహాలు పన్నుతోంది. మజ్లిస్ ప్రభావమున్న ఏడు నియోజకవర్గాలు తప్పించి మిగతా చోట్ల అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో టీఆర్‌ఎస్ కంటే టీడీపీ ఎక్కువ శాతం ఓట్లు సాధించింది. ఈసారి టీడీపీ అభ్యర్థులను కూడా నిలిపే పరిస్థితిలో లేనందున ఆ ఓటు బ్యాంకును అనుకూలంగా మలుచుకోవాలన్నది టీఆర్‌ఎస్ వ్యూహం. ఇందుకు తగ్గట్లే ఇటీవల కాలంలో వ్యూహాలను మార్చుకుంటూ వచ్చింది. ఓ సామాజికవర్గం వారి ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే టీడీపీ ఓటు బ్యాంకు యథావిధిగా టీఆర్‌ఎస్‌కు బదిలీ అవుతుందని చెప్పలేమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇక గ్రేటర్ పరిధిలోని కాంగ్రెస్ నేతలు ముకేశ్ గౌడ్, దానం నాగేందర్ టీఆర్‌ఎస్‌లో చేరబోతున్నారని కొంతకాలంగా ప్రచారం సాగుతోంది. వారితో పాటు ద్వితీయ శ్రేణి నేతలనూ పార్టీలో చేర్చుకునేందుకు టీఆర్‌ఎస్ ప్రయత్నిస్తోంది.

### దక్షిణంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే వ్యూహం

ఉత్తర తెలంగాణతో పోలిస్తే దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా పుంజుకున్నట్లు సర్వే నివేదికలు చెబుతున్నాయి. ఇక్కడ కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు అధికార పార్టీ కొత్త వ్యూహాలు సిద్ధం చేసుకుంటోంది. నల్లగొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాలని యోచిస్తోంది. ఈ జిల్లాల్లో కూడా 7 నుంచి 10 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్లు ఇచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. అందులో ముగ్గురు మంత్రులు కూడా ఉన్నట్లు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే ఓ పార్లమెంట్ స్థానం నుంచి ప్రస్తుత మంత్రి ఒకరిని పోటీ చేయించాలని ముఖ్యమంత్రి దాదాపుగా నిర్ణయానికి వచ్చారని పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. నల్లగొండ జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. వారికి టికెట్లు ఇచ్చే అవకాశం లేదని అంటున్నారు. ఇక ఓ సిట్టింగ్ ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో గెలిచే అవకాశమున్నా పక్కనే ఉన్న మరో నియోజకవర్గానికి మార్చే అవకాశముందని తెలుస్తోంది.




**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
సూపరింటెండింగ్ ఇంజనీర్ (P-C, N&EZ) కార్యాలయం, GHMC హైదరాబాద్
**జాతీయ పోటీ బిడ్డింగ్**

RFP. NO. 13/SE(P-C,N&EZ)/GHMC/2017-2018 తేది: 16.02.2018

| ఐటమ్ నం. | పని పేరు | ఇంటర్నల్ బెంచ్ మార్క్‌లు |
|---|---|---|
| 1. | రామానాయుడు స్టూడియో నుండి సినార్ వ్యాలీ (మిగిలిన పని), ఫిల్మ్‌నగర్ రోడ్, జూబ్లీ హిల్స్ వరకు 120' వెడల్పు రోడ్ నిర్మించుట | రూ. 1225.66 లక్షలు |

| క్ర.సం. | ఈవెంట్స్ | తేదీ మరియు సమయం |
|---|---|---|
| 1. | ప్రారంభ తేది | 19.02.2018న మ.3.00 గం॥ నుండి |
| 2. | ప్రి-బిడ్ సమావేశం | 26.02.2018న మ. 3.00 గం॥కు ప్రదేశం: SE(P-C, N&EZ) కార్యాలయం, GHMC, 6వ అంతస్తు, CC కాంప్లెక్స్, ట్యాంక్‌బండ్, హైదరాబాద్ |
| 3. | ప్రి-బిడ్ విచారణలకు సమాధానాలు అప్‌లోడింగ్ | 28.02.2018న మ. 3.00 గం॥కు |
| 4. | డౌన్‌లోడ్ ముగింపు తేది | 14.03.2018న మ. 2.00 గం॥వరకు |
| 5. | బిడ్ల స్వీకరణకు చివరి తేదీ, సమయం | 14.03.2018న మ. 3.00 గం॥వరకు |
| 6. | సాంకేతిక బిడ్ తెరుచుట | 14.03.2018న సా. 4.00 గం॥ తరువాత |
| 7. | ధర బిడ్ తెరుచుట | 16.03.2018న సా. 4.00 గం॥ తరువాత |

గమనిక: బిడ్డర్లు బిడ్ డాక్యుమెంట్ మరియు EPC ప్రాజెక్ట్ టెండరు డ్రాయింగ్స్ డౌన్‌లోడ్‌కు www.tender.telangana.gov.in దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు. ఏవైనా విచారణలను seprojectsnez@gmail.com & seprojects.cz@gmail.comకు అడ్రస్ చేసి పంపవలెను.

సంబంధిత అధికారి చిరునామా: శ్రీ పి. రవీందర్ రాజు, SE(P-C,N&EZ) సూపరింటెండింగ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్-C,N&EZ), హైదరాబాద్ మహానగర పాలక సంస్థ, ట్యాంక్ బండ్ రోడ్, హైదరాబాద్. తరుపరి వివరాలను 'e'procurement@www.tender.telangana.gov.inలో చూడవచ్చును.

R.O.No.324/CPRO/GHMC/2017-18 సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్-C,N&EZ), GHMC


# నేషనల్ పూల్‌లోకి పీజీ మెడికల్


### రాష్ట్రంలో మొదటిసారి వర్తింపు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో ఈసారి పీజీ వైద్య సీట్లకు నేషనల్ పూల్ పద్ధతిని అమలు చేయనున్నారు. దీంతో రాష్ట్ర విద్యార్థులు దేశవ్యాప్తంగా వైద్య పీజీ సీట్లలో 15 శాతం కోటాకు పోటీ పడనున్నారు. అలాగే రాష్ట్రంలోని 15 శాతం సీట్లను దేశవ్యాప్తంగా ఉండే అభ్యర్థులు మెరిట్ ప్రాతిపదికన దక్కించుకునే అవకాశం ఉంటుంది. ఈ మేరకు వైద్య విద్య పీజీ సీట్ల భర్తీకి కాళోజీ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్ నీట్ పీజీ- 2018 ఫలితాలను శుక్రవారం విడుదల చేసింది. రాష్ట్రాల వారీగా ర్యాంకుల జాబితాలను రెండు మూడు రోజుల్లో సిద్ధం చేయనుంది. అల్లోపతి, ఆయుష్, నర్సింగ్, ఫిజియో థెరపీ అన్ని కోర్సులు కలిపి రాష్ట్రంలో మొత్తం 2,262 పీజీ వైద్య సీట్లు ఉన్నాయి. ప్రభుత్వ కాలేజీల్లో 805, ప్రైవేటు కాలేజీలో 1,451 సీట్లున్నాయి. కేవలం అల్లోపతి వైద్య విద్య పీజీ సీట్లు రాష్ట్రంలో 1,405 ఉన్నాయి. వీటిలో 683 సీట్లు ప్రభుత్వ కాలేజీల్లోనే ఉన్నాయి. రాష్ట్రంలో ఈసారి 6 పీజీ వైద్య విద్య సీట్లు పెరిగాయి. గాంధీ వైద్య కాలేజీకి కొత్తగా 3 హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ సీట్లను ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చింది. నిజామాబాద్‌లోని ప్రభుత్వ వైద్య కాలేజీలో కొత్తగా 3 పీజీ సీట్లను ఫార్మకాలజీ (ఔషధ) విభాగంలో కేటాయించింది. 2018-19 విద్యా సంవత్సరంలో ఈ కొత్త సీట్లను భర్తీ చేయనున్నారు. రాష్ట్రాల వారీగా ర్యాంకుల జాబితా అందగానే సీట్ల భర్తీ కోసం కాళోజీ విశ్వ విద్యాలయం నోటిఫికేషన్ జారీ చేయనుంది.


మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: **1800 270 1083**

# కాల్వల పనుల్లో కక్కుర్తి..!

- ‘సాగర్’ కాల్వల ఆధునీకరణ పనుల్లో ఇష్టారాజ్యం
- కాసులకోసం లైనింగ్ పనులు తగ్గించి మట్టి పని పెంచారు
- కంట్రోల్ బ్లాస్టింగ్ చేయకుండానే చేసినట్లుగా రికార్డులు
- పది మంది ఇంజనీర్ల పాత్ర ఉన్నట్లు ప్రాథమిక నిర్ధారణ



**సాక్షి, హైదరాబాద్:** నాగార్జునసాగర్ కాల్వల ఆధునీకరణ పనుల్లో ఇంజనీర్ల అక్రమాల తతంగం తాజాగా బయటికొచ్చింది. కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టేందుకు చేసిన యత్నాలు బయటపడ్డాయి. కొన్నిచోట్ల ఎలాంటి పనులు చేయకుండానే చేసినట్లుగాను, మరికొన్ని చోట్ల ఉద్దేశ పూర్వకంగా మట్టిపని పెంచిన వైనం వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పిల్లాయిపల్లి, బునియాదిగని, ధర్మారెడ్డిపల్లి కాల్వల పరిధిలో అడ్డగోలు అంచనాలతో కోట్లు దండుకున్న విషయం వెలుగులోకి వచ్చిన విషయం మరువకముందే ప్రస్తుతం సాగర్ ఆధునీకరణ పనుల్లో రూ.25కోట్ల మేర అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారణ కావడం కలవరం రేపుతోంది.

**చేయని పనులు చేసినట్లుగా..**

కృష్ణా నదిలో నీటి లభ్యత నానాటికీ తగ్గిపోతున్న నేపథ్యంలో నాగార్జునసాగర్‌కు వచ్చిన జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ప్రాజెక్టు కింద పూర్తి ఆయకట్టుకు నీరిచ్చే లక్ష్యంతో ఆయకట్టు ఆధునీకరణ పనులకు 2008లో శ్రీకారం చుట్టారు. పనులను రూ.4,444.41 కోట్ల అంచనాలతో ఆరంభించారు. కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలను ఆధునీకరించడం ద్వారా నీటి విడుదల సేవలను మెరుగుపరచడం, సాగునీటి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, సంస్థాగత సామర్థ్యాన్ని పటిష్టపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ప్రాజెక్టు వ్యయంలో తెలంగాణ వాటా కింద రూ.1,611 కోట్లు, ఆంధ్రప్రదేశ్ వాటాకింద రూ.2,833 కోట్లు కేటాయించారు. రాష్ట్ర నిధులతో తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఎడమ కాలువ, డిస్ట్రిబ్యూటరీల ఆధునీకరణ పనులను చేపట్టారు. ఇందులో భాగంగానే డిస్ట్రిబ్యూటరీ కమిటీ–8 (డీసీ–8) ముచ్చాల బ్రాంచ్ కెనాల్ కింద మొత్తంగా 10 కాల్వల పనులు చేపట్టారు. ఇందులో కోదాడ, హుజూర్‌నగర్ కింద చేపట్టిన కాల్వల పనుల్లో ప్రస్తుతం అక్రమాలు బయటపడ్డాయి. ఇక్కడ మొత్తంగా రూ.24.37 కోట్లతో 2010లో కాల్వల పనులు చేపట్టారు. ఇందులో 2016 నాటికి కేవలం 2.97 కోట్ల మేర పనులు (మొత్తంగా 13శాతం) పూర్తి చేశారు. అనంతరం మళ్లీ మొదలుపెట్టగా ప్రస్తుతానికి 93 శాతం పనులు అయినట్లు ఇంజనీర్లు చూపారు. అయితే ఇటీవల ఈ కాల్వలకు సంబంధించి ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఇచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ సాంకేతిక సలహాదారు విజయ్ ప్రకాశ్ నేతృత్వంలోని బృందం అక్కడ తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో కాల్వల పనులు ప్రమాణాలకు తగ్గట్లుగా లేవని గుర్తించింది. ముఖ్యంగా కాల్వల పనుల్లో లైనింగ్ పనులు తగ్గించి మట్టి పనిని పెంచారు. సిమెంట్, కాంక్రీట్, స్కిల్డ్ లేబర్‌తో ముడిపడి ఉన్న లైనింగ్ పనులు అంత లాభదాయకం కాదన్న ఉద్దేశ్యంతోనే ఇంజనీర్లు సులభమైన మట్టిపనిని పెంచారు. ఇక కాల్వలను పునరాకృతిలోకి తీసుకురావడానికి చేసిన పనులను నాణ్యతగా చేయలేదు. చేసిన మట్టి పనిలోనూ అక్రమాలకు పాల్పడ్డారు. మొత్తంగా 3 కిలోమీటర్ల పనుల్లో ఇలాంటి అవకతవకలు జరిగాయి. కొన్ని చోట్ల బండరాళ్ల తొలగింపునకు కంట్రోల్ బ్లాస్టింగ్ చేసినట్లు రికార్డుల్లో చూపినా అలాంటి పనులేవీ చేసిన దాఖలాలు లేవు. ఈ తతంగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుంచి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరకు నలుగురైదుగురు ఇంజనీర్ల ప్రమేయం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇదే డీసీ–8 పరిధిలోని మరో కాల్వ పరిధి పనుల్లోనూ అక్రమాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ గుర్తించింది. ఇక్కడ చేయని పనులు చేసినట్లుగా అధికారులు చూపినట్లుగా పేర్కొంటూ నివేదిక ఇచ్చింది. దీనికి బాధ్యులుగా మరో 5 మంది ఇంజనీర్లను గుర్తించినట్లుగా తెలిసింది. ఈ అక్రమాలకు పాల్పడ్డ ఇంజనీర్లపై క్రమశిక్షణ చర్యలకు నీటి పారుదల శాఖ సిద్ధమైనట్లుగా సమాచారం.

**రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ కోసం అమలు చేయనున్న రైతు పెట్టుబడి పథకాన్ని కర్ణాటక ప్రశంసించింది. ఈ పథకాన్ని అక్కడ కూడా అమలు చేసే అంశంపై అధ్యయనం చేసేందుకు శనివారం ఇక్కడికి వచ్చిన ఆ రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి రాజీవ్ చావ్లా పెట్టుబడి పథకం తమను ఆకట్టుకుందన్నారు.**






మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ వార్షిక సదస్సులో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

# తెలంగాణ ఓ స్టార్టప్ స్టేట్

- ముందుచూపున్న నాయకత్వం, వినూత్న విధానాలతో పురోగమనం
- మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ వార్షిక సదస్సులో మంత్రి కేటీఆర్

**సాక్షి, హైదరాబాద్:** ముందుచూపున్న నాయకత్వంలో వినూత్న విధానాల ద్వారా రాష్ట్రం అభివృద్ధి దిశగా పురోగమిస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. తెలంగాణను స్టార్టప్ స్టేట్‌గా పేర్కొంటున్నామని, అత్యుత్తమ పరిపా లన ప్రమాణాలు, వినూత్న విధానాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్ల నుంచి ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీరు, విద్యుత్ వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ వచ్చామని, అందుకే విద్యుత్ కొరత నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా వృద్ధిలోకి వచ్చామని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా త్వరలోనే ఇంటింటికి తాగునీరు అందించిన రాష్ట్రంగా మరో ఘనతను కైవసం చేసుకోబోతున్నామన్నారు. దీనికి తోడు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా ఇంటింటికి ఇంటర్నెట్ సదుపాయం సైతం అందించనున్నామని, దీంతో విద్య, వైద్యం, పరిపాలన రంగాల్లో విప్లవాత్మక మార్పులకు రాష్ట్రం వేదిక కాబోతున్నదన్నారు. మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రత్యేక ఆహ్వానం మేరకు శనివారం చెన్నైలో జరిగిన ఆ సంస్థ వార్షిక సదస్సు ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ‘‘లెర్నింగ్ టూ గ్రో’’అనే అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. మూడేళ్లుగా రాష్ట్రం సాధించిన అభివృద్ధి, ప్రభుత్వ పాలసీల విజయాలను వివరించారు. రాష్ట్ర పారిశ్రామిక పాలసీ రూపకల్పన సమయంలో అత్యుత్తమ విధానాలను ఆదర్శంగా తీసుకున్నామని, వ్యక్తుల కేంద్రీకృత విధానానికి బదులు వ్యవస్థ కేంద్రీకృత విధానంగా టీఎస్ ఐపాస్‌ను రూపొందించామన్నారు. తమ ఆలోచనలు ఫలించి ఇప్పటివరకు 6 వేలకుపైగా పరిశ్రమలకు టీఎస్ ఐపాస్ ద్వారా అనుమతులు జారీచేశామని, అందులో సగానికి పైగా పరిశ్రమలు ఇప్పటికే ఉత్పత్తులను ప్రారంభించాయని వెల్లడించారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణ ఉందని, సరళీకృత వ్యాపార సంస్కరణల (ఈఓడీబీ) అమల్లో సైతం రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. యువత ఆశలు, ఆకాంక్షలకు ప్రభుత్వాలు ఆసరా అందిస్తే చాలని, ప్రపంచాన్ని జయించే శక్తి వారిలో ఉందన్నారు. అందుకే యువశక్తి ఆలోచనలకు ఊతం ఇచ్చేందుకు తాము టీ–హబ్, టీ–వర్క్స్ కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. మరింత వేగంగా దేశాభివృద్ధి జరగాలంటే ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థల్లాగా ఆలోచించి తమ పనితీరు మెరుగుపర్చుకోవాలని, ప్రైవేటు సంస్థలు ప్రభుత్వాల తరహాలో ఆలోచించి సమాజహితం కోసం పనిచేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలు, పథకాల పట్ల ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతోపాటు పలు రాష్ట్రాలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఈ సమావేశానికి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# జీఎస్టీ కేసులో రాంగోపాల్‌వర్మ విచారణ

- మూడున్నర గంటలపాటు ప్రశ్నించిన సీసీఎస్ పోలీసులు
- 25 నుంచి 30కిపైగా ప్రశ్నలు.. జవాబు చెప్పలేక వర్మ ఉక్కిరిబిక్కిరి
- విదేశాల్లో తీసింది కావడంతో భారత చట్టాలు వర్తించవన్న వర్మ
- మహిళలను అశ్లీలంగా చూపడం ఐటీ యాక్ట్ ప్రకారం తప్పేనన్న పోలీసులు
- వర్మ ల్యాప్‌టాప్ స్వాధీనం.. శుక్రవారం మళ్లీ హాజరుకావాలని నోటీసులు

**సాక్షి, హైదరాబాద్:** వివాదాస్పద షార్ట్‌ఫిల్మ్ ‘గాడ్, సెక్స్ అండ్ ట్రూత్(జీఎస్‌టీ)’తీసిన ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మను హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు శనివారం విచారించారు. పోర్న్ నటి మియా మాల్కోవాతో తీసిన ఈ షార్ట్‌ఫిల్మ్‌పై ఓ టీవీ చానల్‌లో చర్చ సందర్భంగా తనను వర్మ దూషించారంటూ సామాజిక కార్యకర్త దేవి సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు వర్మను పిలిచి విచారించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 3.30 గంటల వరకు సుమారు మూడున్నర గంటలపాటు వర్మకు 25 నుంచి 30 ప్రశ్నలు సంధించి సమాధానం రాబట్టే ప్రయత్నం చేశారు. ‘జీఎస్టీని ఎందుకు తీశారు? ఐటీ చట్టం ప్రకారం మహిళలను అశ్లీలంగా చూపెట్టడం తప్పు. మీ ఫేస్‌బుక్, ట్వీటర్‌లో పోస్టు చేసిన మాల్కోవా ఫొటోలు ఎక్కడివి? టీవీ చర్చలో వైజాగ్‌కు చెందిన దేవి మీద మీరు చేసిన కామెంట్ అభ్యంతరకరం కాదా? దేవితో పోర్న్ సినిమా తీస్తా అనడం ఎంత వరకు కరెక్ట్? భారత చట్టాలు ఈ సినిమాకు వర్తించవని చెప్తున్నారు.. దానికి ఆధారాలేవి..? అమెరికాలో తీశా అక్కడి నుంచే అప్‌లోడ్ చేశా అంటున్నారు.. ఎలా తీశారు?’అని పలు ప్రశ్నలను సంధించారు. అయితే జీఎస్టీకి కాన్సెప్ట్ మాత్రమే ఇచ్చానని, సినిమా తాను విడుదల చేయలేదని, నేరుగా దర్శకత్వం కూడా వహించలేదని వర్మ సమాధానమిచ్చారు. పోలండ్, ఐరోపాలో జరిగిన షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరణకు స్కైప్ ద్వారా దర్శకత్వం అందించానన్నారు. సామాజిక కార్యకర్త దేవిని ఉద్రేకంలోనే తిట్టానని వర్మ పోలీసులకు చెప్పారు. పోలండ్, ఐరోపాలో సినిమా తీసినా అందులోని అశ్లీల దృశ్యాలకు భారత చట్టాలే వర్తిస్తాయని, స్కైప్ ద్వారా దర్శకత్వం చేశానని, నేరుగా డైరెక్ట్ చేయలేదని అంటున్నారని, అలాంటప్పుడు ఫిల్మ్ బై రాంగోపాల్‌వర్మ అని ఎందుకు వస్తుందని పోలీసులు ప్రశ్నించారు. షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరణ జరిగిన సమయంలో వర్మ విదేశాలకు ఏమైనా వెళ్లాడా అని తెలుసుకునేందుకు పాస్‌పోర్టులను పరిశీలిస్తామని సీసీఎస్ అదనపు డీసీపీ రఘువీరా తెలిపారు. కొన్ని ప్రశ్నలకు జవాబిచ్చేందుకు వర్మ సమయం కోరాడన్నారు. వర్మ ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు శుక్రవారం మళ్లీ విచారణకు హాజరుకావాలంటూ సీసీఎస్ పోలీసులు నోటీసులు జారీ చేశారు.

# జైట్లీ తెలంగాణ ప్రభుత్వాన్ని పొగడలేదు

**పొన్నం వ్యాఖ్యలు చవకబారుతనం: బీజేపీ**

**సాక్షి, హైదరాబాద్:** కేంద్రమంత్రులు తెలంగాణ ప్రభుత్వ పనితీరును పొగుడుతున్నట్టు వస్తున్న వార్తల్లో నిజం లేదని బీజేపీ తేల్చి చెప్పింది. వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని పొగిడినట్టు టీఆర్ఎస్ పార్టీనే తప్పుడు ప్రచారం చేస్తూ మీడియాకు సమాచారం ఇస్తోందని ఆ పార్టీ అధికార ప్రతినిధులు ప్రకాశ్‌రెడ్డి, సుభాష్, నరేశ్‌లు పేర్కొన్నారు. తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కూడా తెలంగాణ ప్రభుత్వ పనితీరును పొగిడినట్టు తప్పుడు ప్రచారం జరుగుతోందని, కేసీఆర్, జైట్లీల అంతరంగిక చర్చలపై జైట్లీ బయట మాట్లాడలేదని, అలాంటప్పుడు ఆయన పొగిడినట్టుగా ప్రచారం జరగటం దురదృష్టకరమన్నారు. ఈ తప్పుడు ప్రచారాన్ని చూసి కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ ప్రధాని మోదీపై విమర్శలు చేయటం ఆయన చవకబారుతీరుకు నిదర్శనమని వారు విమర్శించారు. అధికార పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పోరాటాలు చేస్తుంటే, ఓర్వలేక కాంగ్రెస్ నేతలు చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు.




# ‘కాళేశ్వరం’ జాతీయ హోదా.. మళ్లీ తెరపైకి!

- దక్షిణాది రాష్ట్రాల సమావేశంలో కేంద్రాన్ని కోరాలని రాష్ట్రం నిర్ణయం
- ఐదు అంశాలతో కేంద్రానికి సీఎస్ జోషి లేఖ
- కృష్ణాలో అదనపు జలాల వాటా కోసం పట్టుబట్టేలా వ్యూహం

**సాక్షి, హైదరాబాద్:** ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపం కొలిక్కి రావడం, వివిధ కేంద్ర డైరెక్టరేట్ల నుంచి కీలక అనుమతులు లభించిన నేపథ్యంలో ప్రాజెక్టుకు జాతీయ హోదా దిశగా రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రయత్నాలు వేగిరం చేసింది. ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశంపై మరోమారు కేంద్రం తలుపు తట్టాలని నిర్ణయించింది. ఈనెల 20 నుంచి హైదరాబాద్‌లో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర జల వనరుల శాఖ సహాయ మంత్రి అర్జున్ రాం మేఘవాల్‌కు జాతీయ హోదా అంశమై వినతి పత్రం సమర్పించనుంది. రాష్ట్రం తరఫున ఐదు ఎజెండా అంశాలను పేర్కొంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి శనివారం కేంద్రానికి లేఖ రాశారు.

**అదనపు వాటా కోసం పట్టు**

రాష్ట్రంలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని ఇది వరకే కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆ హోదా ఇవ్వాలని సీఎం కేసీఆర్ పలుమార్లు ప్రధాని మోదీకి విన్నవించారు. పార్లమెంట్ సమావేశాల్లో కూడా రాష్ట్ర ఎంపీలు జాతీయ హోదా అంశాన్ని ప్రస్తావిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ అంశాన్ని తెరపైకి తెచ్చినట్లు నీటి పారుదల వర్గాలు తెలిపాయి. అలాగే కృష్ణా జలాల్లో అదనపు వాటాల అంశాన్ని 20వ తేదీ నాటి సమావేశాల్లో ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం చేర్చింది. ప్రస్తుతం కృష్ణాలో ఉన్న నికర జలాల వాటాను పెంచేలా ఒత్తిడి చేయాలని నిర్ణయించింది. పోలవరం, పట్టిసీమల ద్వారా ఏపీ గోదావరి నుంచి కృష్ణా బేసిన్‌కు తరలిస్తున్న జలాల్లోనూ న్యాయబద్ధంగా దక్కే వాటాల అంశాన్నీ చర్చించనుంది. అలాగే పోలవరంతో తెలంగాణలో ఉండే ముంపుపై పూర్తిస్థాయి అధ్యయనం అవసరాన్ని నొక్కి చెప్పాలని, దీనిపై చర్చించాలని కోరనుంది. పోతిరెడ్డిపాడు వంటి ప్రాజెక్టుల కింద అదనపు నీటి వినియోగాన్ని తగ్గించేలా టెలిమెట్రీ వ్యవస్థను వీలైనంత త్వరగా అమల్లోకి తెచ్చే అంశాన్ని ఎజెండాలో చేర్చింది.

# వీధి వ్యాపారులకు వెండింగ్ సర్టిఫికెట్లు

- వెండింగ్ జోన్లను కూడా నిర్ణయించనున్నాం
- వీధి వ్యాపారుల చట్టాన్ని అమలు చేస్తున్నాం
- హైకోర్టుకు నివేదించిన సర్కార్

**సాక్షి, హైదరాబాద్:** వీధి వ్యాపారుల చట్టం (స్ట్రీట్ వెండర్స్ యాక్ట్) ప్రకారం వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా వారికి త్వరలో ‘వెండింగ్ సర్టిఫికెట్లు’ జారీ చేయనున్నామని హైకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఎక్కడెక్కడ వ్యాపారాలు చేసుకోవాలో నిర్దేశిస్తూ వెండింగ్ జోన్లను కూడా నిర్ణయించనున్నామని వివరించింది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా 67,313 మంది వీధి వ్యాపారులు ఉన్నట్లు గుర్తించామని, ఇప్పటికే 63,372 మందికి గుర్తింపు కార్డులు జారీ చేశామని తెలిపింది. హైదరాబాద్‌లో కొన్ని సర్కిళ్లు మినహా రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన పట్టణ స్థానిక సంస్థల్లో చట్ట ప్రకారం ఏర్పాటు చేయాల్సిన టౌన్ వెండింగ్ కమిటీలను ఏర్పాటు చేశామని వివరించింది.



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీధి వ్యాపారుల (జీవనోపాధి పరిరక్షణ, వీధివ్యాపార నియంత్రణ) చట్టాన్ని, ఆ చట్టానికి అనుగుణంగా రాష్ట్రం రూపొందించిన స్ట్రీట్ వెండింగ్ స్కీమ్‌ను అమలు చేయడం లేదంటూ జి.గణేశ్‌సింగ్ అనే వ్యాపారి గతేడాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు పురపాలకశాఖ సంయుక్త కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు కౌంటర్ దాఖలు చేశారు. వీధి వ్యాపారుల చట్టాన్ని అమలు చేసేందుకు తాము తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణ స్ట్రీట్ వెండింగ్ స్కీం ప్రకారం సర్వే నిర్వహించామని, వెండింగ్ సర్టిఫికెట్లను డిజైన్ చేశామని, త్వరలో వాటిని పంపిణీ చేస్తామన్నారు. హైదరాబాద్‌లో 30 సర్కిళ్లు ఉన్న నేపథ్యంలో ఇక్కడ ఇంకా వెండింగ్ కమిటీలను ఏర్పాటు చేయలేదని వివరించారు. గతంలో 18 సర్కిళ్లు ఉండేవని, వీటికి కమిటీలను ఏర్పాటు చేశామని, కొత్తగా ఏర్పడిన సర్కిళ్లకు త్వరలోనే కమిటీలను ఏర్పాటు చేస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో సర్వే పూర్తయిన తరువాత స్ట్రీట్ వెండింగ్ ప్లాన్‌ను సిద్ధం చేస్తామన్నారు. అయితే పిటిషనర్ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెబుతున్నారని, ఇది సరికాదని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కౌంటర్‌ను పరిశీలించిన ధర్మాసనం, వీధి వ్యాపారులకు సంబంధించి హైకోర్టులో దాఖలైన వ్యాజ్యాలన్నింటినీ జతచేయాలని, ప్రభుత్వం వెండింగ్ జోన్లను నిర్ణయించిన తరువాత వాటిపై విచారణ జరుపుతామని స్పష్టం చేసింది.

## తెలంగాణ ప్రభుత్వం
## కేజి టు పీజి మిషన్
## తెలంగాణ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలు

ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ మరియు విద్యాశాఖ గురుకుల పాఠశాలల్లో
5వ తరగతిలో ప్రవేశమునకై 2018–19 విద్యా సంవత్సరానికి

## ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన
(TG Gurukul CET - 2018)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కే.జి. టూ పీ.జి. మిషన్‌లో భాగంగా నిర్వహించబడుతున్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు విద్యాశాఖ గురుకుల పాఠశాలల్లో 2018–19 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో (ఇంగ్లీషు మాధ్యమంలో) ప్రవేశమునకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ప్రవేశ పరీక్ష తేది 08-04-2018 నాడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు నిర్వహించబడును. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో http:/tgcet.cgg.gov.in/www.tswreis.in ద్వారా సమర్పించాలి.

1. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2017–18 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు.
2. తేది 01-09-2018 నాటికి 9 నుండి 11 సంవత్సరాల వయస్సు కల్గిన వారు అర్హులు.
3. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 2 సం||ల వయస్సు సడలింపు కలదు.
4. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1,50,000/–, పట్టణ ప్రాంతాలలో రూ. 2,00,000/– మించరాదు.
5. వివిధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గురుకుల పాఠశాలల్లో సీట్ల రిజర్వేషన్ విధానం ప్రాస్పెక్టస్‌లో ఇవ్వబడినది.

## దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులకు సూచనలు

1. ప్రాస్పెక్టస్ మరియు ఇతర వివరముల కొరకు http:/tgcet.cgg.gov.inని చూడగలరు.
2. అర్హులైన అభ్యర్థులు తేది : 19-02-2018 నుండి 16-03-2018 వరకు ఆన్‌లైన్‌లో రూ. 50/– రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చును. దరఖాస్తు చేయడానికి ఆధార్ నెంబర్ తప్పనిసరి.
3. ఉద్దేశపూర్వకంగా ఎలాంటి తప్పుడు సమాచారం ఇచ్చినా, వేరేవారి ఫోటోలు పెట్టి దరఖాస్తు చేసినా అట్టివారి పై సెక్షన్ 416 ఐ.పి.సి. (1860) ప్రకారం క్రిమినల్ చర్యలు చేపట్టబడును.
4. ఇతర సమాచారం కొరకు ఉచిత హెల్ప్‌లైన్ నెంబర్ 1800 425 45678ని లేదా ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న సంబంధిత జిల్లా ప్రధానాచార్యులను ఫోన్‌లో సంప్రదించవచ్చు.

సం/–
డా|| ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, ఐ.పి.ఎస్
Secretary, TSWREIS, TTWREIS & Chief Convenor, TG Gurukul CET-2018

ప్రభుత్వ గురుకులాల్లో చేరండి – ప్రపంచ విజేతలుగా నిలవండి

DIPR R.O.No. 606PP/CL/ADVT/1/1/2017-18 Dt. 17/2/18

సాక్షి
నల్లగొండ
ఆదివారం I ఫిబ్రవరి I 18 I 2018
www.sakshi.com



# నిరర్థక విన్యాసాలు

త్రికాలమ్


కె. రామచంద్రమూర్తి

మితభాషి మౌనంగా ఉండటంలో వింత లేదు. ప్రతి సందర్భంలోనూ గంటకు తక్కువ కాకుండా మీడియా గోష్ఠిలో మాట్లాడే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండువారాలకు పైగా మాట్లాడకుండా ఉంటేనే వార్తలలో అగ్రగణ్యుడిగా ఉండటం విశేషం. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులూ, అన్ని రాష్ట్రాలలోనూ ఆంధ్రప్రదేశ్‌కే అధికంగా కేంద్ర నిధులు అందాయంటూ బీజేపీ నాయకులూ వాదులాడుకున్నారు. చంద్రబాబునాయుడు మాత్రం పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించి మీడియాకు దూరంగా ఉంటూ ఆయన కేంద్రంపైన నిప్పులు కురిపించినట్టూ, ఆగ్రహం వెలిబుచ్చినట్టూ, తెగతెంపులు చేసుకోవడానికి సిద్ధమైనట్టు వార్తలు పుంఖానుపుంఖంగా పత్రికలలోనూ, టీవీ చానళ్ళలోనూ వచ్చేట్టు చేశారు. మేధావులూ, ప్రజాస్వామ్యవాదులూ, మేధావులుగా చలామణి అవుతూ నేతపైన ఉన్న శత్రువులతో యుద్ధం చేసినట్టు మీడియా మాటలు చంద్రబాబునాయుడుకు అత్యంత లాభంగా పోరాటం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్ ప్రతిపాదనలను పార్లమెంటులో సమర్పించి రెండువారాలు దాటిన తర్వాత శనివారంనాడు ఒక ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విశ్రమించినా చూస్తున్న విద్యార్థుల ఎదుట గంభీరమైన రాజకీయోపన్యాసం చేశారు. ఆవేశంగా ప్రసంగించారు కానీ రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్న సందేశం ఏదీ అందించలేదు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా కావాలని అనలేదు. చివరికి బడ్జెట్‌లో సైతం అన్యాయం చేసినందుకు కేంద్రం నుంచి ఇద్దరు తెలుగుదేశం మంత్రులను ఉపసంహరించుకుంటానని చెప్పలేదు. పార్లమెంటు సభ్యులతో రాజీనామా చేయిస్తానని కూడా చెప్పలేదు. పాత మాటలనే స్వరం పెంచి కాస్త కటువుగా అన్నారంతే. అంతకు ముందు సాధారణంగా మెత్తగా మాట్లాడే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. హరిబాబు, కేంద్ర బీజేపీ ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం ఎంతెంత సాయం చేసిందో గణాంకాలు విడుదల చేశారు. సోము వీర్రాజు వంటి బీజేపీ నాయకులు చంద్రబాబునాయుడిని గట్టిగానే విమర్శించారు. వీర్రాజు, బోండా ఉమామహేశ్వరరావుల మధ్య వాగ్వాదం రాష్ట్ర ప్రజలందరూ ఆలకించారు. తాను బీజేపీతో అంటకాగుతున్నానే వైఎస్‌ఆర్‌సీపీతో బీజేపీ ఎన్నికల పొత్తుపెట్టుకోబోతోందని అంటూ చంద్రబాబునాయుడు ఒకనాటి సమావేశంలో వ్యాఖ్యానించినట్టు వచ్చిన లీకులకు మీడియా ప్రాచుర్యం ఇచ్చింది.

### పవన్‌కల్యాణ్ పూనిక

తెలుగుదేశం పార్టీ ప్రదర్శిస్తున్న రాజకీయ నాటకానికి తోడుగా సుప్రసిద్ధ సినీ నటుడు పవన్‌కల్యాణ్ మరో వేదికపైన సరికొత్త విన్యాసం ప్రారంభించారు. ప్రజల తరఫున పోరాటం చేయడానికి తన బలం చాలదని చెబుతూ జగమెరిగిన జయప్రకాశ్‌నారాయణ (జేపీ)ని, వాగ్బాణాలు సంధించడంలో నవ్యసాచిగా పేరు తెచ్చుకున్న ఉండవల్లి అరుణ్‌కుమార్‌నీ, కేంద్ర మాజీ హోం కార్యదర్శి పద్మనాభయ్యనూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ముఖ్యకార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావునీ, మరికొంతమంది మేధావులను ఒక వేదికపైన చేర్చి నిజనిర్ధారణ కమిటీ (జాయింట్ ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ)ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు చెప్పవలసిన అవసరం లేదంటూ శుక్రవారంనాడు ఎన్‌డీటీవీ ఇంటర్వ్యూలో జయప్రకాశ్‌నారాయణ అన్న మాటలనే చంద్రబాబునాయుడు ఇంజినీరింగ్ కళాశాల ఉపన్యాసంలో మరింత స్పష్టంగా అన్నారు. నోటుకు ఓటు కేసులో తెలంగాణ ప్రభుత్వంతో 'మీకు సీబీసీఐడీ ఉంది మాకూ సీబీసీఐడీ ఉంది, మీకు పోలీసులు ఉన్నారు, మాకూ పోలీసులు ఉన్నారు' అన్న చందంగానే 'కేంద్రానికి అధికారాలు ఉన్నాయి, రాష్ట్రానికి అధికారాలు ఉన్నాయి. కేంద్రం లెక్కలు పార్లమెంటులో చెప్పాలి. రాష్ట్రం శాసనసభలో చెప్పాలి,' అంటూ వాదించారు. జమాఖర్చు వివరాలు ఎక్కడైనా చెబుతున్నారా? నిజనిర్ధారణ కమిటీలో ఉన్న మేధావులు స్వతంత్ర వ్యక్తిత్వం కలిగినవారు. ఒకరి మాటను మరొకరు మన్నించాలన్న పట్టింపు లేదు. లోకం తీరు బాగా తెలిసిన వారూ, అనేక యుద్ధముల ఆరియు తేరినవారూ పవర్‌స్టార్ పిలుపందుకొని ఆయనకు అండగా నిలబడటం విశేషం. వీలైనంతవరకూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు చేయాలన్నది వారి సంకల్పం అనడంలో సందేహం అక్కరలేదు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద ఎన్ని పిటిషన్లు పెట్టినా స్పందించని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పవన్‌కల్యాణ్ నాయకత్వంలోని నిజనిర్ధారణ కమిటీకి అన్ని వివరాలూ అందజేయడానికి సంసిద్ధతను వెలిబుచ్చింది. హరిబాబు విడుదల చేసిన వివరాలకూ, మంత్రి కాల్వ శ్రీనివాసులు అందజేసే అంకెలకూ మధ్య అంతరం విధిగా ఉంటుంది. లక్ష కోట్లకు పైగా ఇచ్చామని హరిబాబు చెబుతున్నారు. వేల కోట్లు కూడా ముట్టలేదని చంద్రబాబునాయుడు అంటున్నారు. అందరూ ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్నప్పటికీ మొదటిరోజు నిజనిర్ధారణ సంఘం సమావేశం ముగిసే సమయానికి మేధావుల్లో విస్పష్టమైన విభేదాలు వినిపించాయి. ప్రత్యేక హోదాను మంత్రంతో పోల్చుతూ జేపీ రాష్ట్ర అభివృద్ధికి ఏమి కావాలో ఆలోచించాలి కానీ మంత్రంతో ప్రయోజనం లేదని ఎన్‌డీటీవీ ఇంటర్వ్యూలో వాదించారు. ప్రత్యేక హోదా వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనం కలుగుతుందని తాను భావిస్తున్నట్టు ఉండవల్లి అన్నారు. మనం చెల్లిస్తున్న పన్నులనే మనకు తిరిగి ఇస్తున్న కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు చెప్పవలసిన అవసరం లేదని జేపీ అంటే లెక్కచెప్పి తీరాలని, యుటిలైజేషన్ సర్టిఫికెట్ కూడా కేంద్రానికి పంపించాలని ఐవైఆర్ కృష్ణారావు శుక్రవారం సాయంత్రమే స్పష్టం చేశారు. 'గణాంకాలు కొత్తగా సేకరించేది ఏముంది? అన్నీ లెక్కలూ ఉన్నాయి. ఇప్పుడు కావలసింది అధ్యయనం, క్షేత్రంలో పోరాటం,' అంటూ ప్రొఫెసర్ నాగేశ్వర్ దిశానిర్దేశం చేశారు. నానాగోత్రీకులు పవన్‌కల్యాణ్ ఆహ్వానం అందుకొని ఒక వేదిక మీదికి వచ్చారు. కానీ వారు ఎన్ని అంశాలపైన ఏకాభిప్రాయం వెలిబుచ్చుతారో చూడాలి. ఐదేళ్ళ కిందట జేపీ లోక్‌సత్తాను నెలకొల్పినప్పుడు ఆయనతో కలిసి పనిచేయడానికి సీనియర్ ఐపీఎస్ అధికారి కెవీ వేణుగోపాల్, అలహాబాద్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరావు వంటి హేమాహేమీలు నడుం బిగించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలైనసేవ చేయాలన్నదే వారి అభిలాష కూడా. తర్వాత వారు వెనక్కు తగ్గారు. వారిలాగే చాలామంది పోరాటం విరమించుకున్నారు. జేపీ ఒక్కరే అలుపెరుగని యోధుడి లాగా పోరాటం చేస్తున్నారు.

పవన్‌కల్యాణ్‌కైనా, చిరంజీవికైనా రాజకీయాలు సినిమారంగానికి కొనసాగింపే. విజయం సిద్ధిస్తే ఇక్కడ కొనసాగుతారు. లేకపోతే సినిమారంగం ఉండనే ఉన్నది.

### సినిమా కొనసాగింపు

అన్ని స్థానాలకూ పోటీ చేయాలనీ, గెలిచి అధికారం చేపట్టాలనే సంకల్పంతో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ నెలకొల్పారు. పార్టీ ఓడిపోయాక, కేంద్రమంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా రాజకీయాల రుచి చూశారు. అవి రుచించకనే తిరిగి సినిమాలలోకి వెళ్ళిపోయారు. కాంగ్రెస్‌లో తిరిగి జవసత్వాలు నింపడానికి ప్రయత్నిస్తానంటే ఆ పార్టీ పగ్గాలు అప్పగించేందుకు అధిష్ఠానం సిద్ధంగా ఉంది. కానీ చిరంజీవి సిద్ధంగా లేరు. పవన్‌కల్యాణ్ నాలుగేళ్ళపాటు సినిమాలో ఒక కాలూ, రాజకీయాలలో ఒక కాలూ అన్నట్టు కాలక్షేపం చేశారు. నరేంద్రమోదీని కానీ చంద్రబాబునాయుడిని కానీ పల్లెత్తు మాట అనకుండా రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటూ కొన్ని కార్యక్రమాలు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా కొన్ని రోజుల పాటు వరుసగా రాజకీయాలలో గడుపుతున్నారు. బీజేపీని వ్యతిరేకిస్తున్నట్టు, టీడీపీని కూడా విమర్శిస్తున్నట్టూ అర్థం కావడానికి ప్రయత్నిస్తున్నారు. నిజనిర్ధారణ సంఘం ఒక ఎన్‌జీవో లాంటిది. బీజేపీ విడుదల చేసిన జాబితానూ, రాష్ట్ర ప్రభుత్వం అందించిన జాబితానూ పరిశీలించి అనంతరం ఈ సంఘం ఏమి చేస్తుంది? ఎవరి వాదన నిజమో ఎట్లా నిర్ధారిస్తుంది? అంతకు మించి ఏమి చేస్తుంది? ఉదాహరణకు రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం చెప్పవచ్చు. ఆ నిధులను ఎట్లా ఖర్చు చేసిందో ప్రభుత్వం ఈ కమిటీకి చెబుతుందా? వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చే గ్రాంట్ (బ్యాక్‌వర్డ్ రీజియన్ గ్రాంట్స్ ఫండ్) కింద ఎంత ముట్టిందో, ఎంత ఖర్చు చేసిందో రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందా? పట్టిసీమ నిర్మాణం ఆవసరమా, కాదా అనే అంశంపైన, పోలవరం పనులపైనా జేపీకీ, ఉండవల్లికీ మధ్య ఏకాభిప్రాయం కుదురుతుందా?



ఎవరి రాజకీయ ప్రయోజనాలూ, దృష్టికోణాలూ ఎట్లా ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా ఎందుకు అవసరమో తెలుసుకోవాలి. ఇది మంత్రమే. ప్రగతిమంత్రం. సాధారణంగా బాగా వెనుకబడిన కొండ ప్రాంతాలకు మంజూరు చేసే ఈ హోదాను ప్రత్యేక పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడానికి రాజ్యసభలో సరిగ్గా నాలుగేళ్ళ కిందట 2014 ఫిబ్రవరి 20న విభజన బిల్లుపైన రాజ్యసభలో చర్చ జరుగుతున్న సందర్భంలో బీజేపీ నాయకుడు ఎం వెంకయ్యనాయుడు నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను గట్టిగా అడిగి సాధించారు. 1967 నుంచి ఇప్పటి వరకూ ప్రత్యేకహోదాను అస్సాం, నాగాలాండ్, జమ్మూ–కశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్, మిజోరం, మేఘాలయ, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్‌కు ఇచ్చారు. కొండలూ గుట్టలూ ఉండి, తక్కువ జనాభా ఉండి, అంతర్జాతయ సరిహద్దు పొడవునా ఉండి, ఆర్థికంగా వెనుకబడి ఉండి, ప్రాథమిక వసతులు ఏ మాత్రం లేని, అర్థికంగా అట్టడుగున ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేకహోదా ఇచ్చారు. ఈ అంశాల దృష్టితో చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు అర్హత ఉండదు. కానీ హైదరాబాద్ నగరం తెలంగాణలో ఉండటం కారణంగా బాగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సహాయం కింద అయిదేళ్ళపాటు ప్రత్యేక హోదా ఇవ్వాలని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యసభలో ప్రకటన తర్వాత మంత్రిమండలి తీర్మానం చేసి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలంటూ ప్రణాళికాసంఘానికి ఆదేశాలు పంపింది. ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లులో ఉన్న అంశాలతో పాటు ప్రత్యేకహోదా హామీని అమలు చేసి ఉంటే ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చాలా మెరుగ్గా ఉండేది. ఆ పని చేయకుండా నరేంద్రమోదీ, చంద్రబాబునాయుడూ యూపీఏ ప్రభుత్వం అశాస్త్రీయంగా రాష్ట్రాన్ని విభజించిందంటూ శాపనార్థాలు పెడుతూ నాలుగేళ్ళు కాలక్షేపం చేశారు. 14వ ఆర్థిక కమిషన్‌ను అడ్డం పెట్టుకొని ప్రత్యేకహోదా కుదరదన్నారు. ప్రత్యేక ప్యాకేజి అన్నారు. చివరికి అది కూడా అందలేదని సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆరోపిస్తున్నారు. ఎవరు నిజం చెబుతున్నారో తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ సంఘం పరిశీలనాంశాలలో ప్రత్యేకహోదా లేకపోవడం విచిత్రం.

### ప్రత్యేకహోదా ఆవశ్యకత

ప్రణాళికాసంఘం పోయి నీతి ఆయోగ్ వచ్చిన తర్వాత పన్నుల ఆదాయం మొత్తంలో రాష్ట్రాలకి ఇదివరకు వచ్చే 32 శాతానికి బదులు 42 శాతం వాటా వస్తుంది కనుక ప్రత్యేకహోదా ప్రసక్తి ఉండదని తేల్చి చెప్పారు. ప్రత్యేకహోదా ఇవ్వరాదని 14వ ఆర్థిక సంఘం ఎక్కడా చెప్పలేదు. ప్రత్యేకహోదా కలిగిన రాష్ట్రాలలో పరిశ్రమలు పెట్టినవారికి పెట్టుబడులలో సబ్సిడీ ఉంటుంది. ఆదాయంపన్నూ, ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాలూ, కార్పొరేట్ పన్నులలో రాయితీలు ఉంటాయి. రవాణా చార్జీలలో సబ్సిడీ ఇస్తారు. ఇన్ని వసతులు అదనంగా ఉంటాయి కనుకనే హిమాచల్‌ప్రదేశ్‌లోనూ, ప్రత్యేకహోదా కలిగిన ఇతర రాష్ట్రాలలోనూ పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి ప్రదర్శిస్తారు. ఎన్ని శిఖరాగ్ర సదస్సులు నిర్వహించినా, ఎంత భూమి ఇస్తానంటూ వాగ్దానం చేసినా ఆంధ్రప్రదేశ్‌కు కొత్త పరిశ్రమలు రాకపోవడానికి కారణం ప్రత్యేకహోదా లేకపోవడమే. ప్రత్యేకహోదా కారణంగా లభించే రాయితీలు లేకపోతే హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి మహానగరాలను కాదని విజయవాడకో, విశాఖకో, తిరుపతికో పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెట్టడానికి ఎందుకు వస్తారు? పరిశ్రమలు రాకపోతే ఉపాధి అవకాశాలు ఎట్లా పెరుగుతాయి? అందుకే ప్రత్యేక హోదా సంజీవని అంటున్నది. ప్రత్యేకహోదా నిరర్థకమైనదే అయితే పదేళ్ళు కావాలని వెంకయ్యనాయుడూ, పదిహేనేళ్ళు కావాలని చంద్రబాబునాయుడు ఎందుకు ఉద్ఘోషించారు? ఆ హక్కు కోసం సమష్టిగా పోరాడకుండా వ్యక్తిగత రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలకోసం పరోక్ష పోరాటాలు చేయడం వలన ప్రయోజనం శూన్యం.

## నీరవ్ మోదీ (వజ్రాల వ్యాపారి) రాయని డైరీ


మాధవ్ శింగరాజు

మారియట్ హోటల్. న్యూయార్క్. గదిలో ఒక్కణ్ణే కూర్చొని ఉన్నాను. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుని కూర్చున్నాను. స్విచ్ఛాన్‌లో ఉన్నా, ఇండియా నుంచి ఎవరు మాత్రం నాకు కాల్ చేసే ధైర్యం చేస్తారు?! నేననుకోవడం, వాళ్లు కూడా స్విచ్ఛాఫ్ చేసుకుని ఉంటారు, నేనెక్కడ కాల్ చేస్తానోనని.

మారియట్‌కి వచ్చి కొన్ని రోజులు అవుతోంది. ఎన్ని రోజులు అవుతోందో నేను లెక్కేసుకోవడం లేదు. రెంట్ రోజుకు డెబ్బయ్ ఐదు వేలు. మూణ్నెల్లకు ఒకేసారి కట్టేయబోయాను. 'అవసరం లేదు, వెళ్లేటప్పుడే కట్టండి' అన్నారు. ఇప్పుడు వీళ్ల చూపులు వేరేలా ఉన్నాయి. కట్టకుండానే వెళ్లిపోతాడా అన్నట్లు చూస్తున్నారు! మనుషులింతేనా?!

రోజుకు డెబ్బయ్ ఐదు వేలంటే తొంభై రోజులకు ఎంతవుతుందీ అని ఇండియాలో ఇప్పుడు ఫైనాన్స్ సెక్రటరీ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ ఛైర్మన్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ డీజీ, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ కన్సల్టెంట్, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్.. అంతా కలిసి క్యాలిక్యులేటర్లు పట్టుకుని లెక్కలు వేస్తూ ఉండి ఉంటారు.

కిటికీలోంచి సెంట్రల్ పార్క్ కనిపిస్తోంది.



పార్క్‌లోని పచ్చదనం మనసుకు ఏమాత్రం ఆహ్లాదాన్ని కలిగించడం లేదు.

మనుషులెందుకు ఏ కారణమూ లేకుండానే మారిపోతారు?! నిన్న నవ్వినవాళ్లు ఇవాళ నవ్వరు! నిన్న హ్యాండ్‌షేక్ ఇచ్చినవాళ్లే.. ఇవాళ ఎక్కడ హ్యాండ్ అడుగుతామోనని షేక్ అయిపోతారు! నిన్న మనకోసం ఎదురు చూసినవాళ్లు, ఇవాళ మనమెక్కడ ఎదురవుతామోనని తప్పుకుని వెళ్లిపోతారు! మోదీజీ కూడా అంతేనా? పంజాబ్ నేషనల్ బ్యాంకు కూడా అంతేనా? ప్రియాంకా చోప్రా కూడా అంతేనా? ఎందుకొస్తారో.. ఇంత భయస్థులు.. రాజకీయాల్లోకి, వ్యాపారాల్లోకి, సినిమాల్లోకి!


దావోస్‌లో దిగిన గ్రూప్ ఫొటోలో నేను, మిగతా బిజినెస్‌మెన్, మోదీజీ ఉన్నాం. దాన్నెంతో అపురూపంగా అల్బమ్‌లో దాచుకున్నాన్నేను. ఫొటోలో నేను, మోదీజీ పక్కపక్కన లేము. అయినా దాచుకున్నాను.

"ఫొటోలోకి ఎలా వచ్చాడో మాకు తెలీదు. ఫొటోకోసం అక్కడక్కడే తచ్చాడుతూ లాస్ట్ మినిట్‌లో షాట్ తీసేటప్పుడు మెల్లిగా లోపలికి దూరి ఉంటాడు" అంటోందట ఫారిన్ మినిస్ట్రీ! మర్యాదేనా?

ప్రియాంక నా బ్రాండ్ అంబాసిడర్. బయటికి వచ్చేయడం ఎలా అని ఇప్పుడు లీగల్ ఎక్స్‌పర్ట్‌లని అడుగుతోంది! 'నా డబ్బు నాకు ఇప్పించండి బాబూ' అని పంజాబ్ నేషనల్ బ్యాంక్ కనిపించిన వాళ్లందర్నీ దేబిరిస్తోంది! డబ్బు లేకపోతే, పేరు లేకపోతే, పదవి లేకపోతే చచ్చిపోతారా వీళ్లంతా! నమ్మకం ఉండాలి కదా మనిషి మీద.

అలికిడికి తల తిప్పి చూశాను. అమీ! నా భార్య. బయటికి వెళ్తోందీ... వస్తోంది. తనకు ఇవేం పట్టవు. నమ్మకం నామీద. గట్టెక్కేస్తాననీ, గట్టెక్కిస్తాననీ.

# సైనిక జీవితం భయరహితమా?


కరణ్ థాపర్

మనందరమూ దేశభక్తులమే. కానీ ఒక సైనికాధికారి కుమారుడిగా, ఆత్మగౌరవం కలిగిన, దృఢమైన ప్రజాస్వామ్య దేశంలో మన సాయుధ బలగాలు దేశ ప్రజల ప్రేమను పొందడానికి ప్రత్యేక హక్కును కలిగిలేవని చెప్పాలనుకుంటున్నాను. మనకు సేవచేసే నర్సులు, వైద్యులు, పూజారులు, మౌల్వీలు, రైతులు, కూలీలు వంటివారిని అభిమానించడం కంటే మన సైన్యాన్ని ప్రేమించడంలో ఉన్నత మనోభావాలకు తావుండదు. నిజానికి, మిలటరీ డ్రమ్ వాయిస్తూ, మనం ప్రత్యేకమైన వారమని, లేదా అలాంటి పని చేస్తున్నందుకు మనం ఇతరులకంటే అధికులమని భావించడమంటే అది ప్రజాస్వామ్య దేశంగా మన అపరిపక్వతనే ప్రతిబింబిస్తుంది.

పైగా సైన్యం పేరుతో మన దేశంలో నానా చెత్తా మాట్లాడుతున్నారు. సైన్యంతో నాకు ప్రత్యేక బాంధవ్యం ఉన్నందువల్ల, సైన్యాన్ని గౌరవించడంలో నేనెవరికీ తీసిపోనందువల్ల, సైన్యం పట్ల ఈ వాగాండబరాన్ని సరిచేయవలసిన అవసరం ఉందనుకుంటున్నాను. నేను సైన్యాన్ని ప్రేమిస్తున్నాను కాబట్టే, దానిగురించిన అసందర్భ ప్రసంగాలతో నేను తలపడాలని భావిస్తున్నాను.


బాలీవుడ్ నటి అనుష్క శర్మ ప్రసంగాన్ని చూపుతున్న ఒక వాట్సాప్ వీడియోను నేను ఇక్కడ ఉదాహరణగా చూపుతున్నాను. ఆడంబరంగా జిగేలుమంటున్న వేదికపై నిలుచుని ఆమె ఒక సైనికాధికారి బిడ్డగా ఉండటంలోని అనుభూతి గురించి మాట్లాడారు. దాంట్లో ఏమాత్రం తప్పు లేదు. కానీ ఆ వేదికమీద ఆమె చెప్పవలసి వచ్చిన మాటలు నాకు నవ్వు తెప్పించాయి.

సైనికుల ఇళ్లు ఇతరుల ఇళ్లతో పోలిస్తే పూర్తి భిన్నంగా ఉంటాయని చెబుతూ అనుష్క తన ప్రసంగం ప్రారంభించారు. ఎందుకంటే సైనికుల ఇళ్లలో క్రమశిక్షణ రాజ్యమేలుతూ ఉంటుందట. అంటే సైనిక కుటుంబాల్లోని తల్లులు, తండ్రులు తమ పిల్లలను ఏ సందర్భంలోనూ పాడు చేయలేదని నేను భావించవచ్చా? ఆ కుటుంబాల్లో ప్రేమికులు, ప్రేయసిలు ఉండరా? అయినా, సైనికుల పిల్లలు ఏడవరా? వారు అబద్ధాలు అడరా లేక ఎవరినీ గిల్లరా? నాన్న యూనిఫాం ధరిస్తారు కనుక మనం ఇతరులకంటే విభిన్నంగా ఉంటామా? మనం చన్నీటి స్నానాలు, శారీరక వ్యాయామాలు, నిత్య కవాతులు వంటి ప్రత్యేక లక్షణాలతోటే పెరిగామా?

ఇవేమీ కాదు. తనకే సొంతమైన కాల్పనిక పలాయనతత్వంలో అనుష్క శర్మ చిక్కుకుపోయారు. పైగా తమ భర్తలు, తండ్రులు యుద్ధానికి వెళ్లేటప్పుడు వారి భార్యలు లేదా పిల్లలు ఎలా స్పందిస్తారనే అంశం విషయంలో ఆమె చక్కెర పూత పూసినట్లుగా మాట్లాడారు. సైనికుల తల్లులు దృఢంగా ఉంటారు. తమలోని ఉద్వేగాలను దాచిపెడతారు. ఆ విషయంలో వారు ప్రత్యేకమైన వారే అంటే నేను వ్యతిరేకించను. కానీ వారిలో జాతీయ స్ఫూర్తిని ఆసాంతం కుమ్మరించడం తప్ప.. వారిలో భయం ఉండదని, ఆందోళనలు వారి దరికి చేరవనే స్థాయిలో అనుష్క స్పందిం చారు.

భారతీయ సైనికాధికారి చివరిసారిగా యుద్ధరంగానికి ఎప్పుడు వెళ్లాడు? ఆయన భార్యా పిల్లలు అనుష్క సూచించిన తరహా దేశభక్తికి చెందిన ఉద్వేగాన్ని ఎప్పుడు అనుభూతి చెందారు? కార్గిల్‌ని పూర్తిస్థాయి యుద్ధంగా భావించకుంటే మీరు 1971నాటి యుద్ధకాలానికి వెళ్లాలి. నేను పొరపాటు పడకపోతే అనుష్క ఆనాటికి బహశా జన్మించి ఉండరు. నేను అప్పుడు బోర్డింగ్ స్కూలులో చదువుతుండేవాడిని. కానీ యుద్ధం తలుపులు తట్టగానే మా ప్రపంచం ఒక్కసారిగా తల్లకిందులైంది.

### ఆదిత్య హృదయం



మనం కాస్త నిజాయితీగా ఉందాం. యుద్ధం సంభవించిన మరుక్షణం సైనిక హృదయాలు బద్దలవుతాయి. ఎందుకంటే తమ ప్రియతములు అత్యున్నత త్యాగానికి సిద్ధపడాల్సి ఉందనే ఎరుక సైనికుల భార్యలు, పిల్లలకు ప్రతి క్షణమూ అర్థమవుతుంది. రాబోయే చెడు వార్తను మోసుకొచ్చే టెలిగ్రాం లేక టెలిఫోన్ కోసం భయకంపితులవుతూ ప్రతి రోజూ, ప్రతి గంటా, ప్రతి క్షణం మీరు భయంతో జీవించాల్సి ఉంటుంది. నిజం చెప్పాలంటే భయంకరమైన యుద్ధ రంగంలో కాకుండా, సైన్యంలోనే మరొక క్షేమకరమైన డెస్క్ జాబ్‌లో నాన్న పనిచేస్తే బావుంటుందని మీరు భావించే క్షణాలు కూడా ఎదురవుతాయి.

సైనిక కుటుంబాల మనోభావాలకు పూతమందు పూయడం సులభమే కానీ అది అవివేకం. పైగా ఏ సందర్భంలో అయినా అలా చేయడం తప్పే అవుతుంది. సమాజంలోని ఇతరుల కంటే వారు భిన్నమైన వారని మాయమాటలు చెబితే వారిని మీరు గౌరవించినట్లు కాదు. అది వారిని సమాజం నుంచి దూరం చేస్తుంది, ఎవరికీ లేని ప్రత్యేకతల్లోకి నెడుతుంది. అంతిమంగా వారిని అమానవీకరిస్తుంది. ఎందుకంటే సైనికుల కుటుంబ సభ్యులు కూడా మీకు లాగే నాకు మల్లే రక్తం చిందిస్తారు. వారు బాధలను, భయాన్ని అనుభూతి చెందుతారు. తమ ప్రియతముల నుంచి చాలాకాలం దూరమవుతారు. మన కంటే వారు ధైర్యంగా ఉండవచ్చు. కానీ వారిలోని సాధారణ మానవ లక్షణాలను మీరు గుర్తించ నిరాకరిస్తే వారిలోని గొప్పగుణాలను మీరు గౌరవించినట్లు కాదు.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు
ఈ–మెయిల్ : karanthapar@itvindia.net

# అధునాతన యుద్ధతంత్రమూ... కర్రసామూ!

ఆర్‌ఎస్‌ఎస్ శాఖలు తమ క్యాడర్‌తో క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయించటమే కాకుండా దేశభక్తికి సంబంధించిన పాటలు పాడిస్తుంటాయి. అయితే నేటి యుద్ధాలను మర్చిపోండి. వందేళ్ల క్రితం జరిగిన యుద్ధానికి కూడా ఇలాంటి శిక్షణా కార్యక్రమం ఎందుకూ కొరగాదనే చెప్పాలి. పదాతి దళానికి ఇచ్చే ఆధునిక సైనిక శిక్షణా కార్యక్రమం 400 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. శతాబ్దాల క్రమంలో అది ఒక రూపు తీసుకుంటూ వచ్చింది. ఇప్పుడు ఈ 2018లో గైడెడ్ మిస్సైల్స్ శకంలో అది సైతం ఎందుకూ పనికిరాదనే చెప్పాలి.

అవలోకనం


ఆకార్ పటేల్

రెండు దేశాల మధ్య కీలకమైన యుద్ధం జరిగి 15 ఏళ్లయింది. ఏకపక్షంగా జరిగిన ఆ దురాక్రమణ యుద్ధంలో సద్దాం హుస్సేన్‌ను అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ ఓడించాడు. ఇరాకీ సైన్యం వద్ద ఉన్న కాలం చెల్లిన ట్యాంకులు, యుద్ధ విమానాలు అమెరికన్ సైనిక శక్తి ముందు ఎందుకూ కొరగాకుండా పోయాయి. ఇరు దేశాల సైన్యాలు దాదాపు సమాన సంఖ్యలో –3,50,000 మంది సైనికులు– యుద్ధంలో పాల్గొన్నప్పటికీ అమెరికా సైన్యంలో మరణాల శాతం ఇరాకీ సైన్యంతో పోలిస్తే 110వ వంతు మాత్రమే. అమెరికన్ల యుద్ధ సామగ్రి చాలా అధునాతనమైంది.

ఆయాదేశాలు సైనిక సామగ్రిపై పెట్టే వ్యయాన్ని ప్రధానంగా ట్యాంకులు, యుద్ధ ఓడలు, యుద్ధవిమానాలకే వెచ్చిస్తుంటారు. ఈ సంవత్సరం భారత ప్రభుత్వం కేటాయించిన రక్షణ బడ్జెట్లో దాదాపు లక్ష కోట్ల రూపాయలను ఈ హార్డ్‌వేర్ పైనే వెచ్చిస్తున్నారు. అయితే ఇంత డబ్బు వెచ్చించి కొంటున్న ఆయుధ సామగ్రిని రిపబ్లిక్ డే పెరేడ్ వంటి సందర్భాల్లో తప్ప ఎన్నడూ ఉపయోగించడం జరగదని చాలామంది సైనిక వ్యూహ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రెండు ప్రధాన దేశాల మధ్య భవిష్యత్తులో జరగబోయే యుద్ధం 2003లో జరిగిన ఇరాక్ యుద్ధం కంటే భిన్నంగా ఉంటుంది. ఇరాక్ యుద్ధాన్ని 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంతో పోల్చి చెప్పవచ్చు. ఒక పక్షం మరొక పక్షాన్ని బలప్రయోగంతో ఒప్పించి తను కోరిందల్లా సాధించుకోవచ్చని అభిప్రాయపడినప్పుడే యుద్ధం జరుగుతుంది.

అయితే ఒక్కోసారి హింసతో పనిలేకుండానే ఎదుటి పక్షం మెడలు వంచడం సాధ్యపడవచ్చు. 2016లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందని అమెరికన్ నిఘా సంస్థలు పేర్కొన్నాయి. హిల్లరీ క్లింటన్ ఆ ఎన్నికల్లో ఓడిపోయి, డొనాల్డ్ ట్రంప్ గెలుపొందాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భావించారట. ఈ వ్యవహారంలో రష్యన్లతో ట్రంప్ చేతులు కలిపారని ఆరోపణలు వచ్చాయి కూడా. పుతిన్ అతడి గూఢచారులు అమెరికన్ ఎన్నికల్లో జోక్యం చేసుకుని ప్రభావితం చేశారని నిశ్చయంగా చెప్పవచ్చు.

ఫిబ్రవరి 16న ట్రంప్ న్యాయ శాఖ 13 మంది రష్యన్లపై నేరారోపణ చేసింది. వీరిలో చాలావరకు రష్యాలోని సెయింట్స్ పీటర్స్‌బర్గ్ నగరంలోని ఇంటర్నెట్ రీసెర్చ్ ఏజెన్సీ అనే బృందానికి చెందినవారు. వీరు వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌పై సోషల్ మీడియా ఖాతాలను తెరిచారు. వాస్తవానికి వాటిని రష్యా నుంచి నిర్వహిస్తున్నప్పటికీ అమెరికా నుంచి నిర్వహిస్తున్నట్లు కనిపించేవి. ఈ ఖాతాలు ట్రంప్‌కు అనుకూలంగా ఎన్నికల ఫలితాలను నిర్ణయించడంలో సహాయపడ్డాయని అమెరికన్లు నమ్ముతున్నారు. ట్రంప్ గెలవాలని రష్యా ఎందుకు భావించిందంటే, ప్రపంచంలో రష్యా ప్రభావాన్ని పరిమితం చేసేలా హిల్లరీ క్లింటన్ ఆంక్షలను, విధించవచ్చని అనుమానించడమే. అమెరికాతో ఎలాంటి యుద్ధానికి వెళ్లకుండానే పుతిన్ తాననుకున్నది నెరవేర్చుకున్నారు. సరిహద్దుల్లో యుద్ధమే వస్తే ఆర్‌ఎస్‌ఎస్ కేవలం మూడురోజుల్లోపలే సైనిక బలగాలను మోహరింప జేయగలుగుతుందని, అదే భారత సైన్యానికి ఆరునెలల సమయం పడుతుందని ఆ సంస్థ అధిపతి మోహన్ భాగవత్ అన్నారు. భాగవత్ తన మిలీషియాను సరిహద్దులకు పంపిన తర్వాత అక్కడ అది ఏం చేస్తుందన్నదే నా ఆలోచన. చైనా సైనికులు పర్వతాల మీది నుంచి రైఫిళ్లను చేతుల్లో పట్టుకుని వస్తున్నట్లుగా 1962 నాటి యుద్ధ డాక్యుమెంటరీలను చూసిన తర్వాత భాగవత్ అలా ప్రకటించి ఉంటారా? మదర్ ఇండియాను రక్షించడానికి సంఘ్ అనుయాయులు ఏం చేస్తారనే అంశంపై భాగవత్ ఊహ ఏమిటి?



ఆర్‌ఎస్‌ఎస్ శాఖలు తమ క్యాడర్‌తో క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయించటమే కాకుండా దేశభక్తికి సంబంధించిన పాటలు పాడిస్తుంటాయి. అయితే నేటి యుద్ధాలను మర్చిపోండి. వందేళ్ల క్రితం జరిగిన యుద్ధానికి కూడా ఇలాంటి శిక్షణా కార్యక్రమం ఎందుకూ కొరగాదనే చెప్పాలి. పదాతి దళానికి ఇచ్చే ఆధునిక సైనిక శిక్షణా కార్యక్రమం 400 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. శతాబ్దాల క్రమంలో అది ఒక రూపు తీసుకుంటూ వచ్చింది. ఇప్పుడు ఈ 2018లో గైడెడ్ మిస్సైల్స్ శకంలో అది సైతం ఎందుకూ పనికిరాదనే చెప్పాలి.

ఆధునిక రాజ్యానికి వ్యతిరేకంగా జరిగే యుద్ధంలో మనకు కలిగే ముప్పు ఏదైనా ఉందంటే అది పోరాడే స్వచ్ఛంద సైనికులు లేకపోవడం వల్ల కాదు. ఎందుకంటే ప్రపంచంలోని అతి పెద్ద సైన్యాలలో భారత్ సైన్యం ఒకటి. ఇక యుద్ధ సామగ్రి కొరత అసలే కాదు. ఎందుకంటే మనకు చాలినన్ని ట్యాంకులు, యుద్ధ విమానాలు లేవనడానికీ వీల్లేదు. తగిన టెక్నాలజీ లేకపోవడమే మన అసలు సమస్య. నిజానికి ఇదే ప్రాణాంతకమైన సమస్య. నేటి ఆధునిక రాజ్యం శత్రువు కమ్యూనికేషన్లను నిర్వీర్యం చేయడంమీదే ప్రధానంగా దృష్టి పెడుతుంది. ఇంటర్నెట్‌ను విచ్ఛిన్నపర్చి, బ్యాంకింగ్ వ్యవస్థను కుప్పగూలిస్తే గంటల్లోపే ఒక దేశాన్ని ముంగాళ్లమీదికి తీసుకురావచ్చు.

సైనిక పరంగా చూస్తే కూడా, సరిహద్దుల అవతలినుంచి మన కమ్యూనికేషన్లపై దాడి జరిగితే చాలు దేశం రెక్కలు విరిగిపడినంత స్థితి నెలకొంటుంది. ఉదాహరణకు అమెరికన్ల ఆజమాయిషీలో ఉన్న గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్స్‌పై ఆధారపడుతున్నాం. దీన్ని అందుబాటులో లేకుండా చేస్తే మన యుద్ధ విమానాలు, క్షిపణులు కీలక సమయంలో పనికిరాకుండా పోయే ప్రమాదం ఉంది. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో లక్షలాదిమంది తమ ప్రాణాలు ధారపోయడానికి సంసిద్ధత తెలిపినా పెద్దగా ప్రయోజనం ఉండదు. అధునాతన సంపత్తి లేని దేశాన్ని శత్రువు ఎలాంటి హింసా లేకుండానే సులువుగా లొంగదీసుకోవచ్చు. నేడు యుద్ధతంత్రం మొత్తం దీనిపైనే నడుస్తోంది. దీన్ని అర్థం చేసుకోకపోవడం అనేది సమాచార లేమికి కాకుండా మన పరమ నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంటుంది.

ఆర్‌ఎస్‌ఎస్, మన ప్రధానమంత్రితో సహా ఆ సంస్థ నుంచి తయారవుతున్న వ్యక్తుల ఆలోచనల నాణ్యతపై మనం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం వల్లే నేను ఇలా రాయాల్సి వస్తోంది. ఈ ఆలోచన చాలా పురాతనమైనది. మరీ తేలికగా తీసుకుంటున్నారనిపిస్తుంది. దేశభక్తిని ఇలాంటి ఆలోచనలు, ప్రకటనలు రగుల్కొల్పవచ్చు. దాని లక్ష్యంపట్ల సందేహించనవసరం లేదు. కానీ అలాంటి ఆలోచనల నాణ్యత ప్రమాద హెచ్చరికలు పంపుతోంది. అదే నన్ను భయపెడుతోంది కూడా.

వ్యాసకర్త కాలమిస్టు, రచయిత

## గన్నుకు గన్ను

కన్నుకు కన్ను అనేది ప్రతీకార వ్యూహాలలో ఒకటి కావచ్చు కానీ, దీనికి నాగరిక ప్రపంచంలో అట్టే గౌరవం లేదు. కానీ అమెరికాలో ఒక సెనేటర్ గన్నుకు గన్ను అన్న ప్రతిపాదనను సమర్థిస్తున్నారు. ఈ మధ్య ఫ్లొరిడాలో, పార్క్‌ల్యాండ్ అనేచోట ఉన్న స్టోన్మన్ డగ్లస్ హైస్కూలులో ఒక విద్యార్థి కాల్పులు జరపడంతో పదిహేడు మంది చనిపోయిన సంగతి తెలిసిందే కదా! అసలు ఈ గన్‌ఫ్రీ జోన్లు ఏమిటి? అంటూ ప్రశ్నిస్తున్నారు రిపబ్లికన్ సెనేటర్ డెన్నిస్ బేక్స్‌లే. ఆ కాల్పుల కలకలం నేపథ్యంలో ఇక ఈ విధానానికి స్వస్తి చెప్పి, పాఠశాల ప్రాంగణంలోకి కూడా తుపాకులతో ప్రవేశించే అవకాశం కల్పించే విషయం గురించి తాను రాష్ట్ర చట్టసభలో ప్రతిపాదన ప్రవేశపెడుతున్నట్టు చెప్పారు. ఇది ఆందోళన కలిగించే విషయమే. కానీ ఆ ఆందోళనలో మరిన్ని విషమ నిర్ణయాలు తీసుకుంటే ఎలా? గన్నుకు గన్ను అంటే ఎలా?

## గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం
తిథి శు.తదియ తె.4.02 వరకు (తెల్లవారితే సోమవారం)
నక్షత్రం పూర్వాభాద్ర ప.12.03 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర, వర్జ్యం రా.9.53 నుంచి 11.30 వరకు
దుర్ముహూర్తం సా.4.25 నుంచి 5.10 వరకు
అమృతఘడియలు... లేవు.

## నమాజ్ వేళలు



| | | |
|---|---|---|
| ఫజర్ | : | 5.28 |
| జొహర్ | : | 12.30 |
| అసర్ | : | 4.42 |
| మగ్రీబ్ | : | 6.19 |
| ఇషా | : | 7.32 |

సూర్యోదయం : 6.29
సూర్యాస్తమయం : 5.58
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 270 1083

సాక్షి
జాతీయం / అంతర్జాతీయం
నల్లగొండ
ఆదివారం | ఫిబ్రవరి | 18 | 2018
W



# 'నీరవ్' పాపం మీదే!

## బీజేపీ, కాంగ్రెస్ పరస్పర విమర్శనాస్త్రాలు

- యూపీఏ హయాంలోనే కుంభకోణం.. కాంగ్రెస్ తప్పుదారి పట్టిస్తోంది
- నీరవ్‌తో రాహుల్, సింఘ్వీలకు సంబంధాలు: రక్షణ మంత్రి సీతారామన్
- ఈ కేసులో ఏం జరిగిందో మోదీ సమాధానం చెప్పాలి: రాహుల్
- కుంభకోణం మొత్తంలో యూకో బ్యాంకు వాటా రూ. 2,636 కోట్లు



న్యూఢిల్లీ/ముంబై

పంజాబ్ నేషనల్ బ్యాంకుకు వేల కోట్లు కుచ్చుటోపీ పెట్టిన నీరవ్ మోదీ అండ్ కో విదేశాలకు చెక్కేయగా.. మరోవైపు ఈ పాపానికి బాధ్యులు మీరంటే మీరంటూ బీజేపీ, కాంగ్రెస్‌లు పరస్పర విమర్శల్లో మునిగితేలాయి. ఈ కుంభకోణం యూపీఏ హయాంలోనే జరిగిందని, అయితే ప్రజల్ని తప్పుదారి పట్టించేలా కాంగ్రెస్ పార్టీ అబద్ధాల్ని ప్రచారం చేస్తోందని బీజేపీ ఆరోపించగా.. దేశానికి కాపలాదారుగా ఉన్న మోదీ నిద్రపోతుంటే.. దేశ సంపదను దోచుకుని దొంగలు పరారవుతున్నారని కాంగ్రెస్ విమర్శనాస్త్రాలు సంధించింది. మరోవైపు శనివారం కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) దేశ వ్యాప్తంగా సోదాలు కొనసాగించి రూ. 25 కోట్ల విలువైన ఆభరణాల్ని స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఇంతవరకూ రూ. 5,674 కోట్ల ఆస్తులు సీజ్ చేశామని ఈడీ తెలిపింది.

### నీరవ్‌ను పట్టుకుని తీరుతాం: సీతారామన్

నీరవ్ మోదీ కేసులో కాంగ్రెస్ ఆరోపణల్ని తిప్పికొట్టేందుకు రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను శనివారం బీజేపీ రంగంలోకి దింపింది. ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 'యూపీఏ హయాంలో జరిగిన కుంభకోణాలు ఎన్డీయే హయాంలో బయటకొస్తుంటే.. మోదీ ప్రభుత్వ హయాంలో ఈ కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తోంది. నీరవ్ మోదీ దేశం వదిలి పారిపోవచ్చు. అయితే అతనిపై ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది. నీరవ్‌ను పట్టుకుని తీరుతాం' అని పేర్కొన్నారు. అసలు పాపమంతా కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమై.. రెట్టింపుగా విస్తరించిందని సీతారామన్ ఆరోపించారు. మోసగాళ్లు దేశం వదిలి పారిపోయేందుకు కుట్ర చేయకుండా.. వారిని పట్టుకుంటున్నామని చెప్పారు. ఎన్డీఏ హయాంలో ఆర్థిక నేరగాళ్లు దేశం వదిలి పారిపోతున్నారు కదా! అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. 'పారిపోయారు అంటే వారిని మేం పట్టుకోబోమని అర్థం కాదు. వారిపై చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తు జరుగుతోంది. తప్పకుండా పట్టుకుని తీరుతాం' అని చెప్పారు. నీరవ్ మోదీ నిర్వహించిన ప్రమోషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారని సీతారామన్ ఆరోపించారు. కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ భార్య డైరెక్టర్‌గా ఉన్న అద్వైత్ హోల్డింగ్స్‌కు చెందిన ఆస్తిని.. నీరవ్ నడుపుతున్న 'ఫైర్ స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్' లీజుకు తీసుకుందని ఆమె తెలిపారు. గీతాంజలి జెమ్స్ ఆర్థిక వ్యవహారాలపై 2013లో అభ్యంతరాలు వ్యక్తం చేసిన అలహాబాద్ బ్యాంకు ప్రభుత్వ డైరెక్టర్‌ను రాజీనామా చేయాలని కోరారని, అతని అభ్యంతరాల్ని కనీసం పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు.

### 2017లోనే కుంభకోణం: కపిల్ సిబల్

పంజాబ్ నేషనల్ బ్యాంకులో కుంభకోణానికి బీజేపీదే బాధ్యతని, ఆశ్రిత పక్షపాత ధోరణిని ప్రధాని నరేంద్ర మోదీ వ్యవస్థీకృతం చేశారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ప్రధాని, ఎన్డీఏ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను దాదాపు నాశనం చేశారని, మోదీ నాయకత్వంలో అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ట దెబ్బతింటుందని కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ నిద్రపోతుంటే.. దేశ సంపదతో దొంగలు పారిపోతున్నారని విమర్శించారు. సీబీఐ రెండో ఎఫ్ఐఆర్‌లో నిందితుడికి జారీ చేసిన అన్ని 'లెటర్ ఆఫ్ అండర్ స్టాండింగ్(ఎల్‌వోయూ)'లపై 2017లోనే సంతకం చేసినట్లు ఉందని, కుంభకోణాన్ని అడ్డుకోవడంతో ఎన్డీఏ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నీరవ్, చోక్సీలతో తమ కుటుంబానికి సంబంధాలపై బీజేపీ ఆరోపణల్ని కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ తోసిపుచ్చారు. తన భార్య, కుమారుడు డైరెక్టర్లుగా ఉన్న అద్వైత్ హోల్డింగ్స్‌కి చెందిన కమలా మిల్స్‌ను నీరవ్ కంపెనీ లీజుకు తీసుకుందని ఆయన వివరణ ఇచ్చారు. బీజేపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, తప్పుడు ఆరోపణలు చేసినందుకు సీతారామన్, ఆమె సహచరులపై సివిల్, క్రిమినల్ పరువు నష్టం దావా వేస్తానని సింఘ్వీ హెచ్చరించారు.



ముంబైలో పీఎన్‌బీ మాజీ అధికారి గోకుల్‌నాథ్ శెట్టిని కోర్టుకు తీసుకొస్తున్న దృశ్యం

### 'అంతా నోట్ల రద్దు వల్లే'

ప్రధానిపై రాహుల్ ఆరోపణలు కొనసాగించారు. 'నీరవ్ కేసులో ఏం జరిగిందో ప్రధాని చెప్పాలి. ఏం చర్యలు తీసుకున్నారో వెల్లడించాలి' అని రాహుల్ అన్నారు. నీరవ్‌తో తనకు వ్యక్తిగత సంబంధాలున్నాయన్న బీజేపీ ఆరోపణల్ని ఆయన తోసిపుచ్చారు. 'నోట్ల రద్దుతో ఇదంతా మొదలైంది. ప్రజాధనాన్ని సేకరించి మోదీ బ్యాంకింగ్ వ్యవస్థలో పెట్టారు. నీరవ్ రూ. 20 వేల కోట్ల ప్రజాధనంతో దేశం నుంచి పరారయ్యారు' అని విమర్శించారు.

### 21చోట్ల సోదాలు

శనివారం కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) దాడులు కొనసాగించింది. దేశవ్యాప్తంగా 21 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి రూ. 25 కోట్ల విలువైన వజ్రాలు, ఆభరణాల్ని స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ఇద్దరు పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) అధికారుల్ని సీబీఐ అరెస్టు చేసింది. రిటైర్డ్ డిప్యూటీ మేనేజరు గోకుల్ నాథ్ శెట్టి, సింగిల్ విండో ఆపరేటర్ మనోజ్ ఖారత్‌తో పాటు నీరవ్ తరపున హామీదారుగా ఉన్న హేమంత్ భట్‌ను అదుపులోకి తీసుకుంది. వీరిని ముంబైలోని సీబీఐ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి 14 రోజుల కస్టడీ విధించింది. ఈ కేసులో మరింత మంది పీఎన్‌బీ అధికారుల ప్రమేయం ఉండవచ్చని సీబీఐ కోర్టుకు తెలిపింది. రూ. 280 కోట్ల మోసం జరిగిందని, ఇది రూ. 6 వేల కోట్ల వరకూ ఉండవచ్చని రిమాండ్ రిపోర్టులో సీబీఐ పేర్కొంది. పన్ను ఎగవేత కేసులో ఐటీ శాఖ శనివారం గీతాంజలి జెమ్స్, దాని ప్రమోటర్ మెహుల్ చోక్సీ, ఇతరులకు చెందిన 9 బ్యాంకు ఖాతాల్ని అటాచ్ చేసింది.

### 'పీఎంఓతో కలిసి పనిచేస్తున్నాం'

ఈ కుంభకోణాన్ని పరిష్కరించేందుకు ప్రధాని కార్యాలయంతో కలిసి పనిచేస్తున్నామని ఆర్థిక శాఖ తెలిపింది. పీఎంఓ ఏ నిర్ణయం తీసుకుంటే దానిని ఆర్థిక శాఖ అమలు చేస్తుంది' అని ఆర్థిక శాఖ సహాయ మంత్రి శుక్లా తెలిపారు. పీఎన్‌బీ కేసులో తమ బ్యాంకు వాటా రూ. 2,636 కోట్లు ఉందని యూకో బ్యాంకు తెలిపింది. పీఎన్‌బీ జారీ చేసిన లెటర్ ఆఫ్ క్రెడిట్‌ల ఆధారంగా హాంకాంగ్ బ్రాంచీ ఆ మేర రుణాలిచ్చిందని స్టాక్ ఎక్స్ఛేంజీకి తెలిపింది.



అధిక రక్తపోటును తగ్గించే మిథైల్‌డోపా ఔషధం వల్ల టైప్-1 మధుమేహం వచ్చే అవకాశం 60 శాతం తగ్గుతుందని తాజా అధ్యయనంలో తేలింది. పిల్లలు, గర్భిణీల్లో అధిక రక్తపోటును తగ్గించేందుకు ఈ ఔషధాన్ని వినియోగిస్తున్నారు.

## నీరవ్‌కు ద్వంద్వ పౌరసత్వం!



నీరవ్ మోదీ పాస్‌పోర్టును విదేశాంగ శాఖ రద్దు చేసినా.. అతనికి ద్వంద్వ పౌరసత్వాలు ఉండవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. నీరవ్, అతని సోదరుడు నిశాల్‌లు బెల్జియంలో పుట్టి పెరిగారు. నిఘా వర్గాల కథనం మేరకు నీరవ్ భారతదేశ పాస్‌పోర్టును వదులుకుని బెల్జియం పాస్‌పోర్టును సంపాదించినట్లు తెలుస్తోంది. నీరవ్ మాత్రం తాను భారతీయ పౌరుడినేనని గతంలో పేర్కొన్నాడు. గుజరాత్‌కు చెందిన అతను ఫైర్‌స్టార్ డైమండ్ పేరిట ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాడు. ప్రఖ్యాత వార్టన్ బిజినెస్ స్కూలులో చేరి మధ్యలోనే చదువుకు స్వస్తి చెప్పాడు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ 2015లో న్యూయార్క్‌లో నీరవ్ స్టోర్‌ను ప్రారంభించారు.



## ఘనంగా బాహుబలి అభిషేకోత్సవం

మైసూరు (శ్రావణ బెళగొళ): కర్ణాటకలోని హాసన్ జిల్లా శ్రావణ బెళగొళలో బాహుబలి 88వ మహామస్తకాభిషేకాల్లో ప్రధాన ఘట్టమైన అభిషేకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. 12 ఏళ్లకోసారి నిర్వహించే మహామస్తకాభిషేకాన్ని చూసేందుకు వేలాదిగా జనం తరలివచ్చారు. రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య పవిత్ర జలంతో బాహుబలిని అభిషేకించారు. అనంతరం జైన మునులు, భక్తులు బిందెలలోని పవిత్ర జలాలతో విగ్రహాన్ని అభిషేకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సీఎం హోదాలో మహామస్తకాభిషేకాల్లో తొలిసారి పాల్గొన్నాననీ, ఇది తన జీవితంలో మర్చిపోలేని ఘట్టమని సీఎం వ్యాఖ్యానించారు.

## మార్కెట్‌లోకి సెల్‌కాన్ కొత్త మోడల్



తిరుపతి: దేశీ మొబైల్స్ తయారీ సంస్థ సెల్‌కాన్ తన 9వ వార్షికోత్సవం సందర్భంగా UniQ పేరుతో కొత్త మోడల్‌ను శనివారం మార్కెట్‌లోకి విడుదల చేసింది. రూ.7,999కు లభించే ఈ మొబైల్‌లో 3 జీబీ ర్యామ్, 32 జీబీ ఇంటర్నల్ మెమరీ, 16 ఎంపీ రియర్ కెమెరా, 8 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 5 అంగుళాల డిస్‌ప్లే స్క్రీన్ తదితర ప్రత్యేకతలున్నాయని సెల్‌కాన్ చైర్మన్ గురుస్వామి చెప్పారు. తిరుపతిలోని సెల్‌కాన్ ప్లాంట్‌లో సిబ్బంది సమక్షంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఈ ఫోన్‌ను ఆవిష్కరించారు.

## ప్రచురణ కర్తలు.. సాంస్కృతిక రాయబారులు



న్యూఢిల్లీ: ప్రచురణకర్తలు దేశ సాంస్కృతిక రాయబారుల్లాంటి వారని ఎమెస్కో పబ్లిషర్స్ అధినేత ధూపాటి విజయకుమార్ అన్నారు. రచయితలకూ, ప్రజలకూ మధ్య వారధిలా ఉంటూ పుస్తకాల్లో నిక్షిప్తమై ఉండే విజ్ఞాన వ్యాప్తికి ప్రచురణకర్తలు దోహదం చేస్తారని ఆయన చెప్పారు. శనివారం ఇక్కడి కేంద్ర సాహిత్య అకాడమీలో 'భారతీయ సాహిత్యంలో ప్రచురణ కర్తల పాత్ర' అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. దేశంలోని వివిధ భాషల ప్రచురణకర్తలతో కేంద్ర సాహిత్య అకాడమీ ఏటా ఒక సమ్మేళనం ఏర్పాటు చేసి వారి మధ్య ఒప్పందాలకు వీలు కల్పించాలని సూచించారు. జ్ఞానపీఠ ఫౌండేషన్ నిర్దేశకుడు లీలాధర్ మాండ్లోయి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డి.కె. ఏజెన్సీస్ అధినేత రమేశ్ మిట్టల్, డీసీ పబ్లిషర్స్ అధినేత రవి డీసీ తదితరులు మాట్లాడారు.

## 21న మదురైలో కమల్ పార్టీ ప్రకటన



సాక్షి, చెన్నై: ప్రముఖ సినీనటుడు కమల్‌హాసన్ తమిళనాడు పర్యటనకు సర్వం సిద్ధమైంది. 21న రామేశ్వరం నుంచి మదురై జిల్లాలోని ఒత్తకడై వరకూ పర్యటించనున్న కమల్ అదే రోజు పార్టీ పేరు, సిద్ధాంతాలను ప్రకటించడంతో పాటు జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ నెల 21న ఉదయం దివంగత రాష్ట్రపతి కలాం నివాసం నుంచి కమల్ పర్యటన మొదలుకానుంది. ఉదయం కలాం పాఠశాలను సందర్శించాక జాలర్ల సంఘాల నేతలతో కమల్ మాట్లాడతారు. రామనాథపురం, పరమకుడి జంక్షన్, మానామదురైలలో జరిగే సభలలో ప్రసంగిస్తారు.

## హెలికాప్టర్ క్రాష్ ల్యాండింగ్: 13 మంది మృతి

మెక్సికో సిటీ: భూకంపం వచ్చిన ప్రాంతంలో పర్యటించేందుకు మెక్సికో హోంమంత్రి హెలికాప్టర్‌లో వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో 13 మంది దుర్మరణం పాలయ్యారు. వారిలో ముగ్గురు చిన్నారులు, ఐదుగురు మహిళలున్నారు. శుక్రవారం మెక్సికో హోం మంత్రి అల్ఫోన్సో నవరెట్, ఓక్సాక స్టేట్ గవర్నర్ అలెజాండ్రో మురాత్‌లు సైనిక హెలికాప్టర్‌లో వెళ్తుండగా దాన్ని అత్యవసర పరిస్థితుల్లో ల్యాండ్ చేయాల్సి వచ్చింది. దీంతో హెలికాప్టర్ దిగిన ప్రాంతంలో ఉన్న 12 మంది అక్కడికక్కడే మరణించగా మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయారు. మంత్రి, గవర్నర్లు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు.

## నేడు మహారాష్ట్రలో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం మహారాష్ట్రలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం ముంబైకి చేరుకోనున్న మోదీ..నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ పోర్టులోని నాలుగో కంటైనర్ టెర్మినల్‌ను జాతికి అంకితం చేస్తారని అధికార వర్గాలు వెల్లడించాయి. అనంతరం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్‌లో ప్రసంగించి, ముంబై వర్సిటీలోని వధ్వానీ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి కర్ణాటకకు బయలుదేరుతారు. ఆ రాత్రికి ప్రధాని బెంగళూరులో బస చేస్తారు. 19వ తేదీన శ్రావణబెళగొళలో బాహుబలి మహా మస్తకాభిషేక ఉత్సవాల్లో పాల్గొంటారు. విద్యుదీకరించిన మైసూరు–బెంగళూరు రైలు మార్గాన్ని ప్రారంభించనున్నారు.

## మార్చి 16 నుంచి ప్లీనరీ

- కాంగ్రెస్ ప్లీనరీ తేదీలు ఖరారు
- సీడబ్ల్యూసీ ఎన్నికపై సందిగ్ధం



స్టీరింగ్ కమిటీ భేటీలో సోనియా, రాహుల్

సాక్షి ప్రతినిధి, న్యూఢిల్లీ: ఏఐసీసీ ప్లీనరీ ముహూర్తం ఖరారైంది. ఢిల్లీలో వచ్చే నెల 16, 17, 18వ తేదీల్లో జరిగే ఈ సమావేశాల్లో పార్టీ భవిష్యత్ దిశానిర్దేశం ఖరారవుతుందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్‌సింగ్ సూర్జేవాలా వెల్లడించారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ శుక్రవారం సెంట్రల్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ)ని రద్దుచేసి, 34 మందితో కూడిన స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. శనివారం రాహుల్‌తో పాటు పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌లతో కూడిన స్టీరింగ్ కమిటీ సమావేశమై ప్లీనరీ తేదీలను ఖరారు చేసింది. సీడబ్ల్యూసీలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలతోపాటు వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఉంటుందని రాహుల్ చెప్పినట్లు సమాచారం. స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే ప్లీనరీకి పీసీసీ ప్రతినిధులతోపాటు, రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు కలిపి దాదాపు 20వేల మంది హాజరవుతారని అంచనా. 2019 ఎన్నికల్లో నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు అనుసరించాల్సిన వ్యూహాన్ని ఈ సందర్భంగా నేతలకు రాహుల్ వివరిస్తారు. అయితే, ప్లీనరీలోనే సీడబ్ల్యూసీని ఎన్నుకుంటారా లేక తర్వాత నామినేట్ చేస్తారా అనే విషయంలో సందిగ్ధం ఏర్పడింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండాలని మొదట్నుంచీ చెబుతున్న రాహుల్ గాంధీ..ఎన్నికల ద్వారా సీడబ్ల్యూసీని ఏర్పాటు చేయాలని భావిస్తుండగా సీనియర్ నేతలు మాత్రం నామినేట్ చేయాలంటూ ఆయనపై ఒత్తిడి తెస్తున్నారు. సీడబ్ల్యూసీలోని 25 మందిలో కనీసం సగం మందిని ఎన్నుకోవాలని పార్టీ నిబంధనలు చెబుతున్నప్పటికీ.. గాంధీ కుటుంబానికి చెందిన వారసులకు పార్టీపై సహజంగా పూర్తి స్థాయి పట్టు ఉండటంతో నామినేట్ చేస్తూ వస్తున్నారు. పీవీ నరసింహారావు, సీతారాం కేసరి హయాంలో మాత్రం సీడబ్ల్యూసీకి ఎన్నికలు జరిపారు.

## ఏడుగురు విద్యార్థుల దుర్మరణం

సాక్షి, ముంబై: కారు అదుపు తప్పడంతో అందులో షికారుకు బయలుదేరిన 8 మంది విద్యార్థుల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన మహారాష్ట్రలో చోటుచేసుకుంది. నాగ్‌పూర్‌లోని హిస్లాప్ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు శుక్రవారం మధ్యాహ్నం ఎర్టిగా కారులో షికారుకు బయలుదేరారు. నాగ్‌పూర్–అమరావతి రోడ్డుపై హైల్యాండ్ పార్క్ ప్రాంతంలో వేగంగా వెళ్తున్న వీరి కారు అదుపు తప్పడంతో డివైడర్‌ను బలంగా ఢీకొని పక్కనే నిలిపి ఉంచిన ట్రక్కు కిందకు దూరిపోయిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు యువతులు సహా ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. కారులో మద్యం, సిగరెట్లు లభించినప్పటికీ.. విద్యార్థులు మద్యం సేవించారన్న దానిపై ఎలాంటి స్పష్టతా లేదన్నారు.



భార్యాపిల్లలతో ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న కెనడా ప్రధాని ట్రూడో

## భారత్‌కు చేరుకున్న కెనడా ప్రధాని

న్యూఢిల్లీ: ఏడురోజుల పర్యటనలో భాగంగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కుటుంబ సమేతంగా శనివారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో భేటీ కానున్న ట్రూడో రక్షణ, ఉగ్రవాదంసహా పలు కీలకాంశాలపై చర్చించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ట్రూడో 18న తాజ్‌మహల్‌ను సందర్శిస్తారు. మరుసటి రోజు గుజరాత్‌లోని సబర్మతీ ఆశ్రమాన్ని, గాంధీనగర్‌లోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శిస్తారు. అనంతరం 20న ప్రముఖ వ్యాపారవేత్తలు, సినీ నిర్మాతలతో ముంబైలో సమావేశమవుతారు. 21న స్వర్ణదేవాలయాన్ని సందర్శించనున్నారు.

## ఆన్‌లైన్‌లో రైళ్లు, బోగీల బుకింగ్

న్యూఢిల్లీ: పెళ్లి వేడుకలకు, విహార యాత్రలకు ఇకమీదట రైల్వే బోగీలను, ప్రత్యేక రైళ్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని రైల్వే బోర్డు తెలిపింది. 'సింగిల్ విండో బుకింగ్' విధానంలో ఫుల్ టారిఫ్ రేట్ (ఎఫ్‌టీఆర్) చెల్లించి బుక్ చేసుకోవచ్చని ఐఆర్‌సీటీసీ తెలిపింది. ఇలాంటి బుకింగ్‌లపై 30 శాతం సేవా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సెక్యూరిటీ డిపాజిట్ కింద ప్రతి బోగీకి రూ.50,000 చెల్లించాలి. గతంలో కోచ్‌లు, రైళ్లను బుక్ చేసేందుకు సంబంధిత స్టేషన్ సూపర్‌వైజర్, స్టేషన్ మాస్టర్‌ను సంప్రదించాలి. ప్రయాణవివరాలన్నీ ఎఫ్‌టీఆర్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది. డబ్బులు డిపాజిట్ చేశాక రసీదు ఇస్తారు. అయితే ఈ విధానమంత గందరగోళంగా ఉందని, దీన్ని సవరించాలని ఫిర్యాదులు రావడంతో కొత్త విధానం తెచ్చారు.

## మోదీ చెప్పినందుకే..

### సీఎం పళనిస్వామి వర్గంలో విలీనంపై పన్నీర్‌సెల్వం



సాక్షి ప్రతినిధి, చెన్నై: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచనల మేరకే ఏఐఏడీఎంకే పార్టీలోని తన వర్గాన్ని, సీఎం పళనిస్వామి వర్గంలో విలీనం చేసినట్లు తమిళనాడు డిప్యూటీ సీఎం ఓ. పన్నీర్ సెల్వం(ఓపీఎస్) వెల్లడించారు. తేని పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన పార్టీ నేతల సమావేశంలో ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. శశికళతో విభేదించి ధర్మ యుద్ధం జరుపుతున్న సమయంలో ప్రధాని మోదీని కలిసినట్లు చెప్పారు. అయితే, పార్టీ పదవి చేపడతానని ప్రధానికి తెలపగా, ఆయన మాత్రం మంత్రివర్గంలోనే చేరాలని సలహా ఇచ్చారన్నారు. అనంతరం రెండు వర్గాల విలీనంతో మంత్రి పదవి చేపట్టినట్లు చెప్పారు. అమ్మ దయవల్లే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం దక్కిందన్నారు. ఆ గౌరవం తనకు చాలుననీ, పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. శశికళ, టీటీవీ దినకరన్ కారణంగా తాను పడిన కష్టాలు, సంక్షోభం మరొకరు ఎదుర్కొని ఉంటే ఎప్పుడో ఆత్మహత్య చేసుకుని ఉండేవారనీ, అమ్మ కోసమే ఇవన్నీ భరించాననీ తెలిపారు. అయితే, ప్రధానితో భేటీ ఎప్పుడు జరిగిందనే విషయం మాత్రం ఓపీఎస్ చెప్పలేదు. జయలలిత మరణం, తదనంతర పరిణామాలతో ఏఐఏడీఎంకే పార్టీ పన్నీరు సెల్వం, పళనిస్వామి నాయకత్వాల కింద రెండుగా చీలి, తిరిగి ఒక్కటయ్యాయి.

## 'ఉగ్ర'రహిత ప్రపంచం కావాలి

- ఇరాన్ అధ్యక్షుడితో చర్చల అనంతరం మోదీ
- ఐరాస మండలిలో శాశ్వత సభ్యత్వానికి రౌహానీ మద్దతు




రాష్ట్రపతి భవన్‌లో రౌహానీకి స్వాగతం పలుకుతున్న కోవింద్, మోదీ

న్యూఢిల్లీ: భారత్, ఇరాన్‌లు ఉగ్రవాద రహిత ప్రపంచాన్ని కోరుకుంటున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం అన్నారు. ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనతో సమావేశమైన మోదీ పలు అంశాలపై విస్తృత చర్చలు జరిపారు. అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. అనంతరం రౌహానీతో కలిసి మోదీ సంయుక్త విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. అక్కడ మోదీ మాట్లాడుతూ ఉగ్రవాదం, తీవ్రవాదం, మత్తు పదార్థాల రవాణా, సైబర్ నేరాలు తదితరాలను ప్రోత్సహిస్తున్న శక్తులను నిలువరించేందుకు ఇరు దేశాలూ కట్టుబడి ఉన్నాయన్నారు. ఇరాన్‌లో భారత్ అభివృద్ధి చేస్తున్న చాబహార్ నౌకాశ్రయాన్ని ఆయన స్వర్ణ ద్వారంగా అభివర్ణించారు. రౌహానీ మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు విషయంలో ఇరాన్, భారత్ ఉమ్మడి వైఖరిని అవలంబిస్తున్నాయని అన్నారు. భారత్, ఇరాన్‌ల మధ్య రాజకీయ, రాయబారాలకు మించిన చారిత్రక సంబంధం ఉందని రౌహానీ అన్నారు. ప్రాంతీయ సమస్యలను రాజకీయ చర్యలు, రాయబారాలతోనే పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రపంచంలోని శక్తిమంతమైన దేశాలతో కలసి తాను కుదుర్చుకున్న అణు ఒప్పందానికి ఇరాన్ ఎప్పటికీ లోబడి ఉంటుందని రౌహానీ అన్నారు. ఈ ఒప్పందం రద్దయితే అమెరికా చింతించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి అనుకూలంగా రౌహానీ మాట్లాడారు. 130 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు భద్రతా మండలిలో వీటో అధికారాలు ఎందుకు లేవనీ, అణు బాంబులు కలిగిన వారికి కూడా వీటో అధికారాలు ఉన్నాయంటూ ఆయన భారత శాశ్వత సభ్యత్వానికి మద్దతు పలికారు.

### 9 ఒప్పందాలపై సంతకాలు

ఉగ్రవాదం, భద్రత, వాణిజ్యం, ఇంధనం తదితరాల అంశాలపై చర్చల అనంతరం ఇరు దేశాల మధ్య 9 ఒప్పందాలు కుదిరాయి. చాబహార్ నౌకాశ్రయంలో కార్యకలాపాలను భారత్ నిర్వహించేందుకు అవసరమైన ఒప్పందం, ద్వంద్వ పన్నులు, పన్నుల ఎగవేతను నివారించడం, రాయబార పాస్‌పోర్టులు కలిగిన వారికి వీసాల నుంచి మినహాయింపు నివ్వడం, వైద్యం, ఇంధన రంగాలకు సంబంధించిన ఒప్పందాలు వాటిలో ఉన్నాయి. ఇరు దేశాల అధికారులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ తొమ్మిదింటితో పాటు రౌహానీ పర్యటన సందర్భంగా మరో 4 ఒప్పందాలు కూడా ఇరు దేశాల మధ్య కుదిరాయని భారత విదేశాంగ శాఖ అధికారులు చెప్పారు. జమ్మూ కశ్మీర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న అంశం మోదీ, రౌహానీల చర్చల్లో ప్రస్తావనకు వచ్చిందా అని ప్రశ్నించగా, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ప్రపంచానికి తెలుసునంటూ అధికారులు పరోక్షంగా సమాధానమిచ్చారు.

## ఎన్నికల్లో రష్యా జోక్యం నిజమే!



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యంపై జరుగుతున్న విచారణ కీలక మలుపు తిరిగింది. ఎన్నికలకు అంతరాయం కలిగించే కుట్రతో పాటు రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్‌ను గెలిపించేందుకు సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించారని ఆరోపిస్తూ 13 మంది రష్యన్లు, 3 సంస్థలపై (రష్యా ప్రభుత్వ మద్దతున్న ఇంటర్నెట్ రీసెర్చ్ ఏజెన్సీ–ట్రోల్ ఫామ్' సహా) నేరారోపణలు నమోదయ్యాయి. అమెరికా వ్యవస్థ సక్రమంగా పనిచేయకుండా వారంతా కుట్ర పన్నారని ఆరోపణలు చేశారు. రష్యా జోక్యంపై స్పెషల్ కౌన్సెల్‌గా విచారణ జరుపుతున్న ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ రాబర్ట్ ముల్లర్ ఈ మేరకు శుక్రవారం ఫెడరల్ ప్రభుత్వం తరపున ఆరోపణలు నమోదు చేశారు. కాగా, ప్రచారంలో మా బృందం ఎలాంటి తప్పులు చేయలేదు. ఎవరితోనూ కుమ్మక్కు కాలేదు' అని అధ్యక్షుడు ట్రంప్ ట్వీటర్‌లో అన్నారు.

అమెరికాలోని ఆల్ ఫస్ట్ అనే బ్యాంకులో 2002లో ఓ కుంభకోణం జరిగింది. ఈ కుంభకోణం విలువ రూ.4,449 కోట్లు. జాన్ రుస్నాక్ అనే నోట్ల వ్యాపారి ప్రధాన నిందితుడు. ఏడు న్నరేళ్ల పాటు శిక్ష కూడా అనుభవించాడు.




## ఎరక్కపోయి.. ఇరుక్కుని!



అలెగ్జాండర్ జెఫర్సన్ డెల్గాడో.. ఓ అత్యాచార కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. అమెరికాలోని పెరూకు చెందిన 28 ఏళ్ల అలెగ్జాండర్ పేరుమోసిన దొంగ కూడా. కాస్త తెలివిగలవాడే. ఇంతకీ ఇతడు ఏం చేశాడంటే. పోలీసుల కళ్లు కప్పి జైలు నుంచి పారిపోయాడు. పైగా అతడు ఉన్న జైలు అలాంటిలాంటి జైలు కాదు.. పెరూలో చాలా కట్టుదిట్టమైన జైలు. మరెలా తప్పించుకున్నాడో తెలుసా.. అలెగ్జాండర్ సోదరుడు గియాన్ కార్లో ఇద్దరూ కవలలు. ఓ రోజు అలెగ్జాండర్‌తో ములాఖత్ అయ్యేందుకు గియాన్ కార్లో జైలుకు వచ్చాడు. కొద్దిసేపు మాట్లాడుకున్న తర్వాత అలెగ్జాండర్ సెల్‌లోకి ఇద్దరూ వెళ్లారు. అక్కడ ఉన్న మరో ఖైదీ గియాన్‌కార్లోకు ఏదో ద్రవాలు ఇవ్వడంతో కళ్లు తిరిగిపడిపోయాడు. వెంటనే అలెగ్జాండర్ తన సోదరుడి దుస్తులు మార్చుకుని మెల్లగా జారుకున్నాడు. మెలకువ వచ్చిన గియాన్ కార్లో జైలు అధికారులకు అసలు విషయం చెప్పాడు. అయితే పారిపోయేందుకు అబద్ధం చెబుతున్నాడని, ఏదో కుట్ర పన్నుతున్నాడని వినిపించుకోలేదు. అయితే చాలాసార్లు ఇదే విషయాన్ని చెప్పడంతో అధికారులు వేలిముద్రలు.. కంటిపాపలను పోల్చి చూడటంతో అసలు విషయం బయటపడింది. సీసీటీవీ ఫుటేజీలలో రికార్డయిన దృశ్యాల ద్వారా కూడా ధ్రువీకరించుకున్నారు. లిమాలోని కాల్లలో అనే పట్టణంలో ఇంట్లో ఉండగా.. ఎట్టకేలకు పోలీసులు అలెగ్జాండర్‌ను పట్టుకున్నారు. పాపం సొంత సోదరుడే కదా.. ఓసారి చూసొద్దామనుకున్న గియాన్‌కార్లోకు దిమ్మదిరిగి ఉంటుంది!

## ఆఫ్రికాలో ఎక్కువ కాలం పనిచేసిన అధ్యక్షులు...




## టీఆర్‌ఎస్ ఎంపీలు చవటలు, దద్దమ్మలు


పొన్నం ప్రభాకర్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణను అవమానించే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడినా కనీసం నోరెత్తకుండా ఉన్న టీఆర్‌ఎస్ ఎంపీలు చవటలు, దద్దమ్మలని కాంగ్రెస్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. వారికి గాజులు, పసుపు, కుంకుమ పంపే రోజులు దగ్గర పడ్డాయన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీఆర్‌ఎస్ ఎంపీలకు మాట్లాడటం చేతగాక పోతే రాజీనామాలు చేసి ఇంట్లో కూర్చోవాలన్నారు. తన ప్రసంగం చివర్లో 'జై ఆంధ్ర'అన్న ఎంపీ కవితను చూసి తెలంగాణ అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని పొన్నం ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ కలిసిన తర్వాత దేశంలోనే రాష్ట్రం నంబర్‌వన్ అని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. మోదీ సర్కారు కేసీఆర్‌ను అంతగా పొగుడుతుంటే ఇక రాష్ట్రంలో బీజేపీ శాఖ ఎందుకు, మూసేసుకోవచ్చు కదా అని ఎద్దేవా చేశారు. కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ ఆకాంక్షలను మోదీ కించ పరుస్తుంటే టీఆర్‌ఎస్ ఎంపీలు మౌనంగా ఉండటం సిగ్గుచేటన్నారు.

### కంది మద్దతు ధర పెంచండి: చాడ

సాక్షి, హైదరాబాద్: కంది కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.4,600కు పెంచాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి శనివారం డిమాండ్ చేశారు. ప్రస్తుతం కందులకు రూ. 2 వేలు కూడా రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళారీలు రైతుల రక్తాన్ని తాగుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదన్నారు. ఆర్మూర్‌లో ఎర్రజొన్న రైతులు చేస్తున్న ఆందోళనతోనైనా ప్రభుత్వం కళ్లు తెరవాలన్నారు. టీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా మద్దతు ధరల కోసం స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని కోరారు. శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన వ్యవసాయ రుణ విమోచన కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మద్దతు ధరలపై నిర్లక్ష్యం వహిస్తే రైతు ఉద్యమాలు మరింత ఉధృతంగా జరుగుతాయని హెచ్చరించారు.

### రాష్ట్ర ఓటర్ల జాబితా వెల్లడించొద్దు

కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరనున్న టీపీసీసీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గాల్లో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సవ్యంగా జరగడం లేదని, తుది ఓటర్ల జాబితా వెల్లడిని వాయిదా వేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్(సీఈసీ)ను కోరనున్నట్లు టీపీసీసీ వర్గాలు శనివారం తెలిపాయి. ఈ మేరకు ఆ పార్టీ పీసీసీ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి నేతృత్వంలోని బృందం సోమవారం సీఈసీని కలిసి వినతి పత్రం సమర్పించనుంది. టీఆర్‌ఎస్ అధికార దుర్వినియోగంతో అర్హులైన ఓటర్లను తొలగించిందని, అనేక అవకతవకలు జరిగాయని కమిషన్ దృష్టికి తీసుకెళ్లనుంది.

# కాంగ్రెస్ శంఖారావం!

**ఈ నెల 26 నుంచి బస్సుయాత్ర ● ఎన్నికల వేడి రగిల్చిన టీపీసీసీ ● వైఎస్సార్ పాదయాత్ర ప్రారంభించిన చేవెళ్ల నుంచి మొదలు**

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేడిని రగిలించింది. 2019 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యాచరణ ప్రకటించింది. బస్సుయాత్ర, పాదయాత్ర, రథయాత్రల పేరుతో మూడు రకాల కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఒకేసారి ఈ యాత్రలను ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు శనివారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన టీపీసీసీ ముఖ్య నేతల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సీఎల్పీ నేత జానారెడ్డి, మండలిలో ప్రతిపక్ష నేత షబ్బీర్‌అలీ, సీనియర్ నేతలు గీతారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, సబితా ఇంద్రారెడ్డి, పొన్నం ప్రభాకర్, మల్లురవి, పలు జిల్లాల పార్టీ అధ్యక్షులు ఇందులో పాల్గొన్నారు. బస్సుయాత్ర ఎప్పుడు చేపట్టాలన్న దానిపై సమావేశంలో దాదాపు 2 గంటల పాటు చర్చించారు. దీంతోపాటు పలువురు నేతలు నిర్ణయించిన ప్రకారం బస్సుయాత్రతోపాటు పాదయాత్రలు, రథయాత్ర నిర్వహించాలని నేతలు అభిప్రాయపడినట్టు తెలిసింది.

**వైఎస్సార్ అడుగు జాడల్లో..**

ఫిబ్రవరి 26వ తేదీ నుంచి బస్సుయాత్ర చేపట్టాలని టీపీసీసీ నిర్ణయం తీసుకుంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర ప్రారంభించిన చేవెళ్ల నుంచే బస్సు యాత్ర ప్రారంభించాలని నిర్ణయించింది. 26 నుంచి నాలుగు రోజుల పాటు ఆరు నియోజకవర్గాల్లో బస్సుయాత్ర నిర్వహిస్తారు. మార్చి 1 నుంచి 3 తేదీ మధ్య హోలీ పండుగ, పెళ్లిళ్లు ఎక్కువగా ఉండటం వల్ల.. ఆ మూడు రోజుల పాటు విరామం ఇవ్వనున్నారు. తిరిగి 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు బస్సు యాత్ర నిర్వహిస్తారు. ఫిబ్రవరి 26 నుంచి 3 రోజుల పాటు చేవెళ్ల, వికారాబాద్, తాండూర్, సంగా రెడ్డి, జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్‌లలో ఈ యాత్ర జరుగుతుంది. తర్వాత 4వ తేదీ నుంచి మరో 16 నియోజకవర్గాల్లో యాత్ర నిర్వహి స్తారు. మొత్తంగా మొదటి దఫాలో 22 నియోజకవర్గాల్లో యాత్ర జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం రెండో విడతగా మిగతా 97 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర జరపాలని టీపీసీసీ ముఖ్యులు నిర్ణయించారు.

### మే నెలలో పాదయాత్రలు

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం అటు బస్సు యాత్ర జరుగుతుండగానే పాదయాత్ర సైతం ప్రారంభించాలని టీపీసీసీ ముఖ్యులు నిర్ణయించారు. మే 15వ తేదీ నుంచి రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిలు వేర్వేరుగా పాదయాత్రలు చేపట్టనున్నారు. భట్టి ఖమ్మంలోని తన నియోజకవర్గం నుంచి, మాజీ ఎంపీ పొన్నం కరీంనగర్ నుంచి, ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి యాత్ర ప్రారంభించనున్నారు. వీహెచ్ రథయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా యాత్ర నిర్వహించనున్నారు.

### జూన్ 1న భారీ సభ

ఏకకాలంలో జరిగే బస్సుయాత్ర, పాదయాత్ర, రథయాత్రలన్నీ జూన్ 1వ తేదీలోపు హైదరాబాద్‌కు చేరుకునేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించాలని యోచిస్తున్నారు. అయితే ఈ సభను హైదరాబాద్‌లో నిర్వహించాలా? లేక వరంగల్‌లోనా అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని టీపీసీసీ తెలిపింది. తెలంగాణ ఏర్పాటైన రోజునే సెంటిమెంట్‌గా సభ నిర్వహించేందుకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది.

### ప్రభుత్వ విద్యను పటిష్టం చేద్దాం: కడియం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుండగా, అక్షరాస్యతలో మాత్రం వెనుకబడి ఉండడం దురదృష్టకరమని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు, అక్షరాస్యతలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు, ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పర్చేందుకు ఉపాధ్యాయులంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్ల హాజరు శాతాన్ని మెరుగుపర్చేందుకు, రానున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు, ప్రభుత్వబడులు మన బడులని భావించి ఉపాధ్యాయులు పనిచేయాలనే ఉద్దేశంతో శనివారం సచివాలయంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

**జాతీయ సగటు కన్నా తక్కువ**

అక్షరాస్యతలో జాతీయ సగటు 77 శాతంకాగా, రాష్ట్ర సగటు 66 శాతం మాత్రమే ఉందని కడియం ఆందోళన వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు తీసుకొచ్చేందుకు సమష్టిగా పనిచేయాలన్నారు. ఉపాధ్యాయుల సంఘం జేఏసీల నేతలు సర్వోత్తమరెడ్డి, భుజంగరావు, రవి, పీఈటీల అసోసియేషన్ అధ్యక్షుడు సోమేశ్వరరావు, హెడ్ మాస్టర్ల సంఘం అధ్యక్షుడు ఆడమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ లేని కారం.. అచ్చమైన అల్లం

**8 రకాల సుగంధ ద్రవ్యాల ఉత్పత్తికి ఉద్యాన సంస్థ శ్రీకారం**

● 2,400 టన్నులు ఉత్పత్తి టార్గెట్





సాక్షి, హైదరాబాద్: కారం, పసుపు సహా వివిధ రకాల సుగంధ ద్రవ్యాల కల్తీ నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించేందుకు ఉద్యానాభివృద్ధి సంస్థ శ్రీకారం చుట్టింది. కారం, పసుపుతో పాటు అల్లం, వెల్లుల్లి, అల్లం వెల్లుల్లి మిశ్రమం, చింతపండు ముద్దలు.. చింతపండు, ధనియాల పొడులు వంటి 8 రకాల సుగంధ ద్రవ్యాలను నాణ్యంగా అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన సంస్థ (సీఎస్ఐఆర్) ఆధ్వర్యంలోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధన సంస్థ (సీఎఫ్‌టీఆర్ఐ)తో ఒప్పందం చేసుకుంది. సీఎఫ్‌టీఆర్‌పై సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ఆధారంగా తొలుత హైదరాబాద్‌లోని జీడిమెట్లలో రెండెకరాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేసింది. రూ. 10.62 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ప్రాజెక్టు ప్రాథమిక పనులు ఇప్పటికే మొదలయ్యాయి. ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించి ఆధునిక యంత్రాలకు టెండర్లు పిలిచి కంపెనీలను ఖరారు చేయనున్నారు.

**జీడిమెట్లలో పైలట్‌గా..**

కల్తీలేని సుగంధ ద్రవ్యాలు అందించేం దుకుగాను సీఎం కేసీఆర్ గతేడాది తెలంగాణ ఉద్యానాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సీఎం ఆదేశాలతో సీఎఫ్‌టీఆర్ఐతో ఉద్యాన సంస్థ ఒప్పందం చేసుకొని పైలట్ ప్రాజెక్టు కింద ప్రణాళిక రూపొందించింది. ప్రాజెక్టులో భాగంగా తొలుత 2,400 టన్నులు ఉత్పత్తి చేసి ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయించనున్నారు. ప్రజల స్పందనను బట్టి జిల్లాల్లోనూ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించనున్నారు. జీడిమెట్ల ప్రాసెసింగ్ యూనిట్లలో కారం, పసుపు పొడులు 650 మెట్రిక్ టన్నుల చొప్పున.. అల్లం, వెల్లుల్లి, అల్లం వెల్లుల్లి మిశ్రమం, చింత పండు ముద్దలను 64 మెట్రిక్ టన్నుల చొప్పున ఉత్పత్తి చేయనున్నారు. చింత పండు పొడి 250, ధనియాల పొడి 900 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేస్తారు.

**ధరలూ ఖరారు**

డీపీఆర్‌లో 8 రకాల సుగంధ ద్రవ్యాల ధరలనూ సీఎఫ్ టీఆర్ఐ ప్రస్తావించింది. బయటి మార్కెట్లో లభించే కల్తీ ఉత్పత్తులకన్నా చౌక ధరలకే, లాభనష్టాలకు తావు లేకుండా వీటిని విక్రయించనున్నారు.

| పదార్థం | కిలో (రూ.లలో) |
|---|---|
| కారం పొడి | 137 |
| పసుపు పొడి | 118 |
| అల్లం ముద్ద | 101 |
| వెల్లుల్లి ముద్ద | 115 |
| అల్లం-వెల్లుల్లి ముద్ద | 108 |
| చింతపండు ముద్ద | 161 |
| చింతపండు పొడి | 142 |
| ధనియాల పొడి | 115 |

సీఎఫ్‌టీ ఆర్ఐ సాంకేతికతతో నాణ్యమైన, స్వచ్ఛమైన సుగంధద్రవ్యాలు అందించడమే తమ ఉద్దేశ మని ఉద్యానాభివృద్ధి సంస్థ ఎండీ వెంకట్రామి రెడ్డి తెలిపారు. ఈ 8 రకాల పంటలను రైతులతో ప్రత్యేకంగా సాగు చేయించి కొనుగోలు చేస్తామని, తర్వాత ప్రాసెసింగ్ చేసి వినియోగదారులకు విక్రయిస్తామని చెప్పారు. స్వచ్ఛమైన సుగంధ ద్రవ్యాలను ఐదారు నెలల్లో అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు.

# ఏ పంటకూ గిట్టుబాటు ధర ఉండదు

**ఈ దుర్మార్గపు సర్కారును సాగనంపుదాం**

**ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పిలుపు**

- ఒక్క హామీ నెరవేర్చకుండా చంద్రబాబు మోసం చేశారని మండిపాటు
- అడుగడుగునా సమస్యలు విన్నవించిన జనం
- పొగాకుకు పదేళ్ల నాటి ధర కూడా లేదని అన్నదాతల ఆవేదన
- శనగ, కందుల ధర సగానికి పడిపోయిందని వాపోయిన వైనం
- మనందరి ప్రభుత్వం రాగానే గిట్టుబాటు ధర కల్పిస్తాం..
- నవరత్నాలతో పేదలందరినీ ఆదుకుంటామని జననేత హామీ




శనివారం ప్రకాశం జిల్లా వల్లేటివారిపాలెం వద్ద ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు తమ సమస్యలు చెప్పుకుంటున్న పొగాకు రైతులు

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి :

'నాలుగేళ్ల చంద్రబాబు పాలనలో మనంలో ఏ ఒక్కరం సంతోషంగా లేము.. అధికారం కోసం ఎన్నికలప్పుడు ఈ పెద్ద మనిషి చెప్పిన మాటలు నమ్మి.. రైతులు, డ్వాక్రా అక్కచెల్లెమ్మలు అప్పుల పాలయ్యారు.. కొత్తగా రుణాలు పుట్టక అల్లాడిపోతున్నారు.. ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అన్ని వర్గాల వారికి చేసిన మోసాలు, అన్యాయాల గురించి విస్తృతంగా ప్రచారం చేయండి.. ఈ దుర్మార్గపు సర్కారును సాగనంపుదాం' అని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శనివారం 90వ రోజు ఆయన ప్రకాశం జిల్లా కందుకూరు నియోజక వర్గం వల్లేటివారిపాలెం, పోలినేనివారి పాలెంలో తనను కలిసి సమస్యలు చెప్పుకున్న రైతులు, మహిళలనుద్దేశించి మాట్లాడారు. పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనందరి ప్రభుత్వం రాగానే అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**ధరలు సగానికి పడిపోయాయన్నా..**

'పొగాకు పంటకు పదేళ్ల క్రితం ఉన్న ధరే ఇప్పుడూ ఇస్తున్నారన్నా.. శనగ, కంది పంటలకు పోయిన ఏడాది ఉన్న ధర ఈ ఏడాది సగానికి పడిపోయిందన్నా.. గత ఏడాది ప్రకాశం జిల్లాలో మీరు ధర్నా చేశాక మాత్రం కాస్త ధర ఇచ్చారన్నా' అని రైతులు జగన్‌కు వివరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద మనం ధర్నాలు చేస్తే గానీ ఈ ప్రభుత్వంలో పంటలకు గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేదని జగన్ అన్నారు. గిట్టుబాటు ధర తెచ్చుకునేందుకు ఈ దుర్మార్గపు ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామని రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పొగాకు రైతులు తమ కష్టాలను జననేతకు విన్నవించారు. 'ఈ ప్రాంతంలో బోర్లలో నీళ్లు సరిగా పడవు. 70 శాతం వర్షాధార పంటలే. సొంత పొలమైతే ఎకరం సాగుకు రూ.70 వేలు ఖర్చు అవుతుంది. గిట్టుబాటు కావాలంటే క్వింటాకు రూ.15 వేలు ధర పలకాలి. ఇప్పుడు కనీసం రూ.10 వేలు, రూ.11 వేలకు మించి పలకడం లేదు. పదేళ్ల క్రితం వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వచ్చిన ధర కూడా ఇప్పుడు రావడం లేదు. పదేళ్లనాడు క్వింటా పొగాకు రూ.10 వేలు ఉండింది. ఆనాడు డీఏపీ బస్తా రూ.500 ఉంటే.. ఈ రోజు రూ.1200 అయింది. కానీ పంట ధర మాత్రం పెరగలేదు. ప్రభుత్వంలోని పెద్దలు కొందరు వ్యాపారులతో కుమ్మక్కై ధర లేకుండా చేస్తున్నారు. ఒక్క పొగాకే కాదన్నా.. మినుములు, కందులు, శనగలకు కూడా ధర లేదు. గతేడాది శనగలు క్వింటాల్ రూ.9 వేలుండేవి. ఇప్పుడు రూ.4 వేలే అంటున్నారు. రూ.8 వేలు ఉన్న కందులు ఇప్పుడు మూడున్నర వేలకొచ్చాయి. ఏడాది క్రితం కేంద్ర మంత్రి వచ్చినప్పుడు పొగాకుకు రూ.4 వేలు ప్రోత్సాహకం ఇస్తామన్నారు. ఇంత వరకు ఇవ్వలేదు. సాగు చేస్తే గిట్టు బాటు ధర లేక నష్టం వస్తోంది. వేయకపోతే బ్యారెన్ రెన్యువల్ కోసం రూ.20 వేలు కట్టాలి. బ్యారెన్ లైసెన్స్ వెనక్కి తీసుకోమంటే తీసుకోవడం లేదు' అని కష్టాలు చెప్పుకున్నారు. ప్రతి పంటకు గిట్టుబాటు ధర కోసం మనమందరం ఈ ప్రభుత్వంపై గట్టిగా ఒత్తిడి తెద్దామని వారికి జగన్ ధైర్యం చెప్పారు. మన ప్రభుత్వం రాగానే అన్ని పంటలకు మంచి ధర వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు.

### ఎలా మోసపోయారో అందరికీ చెప్పండి..

పోలినేనివారిపాలెం సమీపంలోకి పాదయాత్ర చేరుకోగానే పలువురు మహిళలు జగన్ వద్దకు వచ్చి సమస్యలు ఏకరవు పెట్టారు. అందరి సమస్యలనూ ఓపికగా విన్న జగన్.. 'చంద్రబాబునాయుడు ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చేసిన మోసాలను, అన్యాయాలను విస్తృతంగా ప్రచారం చేయాలి.. దేవుని ఆశీస్సులు, మీ అందరి సహకారంతో రేపు మనందరి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవరత్నాలతో అందరినీ ఆదుకుంటాం.. ఈ చిట్టితల్లులను (అక్కడున్న పిల్లలను చూపిస్తూ) వారి తల్లులు బడులకు పంపితే ఏటా రూ.15 వేలు ఇస్తాం. ఎందుకిస్తామో తెలుసా? ఈ చిట్టి తల్లులు రేపు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలంటే వారు బడులకు వెళితేనే గట్టి పునాదులు పడతాయి. వీరు డాక్టర్లు, ఇంజనీర్లు అయినప్పుడే మన బతుకులు బాగు పడతాయి. అందుకే అన్న వచ్చాక తల్లులందరికీ రూ.15 వేలు ఇస్తాడని గట్టిగా చెప్పండి. డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఎన్నికల నాటికి ఎంత రుణం ఉందో అంత మొత్తాన్ని నాలుగు విడతల్లో వారి చేతికే ఇస్తాం అని కూడా చెప్పండి. ఇవాళ చంద్రబాబు సర్కారు బ్యాంకులకు వడ్డీ డబ్బులు కట్టకపోవడంతో రైతులకు, డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీ రుణాలు అందడం లేదు. మన ప్రభుత్వం రాగానే సున్నా వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పండి. రేపు మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ పింఛన్ రూ.2 వేలు చేస్తాం. నా మనవడు (జగన్) వస్తాడు.. రూ.2 వేలు పింఛన్ ఇస్తాడు అని చెప్పండవ్వా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 45 ఏళ్లకే పింఛన్ ఇస్తామని కూడా చెప్పండి. వయస్సు తగ్గించడం వల్ల ఎక్కువ మందికి పింఛన్లు వస్తాయి. ఎక్కువ మందికి మేలు జరుగుతుంది. అందుకోసం మనందరి ప్రభుత్వం రావాలని దేవుడికి మొక్కండి' అని కోరారు.

### ఎలాంటి త్యాగానికైనా సిద్ధం

ఏపీ సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి బ్యూరో: 'నా జీవితంలో రాజీపడను, తెలుగు జాతికి అన్యాయం జరిగితే ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉంటా' అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.గుంటూరు జిల్లా నరసరావుపేట నియోజక వర్గంలో శనివారం మధ్యాహ్నం కోటప్పకొండలో ఆయన రోప్‌వే, టూరిజం కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నరసరావుపేట మండలం కాకానిలో జెఎన్‌టీయూ భవనాలకు శంకుస్థాపన చేసి బహిరంగ సభలో మాట్లాడారు. నాడు హేతుబద్ధత లేకుండా విభజన చేశారన్నారు. రాజ్యసభలో గట్టిగా వ్యతిరేకిస్తేనే ప్రత్యేక హోదా, ఇంకొన్ని అదనంగా ఇస్తామని చెప్పారని, మూడున్నరేళ్లు అయినా పూర్తి సహకారం అందలేదన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇది 5కోట్ల జనాభాకు సంబంధించిన విషయమన్నారు. మనం చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తున్నామన్నారు.రాష్ట్రానికి మంచి చేయడం కోసం బిజెపీతో టీడీపీ పొత్తు పెట్టుకొందని పేర్కొన్నారు. ఇప్పటికి 29 సార్లు ఢిల్లీ వెళ్లి అందరినీ కలిసినా సరైన న్యాయం జరగలేదని చెప్పారు. చివరి బడ్జెట్‌లోనూ ఏపీకి అన్యాయం జరగడంతో మౌనంగా ఉండ లేకపోతున్నానని, పార్లమెంట్‌లో టీడీపీ ఎంపీలు కేంద్రాన్ని గట్టిగా నిలదీస్తున్నారని తెలిపారు. పోరాటంలో వెనుకాడేది లేదని, ఇది తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని చెప్పుకొచ్చారు.. విభజన చట్టంలో పెట్టిన, రాజ్యసభలో ఇచ్చిన హామీలు నేరవేర్చాలని స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల మాదిరి మనం అభివృద్ధి చెందేవరకు చేయూత నివ్వాలని పేర్కొన్నారు. మనకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. అనాడు కాంగ్రెస్ అన్యాయం చేస్తే, నేడు బిజెపీ పూర్తిగా న్యాయం చేయలేదన్న బాధ ఉందన్నారు.

**ప్రజలు ఆవేదనతో ఉన్నారు**

అన్యాయం జరిగిందని రాష్ట్ర ప్రజలు ఆవేదనతో ఆవేశంలో ఉన్నారని చెప్పారు. విభజన నాటి తరహాలో మరలా ఉద్యమం తలెత్తే పరిస్థితి కనిపిస్తోందన్నారు. విభజన హామీలను తప్పక నేరవేర్చాలని డిమాండ్ చేశారు.

**90వ రోజు**

17-02-2018, శనివారం
పోకూరు,
ప్రకాశం జిల్లా




### నాన్నగారి ఆరోగ్యశ్రీ స్ఫూర్తిని దేదీప్యమానంగా వెలిగించి తీరాలి

ఉదయం శిబిరం నుంచి బయటకు రాగానే కోటేశ్వరమ్మ అనే అక్క 'అన్నా.. మేము పాస్ పుస్తకాలు పెట్టి బంగారం లోను కింద రూ.87,000 తీసుకున్నాం. ఎన్నికల ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తానంటే ఆశపడ్డాం. ఇప్పటిదాకా ఒక్క పైసా మాఫీ కాలేదు. అధికారుల చుట్టూ తిరిగాం, కలెక్టర్‌ను కలిశాం. అమరావతి దాకా వెళ్లి అక్కడా పెద్దోళ్లకు విన్నవించాం. తిరగడానికే ఖర్చులు తడిసి మోపెడయ్యాయి. ఆఖరుకు బంగారం వేలం వేస్తారని తెలిసి, బయట అప్పు తీసుకుని వడ్డీతో సహా బ్యాంకులో కట్టాం. మబ్బుల్ని చూసి ముంతలో నీళ్లు ఒలకబోసుకున్నట్లయింది మా పరిస్థితి.. అంటూ ఆ అక్క చెబుతుంటే.. అయ్యో పాపం అనిపించింది.

సంపత్ అనే సోదరుడిదీ కోటేశ్వరమ్మ కథే. బ్యాంకులో బంగారం పెట్టి రూ.లక్షన్నర లోను తీసుకున్నాడట. రుణమాఫీ కింద మొదటి విడత రూ.25 వేలు ఇచ్చినట్లు రుణ ఉపశమన పత్రం కూడా అందుకున్నాడు. అది పట్టుకుని బ్యాంకుకు పోతే.. ఇంకా రాలేదంటారట. అధికారుల దగ్గరకు పోతే మేం డబ్బులు వేశాం.. బ్యాంకులకు వెళ్లమంటారట. తిరిగి తిరిగి విసిగిపోయాడట. ఈ రుణమాఫీ అంతా మోసం సార్.. ఆయనగారి హామీ నమ్మిన పాపానికి నా లక్షన్నర లోను కాస్తా.. వడ్డీలతో కలిపి రూ.మూడు లక్షలు దాటిందంటూ ఆ సోదరుడు చెబుతుంటే.. ఎన్ని బతుకుల్లో బండలు పడ్డాయిరా దేవుడా అనిపించింది.

వీవీపాలెం దగ్గర పొగాకు రైతులు కలిశారు. పొగాకు సేద్యం చేసినందుకు ఏటా నష్టాలేనట. మా లైసెన్స్‌లు తిరిగిచ్చేస్తాం పరిహారమివ్వండి.. పొగాకు సేద్యం ఎత్తేస్తాం.. అని చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. నాన్నగారి హయాంలో పొగాకు సరాసరి ధర రూ.127 ఉంటే.. దాదాపు పదేళ్ల తర్వాత, సాగు ఖర్చులన్నీ రెట్టింపయ్యాక కూడా ఇప్పుడు సరాసరి ధర రూ.116 అంటే.. రైతుకెంత నష్ట మో ఆలోచించండి సార్.. అంటూ వారు లెక్కలేసి మరీ చెప్పారు.

కందుకూరువాసి 21 ఏళ్ల ప్రవీణ్‌కుమార్ కథ కలచివేసింది. నడుం వంగిపోయి, కళ్లు ఉబ్బిపోయిన ప్రవీణ్ నన్ను చూడగానే కంటతడి పెట్టుకున్నాడు. 'అన్నా.. మా కష్టాలు పగవాడికీ రాకూడదు. నాకు తలసీమియా. మా అక్కా ఈ జబ్బుతోనే చనిపోయింది. బంగారు షాపులో గుమస్తాగా పనిచేస్తున్న నాన్నకు నా వైద్యం ఖర్చులు తలకు మించిన భారమయ్యాయి. వారానికోసారి రక్తం ఎక్కించుకోవాలి. రోజూ మందులు వాడాలి. మందుల ఖర్చే ఏడాదికి రూ.లక్షవుతోంది. నా కోసం మా నాన్న పడుతున్న యాతన చూసి.. ఎందుకు పుట్టించావురా దేవుడా.. అనిపిస్తోంది. గతంలో నాకు అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు లక్షలాది రూపాయల ఆపరేషన్‌ను ఉచితంగా చేయించిన మీ నాన్నగారు మా పాలిట దేవుడు. మాలాంటోళ్లకు ఎంతో మేలు చేసేలా నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తామని చెప్పారు మీరు. చాలా సంతోషం అనిపిస్తోంది' అంటూ చేయి పట్టుకున్నాడు. నాన్నగారి ఆరోగ్యశ్రీ స్ఫూర్తిని దేదీప్యమానంగా వెలిగించి తీరాలి. ఇలాంటి వారి కన్నీళ్లు తుడిచి తీరాలనుకుంటూ ముందుకు అడుగులేశాను.

ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగ వేయండి.. అంటూ రైతులకు భరోసాగా చెప్పారు. తీరా పంటచేతికొచ్చాక ధరలు పతనమైపోతే.. ఆ రైతులు ఇప్పుడు ఎవరిని నిలదీయాలి? ఆదుకోవాల్సిన ప్రభుత్వ పెద్దలే వ్యాపారులతో కుమ్మక్కై ధరల పతనానికి కారణమైతే.. ఆ రైతుల గోడు ఎవరికి చెప్పుకోవాలి? కంచే చేను మేస్తుంటే కాపాడేదెవరు?

వైఎస్ జగన్

సాక్షి ఫ్యామిలీ
నేను శక్తి
సాక్షి
నల్లగొండ, ఆదివారం, 18-2-2018

కాపాడవలసిన చేతులు... ప్రేమించాల్సిన చేతులు
ఊతం కావలసిన చేతులు... భరోసా ఇవ్వాల్సిన చేతులు
మాటిమాటికీ లేస్తుంటే...
బుసలు కొడుతుంటే.. కాటేస్తుంటే...
అలాంటి చేతులకు సంకెళ్లు వేయాల్సిందే
ఇనుప గాజులు తొడగాల్సిందే.

సాక్షి తలపెట్టిన మహోద్యమం, మహిళోద్యమం అయిన 'నేను శక్తి' లో భాగంగా గతవారం అంతా 'లైంగిక వివక్ష'పై కేస్ స్టడీలు ఇచ్చిన 'ఫ్యామిలీ'.. ఈరోజు నుంచి 'గృహహింస'పై ప్రత్యేక కథనాలను అందిస్తోంది.

# నీ చేతికి ఇనుప గాజులు

> జీవితంలో ఎన్ని అపజయాలనైనా ఎదుర్కోవచ్చు.. కాని నీకు నువ్వు ఓటమికి లొంగిపోకు!
>
> - మాయా ఏంజెలో



# భార్యను కొట్టేవాడు



● ఇంటర్వ్యూ కౌసల్య, గాయని

ఫొటో: శివ మల్లాల

పెళ్లంటే అందరి అమ్మాయిల్లాగే నేనూ ఎన్నో కలలు కన్నాను. ఒక కొత్త జీవితాన్ని ఊహించి ఆ ఇంట్లో అడుగుపెట్టాను. అన్ని విధాలా నన్ను చూసుకునే, ప్రేమించే వ్యక్తి ఉన్నాడనే భరోసాతో వెళ్లాను. కానీ పెళ్లయిన పదహారో రోజే అత్తారింట్లో అందరి ముందు కొట్టాడు. పెళ్లిలో మా అమ్మ మర్యాదలు సరిగా చేయ లేదని. నేను టెన్త్‌క్లాస్‌లో ఉన్నప్పుడే నాన్న చనిపోయారు హఠాత్తుగా. ఏజీ ఆఫీస్‌లో పనిచేసేవారు. మేం ముగ్గురం పిల్లలం. నాకు ఒక చెల్లి, తమ్ముడు. అమ్మే కష్టపడి పెంచింది మమ్మల్ని. ''మా అమ్మను ఒక్క మాట కూడా అనొద్దు'' అని నేను అన్నందుకు నన్ను కొట్టాడు. దవడ ఇప్పటికీ నొప్పిగానే ఉంటుంది. ఆరోజే అనుకున్నాను ఇంక ఇది వద్దు అని. అయితే విడాకులు తీసుకొని ఇంటికెళితే అమ్మకు ఎంత కష్టం? పెళ్లి కావల్సిన చెల్లి ఉంది. సొసైటీ ఏమనుకుంటుంది? అనే ఆలోచన వెనక్కిలాగింది. అయినా ''నాకు వద్దు. నేను వెళ్లిపోతా''అని చెప్పా. అప్పుడు మా మామగారు.. ''అమ్మాయి చెప్పింది కరెక్టే. సరిగ్గా చూసుకోగలిగితే చూసుకో. లేదంటే నేనే దగ్గరుండి డివోర్స్ ఇప్పిస్తాను'' అని అన్నారు. ఆ మాటకు ''లేదు, ఇంకోసారి ఈ మిస్టేక్ జరగదు. ఇది నాకు కావాలి'' అని తను అన్నాడు. క్షమించాను. కాని అది క్లోజ్ కాలేదు. అతను చెయ్యి ఎత్తుతూనే వచ్చాడు. ఒక సారి మా అత్తగారితో కూడా షేర్ చేసుకున్నా. ''మన ఇళ్లల్లో కొత్తేం కాదు ఇది.. నువ్వే కొంచెం చూసీ చూడనట్టు పో'' అని చెప్పారు ఆమె. చూసీచూడనట్టూ వెళ్లా. తర్వాత నాకు తెలిసిందేంటంటే.. అతను ఇంకో అమ్మాయితో ఉన్నాడు.. వాళ్లకు సంతానం కూడా ఉందని.

**టామ్‌బాయ్‌లా..**

మా నాన్నే కొట్టలేదెప్పుడూ నన్ను. సింగింగ్‌తో చదువులో బీగ్రేడ్ వచ్చిన రోజూ పల్లెత్తు మాటనలేదు. ''బాధపడకురా.. నీకు చాలా స్ట్రెన్త్ ఉంది'' అంటూ ఎంకరేజ్ చేయడం తప్ప. పైగా నన్ను ఓ టామ్‌బాయ్‌లా పెంచారు. సైకిల్ తొక్కేదాన్ని. స్పోర్ట్స్ బాగా ఆడేదాన్ని. సింపుల్‌గా, స్ట్రాంగ్‌గా ఉండడం ఆయనకు ఇష్టం. అలాగే పెంచాడు. నిజానికి మా మామగారు, మా నాన్న ఇద్దరూ కొలీగ్స్. చిన్నప్పటి నుంచీ చూసిన వాళ్లే. పాడడం నచ్చే నన్ను చేసుకున్నాడు అతను (భర్త). ఫస్ట్‌లో చాలా ఎంకరేజ్ చేశాడు కూడా. అలాంటిది ఒక్కసారిగా ''నీ ఫొటోలు చూడు ఎట్లా ఉన్నాయో? నీ బిహేవియర్ చూడు ఎట్లా ఉందో? నీకు ఎవడో ఉన్నడంట కదా..'' అంటూ మొదలుపెట్టాడు. సామరస్యంగా మాట్లాడదామని ట్రై చేసినా సాగనిచ్చే వాడు కాదు. కొట్టడమే. ఆయన ఇంటికొస్తున్నాడంటనే దడ వచ్చేది. ''ఎందుకిలా బిహేవ్ చేస్తున్నావ్?'' అని అడిగితే నా మీద రాంగ్ ఎలిగేషన్స్ వేయడం స్టార్ట్ చేశాడు. ఎక్కడికి వెళ్లినా ఆయనను తీసుకునే వెళ్లేదాన్ని. అయినా అలా మాట్లాడేవాడు. ఉన్నట్టుండి అప్రోచ్ అయి కొట్టేవాడు. పోలీసుల దగ్గరకు వెళ్లా.. ''ఏం జరిగిందో నాతో చెప్పట్లేదు. ఆయనను ఎవరో ఇన్‌ఫ్లుయెన్స్ చేస్తున్నారు. మా ఇద్దరినీ కూర్చోబెట్టి కౌన్సిలింగ్ ఇవ్వండి'' అని.

**చంపేస్తామని బెదిరించారు**

సూపర్ సింగర్ 7 నాకు పెద్ద చాలెంజ్. అప్పుడే అమ్మకు క్యాన్సర్, ఆయన గొడవలు స్టార్ట్ చేయడం అన్నీ ఒకేసారి. చాలా కుంగిపోయా. ఎందుకంటే ఆమే నాకు సపోర్ట్. బాధ తొలిచేసేది. ఒకసారి మా బావగారు అంటే ఆయన పెద్దనాన్న కొడుకు వాళ్లు వచ్చారు ఇంటికి మా సమస్యను సాటవుట్ చేద్దామని. వాళ్లందరి ముందూ కొట్టాడు రక్తంకారేలా. వాళ్లు ఆయన్ని ఆపకపోతే నేను చచ్చిపోయేదాన్ని ఆ రోజు. మా బాబుకి అప్పుడు ఆరేళ్లు. 'అమ్మను కొట్టొద్దు నాన్నా. ప్లీజ్ కొట్టొద్దు నాన్నా' అంటూ వాళ్ల నాన్న కాళ్లు పట్టుకున్నాడు. నా దగ్గరకు వచ్చి 'అమ్మా కొట్టుకోకండి అమ్మా... కలిసి ఉండండి అమ్మా..' అని వాడు ఏడుస్తుంటే నా కడుపు తరుక్కుపోయింది. నా తలంతా గాయాలే. మా బావగారు వాళ్లే ఐస్ క్యూబ్స్ ఇచ్చి ''వెళ్లి అమ్మాయికి పెట్టరా'' అన్నారు. ఆయన తలకు ఐస్‌క్యూబ్స్ అద్దుతుంటే ''ఎందుకిలా చేస్తున్నావ్? నిన్నేం ఇబ్బంది పెట్టను. చెప్పుకోవడానికి నాకెవరూ లేరు'' అని బతిమాలాను. అయితే తెల్లవారి ఈ మాటలనే పట్టుకుని హేళన చేస్తుంటే అనుకున్నాను ఇంక చాలు అని. మాట్లాడ్డానికి కూడా ట్రై చేయక మళ్లీ పోలీసుల దగ్గరకు వెళ్లా. ''కేసులేమీ లేకుండా ఒకసారి ఆయనను పిలిచి మాట్లాడండి'' అని రిక్వెస్ట్ చేశా. కంప్లయింట్లు ఇచ్చి, పదిమందికీ తెలిసి అల్లరి కాకుండా లోపలే పరిస్థితి చక్కదిద్దుకుందామనే నా ప్రయత్నం అప్పటికీ. అందుకే ఆయన మీద డొమెస్టిక్ వయలెన్స్ కేసు వేయాలనే ఆలోచన కూడా రాలేదు. కాని ఇప్పుడనిపిస్తోంది. అప్పుడే ఆ పని చేసుండాల్సింది అని. ఆయనతో ఉన్న ఆమె పేరు బయటపెడితే చంపేస్తామని బెదిరించారు ఇద్దరూ. భయపడి అప్పుడు కేస్ ఫైల్ చేశాను.

**ఒక్కో రీజన్‌తో..**

భరించడానికి కూడా ఒక హద్దు ఉంటుంది. భరించడం కూడా ఒక శాపం. ఒక్కసారి చెయ్యి ఎత్తిన మగవాడు మళ్లీ మళ్లీ ఎత్తుతూనే ఉంటాడు. ఇది నా అనుభవంతో చెప్తున్న సత్యం. వెన్ థింగ్స్ ఆర్ గోయింగ్ రాంగ్.. దాని వెనక కారణం ఏంటో గ్రహించాలి. మరీ పాజిటివ్ ఆటిట్యూడ్ కూడా మంచిది కాదు. నెమ్మదిగా ఆయనే మారతాడని, చెల్లెలి పెళ్లికావాలని, అమ్మకు మాట రాకూడదని, సమాజం ఏమనుకుంటుందో నని.. తర్వాత బాబు ఉన్నాడని ఒక్కో రీజన్‌తో కామ్‌గా ఉన్నా. తర్వాత నా వల్ల కాలేదు. మన దేశంలో స్త్రీత్వం అంటే డిపెండెన్సీ.. అదే అందం అంటూ ఆడపిల్లలను పెంచుతారు. కాని మనకు కావల్సింది ఆత్మవిశ్వాసం, ధైర్యం! నా చేయి పట్టుకొని నా కొడుకు.. ఎదురుగా జీవితమనే సముద్రం.. ఒంటరిగా ఆ సముద్రాన్ని ఈదాలనే వాస్తవం భయపెట్టినప్పుడు, రేపేంటి? అన్న ప్రశ్న కలవరం పుట్టిస్తే నావలా కనిపించేది ఆత్మస్థైర్యమే. సెల్ఫ్ పిటీలోకి పడిపోయి ఎమోషనల్ అయిపోతే ముందుకు వెళ్లలేం. ఆర్థిక ఇబ్బందులున్నాయి. కలిసి ఉన్నప్పుడు భర్త, నేను వేరువేరు అనుకోం కదా. నా అకౌంట్స్, ఐటీ రిటర్న్స్ అన్నీ ఆయనే చూసుకునేవారు. అలా ఆస్తీ ఆయనే చూసుకున్నారు. అయినా నాకు న్యాయం జరుగుతుందన్న ఆశ ఉంది. ఇలాంటి రోజు ఒకటి వస్తుందని కలలో కూడా అనుకోలేదు. కొట్టినా, తిట్టినా పడ్డాను. సెలబ్రెటీగా నేనెప్పుడూ బతకలేదు. ఇంట్లో అన్ని పనులు చేసే రికార్డింగ్‌కి వెళ్లేదాన్ని. ఆయన స్నేహితులొస్తే వండిపెట్టేదాన్ని. అత్తింట్లో అందరికీ మర్యాద ఇచ్చాను. నా కొడుకు వ్యాక్సినేషన్ దగ్గర్నుంచి స్కూల్లో చేర్పించేదాకా అన్నీ నేనే చూసుకున్నా ఇండిపెండెంట్‌గా. ఎక్కడా ఏ లోపం చేయలేదే? ఎందుకు నన్ను ఇంత మోసం చేయడం? ఇప్పుడు నా జీవితం నేను జీవిస్తున్నా. నేను ఇంత బలంగా.. సంతోషంగా.. నవ్వుతున్నానంటే కారణం నా కొడుకే. వాడు క్రికెట్ బాగా ఆడతాడు. పొద్దున్నే అయిదు గంటలకు కోచింగ్‌కు తీసుకెళ్తా. నేను నా కొడుకు మీద పెడుతున్న శ్రద్ధను చూసి వాళ్ల నాన్నే జెలసీ ఫీలయ్యి ''నువ్వు నీ కొడుకును పెంచినట్టు మా అమ్మ నన్ను పెంచి ఉంటే నేనిట్లా తయారయ్యేవాడిని కాను'' అని అంటుండేవాడు. నాకున్న గొడవల్లో నాకు వచ్చిందాన్ని మరిచిపోకుండా ఉండడానికే సంగీత అకాడమీ. అదే నా ఆత్మసంతృప్తి. పాడడంలోనే నాకు మనశ్శాంతి.

**మన హక్కు మనమే..**

ఎవరో వస్తారు.. ఏదో సాయం చేస్తారు అనుకుంటూ ఎదురు చూసే రోజులు పోయాయి. నీకు నువ్వే అన్నీ. మన హక్కును మనమే కాపాడుకోవాలి. మన చాయిస్‌ను మనం పర్స్యూ చేసుకోవాలి. ఇబ్బందిని ధైర్యంగా చెప్పాలి. ఇలాంటి క్యాంపెయిన్స్ వల్ల సమాజం ఎడ్యుకేట్ అవుతుంది.

ఇంటర్వ్యూ: **సరస్వతి రమ**

# డొమెస్టిక్ వయలెన్స్ యాక్ట్



ఇ. పార్వతి, అడ్వకేట్, ఫ్యామిలీకౌన్సిలర్

మనదేశంలో గృహహింస చట్టం 2006 నుంచి అమల్లోకి వచ్చింది. ఒక్కొక్క ఉపశమనానికి ఒక్కో కోర్టుని ఆశ్రయించకుండా అన్ని ఉపశమనాలకు ఒకే చట్టం అనేది ఇందులోని ముఖ్యమైన విషయం. స్త్రీలపై జరిగే మానసిక, శారీరక, ఆర్థిక, లైంగిక వేధింపుల నుంచి ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది. అన్ని హింసల స్వరూప స్వభావాలను చర్చించి, విశదీకరించింది చట్టం. సహజీవనాన్నీ గుర్తించింది. ఇదొక శుభపరిణామం.. మహిళలకు ఆశాకిరణం!

**ది బెస్ట్:** మహిళలు పోరాడి సాధించుకున్న ఈ చట్టం చాలా గొప్పది. ప్రభుత్వం కాస్త దృష్టి పెడితే దిబెస్ట్ అవుతుంది. మధ్యంతర ఉత్తర్వులు ఆర్థికపరంగా, నివాసపరంగా, కస్టడీ పరంగా, రక్షణపరంగా వెనువెంటనే వస్తున్నాయి. కేసుల పరిష్కారమే ఆలస్యమవుతోంది. ఉత్తర్వుల సత్వర అమలుకు చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. డీవీ (డొమెస్టిక్ వయలెన్స్) చట్టం వచ్చాక 498ఏ కేసుల సంఖ్య కొంత శాతం తగ్గింది.

**సపరేట్ కోర్టులు కావాలి:** డీవీ కేసులను విచారించడానికి సపరేట్ కోర్టులను ఏర్పాటు చేయాలి. క్రిమినల్ కేసులలో ఎఫ్ఐఆర్ లాంటిదే డీవీ కేసులలో డీఐఆర్. చట్టప్రకారమైతే కొన్ని గుర్తింపు ఉన్న ఎన్‌జీఓలు గృహహింస జరిగిన చోటుకు వెళ్లి, విచారించి ఒక సమగ్ర నివేదిక ఇవ్వాలి. దాని ఆధారంగానే అధికారులు తదుపరి చర్యలు తీసుకొని కోర్టుకు పంపాలి. కాని ఇది సవ్యంగా జరగడంలేదు. యాంత్రికంగా డీఐఆర్‌లు వేస్తున్నారు. అసలు కొన్ని చోట్ల అయితే విచారణలే లేవు. ఈ చట్టాన్ని పటిష్ఠంగా అమలు పరిచే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. డీవీ చట్టం కింద జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘిస్తే నేరం. కాని నేరాన్ని నిరూపించాలన్నా, ఆ ఉత్తర్వులను అమలుపర్చుకోవాలన్నా పోలీసుల సహాయం తప్పనిసరి. కాబట్టి ప్రతి స్టేషన్‌లో కొందరు పోలీసులకు ఈ బాధ్యతను అప్పగించాలి.

**రెండవ స్థానంలో ..**

- డొమెస్టిక్ వయలెన్స్ కేసుల విషయంలో దేశంలోనే రెండవ స్థానంలో ఉంది హైదరాబాద్.
- మహిళలకు సంబంధించి హైదరాబాద్‌లో దాఖలయ్యే కేసుల్లో 25 డీవీ కేసులే.
- చట్టం వచ్చిన ఈ పదేళ్లలో మన దేశంలో పదిలక్షల కేసులు నమోదయ్యాయి. ● ప్రతిరోజు ఒక్కో కోర్టులో కనీసం అయిదు డీవీ కేస్‌లు బుక్ అవుతున్నాయి.

**సర్వే:** తమపై జరిగే హింస గృహహింస అని చాలామంది మహిళలు ఇంకా గుర్తించనేలేదు. వారికి తెలియదు కూడా. 80 శాతం మగవారు ఏదో ఒక సందర్భంలో భార్యలను కొడుతున్నామని అంగీకరించారు. అప్పుడప్పుడు అది తప్పు కాదని కొందరు అభిప్రాయపడ్డారు కూడా.

● గెస్ట్ ఎడిటర్

## పురుషులూ భాగస్వాములు కావాలి



శాంతాసిన్హా, చైల్డ్ రైట్స్ యాక్టివిస్ట్

మనసుకి బాధ కలిగించేది హింస. శారీరక, మానసిక, లైంగిక... ఏ హింస అయినా హింసే. అన్నిరకాల హింసా ఒకటే. దీనికి ఎక్కువ, తక్కువ స్థాయిలు ఉండవు. ముఖ్యంగా స్త్రీకి సంబంధించి ఇలా ఆమెను బాధపెట్టి ఆమె నోరుమూయించే ప్రయత్నం జరుగుతోంది. ఇది పితృస్వామ్యంలో భాగం. ఇది సరైంది కాదు. ఎక్కడ హింస జరుగుతుందో అక్కడ మానవహక్కుల ఉల్లంఘన జరిగినట్టే. హ్యూమన్ డిగ్నిటీ దెబ్బతిన్నట్టే. అసలు నిత్యజీవితంలో స్త్రీ, పురుషులు యుద్ధ రంగంలో ఉన్నట్టే ఉంటాము. ఎవరూ గమనించని సత్యం ఇది. దెప్పడం, హేళన చేయడం, తిట్టడం, అనుమానపడటం వంటివి జరుగుతూనే ఉంటాయి. చుట్టుపక్కల అందరికీ తెలుస్తుంటుంది ఇది. కాని ఎవ్వరూ జోక్యం చేసుకోరు. అది ప్రైవేట్ వ్యవహారం అని ఊరుకుంటారు. ఇలా ఊరుకోవడం వల్ల ఆ హింస శారీరక హింసకు దారితీస్తుంది. మనదగ్గర చట్టాల గురించి ఎవరికీ తెలియదు. పోలీసులు అంటే భయం. కంప్లయింట్ చేయడం అంటే భయం. ఎవిడెన్స్ అడిగితే ఎక్కడినుంచి తేవాలి? రోజువారి కార్యక్రమాలను పక్కన పెట్టి పోలీసుల చుట్టూ తిరగడం అంటే భయం. వీటన్నిటికీ భయపడి సమస్యను భరించడమంటే మానవహక్కుల ఉల్లంఘనను సమర్థిస్తున్నట్టే. తన పొరుగు ఇంట్లో హింస జరుగుతున్నా పట్టించుకోవట్లేదంటే ఆ హింసను సమర్థిస్తున్నట్టే. ఈ హింసకు ధనిక,పేద తేడా లేదు. పేదవర్గంలో జరిగేది బయటకు వస్తుంది. ధనికవర్గంలో జరిగే హింస బయటకు రాదు. దీని మీద మన దేశంలో కొన్నేళ్లుగా పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. స్త్రీలు తమ హక్కుల కోసం పోరాడుతూ డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్, ది ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్‌మ్యారేజ్ యాక్ట్, డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్, మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్, సెక్సువల్ హెరాస్‌మెంట్ ఆఫ్ విమెన్ ఎట్ వర్క్ ప్లేస్ యాక్ట్, ఇండీసెంట్ రిప్రంజెంటేషన్ ఆఫ్ విమెన్ యాక్ట్, నేషనల్ కమిషన్ ఫర్ విమెన్, ఈక్వల్ రెమ్యూనరేషన్ యాక్ట్, డొమెస్టిక్ వయలెన్స్ యాక్ట్ వంటి చట్టాలను తెచ్చుకున్నారు. ఇంకా ముందుకు వెళ్లాలి. మహిళలు, మగవాళ్లు అనేది ఓ డివిజన్. డైవర్సిటీ ఆఫ్ నేచర్. కాని హక్కులు అందరికీ సమానమే. స్త్రీలు తక్కువ కాదు. మహిళల విషయంలో కాస్ట్ అప్రెషన్, జెండర్ అప్రెషన్ రెండూ ఉన్నాయి. స్త్రీలంటే తక్కువ. అందులో దళిత స్త్రీలంటే ఇంకా తక్కువచూపు ఉంది. ఇది పోవాలి అంటే ఈ పోరాటంలో పురుషులూ పాలుపంచుకోవాలి. సమానత్వం, కొత్త సంస్కృతి, భద్రత కోసం ఈ పోరాటంలో వాళ్లూ భాగస్వాములు కావాలి. అయితే ఇది వరకన్నా ఇప్పుడు పరిస్థితి కొంత మారింది. ఇంతకుముందు చేసిన ఉద్యమాలు, చర్చల వల్ల కొంత చైతన్యం అయ్యారు. ముఖ్యంగా మన దేశంలో స్త్రీలకు సంబంధించి పురుషుల ఆలోచనా ధోరణి కొంత మారింది. మహిళల హక్కులను గుర్తిస్తున్నారు. వాళ్ల స్పేస్‌ను యాక్సెప్ట్ చేస్తున్నారు. గౌరవిస్తున్నారు. ఇంకా మార్పు రావాలి. ఈ ఉద్యమం మరింత లోతుకు వెళ్లాలి. స్త్రీ, పురుషులు, ఎల్‌జీబీటీ అందరూ సమానమే అని ఆలోచిస్తూ అంతా ఒక్క తాటిమీదకు రావాలి. ఆ బీజం ఉంది. ఆ ఆశయసాధన కోసం స్త్రీపురుషులు కలిసి పోరాటం చేయాలి!!

## గట్టిగా ఎదురించాలి..





ఎక్కువ కుటుంబాల్లో భర్తలు తాగి వచ్చి భార్యలపై దాడులకు పాల్పడుతున్నారు. శారీరకంగా వేధిస్తున్నారు. చాలా మంది మహిళలు పిల్లల కోసం ఈ హింసను భరిస్తున్నారు. తమపై జరిగే దాడులను మహిళలు ప్రతిఘటించాలి. నలుగురికీ చెప్పాలి. గట్టిగా ఎదురించాలి. అవసరమైతే బంధువుల సహాయం తీసుకోవాలి. అలా చేస్తేనే మగవారిలో భయం వస్తుంది. విదేశాల్లో కూడా గృహహింస ఉంటుంది. ఫిర్యాదు చేస్తే మాత్రం చర్యలు కఠినంగా ఉంటాయి.


– పద్మ పాల్వాయి, సైకాలజిస్ట్




## ఎక్కడ ఎక్కడ ఎంత హింస?


















ఐక్యరాజ్యసమితి గణాంకాల ఆధారంగా..




ఆస్ట్రేలియాలో సగటున వారానికి ఓ మహిళ తన భర్త చేతిలో హత్యకు గురవుతుంటుంది.
15 ఏళ్ల వయసు దాటిన యువతుల్లో ప్రతి ముగ్గురిలో ఒకరు శారీరక హింసకు గురవుతున్నారు.
ప్రతి ఐదుగురిలో ఒకరు లైంగిక వేధింపుల బారిన పడుతున్నారని అంచనా
● (ఆస్ట్రేలియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రైమాలజీ నివేదిక ఆధారంగా)

ఇన్‌పుట్స్
యిర్రింకి ఉమామహేశ్వరరావు, ఏపీ స్టేట్ బ్యూరో
ఐ. శ్రీనివాసరెడ్డి, తెలంగాణ స్టేట్ బ్యూరో
ఆర్. శర్మిలాదేవి

సాక్షి ఫ్యామిలీ | సన్నిధి
నల్లగొండ
ఆదివారం
18-2-2018

విషయం

# క్షమయాతు రామః



**స్త్రీ ఎలా ఉండాలో అనే కాదు... పురుషుడు ఎలా ఉండాలో కూడా శాస్త్రం చెప్పింది... కానీ ఎందుచేతో ఈ పద్యం జన బాహుళ్యంలో లేదు**

**కార్యేషు యోగీ, కరణేషు దక్షః**
**రూపేచ కృష్ణః క్షమయా తు రామః**
**భోజ్యేషు తృప్తః సుఖదుఃఖ మిత్రం**
**షట్కర్మయుక్తః ఖలు ధర్మనాథః** *(కామందక నీతిశాస్త్రం)*

**కార్యేషు యోగీ**
పనులు చెయ్యడంలో ఒక యోగి వలె, ప్రతిఫలాన్ని ఆశించకుండా చెయ్యాలి.

**కరణేషు దక్షః**
కుటుంబాన్ని నడపడంలో, కార్యాలను నిర్వహించడంలో నేర్పుతో, సంయమనంతో వ్యవహరించాలి. సమర్థుడై ఉండాలి.


**రూపేచ కృష్ణః**
రూపంలో కృష్ణుని వలె ఉండాలి. అంటే (ఎనిమిది పెళ్ళిళ్ళు చేసుకోమని కాదు) ఎల్లప్పుడూ ఉత్సాహంగా, సంతోషంగా ఉండాలి.

**క్షమయా తు రామః**
ఓర్పులో రామునిలాగా ఉండాలి. పితృవాక్యపరిపాలకుడైన రాముని వలె క్షమించే గుణాన్ని కలిగి ఉండాలి.

**భోజ్యేషు తృప్తః**
భార్య/తల్లి వండినదాన్ని సంతృప్తిగా (వంకలు పెట్టకుండా) భుజించాలి.

**సుఖదుఃఖ మిత్రం**
సుఖదుఃఖాలలో కుటుంబానికి మిత్రుని వలె అండగా ఉండాలి. మంచి చెడ్డలలో పాలు పంచుకోవాలి. ఈ ఆరు పనులు సక్రమంగా చేసే పురుషుడు ఉత్తమ పురుషునిగా, ధర్మనాథునిగా ప్రశంసలు అందుకుంటాడు.

మీకు తెలుసా



పంచరత్నం
**5 శ్లోకాలతో కూడినది !!**
అష్టకం
**8 శ్లోకాలతో కూడినది !!**
నవకం
**9 శ్లోకాలతో కూడినది !!**
స్తోత్రం
**బహు శ్లోకాలతో కూడినది !!**
శత నామ స్తోత్రం
**100 నామాలతో స్తోత్రం !!**
సహస్రనామ స్తోత్రం
**1000 నామాలతో స్తోత్రం !!**

**కాసుకో సుడోకు**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 3 | | 5 | 7 | 4 | | | | 6 |
| | | | | 6 | 2 | 3 | | 8 |
| | | 2 | | | 8 | | 4 | |
| | | | | | 3 | | 6 | |
| 7 | 2 | | 1 | | 4 | | 8 | 3 |
| | 3 | | 8 | | | | | |
| | 5 | | 3 | | | 8 | | |
| 2 | | 3 | 4 | 8 | | | | |
| 1 | | | | 2 | 9 | 7 | | 5 |

**నిబంధనలు**
ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

**నిన్నటి జవాబు**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 8 | 5 | 4 | 9 | 3 | 6 | 1 | 7 | 2 |
| 6 | 2 | 7 | 8 | 5 | 1 | 3 | 4 | 9 |
| 1 | 3 | 9 | 4 | 2 | 7 | 8 | 5 | 6 |
| 5 | 7 | 6 | 3 | 9 | 8 | 4 | 2 | 1 |
| 9 | 1 | 8 | 2 | 7 | 4 | 5 | 6 | 3 |
| 3 | 4 | 2 | 6 | 1 | 5 | 7 | 9 | 8 |
| 7 | 9 | 5 | 1 | 6 | 3 | 2 | 8 | 4 |
| 2 | 8 | 1 | 5 | 4 | 9 | 6 | 3 | 7 |
| 4 | 6 | 3 | 7 | 8 | 2 | 9 | 1 | 5 |

నైవేద్యం

## ఏడుకొండలవాడికి
# ఏ నైవేద్యం... ఎప్పుడు? ఎలా?



**తి**రుమల అంటే అందరికీ లడ్డూ ప్రసాదం గుర్తుకొస్తుంది. ఆయా సేవలను బట్టి... చక్కెర పొంగలి, పెరుగన్నం ప్రసాదాలూ స్వామి వారికి సమర్పిస్తారనీ తెలుసు. మరి...

**వెంకన్నకు కమ్మని దోసెలు పెడతారని తెలుసా?**

**ఘాటైన మిరియాల అన్నం వండి వడ్డిస్తారని తెలుసా?**



ఏడుకొండల వాడికి పూట పూటకూ ఒక పలహారం! రుతువులను బట్టి ఆహారం!

సర్వజగద్రక్షకుడైన ఏడుకొండలవాడికి నైవేద్యం ఎప్పుడు పెట్టాలి, ఏమి పెట్టాలి, ఏ పదార్థాలు ఏ కొలతలతో ఉండాలి, ఎవరు వండాలి, ఎలా పెట్టాలి, ఎవరు పెట్టాలి వంటివన్నీ ఆగమ శాస్త్రంలో స్పష్టంగా పేర్కొన్నారు. దాని ప్రకారమే ప్రసాదాల తయారీ, సమర్పణ జరుగుతుంది. ప్రసాదం వండేవారు వంట సమయంలోనూ, తర్వాతా వాసన సోకకుండా ముక్కుకు, నోటికీ అడ్డుగా వస్త్రం పెట్టుకుంటారు. స్వామికి సమర్పించేదాకా బయటి వారెవరూ దాన్ని చూడరాదు.

**నైవేద్యం పెట్టేది ఇలా...**

- ప్రసాదం సమర్పించడానికి ముందు గర్భాలయాన్ని నీళ్ళతో శుద్ధి చేస్తారు.
- గాయత్రీ మంత్రం జపిస్తూ నీళ్ల చల్లుతారు. వండిన ప్రసాదాలను మూత పెట్టిన గంగాళాల్లో దేవుడి ముందు ఉంచుతారు.
- స్వామి, ప్రసాదాలు, నైవేద్యం సమర్పించే అర్చకుడు మాత్రమే గర్భగుడిలో ఉంటారు. గర్భాలయం తలుపులు మూసేస్తారు.
- విష్ణు గాయత్రి మంత్రం పఠిస్తూ అర్చకుడు ప్రసాదాల మీద నెయ్యి, తులసి దళాలను అభికరిస్తారు.
- కుడిచేతి గ్రాసముద్రతో ప్రసాదాన్ని తాకిన అర్చకుడు స్వామి కుడిచేతికి దానిని తాకించి, నోటి దగ్గర తాకుతారు. (స్వామికి గోరు ముద్దలు తినిపించడం అన్నమాట.) పవిత్ర మంత్రాలు ఉచ్చరిస్తూ అన్నసూక్తం పఠిస్తారు.
- చరాచర సృష్టికి కర్త అయిన స్వామి నైవేద్యం సమర్పించడం అంటే, సృష్టిలో ఆకలితో ఉన్న సమస్తాన్నీ సంతృప్తి పరచడమే.
- ఈ విధంగా స్వామిని వేడుకుంటూ, ముద్ద ముద్దకీ నడుమ ఔషధగుణాలున్న వివిధ పత్రాలు కలిపిన నీటిని సమర్పిస్తారు.
- నైవేద్యం సమర్పించేంత వరకూ ఆలయంలో గంట మోగుతూనే ఉంటుంది. స్వామికి భోజనానికి పిలుపుగా దీనిని భావిస్తారు.
- రోజుకు మూడు పూటలా స్వామికి నైవేద్యం సమర్పిస్తారు.
- ఉదయం ఆరు, ఆరున్నర గంటల మధ్య బాలభోగం



- పది, పదకొండు గంటల మధ్య రాజభోగం
- రాత్రి ఏడు – ఎనిమిదింటి మధ్య శయనభోగం సమర్పిస్తారు.
- తిరుమల గర్భగుడిలోని స్వామి మూల విగ్రహం ఎత్తుకు అనుగుణంగానే స్వామికి ఏ పూట ఎంత పరిమాణంలో ప్రసాదం సమర్పించాలో కూడా శాస్త్రంలో నిర్దేశించారు.
- నైవేద్యం సమర్పించిన తర్వాత భక్తులకు దీనిని పంచుతారు.
- ప్రత్యేక రోజులలో ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తారు.

**ఉదయం బాలభోగం**
- మాత్రాన్నం, నేతి పొంగలి, పులిహోర, దద్యోజనం, చక్కెర పొంగలి, రవ్వ కేసరి

**మధ్యాహ్నం రాజభోగం**
- శుద్ధాన్నం (తెల్ల అన్నం), పులిహోర, గుడాన్నం, దద్యోజనం, శీర లేక చక్కెరన్నం

**రాత్రి శయనభోగం**
- మరీచ్య అన్నం (మిరియాల అన్నం) దోసె, లడ్డు, వడ, శాకాన్నం (వివిధ కూరగాయలతో కలిపి వండిన అన్నం)

– ఫొటోలు: **మోహనకృష్ణ**, తిరుమల

### అల్పాహారాలు

**లడ్డు, వడ, అప్పం, దోసె.. స్వామి పలహారాల జాబితా ఇదీ...**

● ఉదయం సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన తర్వాత అప్పుడే తీసిన చిక్కని ఆవుపాలు సమర్పిస్తారు ● తోమాల, సహస్రనామ అర్చన సేవల తరువాత నువ్వులు, సొంఠి కలిపిన బెల్లం నైవేద్యంగా పెడుతారు ● ఆ తరువాత బాలభోగం సమర్పిస్తారు. దీంతో ప్రాతఃకాల ఆరాధన పూర్తవుతుంది. సర్వదర్శనం మొదలవుతుంది ● అష్టోత్తర శతనామ అర్చన తర్వాత రాజభోగం సమర్పణ జరుగుతుంది. మళ్లీ సర్వదర్శనం మొదలవుతుంది ● సాయంకాల ఆరాధన తర్వాత గర్భాలయం శుద్ధి చేసి... స్వామిని తాజా పూలతో అలంకరిస్తారు ● అష్టోత్తర శతనామ అర్చన తర్వాత శయనభోగం సమర్పిస్తారు. అంతటితో అయిపోయినట్టు కాదు! ● అర్ధరాత్రి తిరువీశం పేరుతో బెల్లపు అన్నం (శుద్ధాన్నం, గుడాన్నం) పెడతారు. ● ఇక పవళించే సమయం దగ్గర పడుతుంది. ● ఏకాంత సేవలో భాగంగా నేతిలో వేయించిన బాదం, జీడిపప్పులు వంటివి, కోసిన పండ్ల ముక్కలు, వేడి పాలు స్వామికి సమర్పిస్తారు.

ఉపశమనం

## ఉద్యోగ యత్నాలు ఫలించడం లేదా?

కొందరు బాగానే చదువుకుని ఉంటారు. ఉన్నత విద్యార్హతలు సాధించి ఉంటారు. పోటీ ప్రపంచంలో కావలసినవన్నీ ఉన్నా ఉద్యోగం దొరకడం గగనమవుతుంది. ఎన్ని ప్రయత్నాలు కొనసాగిస్తున్నా ఫలితం కనిపించక నిరాశలో కూరుకుపోతుంటారు. ఉద్యోగయత్నాలు సఫలం కావాలంటే..

- సూర్యుడిని ఆరాధించండి. ఏదైనా ఆదివారం రోజున ప్రారంభించి, ప్రతిరోజూ ఆదిత్య హృదయం పఠనం కొనసాగించండి. ఇలా ఆరు వారాలు నిరాటంకంగా చేయాల్సి ఉంటుంది.
- ఆదివారం రోజున ఉదయం వేళ నన్నారి (సుగంధి పాల చెట్టు) వేరును సేకరించి, శుభ్రం చేసి, పూజలో ఉంచండి. మరునాడు దానిని ఒక తాయెత్తులో ఉంచి, ఎరుపుదారంతో మెడలో ధరించండి.
- ఏదైనా గురువారం రోజున గోవులకు గోధుమ రొట్టెలు, నానబెట్టిన శనగలు తినిపించండి. అలాగే, ప్రవహించే నీటిలో చిన్న బెల్లం ముక్కను విడిచిపెట్టండి. ఇలా పదహారు వారాలు పాటించాల్సి ఉంటుంది.
- ఏదైనా సోమవారం శివాలయాన్ని దర్శించుకుని, శివలింగానికి చెరకురసంతో అభిషేకం జరిపించండి. ఇలా వరుసగా పదకొండు వారాలు చేయాలి.
- ప్రతిరోజూ ఉదయం వేళ కాకులకు నల్ల నువ్వులు కలిపిన అన్నం ముద్దలను ఆహారంగా వేయండి. ఆ తర్వాతనే అల్పాహారం తీసుకోండి.

**- పన్యాల జగన్నాథదాసు**

అతిథి దేవోభవ

# ఊరకరారు మహాత్ములు...



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

**ప**రమేశ్వరుడు తనకు చేసిన దానికన్నా తనను నమ్ముకున్న భక్తులకు సేవ చేస్తే ఎక్కువ ఆనందిస్తాడు. అందుకే పరమ భక్తుడైన వాడిని, తనను నమ్ముకుని బతుకుతున్న వాడిని అతిథిగా పంపుతాడు. ఆ అతిథికి చేసిన మర్యాద చేత తను ప్రీతిచెందుతాడు. ఆ ప్రీతిని అడ్డు పెట్టి అభ్యున్నతినిస్తాడు.

భాగవతం దశమ స్కంధంలో నందనందుని కుశలం తెలుసుకు రమ్మని వసుదేవుడు తన పురోహితుడైన గర్గుణ్ణి వ్రేపల్లెకు పంపుతాడు. అతనికి సముచిత సత్కారాలుచేసిన నందుడు....''ఊరకరారు మహాత్ములు వారధముల యిండ్లకడకు వచ్చుటలెల్లం గారణము మంగళములకు నీరాక శుభంబు మాకు నిజము మహాత్మా!'' అంటాడు. అతిథులు సామాన్యుల ఇళ్ళకు రావడం సర్వశుభాలకు కారణం. ఊరకరారు మహాత్ములు... ఆయనకేం కోరికా? ఆయనకేం పంచలచాపు మీద, లేదా మీరు పెట్టే అన్నం మీద వెర్రా... ఆయనకేం కోరిక లేదు. ఆయన అలా వచ్చేవాడూ కాదు. వచ్చినా ఉండేవాడూ కాదు. కానీ ఆయన రావలసివచ్చింది, ఉండవలసి వచ్చింది.



దేనికోసం? భగవత్ కార్యం మీద ఉన్నాడు. అతిథిగా ఈశ్వరుడే అలా పంపాడు.

ఇంటిలోపలికి వచ్చిన అతిథులకే కాదు, బాటసారులకు కూడా మనం పూర్వం అతిథి మర్యాదలు చేసేవాళ్ళం. ప్రధానదారుల వెంబడి ఇల్లు కట్టుకునే వాళ్ళు తప్పనిసరిగా ప్రహరీగోడల బయట పొడవుపాటి అరుగులు కట్టేవాళ్ళు. అలసిసొలసిన బాటసారులు కాసేపు వాటిమీద సేదదీరేవారు. బయట ఎవరు వచ్చేదీ పోయేదీ కూడా ఆ ఇంటి యజమానికి తెలియదు. చూడటం తటస్థిస్తే మాత్రం ఫలితమేమీ ఆశించకుండా మంచినీళ్ళు, మజ్జిగ వంటివి ఇచ్చి సేవలో తరించేవారు. భక్తుడు సేదతీరడానికి నీ అరుగు ఉపయోగపడింది. కాబట్టి నీ పుణ్యం ఖాతా పెంచేస్తాడు.

భాగవతంలో ఒక ఘట్టం – యశోదాదేవి చిన్ని కృష్ణుడిని పెట్టుకుని కూర్చుని ఉంది. అకస్మాత్తుగా తృణావర్తుడనే రాక్షసుడు సుడిగాలిరూపంలో గిరగిర తిరుగుతూ వచ్చి కృష్ణుడిని ఎత్తుకుపోయాడు. ఈ హఠాత్ పరిణామానికి మొదట విస్తుపోయినా తరువాత తేరుకుని గుండెలు బాదుకుంటూ... దూడవెంట ఆవు పరుగెత్తినట్లు కృష్ణా, కృష్ణా అంటూ అరుస్తూ పోతున్నది. కృష్ణుడు భయపడిపోయిన పిల్లవాడిలాగా తృణావర్తుడి మెడ గాఠ్ఠిగా పట్టేసుకుని మెల్లగా బిగించడంతో వాడు ఊపిరాడక నేలమీద చచ్చిపడిపోయాడు. యశోదాదేవి వచ్చి చూసేసరికి తృణావర్తుడి శరీరం మీద పిల్లవాడు ఆడుకుంటున్నాడు. గబగబా వచ్చి వాడిని ఎత్తుకుని... ఏ జన్మలో ఏ నోము నోచుకున్నానో... ఎవ్వరికి ఏమి పెట్టి తినో... నా బిడ్డ నాకు క్షేమంగా దక్కాడు... అని అంటుంది యశోద. ఎప్పుడు ఏ అతిథి ఏరూపంలో వచ్చి నా ఆతిథ్యం స్వీకరించాడో కానీ దాని ఫలితం ఈవేళ నాబిడ్డ పెనుప్రమాదం తప్పించుకున్నాడంటుంది. వాల్మీకి మహర్షి కూడా సుందరకాండలో...''ఏమీ తెలియని చేతకాని వాడు ఇంటికి అతిథిగా వచ్చినా పరమేశ్వర స్వరూపుడే' అంటాడు.

అయినప్పుడు ప్రాజ్ఞుడు, శాస్త్రం చదువుకున్నవాడు పరమభాగవతోత్తముడయినవాడు, పాత్రత కలిగినవాడు ఇంటిముందుకు వచ్చి నిలబడి ఆయన చేతిలో ఏదయినా పెట్టే అవకాశం దొరకడమంటే జన్మజన్మాంతర సుకృతమే అది. లేకుంటే నీకు అటువంటి అతిథి దొరుకుతాడా! అదృష్టం పడితేనే అటువంటి అతిథి ఇంటికొస్తాడు. లేకపోతే నీ దగ్గరకెందుకొస్తాడు? ఎందుకు చెయ్యి చాపుతాడు? ఎందుకు స్వీకరిస్తాడు? స్వీకరించడు. అటువంటి మహాత్ములు ఇంట్లోకి అడుగుపెట్టడం చాలు. ఒక్కొక్కరికి పెట్టింది ఒక్కొక్కరి దశతిరగడానికి కారణమవుతుంది.

సువార్త

## లెంట్‌లో
# దేవునితో సాన్నిహిత్యం



**యే**సుక్రీస్తుకు ఇమ్మానుయేలు అనే పేరు కూడా ఉంది. 'దేవుడు మనకు తోడు' అని దానర్థం. దేవుడెప్పుడూ భక్తులకు తోడుగానే ఉంటాడు కదా! యేసుకు ప్రత్యేకంగా ఆ పేరు ఎందుకొచ్చింది? 'తోడు' అంటే విశ్వాసికి ఎంతో చేరువలో ఉండే దేవుడని అర్థం. విశ్వాసులకు, భక్తులకూ దూరంగా అక్కడెక్కడో ఉండే దేవుడు యేసురూపంలో మానవాళికి అత్యంత చేరువగా వచ్చి, వారితోనే కొద్దికాలం నివసించి, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకొని వారిలాగే అన్ని కష్టాలూ అనుభవించిన దైవకుమారుడని ఆయనకు పేరు. దేవుడిలా మనిషికి చేరువ కావడం పక్కన పెడితే, విశ్వాసి దేవునికి దగ్గరయ్యే కొన్ని మార్గాలను బైబిలు సూచించింది. ఈ నలభై రోజులూ చాలామంది క్రైస్తవులు ఎంతో నిష్ఠగా, పవిత్రంగా ఆచరించే 'లెంట్' అంటే ఉపవాస దీక్ష అందుకు ఉద్దేశించినదే!! ఈ ఉపవాస దీక్షను ఎంత కఠోరంగా, ఎంత నిష్ఠగా ఆచరించామని కాకుండా, దీక్ష కారణంగా దేవునికి ఎంత దగ్గరమయ్యామన్నది ప్రాముఖ్యం. ఎక్కడో అమెరికాలో ఉంటున్న కొడుకు తమ దగ్గరికి వచ్చేస్తున్నానని చెబితే తల్లిదండ్రులు ఎంత ఉబ్బి తబ్బిబ్బైపోతారో, 'లెంట్' అసలు ఉద్దేశ్యం నెరవేరే విధంగా ఆ దీక్షను ఆచరిస్తే, విశ్వాసి ఆ విధంగా తనకు చేరువ కావడం చూసి దేవుడు కూడా అంతే ఆనందిస్తాడు. సొంతింటికి రావడంలో కొడుకు ఉద్దేశ్యం 'అమ్మా నాన్నా నాకు మీరే అత్యంత ప్రాముఖ్యమైన వ్యక్తులు' అని చెప్పడమే కదా! 'లెంట్'లో చేసే ఉపవాస దీక్ష కూడా దేవునికి అదే మాట చెప్పకనే చెబుతుంది. కొన్ని గంటల కోసం ఆహార పానీయాలు మానడమే, మాంసాహారాన్ని తాత్కాలికంగా త్యజించడమే ఉపవాసమనుకుంటే అంతకన్నా పొరపాటు మరొకటి ఉండదు. 'లెంట్' కాలంలో దేవుని వాక్యాన్ని చదవడం కాదు, శ్రద్ధతో ధ్యానం చేయాలి. లోకంలో నిమగ్నమై లోకానందం కోసం అప్పటిదాకా చేసిన పనుల స్థానంలో దేవుని కోసం చేసే పనులు చేపట్టాలి. ఎవరితోనైనా మనస్పర్థలు, పగలు, కోపాలుంటే అవి అలాగే పెట్టుకొని ఉపవాసం చేయడం వ్యర్థమైన పని. గిన్నెను శుభ్రంగా తోమకుండా ఎంగిలి గిన్నెలోనే వంట చేయడంతో సమానమది. క్షమాభావం, పొరుగు వారు, పేదల పట్ల ప్రేమ వ్యక్తం చేసే రోజులుగా లెంట్ దినాలుండాలి. ఎంత భోజనాన్ని దేవుని కోసం వదిలేస్తామో అందుకు పదిరెట్ల భోజనం మన కారణంగా నిరుపేదలు తినగలిగితే, దేవునికి మనం నిజంగా చేరువైనట్టే! ఉపవాస దీక్షను ఒక తంతులాగా, ఆచారంగా కాదు, ఎంతో నిష్ఠ, దేవుని పట్ల ప్రేమతో చేస్తే దేవునికి చేరువవుతాం.

**- రెవ.డా. టి.ఎ.ప్రభుకిరణ్**

జెన్‌పథం

# జీవిత సత్యం

**జె**న్ లోకంలో ఓ గురువు ఉండేవారు. ఆయన మహాజ్ఞాని. ఆత్మజ్ఞానం గురించి క్షుణ్ణంగా తెలిసిన వారు. ఆయన పేరు షెన్ హాయ్. ఓ రాజు ఆయనను వెతుక్కుంటూ వచ్చి, ''నాకు ఓ అంతిమ మాట రాసివ్వండి'' అని అడిగాడు. ఆ మాట ఎలా ఉండాలంటే జీవిత సత్యాన్ని ప్రతిఫలించేట్టుగా ఉండాలన్నాడు.

రాజు చెప్పిందంతా విన్న జ్ఞాని ఓ చిన్న కాగితంలో రాసిచ్చారు....

అదొక చిన్న కవిత.

''తండ్రీ మరణిస్తాడు.
కొడుకూ మరణిస్తాడు.
ఆ తర్వాత మనవడూ మరణిస్తాడు''

అది చదివి రాజు ''ఏమిటండీ ఇది... ఇలా రాశారు... అని బాధను వ్యక్తం చేశాడు.

అప్పుడు జ్ఞాని ఓ నవ్వు నవ్వారు.

నువ్వు అడిగింది జీవిత సత్యాన్ని. ఇది ఎప్పటికీ చెరగిపోని జీవిత సత్యం. మీ తాత ఎప్పుడో చనిపోయారు. నీ తండ్రీ కొన్నిరోజుల ముందు చనిపోయారు. నువ్వూ ఓ రోజు చనిపోబోతున్నావు. నీ కుమారుడూ ఓరోజు కచ్చితంగా చనిపోతాడు కదా, అందులో దోషం ఏముంది'' అని అన్నారు.

''పుట్టిన వారందరూ మరణిస్తారు అనేది అందరికీ తెలుసు. కానీ మీవంటి జ్ఞాని ప్రజలకు వరప్రసాదం లాంటి మాట చెప్పకుండా శాపం లాటి అపశకునపు మాటల్ని రాసివ్వడం బాధ కలిగిస్తోంది'' అన్నాడు రాజు.

''ఇది శాపమా... పెద్ద వరం... శుభశకునం... బాగా ఆలోచించి చూడు. ముందుగా తండ్రి మరణిస్తాడు. ఆ తర్వాత బిడ్డలు చనిపోతారు. అనంతరం మనవళ్ళు మరణిస్తారు. ఇదేగా ఓ క్రమపద్ధతి. నీ పెద్దలు తమ అంత్యక్రియలను నువ్వు చెయ్యాలనేగా అనుకుంటారు. నువ్వు మరణించి నీ కొడుకు నీకు అంతిమ సంస్కారాలు చేయడం సహజం. అలాకాకుండా నువ్వుండి నీ కొడుకు మరణించి నువ్వు అతని అంత్యక్రియలు చెయ్యవలసి వస్తే అది ఎలా ఉంటుందో ఆలోచించు. అలా జరిగితే అది శాపం. కానీ నువ్వు మరణించి నీ అంత్యక్రియలు నీ కొడుకు చెయ్యడం అనేది వరం. మరణం అనేది సహజం. అలా అది సహజ పద్ధతిలో జరిగితే అది దైవమిచ్చిన వరమేగా...'' అన్నాడు జ్ఞాని.



జ్ఞాని వివరంగా చెప్పిన మాటలన్నీ విన్న తర్వాత రాజు ఆ కవితను కళ్ళకు అద్దుకుని ఒకటికి రెండుసార్లు చదువుకుని ఆయనకు నమస్కరించి వీడ్కోలు తీసుకున్నాడు.

ప్రపంచంలో పెద్ద విచిత్రమేమిటి... కళ్ళ ఎదుటే ఎందరో మరణిస్తున్నా తాను మాత్రం దీర్ఘకాలం ఉంటానని మనసు ఊహించడం!

మరణానంతరం ఏం జరుగుతుందో అనే భయం అనవసర భ్రమ. మనం పుట్టడానికి మూడు రోజుల ముందు మనకోసం అమ్మ రొమ్ములో పాలు ఉత్పత్తి అయినట్లే మనకంటూ ఓ ప్రత్యేకమైన చోటూ ఎదురు చూస్తూనే ఉంటుంది.

**- యామిజాల జగదీశ్**

ఇస్లాం వెలుగు


నిర్వహణ: డి.వి.ఆర్. భాస్కర్

# బంధం అనుబంధం

**స**మాజం ఇంతగా అభివృద్ధి చెందినా ఈనాటికీ చాలామంది భార్య అంటే అన్నీ భరిస్తూ, సహిస్తూ పడి ఉండే ఒక వస్తువుగానే పరిగణిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. నిజానికి సమాజంలో భార్యాభర్తల బంధం అత్యంత పవిత్రమైనది. అసలు ఇదే సృష్టికి మూలం. ఈ బంధం ద్వారానే దైవం మానవజాతిని ఉనికిలోకి తీసుకువచ్చాడు. అందుకే దీనికి ఇంతటి పవిత్రత, ప్రత్యేకత. ఈ బంధం పటిష్టంగా, గౌరవప్రదంగా ఉంటేనే మానవజాతి విజయపథంలో సాగుతుంది.

సమాజ నిర్మాణంలో భార్యాభర్తలిద్దరి పాత్రా కీలకమైనదే. భార్యాభర్తల మధ్య అవగాహన, ప్రేమానుబంధాల ద్వారానే మంచి కుటుంబాలు ఉనికిలోకి వస్తాయి. వారిద్దరి సాంసారిక జీవితం, దాని నియమాలు, బాధ్యతలు సరిగా అవగాహన చేసుకుంటేనే ఉత్తమ ఫలితాల్ని సాధించడానికి వీలవుతుంది.

ఆలుమగల మధ్య అవగాహన, పరస్పర ప్రేమానురాగాలు లోపించడం వల్లనే ఈనాడు కుటుంబాల్లో శాంతి కరువైపోతోంది. కుటుంబ జీవితంలో శాంతి కొరవడితే, అది సత్సమాజ నిర్మాణానికి అవరోధంగా పరిణమిస్తుంది. అందుకని భార్యాభర్తలు ఒకరినొకరు గౌరవించుకోవాలి. ఎవరి పరిధుల్లో వారు



తమతమ బాధ్యతల్ని నెరవేర్చాలి. స్వేచ్ఛ పేరుతో స్త్రీలు తమ పరిధుల్ని అతిక్రమించకూడదు. అలాగే పురుషులు భార్యలపై పెత్తనం చలాయించకూడదు. సహధర్మచారిణితో సత్ప్రవర్తనతో కూడిన జీవితం గడపాలి. ఆమె హక్కులను విశాల హృదయంతో గౌరవించాలి. ఎందుకంటే, 'వారితో సత్ప్రవర్తనతో సంసారం చేయండి' (నిసా) అని దైవం ప్రబోధించాడు.

భార్య పట్ల సౌమనస్యంతో, ప్రేమాభిమానాలతో ప్రవర్తించాలి. ముహమ్మద్ ప్రవక్త ఇలా ప్రవచించారు: 'తమ నడవడికలో అందరికంటే ఉత్తములైనవారే విశ్వాసంలో పరిపూర్ణులు. తమ భార్యల పట్ల అత్యంత మంచిగా మెలిగేవారే అందరిలో మంచి నడవడిక కలవారు' (తిర్మిజీ).

ఒక మనిషి నైతిక ప్రవర్తనను, అతని మంచితనాన్ని గ్రహించడానికి అసలైన గీటురాయి అతడి గృహస్థ జీవితమే.

భార్యలో ఏదైనా చిన్నాచితకా లోపం, బలహీనత కానవస్తే – ఓర్పు వహించాలి. ఆమెలోని మరో మంచి గుణాన్ని గుర్తించి ఔదార్యం ప్రదర్శించాలి. చిన్నచిన్న విషయాలకే మనసు పాడుచేసుకుంటే కుటుంబాల్లో దాంపత్య సుఖసంతోషాలు కనుమరుగైపోతాయి. అందుకని ముఖ్యంగా స్త్రీల వ్యక్తిత్వాన్ని గుర్తించాలి. వారి అభిప్రాయాలను గౌరవించాలి. అన్ని విషయాల్లోనూ పరస్పర అవగాహన అత్యంత అవసరం. ఈ విధంగా భార్యాభర్తలు ఒకరి హక్కుల్ని ఒకరు గుర్తించి, గౌరవించుకుంటే ప్రాపంచిక జీవితం ఆనందమయ మయమవుతుంది. పరలోక జీవితమూ సాఫల్యమవుతుంది. ఏమంటారు?

**- ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్**

నేను శక్తి సాక్షి
సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ
ఆదివారం, 18-2-2018

# నాలుగు గోడులు

**నాలుగు గోడల మధ్య ఉండాల్సినవి నాలుగు గోడల మధ్యే ఉండాలని ఆడపిల్లకు చెప్పి మరీ మెట్టినింటికి పంపిస్తారు. అందుకేనేమో ఆడపిల్ల నాలుగు గోడలకే అన్ని గోడులు చెప్పుకుంటుంది. ఇది మారాలి అంటున్నారు నదియా.**


ఫొటో: శివ మల్లాల
నదియా

● **గృహ హింస కొందరి ఆడవాళ్లకు ‘జీవన్మరణ సమస్య’. మీరు ఇలాంటి సంఘటనలను స్వయంగా చూశారా?**

చూడలేదు కానీ విన్నాను. నిజానికి ఇంట్లో ఇలాంటి హింస జరుగుతోందంటే చాలామంది నమ్మరు. ఎందుకంటే ఇంట్లో ఏం జరుగుతోందో ఎవరూ ఊహించలేం. కొన్నిసార్లు అమ్మాయి చెప్పినదానికన్నా ఎక్కువ హింస జరిగి ఉండొచ్చు. కొన్నిసార్లు తక్కువ జరిగి ఉండొచ్చు. తక్కువ.. ఎక్కువ అని కాదు కానీ ‘డొమెస్టిక్ వయొలెన్స్’ అంటేనే క్షమించరాని నేరం. నాలుగు గోడల మధ్య అమ్మాయిని బంధించి, నిస్సహాయురాలిని చేసి, ఆమె జీవితంతో ఆడుకోవడం సరి కాదు.

● **ఇలాంటివాటిని ఎదుర్కోవాలంటే ఆడవాళ్లు ఏం చేయాలి?**

అమ్మాయిలు ఏం చేయాలనే విషయం చెప్పేముందు తల్లిదండ్రుల గురించి మాట్లాడాలి. ‘ఏదైనా జరిగితే ఎవరో వస్తారు.. హెల్ప్ చేస్తారని ఎదురు చూస్తూ కూర్చోకుండా నీ అంతట నువ్వు సమస్యను ఎదుర్కోవాలి’ అని చిన్నప్పటి నుంచి చెబుతూ పెంచాలి. అప్పుడే వాళ్లల్లో ధైర్యం పెరుగుతుంది. పోనీ పేరెంట్స్ నేర్పించలేదనుకోండి.. సమాజాన్ని చూసి పిల్లలు నేర్చుకోవాలి. ఓ సమస్యను ఇతరులు ఎలా పరిష్కరించుకుంటున్నారో తెలుసుకోవాలి. భరిస్తూ ఉంటే బాధ పెరుగుతుంది తప్ప తగ్గదు.

● **అంటే.. ఆ బంధాన్ని వదిలించేసుకోవాలంటారా?**

అలాంటి స్టేట్‌మెంట్స్ ఇచ్చి తప్పుదోవ పట్టించను. ‘కాంప్రమైజ్’ అవ్వాలి. అయితే అది ఎంతవరకు? అన్నది ముఖ్యం. ఎందుకంటే ఒక బంధం ఏర్పడటం చాలా కష్టం. అంత ఈజీగా ఆ బంధాన్ని తెంచేసుకోకూడదు. అందుకే రాజీపడాలన్నాను. అయితే రాజీపడినా లాభం లేదనుకున్నప్పుడు ఆ బంధం నుంచి బయటపడిపోవాలి. బాధపడుతూ అక్కడే ఉండటంలో అర్థం లేదు.

● **భార్యను భర్త వేధించడం మాత్రమే కాదు.. తండ్రికి ఇచ్చిన గౌరవం పిల్లలు తల్లికి ఇవ్వకపోవడం కూడా గృహ హింసకు దారి తీస్తుందా?**

ఎగ్జాట్లీ. తండ్రికి ఇచ్చే విలువ తల్లికి ఇవ్వని పిల్లలను నేనూ చూశాను. పిల్లలు అలా ప్రవర్తించడానికి తండ్రే కారణం. ‘ఆ.. మీ అమ్మకేం తెలుసు? వంట తప్ప’ అని తండ్రి అనే మాటలు పిల్లలకు తల్లిపట్ల చిన్న చూపు కలిగేలా చేస్తాయి. అలాగే పిల్లల కళ్ల ముందే భార్యను భర్త కొడితే ఆ పిల్లలకు తల్లంటే ఏం గౌరవం ఉంటుంది? భార్య మాటలకు భర్త గౌరవం ఇస్తే అప్పుడు పిల్లలు కూడా తల్లిని గౌరవిస్తారు. అప్పుడే కుటుంబం కూడా బాగుంటుంది.

● **మీ కుటుంబం సంగతేంటి?**

మా ఆయన, నేను పిల్లల ముందు వాదించుకోం. అలాగే పిల్లలు ఏదైనా అడిగినప్పుడు తను ‘సరి’ అని, నేను ‘కాదు’ అని చెప్పం. ఇద్దరం ఒకే మాట మీద ఉంటాం. ఫర్ ఎగ్జాంపుల్ నా కూతుళ్లు ఈవినింగ్ ఏదైనా పార్టీకి వెళతానని పర్మిషన్ అడిగితే.. ‘ఈ టైమ్ లోపల వచ్చేయాలి’ అని నేను ఓ కండిషన్ పెడతాను. ఆయన కూడా అదే అంటారు. అలా కాకుండా ‘మీ అమ్మ మాటలకేం.. మీ ఇష్టం’ అని ఆయన అన్నారనుకోండి.. అప్పుడు పిల్లలు నా పర్మిషన్ కోసం చూడరు. తల్లి అనుమతి లేకుండా పిల్లలు బయటికెళ్లడం అంత మంచిది కాదు. ఎందుకంటే.. పిల్లలెక్కువగా తల్లి కనుసన్నల్లోనే పెరుగుతారు.

● **కొంతమంది ఆడవాళ్లు భర్త మీద పూర్తిగా ఆధారపడతారు.. అలాంటివాళ్లకు మీరిచ్చే సలహా?**

ఆడవాళ్లందరూ చదువుకోవాలి. తమ కాళ్ల మీద తాము నిలబడాలి. నాలుగు గోడల మధ్య మగ్గిపోకూడదు. భర్త తెచ్చే సంపాదనతో ఇల్లు గడుపుతూ, అతను అనే సూటిపోటి మాటలు పడకూడదు. పూర్తిగా అతని మీద ఆధారపడినప్పుడు ఇలాంటి పరిస్థితి ఎదురవుతుంది. అందరూ ఇలా ఉంటారని అనడంలేదు. నా మాటలు కటువుగా అనిపించొచ్చు కానీ భర్త ఉన్నంత వరకూ చూసుకుంటాడు. ఒకవేళ అతను చనిపోతే ఆ తర్వాత ఆ కుటుంబానికి దిక్కెవరు? పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎవరిది? భార్యదే కదా. అందుకే రూపాయి సంపాదించుకోవడం తెలుసుకోవాలి. ఒకవేళ చదువుకోలేదనుకోండి ఏదో ఒక పని నేర్చుకోవాలి. అది కూడా నేర్చుకోలేని స్థితిలో ఉన్నవాళ్లను చూసి జాలి పడటం మినహా మనం ఏమీ చేయలేం. వాళ్లది నిజంగా దయనీయ స్థితి.

● **భయపెట్టి, ఒత్తిడి చేసి కొందరు ఆడపిల్లలకు బాల్యవివాహం చేస్తున్నారు. దాని గురించి?**

నా ఫ్రెండ్స్ కొంతమంది టీనేజ్‌లోనే పెళ్లి చేసుకున్నారు. 16, 17, 18ఏళ్ల వయసులో వాళ్ల పెళ్లి జరిగింది. అయితే ఎవరూ ఒత్తిడి చేయలేదు. కానీ ఆ వయసులో పెళ్లి చేసుకోవడం సరి కాదు. అసలు ప్రపంచం గురించి ఏం తెలుస్తుంది? పెళ్లి చేసుకుని భర్త, పిల్లలను చూసుకుంటూ గడిపేస్తారు. బాగున్నంతవరకూ అంతా బాగానే ఉంటుంది. లేకపోతేనే కష్టం. అందుకే ప్రపంచాన్ని అర్థం చేసుకున్నాక పెళ్లి చేయాలి. రేపు ఏదైనా జరిగితే తట్టుకునేంత ఆత్మస్థయిర్యం అమ్మాయికి ఉండాలి కదా. ఇళ్లల్లో జరిగే బాల్య వివాహాలను మనం సామాన్యులం ఆపలేం. ప్రభుత్వం చేయాల్సిన పని అది. ఇలాంటి పెళ్లిళ్ల విషయంలో ఇంట్లో ఉండే ఆడవాళ్ల చెయ్యి కూడా ఉంటుంది కాబట్టి.. భార్య–భర్తలిద్దర్నీ విమర్శించాలి.

● **నాలుగు గోడల మధ్య జరిగే హింసను నలుగురి దృష్టికి తేవడానికి కొందరు ముందుకు రావడంలేదు. ఎందుకంటారు?**

భయం. నలుగురూ ఆడిపోసుకుంటారని. ‘ఏమో.. ఆ అమ్మాయి ఏం చేసిందో?’ అని మాట్లాడుకుంటారని. నిజానికి పరాయి ఇంట్లో ఏం జరిగిందో తెలుసుకోకుండా కామెంట్ చేయకూడదు. చాలామంది అమ్మాయిలు భయపడేది ఇలాంటి కామెంట్స్‌కే. ప్లస్ చట్టపరంగా న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉండాలి. అప్పుడే ధైర్యంగా ముందుకొస్తారు. మన చట్టం ఎలా ఉందంటే... ఇవాళ అమ్మాయి ఫిర్యాదు చేస్తే స్వీకరిస్తారు. కానీ ఆ కేసు తేలడానికి ఏళ్లు పడుతుంది. ఈలోపు అబ్బాయి ఏదో ఒక రకంగా బయటికొచ్చేస్తున్నాడు. లండన్, న్యూయార్క్‌లో అలా కాదు.

● **పర్టిక్యులర్‌గా లండన్, నూయార్క్ గురించి చెప్పారేంటి?**

నా పెళ్లయిన తర్వాత కొన్నేళ్లు అక్కడ ఉన్నాను. అక్కడ ‘లా’ చాలా స్ట్రిక్ట్‌గా ఉంటుంది. ఇక్కడ వీక్‌గా ఉంటుంది. తప్పు చేస్తే అక్కడ తప్పించుకోవడం కష్టం. ఇంట్లో భర్త హింసపెడుతుంటే ఒక్క ఫోన్ చేస్తే చాలు నిముషాల్లో పోలీసులు ఇంటికొస్తారు. అలా ఉండాలి. అదే ఇక్కడ అయితే అంత ఫాస్ట్‌గా రియాక్షన్ ఉండదు. లీగల్ సిస్టమ్ నమ్మకం కలిగిస్తే.. నాలుగు గోడల మధ్య మౌనంగా రోదిస్తున్నవాళ్లు తమకు జరిగిన అన్యాయాన్ని బయటపెట్టగలుగుతారు. ఆడవాళ్లు చాలావరకు సున్నిత హృదయులు. ‘కైండ్’గా ఉంటారు. మన ఇంట్లోవాళ్లను బయటపెట్టడమేంటి? అనుకుంటారు. ఆ ‘కైండ్‌నెస్’ని ‘వీక్‌నెస్’గా అర్థం చేసుకుంటున్నారు. అది బలహీనత కాదు.. మంచితనం అని అర్థం చేసుకుంటే గృహహింసలు తగ్గుతాయి.

**– డి.జి. భవాని**

### అక్కడ పిల్లలను తిట్టినా కేసు అవుతుంది

గృహ హింసకు గురవుతున్న స్త్రీల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా చాలా ఎక్కువగా ఉంది. అయితే మన దేశంలోనే ఎక్కువగా జరుగుతున్నట్లు రావడానికి కారణం మన పాపులేషన్ ఎక్కువ. శిక్షలు పడటం తక్కువ. అదే విదేశాల్లో అయితే కారణం లేకుండా పిల్లలను తిట్టినా కేసు అవుతుంది. ఇక్కడైతే ‘హింస భరించలేకపోతున్నాను’ అంటూ స్త్రీ గోడు వెళ్లబోసుకున్నా పట్టించుకునేవాళ్లు తక్కువ.

### పేదరికం ఓ శాపం

భర్త ఇంటిని పట్టించుకోకపోతే పిల్లలను పోషించుకోవడానికి ఇళ్ల పనులు చేస్తుంటారు కొందరు ఆడవాళ్లు. అన్ని ఇళ్లూ ‘సేఫ్’ అని చెప్పలేం. అలాగే ఇక్కడి ఏజెంట్స్ ద్వారా విదేశాలు వెళ్లి ఇళ్ల పనులు ఒప్పుకుంటారు. ఏ కుటుంబంలో ఇరుక్కుంటారో తెలియదు. వీళ్ల ఫేట్ బాగుంటే మంచి ఇంట్లో పడతారు. బాగాలేకపోతే అరాచక శక్తుల చేతిలో పడతారు. అది వాళ్ల బ్యాడ్ లక్. పేదరికం ఓ శాపం.

### స్త్రీకి స్త్రీయే శత్రువు కాకూడదు

ఎక్కడైతే సురక్షితంగా ఉండొచ్చనుకుంటామో అక్కడే (ఇంట్లో) వేధింపులు అంటే బాధపడాల్సిన విషయం. మేనమామ వేధించాడనో, బాబాయ్ వెకిలిగా ప్రవర్తించాడనో, తండ్రే దాడి చేశాడనో విన్నప్పుడు నాకు చాలా కోపం వస్తుంది. ‘అసలు వీళ్లు మనుషులేనా?’ అనుకుంటా. పట్టరాని ఆవేశం వస్తుంది. అయితే నాది ఎందుకూ పనికి రాని ఆవేశం. ఎందుకంటే నేను స్వయంగా వెళ్లి ఏమీ చేయలేను. ఇంట్లో ఉన్న ఆడవాళ్లు ఆ మగవాళ్లను వదిలిపెట్టకూడదు. కొన్నిచోట్ల ఆడవాళ్లు ఇలాంటి విషయాలను తేలికగా తీసుకుంటారు. సాటి స్త్రీని అర్థం చేసుకోలేకపోతే ఎలా? మగవాళ్లకు మనం లోకువ అయ్యేది అక్కడే. ఆడవాళ్లే ఆడవాళ్లకు శత్రువులు కాకూడదు. ఇప్పుడు చాలా టీవీ సీరియల్స్‌లో చూపిస్తున్నది అదే కదా. అత్త మీద కోడలు కుట్రలు చేయడం, తోడికోడలి మీద అసూయ, ఆడబిడ్డ కాపురాన్ని నాశనం చేయాలనుకోవడం వంటివి చూపించడం ద్వారా సమాజానికి ఏం చెబుతున్నట్లు? అవి చూసి రియల్ లైఫ్‌లోనూ ఫాలో అవుతున్నారు.

---

పరి పరిశోధన

## వేడిమిలో తేడా.. విద్యుత్తు పుట్టిస్తుంది!

పగలు ఎండతో వేడిగా ఉంటుంది... రాత్రయితే చల్లగా ఉంటుంది. ఇది అందరికీ తెలిసిన విషయం. కానీ ఈ ఉష్ణోగ్రత తేడాలతో కరెంటు పుట్టించడం.. దాంతోనే చిన్న చిన్న సెన్సర్లు, పరికరాలను నడిపించడం సాధ్యమని అంటున్నారు మసాచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) శాస్త్రవేత్తలు. అనడమే కాదు.. ఒక పరికరాన్ని తయారు చేసి నెలలపాటు విద్యుత్తు ఉత్పత్తి చేశారు కూడా. ఉష్ణోగ్రతల్లో తేడాలను విద్యుత్తుగా మార్చడం కొత్తేమీ కాదు. సముద్రాల్లో ఉపరితలంపై ఉండే వేడి నీటిని.. లోపలుండే చల్లటి నీటి సాయంతో చాలాచోట్ల విద్యుదుత్పత్తి జరుగుతోంది. అయితే ఎంఐటీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన పరికరానికి ఒకే సమయంలో రెండు వేర్వేరు ఉష్ణోగ్రతల అవసరం లేదన్నమాట. రాత్రిపగళ్ల మధ్య ఉండే వ్యత్యాసాన్ని సమర్థంగా వాడుకోగలదు. థెర్మల్ రెసొనేటర్ అని పిలుస్తున్న ఈ కొత్త పరికరాన్ని రిమోట్ సెన్సింగ్ రంగంలో విస్తృతంగా వాడుకోవచ్చునని.. సోలార్‌ప్యానెల్స్, బ్యాటరీలు వంటివేవీ లేకుండా ఏళ్లపాటు సెన్సర్లతో సమాచారం సేకరించవచ్చునని శాస్త్రవేత్తలు అంటున్నారు.



ఉష్ణాన్ని త్వరగా గ్రహించడం, లేదా పరిసరాలలోకి విడుదల చేయగల సామర్థ్యం ఎక్కువగా ఉన్న పదార్థాన్ని వాడటం ద్వారా ఈ థెర్మల్ రెసొనేటర్ పనిచేస్తుంది. ఈ రెండు లక్షణాలున్న పదార్థాలను తెలివిగా పేర్చడం ద్వారా థెర్మల్ రెసొనేటర్ పగటి ఉష్ణోగ్రతలను గ్రహించి తనలోనే నిక్షిప్తం చేసుకుంటుంది. రాత్రి సమయపు చల్లదనాన్ని ఇతర పదార్థాలు శోషించుకుంటాయి. రెండింటి మధ్య ఉన్న తేడాతో విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. వీటిని సోలార్ ప్యానెల్స్ అడుగున ఉంచితే ప్యానెల్స్ వెలువరించే వేడిని తీసేయడంతోపాటు విద్యుత్తునూ ఉత్పత్తి చేస్తాయని.. తద్వారా రెండింతల లాభం వస్తుందని అంటున్నారు.

* * *

## తేనెటీగల వైవిధ్యతతో మనిషికి మేలు!


భూమ్మీద తేనెటీగలు అంతరించిపోయిన కొంత కాలానికే మనిషీ కనుమరుగవుతాడని ఐన్‌స్టీన్ అంతటి శాస్త్రవేత్త ఎప్పుడో చెప్పాడు. తాజాగా రట్‌గర్స్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఒక అధ్యయనం చేసి.. ఒకే రకమైనవి కాకుండా బోలెడంత వైవిధ్యతతో కూడిన తేనెటీగలు ఉండటం మనిషికి చాలారకాలుగా మేలు చేస్తుందని తేల్చారు. పెన్సిల్వేనియా ప్రాంతంలో తాము దాదాపు వంద రకాల తేనెటీగలను గుర్తించి, సేకరించడంతోపాటు 48 తోటల్లో పరీక్షలు కూడా జరిపామని విన్‌ఫ్రీ అనే శాస్త్రవేత్త తెలిపారు. తేనెటీగల వైవిధ్యత ఎంత పెరిగితే.. ఫలదీకరణం కూడా అంతే స్థాయిలో ఎక్కువైనట్లు తమ పరిశీలనల్లో తేలిందన్నారు. పర్యావరణ వ్యవస్థ చురుకుగా పనిచేయాలంటే.. తద్వారా మనిషికి మేలు జరగాలంటే తేనెటీగల వైవిధ్యత ఎంత ముఖ్యమన్నది తమ అధ్యయనం చెబుతోందని ఆయన అన్నారు. రైతులు రహదారులకు రెండు వైపులా.. లేదంటే పొలాల గట్ల వెంబడి తేనెటీగలు మనగలిగేలా పూల మొక్కలు ఎక్కువగా నాటడం ద్వారా కీటకనాశినుల వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చునని, తద్వారా ఎక్కువ ప్రయోజనం పొందవచ్చునని విన్‌ఫ్రీ తన గత పరిశోధనల ద్వారా ఇప్పటికే స్పష్టం చేశారు.



---

మళ్లీ చెప్పుకుందాం! రీటోల్డ్ కథలు - 08

## న్యాస్టీ బ్రదర్‌హుడ్





● చంద్రలత

‘బ్యాలెన్స్ షీట్ ట్యాలీ కావడం లేదు. ఎక్కడ ఎంట్రీ మిస్సయ్యిందో గమనించావా?’

ఆ అమ్మాయి తల వొంచుకుని నిలబడి ఉంది.

‘ఓచర్స్ చెక్ చేశావా?’

అలాగే నిలుచుని ఉంది.

‘సేల్స్ ట్యాక్స్ రిటర్న్సు?’

మళ్లీ అలాగే.

స్ట్రేంజ్. ఏంటీ అమ్మాయి జవాబు చెప్పకుండా.

‘సరే వెళ్లు’ పంపించేసింది.

ఇవాళ రోజు బాగా లేదు. చిరాగ్గా ఉంది. ఇవాళేనా? ఈ మధ్య అంతా చిరాగ్గా ఉంటోంది. కాసేపు మంచిమూడ్... అంతలోనే డల్‌నెస్... మళ్లీ మంచి మూడ్. భర్త కూడా గమనించి అదే కంప్లయింటు చేస్తున్నాడు.

‘ఇది నీ బాడీలో ఉండే హార్మోన్స్ చేసే మాయాజాలం’ అంటుంది డాక్టర్ ఫ్రెండ్‌ని కలిస్తే.

ఏం హార్మోన్సో. అవేనా మాయాజాలం చేసేది. ఈ మొత్తం సొసైటీ మాయాజాలంలో ఉంది. మగ మాయాజాలంలో.

ఆడిటర్‌గా ఆ ఊళ్లో ప్రాక్టీసు మొదలెట్టాలనుకున్నప్పుడు మొదట కుటుంబమే ఆశ్చర్యపోయింది. ‘ఈ రంగంలో నువ్వు రాణించలేవమ్మా. నా మాట విని ఎవరైనా సీనియర్ ఆడిటర్ దగ్గర అసిస్టెంట్‌గా చేరు’ అన్నాడు తండ్రి– ఆడిటర్‌గా తన అనుభవం అంతా బేరీజు వేసి. సీఏ చేస్తానంటే ఆయన డిస్కరేజ్ చేశాడు. కాని తనే పట్టుబట్టి చదివింది.

‘ఏం ఎందుకు రాణించనూ?’ నిలదీసింది.

‘నీకే తెలుస్తుందిగా’ అన్నాడు.

ఆరు నెలలు సంవత్సరానికంతా తెలిసొచ్చేసింది.

ఫోన్ మోగింది.

‘ఏమ్మా... ఆడిటరమ్మా... మీరేదో ట్యాక్స్ తగ్గిస్తారనుకుని పెట్టుకుంటే ఇంతింత కట్టాలని నీ అసిస్టెంట్‌ను పంపావేంటి తల్లీ’... అవతల ఏదో కంపెనీ ఎం.డి అడుగుతున్నాడు.

అతని టోన్‌లో అసంతృప్తి. నువ్వు ఆడదానివి... అయినా నిన్ను ఆడిటర్‌గా పెట్టుకున్నాను... నా అనుమానానికి తగినట్టే నీ ప్రతిభ అఘోరిస్తోంది అన్నట్టుగా ఉంది అతడి గొంతు.

‘ఆ పేపర్స్ అన్నీ పంపండి సార్. చెక్ చేసి చెప్తాను’ పెట్టేసింది.

ఎక్కడుంది లోపం?

తను చక్కగా ఆడిట్ చేయగలదు. ఫైనాన్షియల్ రిపోర్ట్ రాసిందంటే కనుక తిరుగుండదు. కేస్‌ను అద్భుతంగా డీల్ చేయగలదు. అకడమిక్స్‌లో గోల్డ్ మెడల్స్ వచ్చాయంటే ఊరికే రావుగా.

‘అవన్నీ ఎవరికి కావాలమ్మా’ అంటాడు తండ్రి.

అవును. ఎవరికి కావాలి.

ట్యాక్స్‌కు ఎలా మస్కా కొట్టాలి. నంబర్ టు ఖాతాలు ఎలా మెయింటెయిన్ చేయాలి. బ్లాక్‌ను ఎలా మేనేజ్ చేయాలి... ఇవి చెప్పాలి క్లయింట్స్‌కి. ఆడిటర్ అనే బాధ్యత పెద్దది. అది ఉన్నది సక్రమంగా పన్ను కట్టించడానికి. ఎగ్గొట్టించడానికి కాదు.

‘మేడమ్.. మీరిలా మాట్లాడితే క్లయింట్లెవరు వస్తారు’ అంటాడు మగ అసిస్టెంటు.

చురుకైన కుర్రాడు. ఉన్న ఇద్దరు ఆడపిల్లల కంటే ఈ అసిస్టెంట్ అంటేనే క్లయింట్లకు చనువు. క్లయింట్లకేనా... ఐ.టి ఆఫీసులోని ఆఫీసర్లకు కూడా ఆ కుర్రాడంటేనే మాలిమి.

‘నువ్వు రావయ్యా. అమ్మాయిలను ఎందుకు పంపుతావు’ అంటారు.

అమ్మాయిలు కూడా ఈ రంగంలో రాణించాలని ఇద్దరు అసిస్టెంట్లను పెట్టుకున్నప్పుడు ‘మార్చి, ఏప్రిల్‌లలో రేయింబవళ్లు పని ఉంటుంది. వీళ్లు తట్టుకోగలరా? ఒక క్లయింట్ యాన్యువల్ ఆడిటింగ్ కోసం ఓవర్‌నైట్ స్టేకు పిలిస్తే ఈ అమ్మాయిలను పంపగలవా?’ అన్నాడు తండ్రి.

పంపొచ్చు. ఎందుకు పంపకూడదు. కాని పంపే వాతావరణం మగవాళ్లు కల్పించారా?

కణతల దగ్గర నొప్పి మొదలైంది.

బ్యాలెన్స్ షీట్ ట్యాలీ అయితే తప్ప ఈ నొప్పి తగ్గదు.

మగ అసిస్టెంట్ వచ్చాడు.

‘మేడమ్... ఒక మాట అంటే ఏమీ అనుకోరుగా’

‘చెప్పు’

‘ఐ.టి. ఆఫీసర్సు మీ నుంచి ఫార్మాలిటీస్ ఆశిస్తున్నారు మేడమ్’

‘అంటే?’

‘మగ ఆడిటర్స్ అయితే బయటే చాలా జరుగుతుంటాయి మేడమ్. ఐ.టి ఆఫీసర్సు వాళ్ల మార్నింగ్ వాకుల్లో కలుస్తుంటారు. క్లబ్బుల్లో కలుస్తుంటారు. లేదంటే పార్టీల్లో కలుస్తుంటారు. చాలా మాటలు నడుస్తుంటాయ్. ఒక అండర్‌స్టాండింగ్ వచ్చేస్తుంది. మీరు అలా కలవరుగా. అందుకే మన పనులకు ఆఫీసులో కొర్రీలు ఎదురవుతున్నాయ్’

అతడేం చెబుతున్నాడో అర్థమైంది. కట్టాల్సిన ట్యాక్స్ కన్నా ముందు, ఆడిట్ ఫీజు కన్నా ముందు అనఫీషియల్ ఆఫీస్ ఫీజు చెల్లించుకోవాలి. లేకుంటే అంతే.

‘మనల్ని కూడా అడగొచ్చుగా’ అంది.

‘ఆడవాళ్లను ఎలా అడగడమా అని మొహమాట పడుతున్నారు. అలాగని వదిలేయలేకపోతున్నారు. అందుకే మన పని సాగట్లేదు’

ఆడా. మగా. ఇద్దరికీ ఒక్క క్రోమోజోమే తేడా. చిన్న బ్యాలెన్స్ తేడా. అంతమాత్రానికే పురుష ప్రపంచం వేరు స్త్రీ ప్రపంచం వేరు అయిపోయింది.

ఇంతలో పక్క క్యాబికల్‌లో నుంచి చిన్న అరుపు వినిపించింది. అసిస్టెంట్ అమ్మాయి దాదాపు స్పృహ తప్పి పడిపోయింది. ఇంకో అసిస్టెంట్ అమ్మాయి, మగ అసిస్టెంటు, తను కంగారు కంగారుగా అంబులెన్స్ తెప్పించి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ఉదయం నుంచి ముభావంగా ఉన్నది ఇందుకేనా. ఆరోగ్యం సరిలేకనా?

‘తీవ్రంగా బ్లీడింగ్ అవుతోంది. డిస్‌ఫంక్షనల్ యుటినర్ బ్లీడింగ్. ఉదయం మొదలై ఉండాలి. ఇప్పటిదాకా హాస్పిటల్‌కి రాకుండా ఏం చేస్తున్నట్టు? నీలాంటి లేడీబాస్ ఉంటేనే చెప్పుకోలేకపోయిందే ఇక మగబాస్ అయితే చచ్చి ఊరుకునేది. ఏం తలరాతలో మనవి’ అంటూ డాక్టర్ ఫ్రెండ్ విసుక్కుంటూ ట్రీట్‌మెంట్ మొదలెట్టింది.

అవును... ఈ తలరాతలు ఎవరు రాశారు? ఇలాంటి అవకతవకల బ్యాలెన్స్ షీట్ ఎవరు తయారు చేశారు. దీనిని సరిచేసేదెవరు?

కథ ముగిసింది.

చంద్రలత రాసిన ‘ఆవర్జా’ కథ ఇది. అంటే ‘లెడ్జర్’ అని అర్థం.

లోకంలో మగవాళ్లు ఉండటం సమస్య కాదు. కాని వాళ్ల మధ్య ఒక బ్రదర్‌హుడ్ ఉండటం సమస్య. డాక్టర్లంతా ఒక గ్రూప్ అవుతారు. ఐఏఎస్‌లంతా ఒక గ్రూప్ అవుతారు. లాయర్లంతా ఒక గ్రూప్ అవుతారు. ఆడిటర్లు... జర్నలిస్టులు... ప్రొఫెసర్లు... పొలిటీషియన్లు... వీళ్ల మధ్య మతలబులు నడుస్తుంటాయి. ఆ మతలబులకు ఆడవాళ్లు అడ్డం. అందుకని వాళ్లను రానివ్వరు. పోనీ వాళ్ల దారిన వాళ్లను పోనివ్వరు. మగవాళ్లే ఇటుకలుగా మారి అన్ని చోట్లా ఆడవాళ్లకు ప్రవేశం లేకుండా గోడలు కట్టి ఉన్నారు. కాని ఆడవాళ్లు ఊరుకోరు. సంకల్పం, ఆత్మవిశ్వాసం, ప్రతిభ అనే గునపాలతో ఆ గోడలను కూల్చి అవతల పారేస్తారు. తథ్యం.

పునః కథనం: **ఖదీర్**

---

**సూపర్ పేరెంట్స్‌కు సాక్షి ఆహ్వానం**

● పోకడకు భిన్నంగా మీ అమ్మ నాన్న మిమ్మల్ని పెంచి పెద్దచేశారా? ● ఎటువంటి వివక్షా అంటకుండా ఎదగనిచ్చారా? ● అన్నింటా మీ అభిప్రాయాలను గౌరవించారా? ● మీ ఎదుగుదలకు ఆకాశమే హద్దని ప్రోత్సహించారా? ● అణచివేతలను అధిగమించే శక్తినిచ్చారా? ● మంచిని మంచనీ, చెడుని చెడు అనీ తెల్చుకోగలిగే నిక్కార్సైన స్వభావాన్ని మీకు వారు అందించి ఉంటే వారే సూపర్ పేరెంట్స్. ● మీ సూపర్ పేరెంట్స్ గురించి మాకు రాయండి. మనమంతా కలిసి వారిని మార్చి 7న సత్కరించుకుందాం.
Mail ID : shakthi@sakshi.com



**షార్ట్ ఫిల్మ్‌లకు ‘సాక్షి’ ఆహ్వానం**

చూస్తున్నారుగా.. ‘నేను శక్తి’ పేరిట సాక్షి ప్రచురిస్తున్న కథనాలు. దానిలో మీరూ భాగస్వాములు కండి.
● లింగవివక్ష ● గృహహింస ● వేధింపులు ● సాధికారత
అంశాలపై 10 నిమిషాల నిడివిగల షార్ట్ ఫిల్మ్‌లను తీసి మాకు పంపండి. వచ్చిన వాటిలోంచి ప్రముఖ సినీదర్శకులు నాలుగింటిని ఎంపిక చేస్తారు. వాటిని మార్చి 7వ తేదీన ముగింపు ఉత్సవంలో ప్రదర్శిస్తాం. విజేతలకు తగిన ప్రోత్సాహకం ఉంటుంది. మీరు షార్ట్ ఫిల్మ్‌లను పంపాల్సిన మెయిల్ ఐడీ: Mail ID : shakthi@sakshi.com



సదరన్ స్పైస్

# ఆనందం ఎంతో ఆనందం



● అమలా పాల్

● ఏఆర్ రెహమాన్

...అంటున్నారు అమలా పాల్. మలయాళ చిత్రం 'ఆడు జీవితం'లో హీరోయిన్‌గా ఎంపిక అవ్వడం పట్ల ఈ మాలీవుడ్ బ్యూటీ సంతోషం వ్యక్తం చేశారు. ''డైరెక్టర్ బ్లెసీ 'ఆడు జీవితం'లో సైనూ పాత్రలో కనిపించనున్నాను. ఈ విజువల్ వండర్‌లో పృథ్వీరాజ్, లెజెండ్ ఏఆర్ రెహమాన్, రసూల్ పూకుట్టీ వంటి మాస్టర్స్‌తో కలిసి పని చేస్తున్నందుకు ఐయామ్ వెరీ హ్యాపీ అండ్ హానర్డ్. కచ్చితంగా ప్రపంచ సినిమా పై ఓ మార్క్ చూపిస్తుంది'' అని పేర్కొన్నారు అమలా పాల్. ఆమె ఇంతలా ఎగ్జైట్ అవ్వడానికి కారణం ఏంటీ అంటే ఈ సినిమాలోని విశేషాలే. ఉద్యోగం కోసం సౌదీ వెళ్లి మిస్ అయిన నజీబ్ మొహమద్ అనే వ్యక్తి లైఫ్ ఇన్సిడెంట్స్‌తో బైన్యామిన్ రాసిన ఫేమస్ మలయాళీ నవల 'ఆడు జీవితం' ఆధారంగా అదే పేరుతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు బ్లెస్సీ. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ దాదాపు 25 సంవత్సరాల తర్వాత మాలీవుడ్ సినిమాకు సంగీతం సమకూర్చనున్నారు. 1992లో వచ్చిన మోహన్‌లాల్ 'యోధ'నే ఏఆర్ రెహమాన్ ఫస్ట్ అండ్ లాస్ట్ మలయాళ సినిమా. 'ఆడు జీవితంలో' హీరోగా, నజీబ్ మొహమద్ పాత్రలో నటిస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమా కోసం ఆల్మోస్ట్ 2 ఇయర్స్ డేట్స్ ఇచ్చేశారట. ఈ మెగా బడ్జెట్ సినిమాను 3డీలో రూపొందిస్తున్నారు.



● ఆశా భోంస్లే, విద్యాసాగర్ రావు, టి.సుబ్బరామిరెడ్డి, రేఖ

# యశ్ చోప్రా అవార్డు అందుకున్న ఆశా

లెజండరీ సింగర్ ఆశా భోంస్లేకు ప్రతిష్టాత్మక యశ్ చోప్రా మెమోరియల్ అవార్డును టి.సుబ్బరామిరెడ్డి ఫౌండేషన్ శుక్రవారం ముంబైలో ప్రదానం చేసింది. ఏడు దశాబ్దాల సుదీర్ఘ సంగీత ప్రస్థానంలో ఆశా భోంస్లే 20 భాషల్లో దాదాపుగా 11వేల పాటలు పాడి ప్రేక్షకుల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. ఆమెకు యశ్ చోప్రా అవార్డు ప్రదానం చేయడం ఆనందంగా ఉందన్నారు టీయస్సార్. ఈ కార్యక్రమంలో టి. సుబ్బరామిరెడ్డి, మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు, నటి జయప్రద, బాలీవుడ్ నటి రేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశా భోంస్లేకు రేఖ అభినందనలు తెలిపి, పాదాభివందనం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. 2012లో చనిపోయిన యశ్ చోప్రా జ్ఞాపకార్థం టి. సుబ్బరామిరెడ్డి, అను రంజన్, శశి రంజన్‌లు నెలకొల్పిన ఈ అవార్డును ఇదివరకు లతా మంగేష్కర్, అమితాబ్ బచ్చన్, రేఖ, షారుక్ ఖాన్ అందుకున్నారు. ఈ అవార్డుతో పాటు 10 లక్షల నగదు కూడా అందజేస్తారు.




# ధన్యవాదాలు చెబుతున్నారు



● ప్రశాంత్ వర్మ

"ఇలాంటి జానర్‌లో సినిమా చేయాలని ముందుగానే అనుకున్నాను. కొందరికి ఒక్కసారి చూసిన వెంటనే అర్థం అవుతుంది. మరికొందరికి రెండు మూడు సార్లు చూశాక అర్థం అవుతుంది. నా నెక్ట్స్ మూవీ కూడా ఇలానే ఉంటుంది" అన్నారు ప్రశాంత్ వర్మ. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా పతాకంపై కాజల్ అగర్వాల్, రెజీనా, నిత్యామీనన్, ఈషా రెబ్బా, శ్రీనివాస్ అవసరాల, మురళీ శర్మ, ప్రియదర్శి తదితరులు ముఖ్య తారలుగా ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన చిత్రం 'అ!'. ఈ చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం దర్శకుడు ప్రశాంత్ వర్మ పాత్రికేయులతో చెప్పిన విశేషాలు.

● నేను ఇంజనీరింగ్ చేశాను. డాక్యుమెంటరీలు, మ్యూజిక్ వీడియోలు, షార్ట్ ఫిల్మ్స్,యాడ్ ఫిల్మ్స్ చేశాను. 'అ!' సినిమాకు ఇన్స్పిరేషన్ ఏమీ లేదు. ఒరిజినల్‌గా ఏమైనా రాద్దాం అనుకున్నాను. ఎక్స్‌ప్రెషనిజమ్ అనే జానర్‌లో క్యారెక్టర్స్ డిజైన్ చేసుకున్నాను. ఈ సినిమాను నేనే స్వయంగా నిర్మిద్దాం అనుకున్నాను. చేప వాయిస్ ఓవర్ కోసం వెళ్తే నానీగారు 'నేనే నిర్మిస్తా' అన్నారు.

● నానీగారికి కథ నచ్చడంతో ఫుల్ స్క్రిప్ట్ ఇచ్చాను. ఆ తర్వాత సినిమా సెట్స్‌పైకి వెళ్లింది. ఈ సినిమా నేను చేసుంటే హిట్ అయినా ఫ్లాప్ అయినా పట్టించుకునేవాణ్ణి కాదు. కానీ నానీగారు నిర్మాత కాబట్టి ఆయనకున్న క్రెడిబులిటీ పాడు చేయకూడదు. ఇదే విషయాన్ని ఆయనకు ముందే చెప్పా. ఆయన కాన్ఫిడెంట్‌గా సినిమా చేద్దాం అన్నారు.

● ఈ సినిమా నా కోసం కంటే నానీ, ప్రశాంతీగారి కోసం, రాబోయే యువ దర్శకుల కోసం హిట్ కావాలని కోరుకున్నాను. ఇలాంటి ఎక్స్‌పీరియన్స్ మళ్లీ చూడలేనేమో అని కొందరు, ఇంకా కొత్త కథలు రాయాలని మరి కొందరు అన్నారు. ఇవే నాకు బెస్ట్ కాంప్లిమెంట్స్. సినిమా చూసి కంగ్రాట్ చెప్పకుండా థ్యాంక్స్ చెప్పడం చాలా గొప్పగా అనిపించింది.

● కమర్షియల్ సినిమాలు తీసే దర్శకులు చాలామందే ఉన్నారు. ఇలాంటి సినిమా చేయాలని ముందే అనుకున్నాను. కష్టమేమీ అనిపించలేదు. ఈ సినిమాతో అందన్నీ మెప్పించాలని ఏం అనుకోలేదు. నేను అనుకున్న జానర్ ఆడియన్స్‌ను మెప్పించాలనే ఉద్దేశంతోనే చేశాను.

● డబ్బు, అవార్డుల కోసం ఈ సినిమా చేయలేదు. మా టీమ్‌లో ఎవరో ఒకరికి అవార్డ్ వస్తుంది అనుకుంటున్నాను. మంచి సినిమా తీయాలనే ఉద్దేశంతో ఈ సినిమా తీశాము. ఈ సినిమా కంటే ముందు చాలామంది నిర్మాతలకు కథలు చెప్పాను. స్టార్ట్ అవుతాయనుకుంటుండగా ఆగిపోయాయి. నా దగ్గర సుమారు 30కి పైగా కథలు ఉన్నాయి.

# కొత్త హీరో లైన్లోకొచ్చాడు!



● ధనుష్



● సుదీప్

చిరంజీవి అన్నారు.. నాగార్జున అన్నారు... కానీ వాళ్లు కాదట.. సుదీప్‌ని కన్‌ఫార్మ్ చేశారట. ఏ సినిమా అనుకుంటున్నారా? తేనాండాళ్ ఫిల్మ్స్ పతాకంపై స్వీయ దర్శకత్వంలో ధనుష్ ఓ మల్టీస్టారర్ మూవీ రూపొందనుంది. ఇందులో మరో హీరోగా చిరంజీవి, నాగార్జున పేర్లు వినిపించాయి. కానీ ఇప్పుడు కొత్తగా కన్నడ హీరో సుదీప్ పేరు వినిపిస్తోంది. సుదీప్ ఫైనలైజ్ అయ్యారట. ఈ సినిమాతో కనెక్షన్ కుదిరే ముందు ధనుష్, సుదీప్‌లకు మరో సినిమాతో కనెక్షన్ కుదిరింది. అది ధనుష్ దర్శకత్వం వహించిన తొలి సినిమా 'పవర్ పాండి'. ఈ సినిమా కన్నడంలో 'అంబి నింగి వయసాయాతో' టైటిల్‌తో రీమేక్ అవుతోంది. కన్నడ స్టార్ అంబరీష్, సుహాసినిలతో పాటు సుదీప్ నటిస్తూ, ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ధనుష్, సుదీప్‌ల స్నేహం బలపడింది. అందుకే ధనుష్ దర్శకత్వం వహించనున్న రెండో సినిమాలో సుదీప్ నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని టాక్.



● సిద్ధి మహాజన్‌కట్టి

# 'హ్యాపీడేస్'ను మరిపించేలా...

ఆనందమే.. 4 కోట్లతో తీసిన సినిమా దాదాపు 20 కోట్లు రాబడితే ఏ చిత్రబృందానికైనా ఆనందమే. మలయాళ చిత్రం 'ఆనందం' అలాంటి రికార్డునే సొంతం చేసుకుంది. అరుణ్ కురియన్, థామస్ మాథ్యూ, రోషన్ మాథ్యూ, విశాక్ నాయర్ ముఖ్య తారలుగా కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో గణేశ్ రాజ్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది. ఈ సినిమాను ఆర్. సీతరామరాజు సమర్పణలో సుఖీభవ మూవీస్ పతాకంపై నిర్మాత ఎత్తరి గురురాజ్ తెలుగులో అనువదిస్తున్నారు. వీర వెంకటేశ్వరరావు, వీఆర్‌బీ రాజు, రవి వర్మ చిలుకూరి ఈ చిత్రానికి సహనిర్మాతలు. ''తెలుగు రైట్స్ కోసం చాలామంది పోటీ పడినా, మేము హక్కులు దక్కించుకున్నాం. రీమేక్ ఆఫర్స్ వచ్చాయి. కానీ సినిమాలో తెలుగు నేటివిటీ ఎక్కువగా ఉండటంతో అనువదించి, రిలీజ్ చేయాలనుకుంటున్నాం. నాలుగు రోజుల ఇండస్ట్రియల్ టూర్‌కి వెళ్లిన స్టూడెంట్స్ ఏం చేశారు? అనేది ఆసక్తికరం. సచిన్ వారియర్ మంచి సంగీతం ఇచ్చారు. మార్చి ఫస్ట్ వీక్‌లో సాంగ్స్‌ను, సినిమాను 16న విడుదల చేయాలనుకుంటున్నాం. 'హ్యాపీడేస్'ను మరిపించే సినిమా అవుతుంది'' అన్నారు గురురాజ్.

# దొంగను పట్టిస్తాడా?

...లేక దొంగకు సాయం చేస్తారా మోహన్‌లాల్. దొంగ ఎవరు? అయినా మోహన్‌లాల్ సాయం చేయడం ఏంటీ అనుకుంటున్నారా? ఆ విషయంలోకి వస్తే... రోషన్ ఆండ్రూస్ దర్శకత్వంలో నివిన్ పౌలీ, ప్రియా ఆనంద్ జంటగా రూపొందుతున్న చిత్రం 'కాయాకులమ్ కొచ్చున్నీ'. హైవేపై రాబరీ చేసే దొంగ పాత్రను నివిన్ చేస్తున్నారు. ఓ కీలక పాత్రను మోహన్‌లాల్ చేస్తున్నారు. ఇటీవల ఈ షూటింగ్‌లో పాల్గొన్న మోహన్‌లాల్ తన లుక్‌ను రివీల్ చేశారు. మరి మోహన్‌లాల్‌కు, దొంగకు ఉన్న లింకేంటీ అనేది తెలియాలంటే థియేటర్స్‌లో బొమ్మ పడేంత వరకు ఆగాల్సిందే. ఈ సినిమా నైన్టీన్త్ సెంచరీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోంది.



● మోహన్‌లాల్












# సాక్షి పెళ్ళిచూపులు

ఆదివారం 18-2-2018


## గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

## వధువు కావలెను



కుమ్మరి: 29, 5'11", M.Tech, 5L PA, 15 కోట్ల ఆస్తి కలిగిన అందమైన వరునికి ఎనీ డిగ్రీ/ పిజి చేసిన అందమైన వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు, నో బ్రోకర్స్. ✆ 9293722409. [B-699522]

49yrs / 6'0" / Fair / మంచి స్థోమత కల్గిన ఒంటరి వ్యక్తిని చూసుకొనుటకు ఏ బాదరబంధీ లేని 30 సం॥ - 40 సం॥ వయస్సు గల వధువు కావలెను. కుల పట్టింపు లేదు. 90104 66787 [NA-9021]

## వరుడు కావలెను



మాల/B.Tech /C. Govt. Asst. మేనేజర్ (FCI) / 32000/- PM / 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9703794175 [HA-8589]

క్రిస్టియన్ మాదిగ/B.Tech /Govt. బ్యాంక్ క్యాషియర్ (సిండికేట్ బ్యాంక్) /30000/- PM / 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9703978131 [HA-8589]

క్రిస్టియన్/27/5'4"/ B.Tech/ SWE/ జర్మని / చాలా అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9948136776 [HA-8589]

రెడ్డి వెరీ ఫెయిర్/24/5'5"/B.Tech (IIT) / Kharagpur/ SWE / 12 లక్షలు PA / 10 Cr ప్రాపర్టీ గల అందమైన వధువుకు India / Abroad వరుడు కావలెను. Ph: 8019864386 [HA-8589]

కుల పట్టింపు లేదు/34/5'2"/B.Pharmacy Job * 50/5'4"/డిగ్రీ/Job / Late Marriage వధువులకు ఆర్థికంగా వెల్ సెటిల్డ్ అయిన వరులు కావలెను. Ph: 9246331689 [HA-8589]

## K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015 Email: kcreddy43@gmail.com

### వధువు కావలెను

Reddy/ (Christian) / B.Tech /MS / Now Business (Builder) / Hyd / 27/5'10"/ 12 Cr (Prop) / 2 L/M Rents * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ (Business) / V. Smart / 200 Cr (Prop) / Hyd/ MBA / Very Smart Boy. * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MBBS / MD (Gen Med) / 27/5'7 1/2" / 5 Cr * MS (Opth) / 31/5'10"/10 Cr * DM / 29/ 5'11"/ 80 Cr *MD (Paed) / 28/5'9"/25 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech / MBA/ Business / V. Smart / 27/6'/100 Cr * 31/5'9"/200 Cr * 33/6'/400 Cr * 29/5'8"/225 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ V. Big Business / 31/5'10"/150 Cr (Prop) / B.Tech/ MBA * B.Tech (Civil) Builder / 29/5'10"/ 40 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ USA (Green Card) / 28 /5'8"/100K / 40 Cr (Prop) * Cont: K.C. Reddy Mar Bur, B. Hills, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ (Divercee) B.Tech/ 38/5'9"/ 60 Cr / Hyd / Big - Contractor / Big House in Banjarahills * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech / MBA/ USA/26/ 5'9"/75 Cr * BS/USA/25/6'/150 Cr* MS/ 24/6'/40 Cr * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech (IIT) / M.Tech (IIT) / PhD/ USA/300k/ 32/6'/ 10 Cr * VIT/ GMAT/ MBA (USA) (KELLY) 30/5'11"/180K * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/ B.Tech /MS/H1/USA*28/6'/200 Cr * 28/5'11"/60 Cr * 34/5'10"/ 70 Cr * 30/5'7"/150K / 70 Cr*28/5'8"/100K / 30 Cr* Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015.

[D-057]

### వరుడు కావలెను

Reddy/ B.Com / MBA (USA) Now India / 25 / 5'7 1/2" / 10 Cr (Prop) / Needs India or USA Boys * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/ B.Tech / SWE/ Hyd / 10 L / Yr / 26 / 5'4"/ 5 Cr (Prop) * Cont: K.C. Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/B.Tech /MS/26/5'3"/150 Cr * 26/5'3 1/2" / 40 Cr * 28/5'5"/40 Cr * 26/5'7"/30 Cr * 28/5'4"/ 30 Cr * 27/5'6"/100 Cr * Cont: K.C. Reddy , Ph: 9849321309 / 9347807015

Reddy/B.Tech ( IIT)/MS/USA * 30/5'5"/ 200K/ 15 Cr * 29/5'4"/180K * 27/5'4" * 26/5'7"/30 Cr * 27/5'2"/5 Cr * 27/5'5" * Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/MBBS / Res-Doc-USA*26/5'7"/ 50 Cr * 26/5'4"/120 Cr * 27/5'7"/10 Cr * 29/5'3" * 29/5'5"/10 Cr * 30/5'4" * Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/B.Tech / MS/ Most Beautiful / 26/ 5'3"/50 Cr (Prop) * Cont: K.C. Reddy Marriage Bureau, Road No.3, B. Hills, Hyd. Ph: 9347807015

Reddy/MBBS /PG * 28/5'3" (Sur) / 27/5'6"/GM/ 29/5'3"/ (RAD) * 30/5'6"/ (DER) * 28/5'8"/GM * 29/5'4"/GM * 28/5'4"/ENT * 26/5'5" (Path)* Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309

Reddy/ Rich /B.Tech / 27/5'6"/100Cr * 30/5 '2 1/2" / 100 Cr * 28/5'7"/50 Cr * 28/5'3"/20 Cr * 28/5'5"/40 Cr* 29/5'3"/30 Cr * Cont: K.C.Reddy, Hyd. Ph: 9347807015

Reddy/ (Rich) / B.Tech/ 26/5'5"/10 Cr * 27/ 5'5"/25 Cr * 27/5'2"/20 Cr * 27/5'5"/ 20 Cr * 28/5'3"/20 Cr * 26/5'6"/30 Cr * 20/5'8"/30 Cr * Cont: K.C.Reddy, Ph: 9849321309 / 9347807015

Reddy/ (Divercee) / Most Beautiful / 26/5'3"/BBA/. 10 Cr *32/5'6"/M.Tech/ 20 Cr * 28/5'6"/25 Cr * B.Tech / 31/5'2 1/2"/ 10 Cr* Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309

## అవినాష్ రెడ్డి మ్యారేజెస్ ( D.V. కోటి రెడ్డి )

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com e-mail: avinash11818@gmail.com

### వధువు కావలెను

రెడ్డి 50 Crores, 27, 6', BE, MBA, Business, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, MBA, 27, 5'10", 30 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD 30, 5'5", Doctor, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MS 26, 6', 150 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

### వరుడు కావలెను

రెడ్డి Pharm D, 25, 5'5" Hyderabad, 4 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Doctor, 25, 5'5", USA, Rich Family, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 26, 5'4" , Software, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి 29, 5'5" , BE,MS, 100 K, H1, Design Engineer, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp Colony) Hyderabad
98480 11818, 93933 11818

రెడ్డి BE, 29, 6', 100 K, SWE, 10 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, USA, 29, 5'9", 140 K, H1, 7 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, USA, 30 Crores, 100 K, System Engineer, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Telangana, 28, 5'11", USA, BE, MS Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BDS, 22, 5'4", Rich Family, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 24, 5'6", Rich Family, Fair, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి H1, BE,MS, 26, 5' 4", H1, 8 Crores, Fair, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 24, 5'1", Software, 55,000 P/M, Hyderabad, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

## KAAKATEEYA.COM (మ్యారేజెస్)

గత 36 సంవత్సరాలుగా 5 రాష్ట్రాలలో 25 బ్రాంచీలతో అన్ని కులాల వారికి వేలాది సంబంధాలు కుదిర్చిన అగ్రగామి సంస్థ కాకతీయ.కామ్ H.O.: 101,102 విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ -73. మరియు కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, విజయవాడ, ఏలూరు, విశాఖపట్నం, ఒంగోలు, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూరు, పాండిచ్చేరి www.kaakateeya.com / 9390999 999

### వధువు కావలెను

REDDY BUSINESS* 29/5.9/BE/ INDUSTRIALIST/250 CR * 29/6/BE/ BUSINESS/ 150 CR* 28/6/MBBS/MS (ORTHO) /50 CR * 9177897786

REDDY INDIA * 28/5.8/BE/ME/SWE/ VERIZON/10LAK-PA* 26/6/BE/ME/ ENGINEER/ PWC/8 LAK-PA * 26/5.8/BE/ME/ SWE/HCL/ 8 LAK-PA *9948297222

REDDY USA * 26/5.10/BE/MS/SWE/ GOOGLE/ $ 150K-PA*27/5.10/BE/MS /SWE / Blue Cross/$ 120K-PA * 29/5.11/ BE/MS/ SWE/ IBM/$ 110 K-PM *7337320066

REDDY DOCTOR * 28/5.10/MBBS/MD (Pediatrics)* 28/5.8/MBBS/MS (Opthamology) * 27/5.10/MBBS/ MD (General Medicine) * 98483 37378

INTERCASTE INDIA * 29/5.7/BE/MBA/ SWE/MNC/ 36 LAK-PA *26/5.8/BE/MBA/ SWE/MNC/15 LAK-PA*27/6/BE/MBA/ MANAGER/ MNC/9 LAK-PA * 98485 35373

INTER CASTE USA * 25/5.11/BE/MS/ SWE/MNC/$ 90K-PA* 28/5.10/BE/MS/ SWE/MNC/ $75 K-PA * 27/5.11/BE/MS/ SWE/MNC/ $ 70 K-PA * 76808 39333

KAPU BUSINESS *29/5.10/MBA/ BUSINESS/ 40 CR * 24/5.9/CA/ BUSINESS/ 30 CR * 29/5.6/MBBS/ BUSINESS/35 CR * 95028 88000

KAPU INDIA * 26/5.8/BE/MBA/SWE/ MNC/14 LAK-PA* 27/5.7/BE/ME/SWE/ CTS/9 LAK-PA * 28/5.11/BE/ME/SWE /ACCENTURE/9 LAK-PA *91778 97788

KAPU USA* 28/6/BE/MS/SWE/FACE BOOK/$ 120 K-PA * 27/5.8/BE/MS /SWE/ DELOITTE/ $ 80 K-PA* 28/5.10/BE/ MS/ SWE/MNC/ $ 80 K-PA * 98481 23222

KAPU DOCTOR * 26/5.7/MBBS/MD (Oncology) * 28/6/MBBS/MSMS (Surgeon) * 28/5.10/MBBS/ MD (General Surgeon)* 73373 20055

### వరుడు కావలెను

REDDY USA * 25/5.4/BE/MS/SWE/JP MORGAN/$ 96K* 25/5.5/BE/MS/ SWE / $ 90K * 25/5.6/BE/MS/SWE/ TCS/ $ 85K * 7702525444

REDDY INDIA*24/5.4/BE/ME/SWE/ CISCO /12 LAKHS P.A * 25/5.3/BE/ME/ Research Associate/5 LAKHS P.A * 25/5.5/BE/ME/ SWE/ AMAZON/ 4 LAKS P.A * 8008345606

REDDY DOCTORS * 26/5.4/MBBS/ MD (Pediatrics) * 25/5.3/MBBS/ MS (ENT) *26/5.6/MBBS/MD(General Medicine) * 9701014400

KAPU DOCTORS * 25/5.4/MBBS/MD (General Medicine) * 26/5.4/MBBS/ MS (Obstetrics & Gynaecology) * 26/5.6/ MBBS/MS (General Surgoen) * 9618658877

KAPU INDIA * 25/5.4/BE/M Tech (IIT)/ SWE/ 12 LAKHS P.A * 25/BE/MBS/ SWE/ 5 LAKHS P.A * 26/5.6/ BE/SWE/ MNC/ 5 LAKHS P.A * 9392009391

KAPU USA * 25/5.6/BE/MS/ SWE / $ 100K * 26/5.3/BE/MS/ SWE/ $ 99K * 25/5.4/BE/ MS/SWE/$ 70K * 7093200777

INTERCASTE USA * 25/5.4/BE/ MS/SWE/$ 90K * 26/5.4/BE/MS/ SWE/ $ 85K * 27/BE/MS/SWE/$ 80K * 9966636222

INTERCASTE INDIA * 26/5.6/BE/ ME/ BUSINESS/36 LAKSHS P.A * 26/5.4/ BE/ MS/ SWE /12 LAKHS P.A * 25/BE/ ME/ SWE/AMAZON/6 LAKHS P.A* 9704636633

INTERCASTE DOCTORS * 27/5.3/ MBBS/MS (Gynecology) * 27/5.5/ MBBS /MS (ENT) * 25/5.6/MBBS/ DNB (Ophthalmology * 9346009348

REDDY DIVORCE * 27/5.4/BE/SWE/ SIEMENS/9 LAKS P.A * 27/5.4/BE/SWE /MNC/5 LAKHS P.A * 25/5.3/BE/SWE/ MNC/ 5 LAKHS P.A * 7702545670

Letter

కాపు/విడో/30Y/5'5"/ బ్యాంక్ ఎంప్లాయి/ 10 కోట్లు ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9515337427 [HA-8589]

మాల: B.Tech, MBA, 5'5", 28Y, V. Fair, 20కోట్ల ఆస్థి, 1 లక్ష జీతంతో జాబ్ చేస్తున్న వధువు కొరకు (అర్జంట్‌గా) సంప్ర॥ ✆ 9248537764, 8121494810. [B-373]

కాపు, 24, వెరీ ఫెయిర్, B.Tech, 40,000pm, వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, 12Cr ఆస్తి ఉన్న వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 9493792312 [G-1730]

కమ్మ/విడో/కుల పట్టింపులేదు/29/ 5'2"/ B.Tech / 8 కోట్ల ఆస్తి/ అందమైన వధువుకు తగిన ఇల్లరికపు వరుడు కావలెను. 7731936806 [HA- 52443]

## వేదికలు



కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్/ అన్ని కులముల వారికి డైవర్సీస్/ విడోస్/ విడోవర్స్, పెన్షనర్స్‌కు సంబంధములు త్వరగా కుదర్చబడును. ఫోన్: 7286931144 [H-704201]

150రో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. info@rohinimarriages.com, ✆ 9849058673, 94418 29644, 94920 33897, 94407 85888 [B-1073]

నేడే JIO వివాహ వేదిక 30 వేలు ప్రొఫైల్స్‌తో 100 మంది Assioatsతో అన్ని కులాల వారికి www.jiomatrimony.in. 8885410555, 8555800692. event@jiomatrimony.in [R-857984]

అన్ని కుల కులాంతర దేశ, విదేశ 1వ, 2వ, లేట్ ఉన్నత మధ్య తరగతి కుటుంబ సంబంధాలకై సంప్రదించండి. హేమ 7032252439 [HA-704707]

గంగపుత్రుల పెళ్ళి సంబంధాలకై శ్రీ గంగ భావాని గంగపుత్రుల వివాహ పరిచయాలు (అగ్ని కుల, క్షత్రియ, బెస్త, గూండ్ల, జాలరి, వాడ బలిజ & ఇతరత్రా) అంబర్‌పేట్. Hyd. 9000541008 [H- 684872]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS/IPS/ MBBS/MD/MCA/Abroad & Govt Job Holders సంప్ర॥ శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182. [H-684483]

★

శుభం గౌడ్స్ మ్యాట్రిమోని గౌడ్స్ వధూవరులకై దేశ, విదేశ 1వ, 2వ, డాక్టర్స్, ఇంజినీర్, PG డిగ్రీ సంబంధాలకై సంప్ర॥ B.S. గౌడ్, హైదరాబాద్. 9246214511 [H-684539]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

Combined : 1430/- for 4 Lines, 385/- Extra Line
Telangana (Incl. Hyd) : 880/- for 4 Lines, 240/- Extra Line
Andhra Pradesh (Incl. Hyd) : 990/- for 4 Lines, 275/- Extra Line
* Color 25% Extra

3+3 3 ప్రకటనలకు చెల్లించండి 3 ప్రకటనలు ఉచితంగా పొందండి

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.

సంప్రదించండి

నిజామాబాద్: 9912220764
కరీంనగర్ : 9705933396
వరంగల్ : 9951602868
నల్గొండ : 9505508382
మహబూబ్‌నగర్: 9912822811
ఖమ్మం : 99122 20596

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో

సాక్షి

6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1 బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-23256000 Ext: 6230/ 6235 Cell: 9912225456.




ఆస్పత్రి ప్రారంభ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు

# రైతు కోసం తల తాకట్టయినా పెడతాం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మంలో రైతు ఆస్పత్రి ప్రారంభం

**సాక్షి ప్రతినిధి, ఖమ్మం:** రైతులు తలెత్తుకు తిరిగేలా చేసేందుకు తల తాకట్టు పెట్టడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలో సహకార సంఘ సభ్యుల భాగస్వామ్యంతో నిర్మించిన రైతు ఆస్పత్రిని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. రైతాంగానికి అభయం అందించేందుకే ఆస్పత్రి నిర్మాణానికి రూపకల్పన చేశామన్నారు. రైతులకు రుణాలు ఇవ్వడం, వాటిని వసూలు చేయడమే సహకార సంఘాల బాధ్యత అన్న రోజుల నుంచి రైతులు ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలన్న ఒక కొత్త నిర్వచనాన్ని ఖమ్మం సహకార బ్యాంక్ ముందుకు తేవడం దేశానికే ఆదర్శప్రాయమన్నారు. రూ.8 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్లు తెలిపారు. నదీ జలాలను రైతుల ముంగిటకు తెచ్చినప్పుడే రాజకీయాలకు విలువలు ఉంటాయని అన్నారు. వ్యవసాయానికి అండగా నిలవడం కోసం రైతులకు ఎరువుల కోసం పెట్టుబడిని సకాలంలో అందించడం కోసం భూరికార్డుల ప్రక్షాళనను వేగవంతంగా చేస్తున్నట్లు తెలిపారు. తొలకరికి ముందుగా రైతులకు ఎరువులకు ఇవ్వదలచిన సీజన్‌కు రూ.4వేల చొప్పున పెట్టుబడులను ఇచ్చేందుకు ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సభలో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్‌కుమార్, మదన్‌లాల్, కోరం కనకయ్య, తాటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సాక్షి సబ్‌ఎడిటర్ మృతి

విధులు ముగించుకొని బైక్‌పై వెళ్తుండగా కొత్తపల్లి వద్ద ప్రమాదం



**అల్గునూర్ (కరీంనగర్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సాక్షి సబ్ ఎడిటర్ శ్రీమూర్తి ఆంజనేయులు (38) మృతిచెందారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో విధులు ముగించుకొని శుక్రవారం అర్ధరాత్రి స్వగ్రామం చిగురుమామిడి మండలం సుందరగిరి వెళ్తున్నారు. అదే మండలం కొత్తపల్లి శివారులోని పెట్రోలు బంక్ వద్ద ఒక వ్యక్తిని తప్పించబోయి అదుపు తప్పి కింద పడటంతో ఆంజనేయులు తీవ్రగాయాల పాలయ్యారు. 108 వాహనంలో కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. ఆంజనేయులుకు భార్య, కూతురు కుమారుడు ఉన్నారు. కాగా ఆంజనేయులు స్వగ్రామం చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధుల అశ్రునయనాల మధ్య ఆంజనేయులు అంత్యక్రియలు శనివారం సాయంత్రం ముగిశాయి. అంతకు ముందు ఆయన పార్థివ దేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఆయన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాగా, ఆంజనేయులు ప్రజాశక్తి దినపత్రికలో 2003 నుంచి 2008 సబ్‌ఎడిటర్‌గా పనిచేశారు. 2008 నుంచి ఇప్పటి వరకు సబ్‌ఎడిటర్ హోదాలో జగిత్యాలకు డెస్క్ ఇన్‌చార్జిగా పని చేస్తున్నారు.

# ‘పాలమూరు’కు నికరజలాలు

## మంత్రి హరీశ్‌రావు ధీమా

- పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయింపులపై ఆశాభావం
- బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ద్వారా నీటి కేటాయింపులు ఖాయం
- గోదావరి ద్వారా ఖమ్మం, నల్లగొండలో సింహభాగానికి నీరు
- పాలమూరు-రంగారెడ్డి లిఫ్టును 120 రోజులు నడిపిస్తాం
- నారాయణపేట సాగునీటి సాధన సభలో మంత్రి ప్రసంగం



శనివారం మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేటలో జరిగిన సభలోమాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్:** దేశంలోనే అతిపెద్ద లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుగా రూపొందుతున్న పాలమూరు–రంగారెడ్డికి త్వరలోనే నికరజలాలు రావడం ఖాయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు ధీమా వ్యక్తంచేశారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని త్వరలో కృష్ణాజలాల్లో తెలంగాణ వాటా అవార్డు పాస్‌కానుందని, తీర్పు రాష్ట్రానికి అనుకూలంగా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు నికరజలాలు లభించనున్నాయని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో శనివారం స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ‘సాగునీటి సాధన సభ’లో మంత్రి హరీశ్‌రావు ప్రసంగించారు. ప్రస్తుతం వరద జలాల ఆధారంగా చేపడుతున్న పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు నికర జలాల కేటాయింపు ఉంటుందన్నారు. అప్పుడు నీటి పంపింగ్ ప్రక్రియ 60 రోజుల నుంచి 120 రోజులకు పెరుగుతుందని ఆయన చెప్పారు. అయితే కోర్టులో కేసు ఉన్నందున బహిరంగంగా అన్ని విషయాలు చెప్పలేమన్నారు. కృష్ణాలో లభ్యమయ్యే నీటి ద్వారా ప్రప్రథమంగా ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు లాభం చేకూరుతుందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల ద్వారా ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లోని మెజార్టీ భాగానికి నీరందిస్తామన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో వలసల జిల్లా పాలమూరును సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని హరీశ్‌రావు వివరించారు.

### ఉత్తమ్ క్షమాపణ చెప్పాలి..

**రా**ష్ట్రంలోని ప్రతి ఎకరానికి సాగునీరు ఇవ్వడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ నేతలు అడుగడుగునా కేసులు వేస్తూ అడ్డుపడుతున్నారని, అందుకు పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు వల్ల నల్లమల అటవీప్రాంతం దెబ్బతింటుందని కాంగ్రెస్‌నేత హర్షవర్ధన్‌రెడ్డి గ్రీన్‌ట్రిబ్యునల్‌లో కేసు వేశారన్నారు. అలాగే ప్రాజెక్టు కింద భూములను జీఓ 123 కింద సేకరించవద్దంటూ... మరో కాంగ్రెస్ నేత డోకూరి పవన్‌కుమార్ హైకోర్టులో కేసు వేశారన్నారు. వీరిద్దరి కారణంగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కాస్త ఆలస్యమయ్యాయన్నారు. ఇప్పటికైనా గ్రీన్‌ట్రిబ్యునల్‌లో వేసిన కేసును ఉపసంహరించుకుంటే కేవలం మూడు నెలల్లోనే లైనింగ్ కాల్వల పనులు చేపడతామన్నారు.



సభలో మాట్లాడుతున్న సురవరం సుధాకరరెడ్డి

# తెలంగాణను ఎవరింటి సొత్తు కానివ్వం: సురవరం

- బంగారు తెలంగాణ సాధనలో కేసీఆర్ విఫలం
- ఖమ్మంలో సీపీఐ జిల్లా మహాసభ ప్రారంభం

**సాక్షి ప్రతినిధి, ఖమ్మం:** ప్రజల కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ఒకరి ఇంటి సొత్తుగా మారడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన వారందరూ ప్రభుత్వం మెడలు వంచి ప్రజల కోసం పనిచేసేలా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ ఖమ్మం జిల్లా 21వ మహాసభల సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట వద్ద శనివారం రాత్రి జరిగిన సభలో సురవరం మాట్లాడారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికార పక్షాలు ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదని, ప్రధాని నరేంద్ర మోదీ కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారారని, ఆ కంపెనీలు భారీ అక్రమాలకు పాల్పడుతున్నా తనకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విజయ్ మాల్యా బ్యాంకుల రుణాలను ఎగవేసి విదేశాలకు వెళితే.. నరేంద్ర మోదీ ఇది తమ పరిధిలోని అంశం కాదన్న రీతిలో వ్యవహరించడం చూస్తే ఆయన ఎవరికి మద్దతుగా నిలిచారో అర్థమవుతోందన్నారు. బంగారు తెలంగాణ పేరుతో భ్రమలు కల్పించిన కేసీఆర్ ఆచరణలో విఫలమయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రజల కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వంపై ఐక్య పోరాటాలు చేయాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. తెలంగాణ సాధనలో సీపీఐ కీలకపాత్ర పోషించిందన్నారు. సభకు పార్టీ జిల్లా నాయకుడు సురేశ్ అధ్యక్షత వహించగా.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటరెడ్డి, సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కూనంనేని తదితరులు పాల్గొన్నారు.

# ఆ చిన్నారులకు జాతీయత చిక్కు!

## కువైట్‌లో జన్మించి ఏ దేశ గుర్తింపు లేని వారు 150 మంది

- అందరూ భారత సంతతి వారే..
- హోం డెలివరీ కారణంగా జారీకాని జనన ధ్రువీకరణ పత్రాలు
- తల్లిదండ్రులకు మాత్రం ఔట్‌పాస్‌లు జారీ
- క్షమాభిక్షకు గడువు ఐదు రోజులే..




కువైట్‌లోని ఎంబసీ కార్యాలయంలో చిన్నారులతో కుంతియా

**మోర్తాడ్ (బాల్కొండ):** కువైట్‌లోని భారత సంతతి చిన్నారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చిన్నారుల తల్లిదండ్రులు మన దేశానికి రావడానికి కువైట్‌లోని రాయబార కార్యాలయం నుంచి ఔట్‌పాస్‌లు పొందినా ఆ చిన్నారులకు మాత్రం సాంకేతిక కారణాలు అడ్డొస్తున్నాయి. దీంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఆస్పత్రులలో ప్రసవిస్తే ఆ ఖర్చు భరించే శక్తి తమకు లేదని భావించిన ఎంతో మంది కువైట్‌లో హోం డెలివరీకి ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు అదే చిన్నారులకు ఏ జాతీయత వర్తించకపోవడంతో కువైట్‌లో వారిని స్టేట్ లెస్ చిల్డ్రన్‌గా పరిగణిస్తున్నారు. దాదాపు 150 మంది చిన్నారులు మన దేశ సంతతివారు ఉన్నారు. తమ పిల్లలను వదిలిపెట్టి రాలేక తాము నిబంధనలకు విరుద్ధంగా కువైట్‌లో ఉండలేక వారి తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఏపీ లోని కడప జిల్లాకు చెందిన రెడ్డిబాలు దుర్గయ్య, లక్ష్మీదేవి దంపతులు మొదట కంపెనీ వీసాలపైనే కువైట్ వెళ్లారు. వీరికి ఏడేళ్ల కూతురు భాగ్యశ్రీ (7), కుమారుడు బాలు(5) ఉన్నారు. క్షమాభిక్ష వల్ల దంపతులకు మన దేశ రాయబార కార్యాలయం నుంచి ఔట్‌పాస్‌లు జారీ అయ్యాయి. అయితే వీరి ఇద్దరు పిల్లలకు మాత్రం జనన ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా ఔట్‌పాస్‌లు జారీ కాలేదు. క్షమాభిక్షకు గడువు మరో ఐదు రోజులే ఉంది. వీరిద్దరు స్వదేశానికి వస్తే చిన్నారుల పరిస్థితి ఏమిటనే సందేహం వ్యక్తమవుతోంది. ఒకవేళ పిల్లల కోసం అక్కడే ఉంటే జైలు శిక్షను అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో చిన్నారులను వదిలి రావాలా లేక కువైట్‌లోనే ఉండాలా అని వారు ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. అలాగే.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టంగుటూరి లక్ష్మీనర్సమ్మ పిల్లలు/ శశికుమార్(6), ధనలక్ష్మిలకు ఔట్‌పాస్‌లు జారీ కాలేదు. లక్ష్మీ నర్సమ్మ ఇండియాకు వస్తే ఆమె చిన్నారుల బాగోగులు ఎవరు చూస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఇలా ఎంతో మంది భారతీయ కార్మికులు తమ చిన్నారులకు ఔట్‌పాస్‌లను జారీ చేయాలంటూ మన విదేశాంగ శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

### మా మనుమలు గుర్తుకు వస్తున్నారు: కుంతియా

**కు**వైట్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఔట్‌పాస్‌ల కోసం తమ తల్లిదండ్రులతో వచ్చిన చిన్నారులనుచూసిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఐఎన్‌టీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు రామచంద్ర కుంతియా చలించిపోయారు. ఆ చిన్నారులను చూస్తే మా మనుమళ్లు, మనుమరాండ్లు గుర్తుకు వస్తున్నారని ‘సాక్షి’కి ఫోన్‌లో వెల్లడించారు. ఏ జాతీయత లేకపోయినా వారు భారత సంతతి వారిగానే గుర్తించి మన దేశం అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# స్కాం పుట్టలో... బయటపడని పాములెన్నో!




- ఇద్దరు ఉద్యోగులు ఏడేళ్లు ఒకేచోట ఎలా ఉన్నారు?
- వారి స్థాయికి మించి వేల కోట్ల ఎల్‌ఓయూలు ఎలా జారీ చేశారు?
- మార్జిన్‌మనీగా రూపాయి కూడా తీసుకోలేదు ఎందుకు?
- ఎన్నో ఉల్లంఘనలున్నా నోరెత్తకుండా ఆమోదించిన విదేశీ బ్రాంచీలు
- వాటి ఆధారంగా విదేశాల్లోని ఎగుమతిదార్లకు నగదు చెల్లింపు
- ఇన్నేళ్లలో ఒక్కసారి కూడా ఆడిటింగ్‌లో సైతం వెలుగుచూడని వైనం
- నీరవ్ దేశం దాటాకే బయటపడటంపై విస్మయం

## నీరవ్ మోదీ- పీఎన్‌బీ కుంభకోణంలో అన్నీ ప్రశ్నలే

పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)ను నీరవ్ మోదీ, గీతాంజలి జెమ్స్ కలిసి ముంచేసిన వ్యవహారంలో రోజులు గడుస్తున్న కొద్దీ.. దొరుకుతున్న జవాబులకన్నా పుట్టుకొస్తున్న ప్రశ్నలే ఎక్కువవుతున్నాయి! ఈ స్కాంలో బ్యాంకుకు సంబంధించి ఇప్పటిదాకా సీబీఐ అరెస్టు చేసింది ఇద్దరినే. ఒకరు రిటైర్డ్ డిప్యూటీ మేనేజర్ గోకుల్‌నాథ్ శెట్టి, రెండోది సింగిల్ విండో ఆపరేటర్ మనోజ్ కారత్.

– సాక్షి, బిజినెస్ విభాగం



ముంబైలో ఈడీ సీజ్ చేసిన నీరవ్‌కు చెందిన ఓ కంపెనీ

### ఏడేళ్లు ఒకేచోట ఎలా సాధ్యం?

గోకుల్‌నాథ్ శెట్టి దాదాపు ఏడేళ్లపాటు ఒకే స్థానంలో కదలకుండా ఉండి.. నీరవ్ మోదీకి, గీతాంజలి జెమ్స్‌కు బ్యాంకు తరపున లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్‌లను (ఎల్‌ఓయూ) జారీ చేశారు. ఈ ఏడేళ్లలో ఒక్కసారి కూడా విషయం బయటకు రాలేదు. ఎవరికంటా పడలేదు. పోనీ ఈ ఏడేళ్లలో ఆయన కొన్నిరోజులు సెలవు పెట్టడం చేసుంటారు కదా? అప్పుడైనా ఆయన స్థానంలో వచ్చినవారికి విషయం తెలియాలి కదా? అయినా తరచూ కీలక స్థానాల్లోని వారిని మార్చే బ్యాంకుల్లో.. గోకుల్ శెట్టి ఏడేళ్ల పాటు ఒకే స్థానంలో ఎలా ఉండగలిగారు? అసలు మార్చేదే రుణగ్రహీతలతో సంబంధాల్ని దూరం చేయటానికి కదా! మరి గోకుల్ శెట్టిని మాత్రం ఎందుకు మార్చలేదు? కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌లో ప్రతి లావాదేవీ నమోదవుతుంది కదా? స్విఫ్ట్ ఆధారిత లావాదేవీలూ సీబీఎస్‌లో భాగమే కదా? వీటిలో ఏ ఒక్కటీ జరగలేదెందుకు?

### పెద్దలకు తెలియకుండానే జరిగిందా?




ఈ కేసులో మనోజ్ కారత్ అనే మరో సింగిల్ విండో అధికారిని కూడా సీబీఐ అరెస్టు చేసింది. ఆయన గోకుల్ శెట్టితో కలిసి ఈ మోసానికి పాల్పడ్డారన్నది అభియోగం. ఈ ఇద్దరినీ ఏడేళ్ల పాటు మార్చకుండా అదే ఉద్యోగాల్లో కొనసాగించారా? పైపెచ్చు ప్రతి అధికారికీ తన పరిధిలో ఎంత రుణాన్ని ఆమోదించాలి? ఎంత మేరకు ఎల్‌ఓయూలను జారీ చేయొచ్చు? అన్న నిబంధనలుంటాయి కదా! వీరిద్దరూ వారి పరిమితులను దాటి వందలు, వేల కోట్ల మేర ఎల్‌ఓయూలను జారీ చేసినా వేరెవరికీ తెలియలేదంటే ఏమనుకోవాలి? పెద్దలు కొందరికి సంబంధం లేదనుకోవాలా?

### సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారా?



స్విఫ్ట్ ఆధారిత లావాదేవీల్లోనూ అన్నీ ప్రశ్నలే! వివిధ బ్యాంకుల్లోని సీనియర్ అధికారుల సమాచారం ప్రకారం.. కొన్నాళ్ల కిందటివరకూ స్విఫ్ట్ లావాదేవీల్ని ధ్రువీకరించటానికి కనీసం ఇద్దరు అధికారుల అనుమతి ఉండాలి. అంటే ఎవరైనా ఒకరు తప్పు చేస్తే మరో అధికారి సరిదిద్దటానికన్న మాట. దీన్ని బట్టి గోకుల్ శెట్టి ఒక్కరే ఈ లావాదేవీలకు ఆమోదం తెలపలేరన్నది నిజం. మరి వాటిని ఆమోదించిన రెండో అధికారి ఎవరు? ఒకవేళ రెండో అధికారి లేకుండా శెట్టి ఒక్కరే ఇలా చేసి ఉంటే.. అది సాఫ్ట్‌వేర్‌ను మార్చటం వల్లే సాధ్యమవుతుంది. అలా చేసి ఉంటారా? మరి సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తే ఆ విషయం కోర్ బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌ను అందజేసిన ఇన్ఫోసిస్‌కు తెలియకుండా ఉంటుందా? లేదా ఇన్ఫోసిస్ ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదా?

### ఆడిట్ నుంచి మినహాయించారా?



సీనియర్ బ్యాంకు అధికారులు చెప్పే మరో విషయమేంటంటే.. ఎల్‌ఓయూ అంటే బ్యాంకు గ్యారంటీ లాంటిదే. దాదాపు 110 శాతం మొత్తాన్ని మార్జిన్ మనీగా డిపాజిట్ చేస్తే తప్ప వీటిని జారీ చెయ్యరు. అంటే మనకు కోటి రూపాయల మేర ఎల్‌ఓయూ కావాలంటే... సదరు బ్యాంకులో రూ.1.10 కోట్లు డిపాజిట్ చేసి ఉండాలి. వాటిని హామీగా ఉంచుకునే సదరు బ్యాంకు ఈ ఎల్‌ఓయూను జారీ చేస్తుంది. తాజాగా నీరవ్ మోదీ కంపెనీలు పీఎన్‌బీలో ఎల్‌ఓయూ కావాలని అడిగితే.. బ్యాంకు ఈ డిపాజిట్ కోసమే పట్టుబట్టింది. అదేమీ లేదని తమకు చాన్నాళ్ల నుంచీ డిపాజిట్లు లేకుండానే ఎల్‌ఓయూ జారీ చేస్తున్నారని మోదీ గ్రూపు చెప్పటంతోనే తీగ కదిలి... డొంక బయటపడింది! మరి మార్జిన్ మనీ ఏమాత్రం లేకుండానే ఎల్‌ఓయూలను జారీ చేశారనే విషయం ఇన్నేళ్లలో ఒక్కసారి కూడా.. బ్యాంకు విధిగా జరిపే ఆడిటింగ్‌లో కూడా బయట పడలేదెందుకు? బహుశా!! నీరవ్ మోదీలాంటి కుబేరుల ఖాతాలుండే బ్రాంచీలను ఆడిట్ నుంచి మినహాయిస్తారేమో! ఏమో!!

### విదేశాల్లోని మన బ్యాంకులు ఎలా ఇచ్చాయి?




విదేశాల్లోని మన భారతీయ బ్యాంకులు ఈ ఎల్‌ఓయూల ఆధారంగా అక్కడి ఎగుమతిదారులకు చెల్లింపులు చేసేశాయి. నిజానికి ఈ ఎల్‌ఓయూలను 90 రోజుల గడువుకే జారీ చేయాలన్నది నిబంధన. అంటే ఆ 90 రోజుల్లోగా ఎల్‌ఓయూ జారీ చేయించుకున్న కంపెనీ/వ్యక్తి బ్యాంకుకు ఆ మొత్తం నగదు చెల్లించి వాటిని వెనక్కు తీసుకోవాలి. లేకపోతే తను మార్జిన్ మనీగా ఉంచిన మొత్తాన్ని బ్యాంకు మినహాయించుకుంటుంది. కాకపోతే ఇక్కడ మార్జిన్ మనీగా రూపాయి కూడా లేకుండా వేల కోట్ల ఎల్‌ఓయూలను జారీ చేశారు. పైపెచ్చు ప్రతి ఎల్‌ఓయూను ఏడాది కాల వ్యవధికి జారీ చేశారు. 90 రోజుల వ్యవధికి జారీ చేయాల్సిన ఎల్‌ఓయూను ఏడాదికి జారీ చేశారంటే దాన్ని ఉంచుకుని డబ్బులిచ్చిన విదేశాల్లోని భారతీయ బ్యాంకులకు విషయం తెలిసి ఉంటుంది కదా!! వీటిని నిబంధనలకు విరుద్ధంగా జారీ చేశారనే విషయాన్ని ఏ బ్యాంకూ గమనించలేదా? ఒకటి రెండు సార్లంటే గమనించకపోయి ఉండొచ్చు. కానీ ఆరేడేళ్ల పాటు ఆ నిబంధనను పట్టించుకోకుండా... వాటి ఆధారంగా అక్కడి ఎగుమతిదార్లకు నిధులిచ్చేశాయంటే ఏమనుకోవాలి? ఆయా బ్యాంకుల్లోని పెద్దలకు ఈ కుంభకోణంతో సన్నిహిత సంబంధాలు లేవనుకోవాలా?

### అదృశ్య హస్తాలు లేవా?



అంతర్గత ఆడిటర్లు గానీ, ఆర్‌బీఐ గానీ ఎవ్వరూ ఆరేడేళ్ల పాటు ఇంతటి భారీ లావాదేవీలను ఏమాత్రం కనుగొనలేదంటే ఏమనుకోవాలి? విదేశాల్లోని భారతీయ బ్యాంకులు సైతం ఇన్ని నిబంధనల్ని ఉల్లంఘించిన ఎల్‌ఓయూలపై కిమ్మనకుండా నగదు మంజూరు చేసేశాయంటే ఏమనుకోవాలి? పై స్థాయిలో అదృశ్య హస్తాలు లేవనుకోవాలా?

### ‘విన్‌సమ్’ నుంచి పాఠం నేర్వలేదెందుకు?

కొన్నాళ్ల కిందట విన్‌సమ్ డైమండ్స్ సైతం లెటర్ ఆఫ్ క్రెడిట్‌లను దుర్వినియోగం చేసి భారతీయ బ్యాంకులకు ఏకంగా రూ.6,800 కోట్ల మేర టోపీ పెట్టింది. దీన్లో పీఎన్‌బీ వాటా రూ.1,800 కోట్లు. అవన్నీ ఇపుడు ఎన్‌పీఏలుగా మారిపోయాయి. మరి అంతటి దారుణం జరిగాక కూడా పీఎన్‌బీలో నియంత్రణ వ్యవస్థలు ఏమాత్రం మెరుగుపడలేదనుకోవటానికి తాజా ఉదాహరణ చాలదా?

### కొసమెరుపు..



కీలకమైన ఇలాంటి కుంభకోణాలన్నీ ప్రధాన నిందితులు దేశం దాటిపోయాకే బయటపడతాయెందుకు? నీరవ్ మోదీ దేశం వదిలివెళ్లాకే వ్యవహారం బయటికొచ్చిందంటే ఆయనకు ఇవన్నీ ముందే తెలుసా? ఇవన్నీ సందేహాలే. ఇప్పటిదాకా సాగిన దర్యాప్తులో వీటిలో ఏ ఒక్కదానికీ జవాబు లేదు.

# బెంట్లీ కారు.. ఇటాలియన్ సూటు

## విలాస జీవితానికి పెట్టింది పేరు నీరవ్

తారలతో పార్టీలకే కోట్లకు కోట్లు ❖ బ్రాండ్ అంబాసిడర్లంతా అగ్రశ్రేణి హీరోయిన్లే ❖ మూడేళ్ల కింద న్యూయార్క్‌లో ట్రంప్ చేతుల మీదుగా షోరూం ప్రారంభం ఇప్పుడు అమెరికాలోనూ అదే లగ్జరీ! ❖ మూడు నెలల హోటల్ అద్దెకే రూ.70 లక్షలు?



సాక్షి నాలెడ్జ్ సెంటర్

దేశంలోని బ్యాంకుల్లో దాదాపు రూ.4,500 కోట్ల మేర అప్పులు చేసి, పంజాబ్ నేషనల్ బ్యాంకుకు ఎల్‌ఓయూల పేరిట రూ.11,400 కోట్ల కుచ్చుటోపీ పెట్టి దేశాన్ని దాటేసిన నీరవ్ దీపక్ మోదీ.. అమెరికాలో తలదాచుకున్నట్టు వార్తలొస్తున్నాయి. అక్కడ కూడా ఆయన విలాసాలకు కొదవేం లేదని తెలుస్తోంది. న్యూయార్క్‌లోని అత్యంత ఖరీదైన హోటల్లో రోజుకు రూ.75 వేల అద్దె ఉండే సూట్‌ను ఏకంగా 90 రోజుల పాటు బుక్ చేసుకున్నట్లు ఓ ఆంగ్ల పత్రిక శనివారం వెల్లడించింది. అంటే.. కేవలం మూడు నెలల అద్దె దాదాపు రూ.70 లక్షలు! ఇక భార్య అమీ, ముగ్గురు పిల్లలతో ఉంటారు కనక మిగతా ఖర్చుల్ని ఊహించ చలేం. అయినా ఖర్చెంతయితే ఏంటి చెప్పండి!! ఆయనకు రుణాలివ్వటానికి, ఎగ్గొడితే వాటిని ఎన్‌పీఏలుగా మార్చి మన నెత్తిన రుద్దటానికి మన బ్యాంకులు సిద్ధంగానే ఉన్నాయి కదా!




### బెల్జియంలో పుట్టుక.. భారత్‌లో వ్యాపారం

అంతర్జాతీయ డైమండ్స్ కేంద్రం బెల్జియంలోని ఆంట్‌వర్ప్‌లో 1971లో పుట్టిన నీరవ్ మోదీ... అక్కడే పెరిగి పాఠశాల విద్యను పూర్తి చేసుకున్నాడు. అపర కుబేరుల పిల్లలు వ్యాపార రహస్యాలు తెలుసుకునే అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా వార్టన్ బిజినెస్ స్కూల్లో చేరినా... మధ్యలోనే చదువు ఆపేశాడు. భారత ఆర్థిక రాజధాని ముంబై చేరుకున్నాడు. అప్పటికే నీరవ్ మేనమామలు మెహుల్ చోక్సీ తదితరులు వజ్రాల వ్యాపారంలో ఉన్నారు. వారు గీతాంజలి జెమ్స్‌ను నడిపిస్తున్నారు. వారి వద్దే వజ్రాల వ్యాపారంలో ఓనమాలు దిద్దుకున్నాడు నీరవ్. తొమ్మిదేళ్లపాటు అక్కడే కొనసాగాడు.

### దశ మార్చిన ఆమె చెవి రింగులు

మొదట్లో నీరవ్‌కు సంగీతంపై విపరీతమైన ఆసక్తి ఉండేది. చదువుకునే రోజుల్లో మ్యూజిక్ (ఆర్కెస్ట్రా) కండక్టర్ కావాలనేది ఆయన కోరిక. హైఫై సంగీత సాధనాలపై మోజుతో రణంగా బాంగ్, ఒలూఫ్‌సన్ వంటి ప్రఖ్యాత కంపెనీలకు పబ్లిసిటీ కూడా చేశాడు. అయితే అనుకోకుండా తన 37వ ఏట ఓ స్నేహితురాలి కోరిక మేరకు నీరవ్ ఆమె చెవి రింగుల్ని డిజైన్ చేశాడు. అవి తనకు నచ్చటంతో... నీరవ్ మోదీ బ్రాండ్ శకం మొదలైంది. అదే పేరుతో అత్యంత ఖరీదైన ఫ్యాషన్ వజ్రాభరణాల వ్యాపారంలోకి దిగాడు నీరవ్. ఫైర్‌స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్ పేరిట సొంత కంపెనీని ఏర్పాటు చేశాడు. 2009లో ఆరంభమైన ఆభరణాల డిజైనింగ్.. నీరవ్‌కు ఊహించని స్థాయిలో ఆదాయాన్ని, పేరు ప్రఖ్యాతుల్ని తెచ్చిపెట్టింది. అమెరికాలో ప్రఖ్యాత నగల కంపెనీ ఫ్రెడరిక్ గోల్డ్‌మన్‌లో భారీ వాటాను కొనుగోలు చేయడం నీరవ్ వ్యాపారాన్ని కొత్త మలుపు తిప్పింది. తన కంపెనీకన్నా ఏడు రెట్లు పెద్దదైన గోల్డ్‌మన్ కొనుగోలుతో ఆ దేశంలోని జేసీ పెనీ, సియర్స్, వాల్‌మార్ట్‌లో నీరవ్ మోదీ బ్రాండ్ ఆభరణాల అమ్మకాలు ఆరంభమయ్యాయి.

### హాంకాంగ్‌లో అంతర్జాతీయ ఖ్యాతి!

లండన్ ప్రఖ్యాత వేలం సంస్థ క్రిస్టీస్ వేలం వస్తువుల కేటలాగ్ మొదటి పేజీలో నీరవ్ ఫొటోను ప్రచురించింది. ఈ అదృష్టం దక్కిన తొలి భారతీయుడు ఇతడే! ఆయన రూపొందించిన గోల్కొండ నెక్లెస్‌కు 2010లో హాంకాంగ్‌లో నిర్వహించిన ఈ వేలంలో దాదాపు 35 లక్షల డాలర్ల ధర పలికింది. 2012 అక్టోబర్‌లో మరో ప్రఖ్యాత వేలం సంస్థ సతబీజ్ హాంకాంగ్‌లోనే జరిపిన వేలంలో నీరవ్ డిజైన్ చేసిన రివియెరీ డైమండ్ నెక్లెస్ ఏకంగా 51 లక్షల డాలర్లకు అమ్ముడుపోయింది. దీంతో మరుసటేడాదే (2013లో) ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో తొలిసారి నీరవ్ పేరు చేరింది. నీరవ్ మోదీ, ఎ.జఫే పేరుతో నీరవ్ ఆభరణాల బ్రాండ్లు ప్రపంచ ప్రసిద్ధికెక్కాయి. ఈ రెండు బ్రాండ్లనూ వందేళ్ల చరిత్ర ఉన్న వాన్ క్లీఫ్, ఆర్పెల్స్, రిచ్‌మాంట్ ఎస్యేస్ కార్టియర్ వంటి ప్రఖ్యాత వజ్రాభరణాల బ్రాండ్లతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లాడు నీరవ్. బ్రాండ్‌లేని ఆభరణాలను తయారు చేయించి అమెరికాలోని ఇతర కంపెనీలకు సరఫరా చేసేవాడు. ప్రముఖ హాలీవుడ్ తార కేట్ విన్‌స్లెట్... నీరవ్ రూపొందించిన డైమండ్ నెక్లెస్ ధరించి 2016 ఆస్కార్ అవార్డుల కార్యక్రమానికి హాజరైంది.

### ట్రంప్ చేతుల మీదుగా న్యూయార్క్ షోరూం

2013లో భారత బిలియనీర్ల జాబితాలో చోటుతో నీరవ్ పేరు ప్రపంచవ్యాప్తంగా తెలిసింది. 2015లో న్యూయార్క్ లోని మాడిసన్ అవెన్యూలో నీరవ్ డైమండ్స్ షోరూమ్‌ను అప్పటి రియల్ ఎస్టేట్ వ్యాపారి, ఇప్పటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించడంతో మోదీ జీవనశైలి ఒక్కసారిగా మారిపోయింది. ఆయన విలాసవంత జీవితం అప్పట్నుంచే వెలుగులోకి వచ్చింది.

### కళ్లు చెదిరే పార్టీలు

వ్యాపారవృద్ధి ప్రయత్నాల్లో భాగంగా అనేక ప్రపంచ నగరాల్లో నీరవ్ ఇచ్చిన అత్యంత ఖరీదైన విందుల గురించి వింటే కళ్లు బైర్లు కమ్ముతాయి. వాటి వివరాలన్నీ అగ్ర శ్రేణి పత్రికలు, మేగజీన్లలో వచ్చేవి. నీరవ్ మోదీ వజ్రాభరణాలకు ప్రియాంకా చోప్రా, రోసీ హటింగ్టన్ వైట్లీ, ఆండ్రియా దియాకొను వంటి అగ్రశేణి తారలు, మోడల్స్ ప్రచారకర్తలుగా ఉండటంతో ఆయన పార్టీలకు ఆహ్వానం అందటమే గొప్ప విషయంగా మారింది. కిందటి నవంబర్‌లో ముంబైలోని ఫోర్‌సీజన్స్ హోటల్‌లో నీరవ్ ఇచ్చిన విందు గురించి ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటారు.






ఎందుకంటే స్టార్ షెఫ్ మసీమో బొతూరా ఆధ్వర్యంలో ఈ పార్టీ అతిథుల కోసం ప్రత్యేక వంటకాలు తయారు చేశారు. ఇటలీకి చెందిన బొతూరా సొంత రెస్టారెంట్ మోడెనా ఇటీవల ప్రపంచంలోనే 50 అత్యుత్తమ రెస్టారెంట్లలో ఒకటిగా ఎన్నికైంది. అక్కడ సీటును మూడు నెలల ముందే రిజర్వు చేసుకోవాలంటే ఆయనకున్న డిమాండ్ అర్థం చేసుకోవచ్చు.

### మోడల్ లీసా కోసం ప్రత్యేక విందు!

తన బ్రాండ్ అంబాసిడర్లకు అట్టహాసంగా విందులు, విలువైన బహుమతులు ఇవ్వటం నీరవ్‌కు అలవాటే. టాప్ మోడల్, హాలీవుడ్ నటి లీసా హేడన్ కిందటేడాది మగబిడ్డను ప్రసవించిన కొన్ని నెలలకు ఆయన ఆమెకు పారిస్‌లో మంచి పార్టీ ఇచ్చారు. ఈ విందులో నీరవ్ డిజైన్ చేసిన పియర్ ఎమరాల్డ్ గొలుసును ధరించారు లీసా. అత్యంత ఖరీదైన బెంట్లీ కార్లలో తిరగడంతోపాటు ఇటాలియన్ సూట్లు ధరించడం ఈ వజ్రాల వ్యాపారికి చాలా ఇష్టం. ముంబై కాలా ఘోడా ప్రాంతంలో 70 ఏళ్లపాటు సాగిన మ్యూజిక్ స్టోర్ రిదమ్ హౌస్‌ను కిందటేడాది రూ.25 కోట్లకు కొనుగోలు చేసి కొత్త వజ్రాల షోరూం ప్రారంభించాడు నీరవ్.

### 2017 ఫోర్బ్స్ జాబితాలో...

నీరవ్‌కు 2017 ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల జాబితాలో 1,234వ ర్యాంక్ లభించింది. భారత అపర కుబేరుల లిస్టులో ఈయనది 85వ స్థానం. వజ్రాభరణాల డిజైనింగ్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న జువెలరీ రిటైల్ వ్యాపారాల ద్వారా ఆయనకున్న ఆర్థిక సంపద రూ.లక్ష కోట్లపైనేనని అంచనా వేశారు. లండన్, న్యూయార్క్, పారిస్ నగరాల్లో జరిగే ఆభరణాల ప్రదర్శనల్లో ప్రఖ్యాత అంతర్జాతీయ తారలు, మోడల్స్ నీరవ్ బ్రాండ్ నగలు ధరించి చేసిన క్యాట్‌వాక్‌లు అమ్మకాలు విపరీతంగా పెరగడానికి దోహదం చేశాయి.

# సాక్షి భవిత

13

స్పర్ధయా వర్ధతే విద్య

ఆదివారం 18-2-2018



మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా

సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబర్-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com


## ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2018 ప్రిలిమ్స్ ఫలితాలు వెల్లడి

UPSC

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) 2018, జనవరి 7న దేశవ్యాప్తంగా నిర్వహించిన ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను శనివారం వెల్లడించింది. ప్రిలిమ్స్‌లో అర్హులైన అభ్యర్థులకు జూలై 1న మెయిన్స్ పరీక్ష ఉంటుంది. ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాల కోసం http://www.upsc.gov.in చూడొచ్చు.




ENGLISH


జాబ్ ట్రెండ్స్




# కొత్త కొలువులు

**మానవ మేధస్సు సృష్టించిన అసాధారణ యంత్రమే రోబో. మనిషి రూపొందించిన రోబోలు.. శక్తియుక్తుల విషయంలో మనిషిని ఎప్పుడో మించిపోయాయి. ప్రస్తుతం శాస్త్రవేత్తలంతా.. మానవ జీవితాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చే దిశగా రోబోలకు శిక్షణ ఇస్తున్నారు. మనుషులు చేసే చాలా పనులను రోబోలు చేయబోతున్నాయి. దాంతో మనకు సరికొత్త ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలతో పోలిస్తే అవి చాలా భిన్నం. ఓ తాజా సర్వే అంచనా ప్రకారం- 2030 నాటికి అందుబాటులోకి రానున్న ఆ కొత్త ఉద్యోగాలేమిటో చూద్దాం..!**

### రోబో కౌన్సెలర్

భవిష్యత్తు అంతా రోబోల మయం కాబోతుంది. ఆఫీసులో, ఇంట్లో, వ్యాపారాల్లో, కార్యకలాపాల్లో.. ఇలా అన్నిచోట్లా రోబోలు కీలకపాత్ర పోషించనున్నాయి. మన(వ్యక్తులు, కంపెనీలు) అవసరాలేమిటి, ఎలాంటి రోబో కావాలి, దాని సామర్థ్యం ఎంత ఉండాలి, మన పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా కొత్త ఫీచర్స్ ఏమైనా జోడించాలా..?! ఇలాంటి విషయాల్లో సలహాలిచ్చేందుకు రోబో కౌన్సెలర్లు అవసరం అవుతారు. రోబో కౌన్సిలర్‌గా రాణించాలంటే.. రోబోటిక్స్‌కు సంబంధించిన సాంకేతిక నైపుణ్యాలతోపాటు వ్యక్తుల, సంస్థల స్థితిగతులు, అవసరాలపై అవగాహన ఉండాలి.

### హైవే కంట్రోలర్

2030 నాటికి భూమి మీద రోబోలతో సమానంగా ఆకాశంలో ఎగిరే డ్రోన్ల సంఖ్య పెరగనున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. అప్పుడు భూమి మీద ఎంత ట్రాఫిక్ ఉంటుందో.. డ్రోన్ల సంఖ్య పెరగడంతో ఆకాశం లోనూ అంతే ట్రాఫిక్ ఉండబోతోంది. అందుకే ఆకాశంలో ట్రాఫిక్ కంట్రోల్ చేసే ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ఆ ఉద్యోగం పేరే 'హైవే కంట్రోలర్'!

### మ్యాన్-మెషీన్ టీమింగ్ మేనేజర్

2030 తర్వాత ఆఫీసుల్లో హోదాల పేర్లు కూడా మారనున్నాయి. ప్రస్తుతం మనం టీమ్ లీడర్, టీమ్ మేనేజర్‌గా పిలుచుకుంటున్న ఉద్యోగాలు.. భవిష్యత్తులో 'మ్యాన్-మెషీన్ టీమింగ్ మేనేజర్'గా మారనున్నాయి. ఎందుకంటే..భవిష్యత్తులో మనుషులు, రోబోలు కలిసి పనిచేయాల్సి ఉంటుంది. ఆ మేరకు-టీమ్ మేనేజర్ పనితీరు మారిపోతుంది. అటు మనుషులను, ఇటు రోబోలను, యంత్రాలను సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది.

### గార్బేజ్ డిజైనర్స్

వృథా వస్తువులను తిరిగి వాడుకలోకి తేవడాన్ని ప్రస్తుతం మనం 'రీసైక్లింగ్' అంటున్నాం. ఈ పనిని చేయడానికి 2030 తర్వాత ప్రత్యేక ఉద్యోగులు రానున్నారు. వారినే 'గార్బేజ్ డిజైనర్స్' అంటారు. ఒక వస్తువు పాడయ్యాక దాన్ని మరో ఉపయోగకర రూపంలోకి మార్చడం వీరి పని.

### నోస్టాలజిస్ట్

వాస్తవానికి నోస్టాలజిస్ట్ అంటే... గతం పట్ల అమితాసక్తి, బెంగపెట్టుకోవడం. రాబోయే రోజుల్లో నోస్టాలజిస్ట్ అనే కొత్తరకం ఉద్యోగం తెరపైకి రానుంది. భిన్న రకాల పాత్రలను ఈ ఉద్యోగులు పోషించనున్నారు. ఇంటీరియర్ డిజైనర్లుగా, హిస్టరీ పరిశోధకులుగా.. ఇలా అనేక రకాలుగా వ్యవహరిస్తారు. ఇంటినీ, ఇంటీరియర్‌ను వినియోగదారులు కోరిన కాలం నాటి పద్ధతుల్లో డిజైన్ చేసేందుకు సాయం చేస్తారు. ఓ విధంగా చెప్పాలంటే.. ఆర్ట్ డైరెక్టర్స్‌లాగా పనిచేస్తారు. ఉదాహరణకు 1980లలో ఉన్న మోడల్స్‌లో ఇళ్లు కావాలంటే.. అప్పటి పరిస్థితులను అధ్యయనం చేసి, అప్పట్లో వినియోగించిన సామాగ్రి ఇంట్లో ఉండేలా డిజైన్ చేయడం నోస్టాలజిస్టుల పని.

### సోలార్ టెక్నాలజీ స్పెషలిస్ట్

మనం భవిష్యత్తులో పూర్తిగా సౌరశక్తి మీదే ఆధారపడాల్సి ఉంటుంది. ఈ రంగంలో రోబోలకు కాకుండా.. మనుషులకే ఎక్కువ ఉద్యోగాలు దక్కనున్నాయి. సోలార్ ప్యానల్స్ డిజైనింగ్, నిర్వహణకు సోలార్ టెక్నాలజీ స్పెషలిస్టుల అవసరం. దీంతో భారీగా ఈ ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.




### టెలీ సర్జన్

ప్రస్తుతం వైద్యుడు, రోగి పక్కనే ఉండి సర్జరీలు చేస్తున్నారు. భవిష్యత్తులో వైద్యుడు, రోగి వేర్వేరు ప్రదేశాల్లో ఉన్నా.. సర్జరీలు జరిగిపోనున్నాయి. అది ఎలాగా అనుకుంటున్నారా? రోగి ఉన్న చోట రోబోటిక్ చేతులు సర్జరీ చేస్తుంటే.. ఎక్కడో ఉన్న వైద్యుడు ఆన్‌లైన్‌లో ఆ చేతుల్ని నియంత్రిస్తుంటాడు. అంతా టెక్నాలజీ ప్రతిభ!

### మరికొన్ని నయా జాబ్ ప్రొఫైల్స్

- ఆర్టిటెక్ అడ్వెంచర్ గైడ్
- డేటా డిటెక్టివ్ • ఐటీ ఫెసిలిటేటర్
- ఎథికల్ సోర్సింగ్ ఆఫీసర్
- ఫిట్‌నెస్ కమిట్‌మెంట్ కౌన్సెలర్
- సైబర్ సిటీ అనలిస్ట్
- ఫైనాన్షియల్ వెల్‌నెస్ కోచ్
- డిజిటల్ టైలర్ • చీఫ్ ట్రస్ట్ ఆఫీసర్
- క్వాంటమ్ మెషీన్ లెర్నింగ్ అనలిస్ట్
- పర్సనల్ మెమొరీ క్యూరేటర్
- ఏఆర్ జర్నీ బిల్డర్
- జెనెటిక్ డైవర్సిటీ ఆఫీసర్




# భవిష్యత్ నైపుణ్యాలు

**ప్రస్తుతం జాబ్ మార్కెట్‌లో విజయం సాధించాలంటే.. విద్యార్హతలు, ప్రతిభకు తోడు ప్రత్యేక నైపుణ్యాలు ఉండాల్సిందే! ఎందుకంటే.. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా తమని తాము సిద్ధంగా ఉంచుకుంటే తప్ప కార్పొరేట్ కెరీర్‌లో రాణించడం కష్టం. ఆటోమేషన్, ఏఐ, రోబోటిక్స్, 3డీ ప్రింటింగ్ వంటి టెక్నాలజీల కారణంగా నూతన ప్రపంచం ఆవిష్కృతమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సక్సెస్‌ఫుల్ కెరీర్ కోసం ఎలాంటి స్కిల్ సెట్(నైపుణ్యాలు) అవసరమో తెలుసుకుందాం..**

### గ్లోబల్ థింకింగ్

ప్రస్తుత పరిస్థితుల్లో జాబ్ సీకర్స్‌కు ఉండాల్సిన ప్రధానాంశం.. గ్లోబల్ థింకింగ్. మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ.. వాటిని అంతర్జాతీయ దృక్పథంతో చూడటం అలవరచుకోవాలి. మనకు సంబంధించిన రంగంలోని మార్పులకు, అంతర్జాతీయంగా జరుగుతున్న మార్పులకు మధ్య భేదాలు, పోలికలను విశ్లేషించే నైపుణ్యాన్ని సొంతం చేసుకోవాలి. కొన్ని అంతర్జాతీయ మార్పులు స్థానికంగా కూడా ఆయా రంగాల పనితీరుపై ప్రభావం చూపుతాయి. కాబట్టి అందుకు గల కారణాలు, ప్రభావం స్థాయి, మన రంగంలో సంభవించే నూతన పరిణామాలను బేరీజు వేసే నైపుణ్యాలు భవిష్యత్ మానవ వనరులకు తప్పనిసరి.

### క్రిటికల్ థింకింగ్

క్రిటికల్ థింకింగ్.. ప్రస్తుతం అన్నీ రంగాల్లో తరచూ వినిపిస్తున్న మాట. ఇందులో ముఖ్యంగా పరిశీలన, విశదీకరణ, విశ్లేషణ, పరిశోధన, మూల్యాంకనం, వివరణ వంటి అంశాలు ముడిపడి ఉంటాయి. సమస్యను చూసి ఆందోళన చెందకుండా.. ఉద్వేగ నియంత్రణతో.. సమస్య పరిష్కారానికి సిద్ధపడాలి. ఇక్కడ తర్కబద్ధత, బుద్ధి కుశలత, చురుకుదనం, విస్తారమైన పరిజ్ఞానం, సమకాలీన, సంస్థాగత అంశాలపై అవగాహన, ఆలోచనల్లో స్పష్టత అవసరం ఉంటుంది. ఒక అంశంపై ఒక నిర్ణయానికి వచ్చే ముందు దాని పర్యవసానాలను క్షుణ్నంగా ఆలోచించాలి. ఉద్యోగ జీవితంలో నిత్యం ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో క్రిటికల్ థింకింగ్ దోహ దపడుతుంది.

### మల్టీ థింకింగ్

నేడు 'మల్టీ టాస్కింగ్' అన్న మాట రాజ్యమేలుతోంది. ఎనభై శాతం ఉద్యోగుల డెస్క్‌టాప్ మీద కనీసం.. రెండు ఈ-మెయిల్ ఖాతాలు, ఒక సోషల్ నెట్‌వర్కింగ్ సైటు, ఒక స్ప్రెడ్ షీట్, రెండు మూడు వెబ్‌సైట్లు, నాలుగైదు డాక్యుమెంట్లు రన్ అవుతూ ఉంటాయి. ఇలాంటి మల్టీ టాస్కింగ్ విజయవంతం కావాలంటే.. 'మల్టీ థింకింగ్' ఉండాలి. ఒకేసారి పలు విషయాల్ని సావధానంగా ఆలోచించగలగాలి. దీనికి 'మల్టీ టాలెంట్స్' ఉండాలి. అంటే.. ఒకే సమయంలో నాలుగైదు వ్యవహారాలను చక్కబెట్టే నేర్పు పెంపొందించుకోవాలి. అప్పుడే ఈ పోటీ ప్రపంచంలో నెట్టుకురాగలం.

### యాక్టివ్ లెర్నింగ్

నిత్యం మనల్ని మనం అప్‌డేట్ చేసుకోవాలి. చుట్టూ సంభవిస్తున్న మార్పులను, జరుగుతున్న పరిణామాలను పరిశీలించాలి. అవసరమైన అంశాలను నేర్చుకోవాలి. ఎప్పటికప్పుడు మార్కెట్ తీరును తెలుసుకుంటూ ఉండాలి. తెలిసిన విషయాలను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి, కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఉత్సాహం చూపాలి. నేటి హైపర్ టెక్నాలజీ యుగంలో కొత్త పంథాతో ముందుకుపోవాలంటే.. యాక్టివ్ లెర్నింగ్ తప్పనిసరి. వీలైనప్పుడల్లా సెమినార్స్, వర్క్‌షాపులకు హాజరుకావడం ప్రయోజనకరం. అలాగే కొత్త భాషలను నేర్చుకోవడానికి ప్రయత్నించాలి. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో ఉద్యోగం చేయడానికి అక్కడి భాష తెలిసి ఉండటం అదనపు అర్హత.

### మల్టీ కల్చర్

నేడు ఔత్సాహికులకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు అనేకం! వాటిని అందుకునే క్రమంలో ఎదురయ్యే సవాళ్లను తట్టుకునేలా ఓపెన్ మైండ్‌తో ఉండటం నేర్చుకోవాలి. భారతీయ సంస్థలు అంతర్జాతీయంగా, విదేశీ సంస్థలు మన దేశంలో పెద్ద ఎత్తున కార్యకలాపాలను ప్రారంభిస్తున్నాయి. కాబట్టి ఆయా సంస్థల అవసరాలు, అందులో విభిన్న సంస్కృతుల నుంచి వచ్చిన వారితో అనుసంధానం అయ్యేందుకు అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. విభిన్న ప్రదేశాలు, పరిస్థితుల మధ్య పనిచేసేందుకు దోహదపడే మల్టీ కల్చర్-మల్టీ డిసిప్లినరీ పని సంస్కృతిని అలవరుచుకోవాలి. వివిధ దేశాలు, రాష్ట్రాల్లోని పని సంస్కృతులపై అవగాహన పెంచుకోవాలి.

### నాలెడ్జ్ షేరింగ్

విధుల్లో భాగంగా ఇతరులు చెప్పిన విషయాలను జాగ్రత్తగా వినడం ఎంత ముఖ్యమో.. తెలిసిన అంశాలను షేర్ చేసుకోవడం కూడా అంతే ప్రధానం. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునే క్రమంలో వినడం, నాలెడ్జ్ షేరింగ్ కీలకంగా మారుతున్నాయి. ఆధునిక పని వాతావరణంలో ప్రతి ఉద్యోగి ఒక నాయకుడిగా(లీడర్) ఉండాలని కంపెనీలు కోరుకుంటున్నాయి. కాబట్టి విధుల్లో భాగంగా ఏదైనా విషయానికి సంబంధించి నిర్ణయాలు తీసుకోవడం, సంప్రదింపులు జరపడం వంటి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి.

### ప్రాబ్లమ్ సాల్వింగ్

క్లిష్టమైన సమస్యను గుర్తించి, దానికి సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించి, పరిష్కార మార్గాలను కనుక్కోవడం, వాటిని అమలు చేసే సామర్థ్యాన్ని కాంప్లెక్స్ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్(సంక్లిష్ట సమస్య పరిష్కార నైపుణ్యం)గా పేర్కొంటారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో వచ్చిన, రాబోయే సాంకేతిక ప్రగతికి కారణం ఈ నైపుణ్యమే. ప్రొఫెషనల్ సర్వీస్, ఐసీటీ(ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ) రంగాల్లో కాంప్లెక్స్ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్‌కు విపరీతమైన డిమాండ్ ఉంది!!

# బడ్జెట్ ముఖ్యాంశాలు

**2014 తదుపరి మూడు సంవత్సరాల కాలంలో భారత సగటు వృద్ధి 7.5 శాతంగా ఉంది. ప్రపంచంలో ఏడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్(2.5 ట్రిలియన్ డాలర్లు) త్వరలో ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని జైట్లీ పేర్కొన్నారు. కొనుగోలు శక్తి సామ్యం(పీపీపీ) ఆధారంగా భారత్ ప్రస్తుతం ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థ. ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల కారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరిగాయి. ప్రభుత్వ చర్యలు వాణిజ్యాన్ని సులభతరం చేశాయి. వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) అమలుతో పరోక్ష పన్నుల వ్యవస్థ సరళీకృతమైంది. ఉపాధి కల్పనే ధ్యేయంగా బడ్జెట్‌లో ఎంఎస్ఎంఈ రంగానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఉపాధి కల్పన ద్వారా అధిక వృద్ధి నేపథ్యంలో 2018-19లో ప్రభుత్వ అదనపు బడ్జెటరీ వ్యయం రూ.5.97 లక్షల కోట్లుగా అంచనా. బడ్జెట్ ప్రసంగంలో రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు జైట్లీ ప్రకటించారు.**

### కేంద్ర బడ్జెట్ 2018-19

- 2017-18 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో జీడీపీలో 6.3 శాతం వృద్ధి సాధించిన భారత ఆర్థిక వ్యవస్థ.. రెండో అర్ధభాగంలో 7.2-7.5 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2018-19 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధిని 7.4 శాతంగా అంచనా వేసింది.
- 2017-18లో ఎగుమతుల్లో వృద్ధి 15 శాతంగా ఉండగలదని అంచనా. 2018-19లో ద్రవ్యలోటును జీడీపీలో 3.3 శాతానికి నియంత్రించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2017-18లో ద్రవ్యలోటు(సవరించిన అంచనాల ప్రకారం) జీడీపీలో 3.5 శాతంగా(రూ.5.95 లక్షల కోట్లు) అంచనా.
- ప్రభుత్వం 2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ఖరీఫ్, రబీ పంటల మద్దతు ధరను ఒకటిన్నర రెట్లు అధికం చేసింది. 2017-18లో వ్యవసాయ రంగానికి సంబంధించి సంస్థాగత పరపతి లక్ష్యం రూ.10 లక్షల కోట్లు కాగా, 2018-19లో రూ.11 లక్షల కోట్లను లక్ష్యంగా తీసుకుంది. రూ.10,000 కోట్ల కార్పస్‌తో ఫిషరీస్, ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్; పశుసంపద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేయనుంది.
- వ్యవసాయ మార్కెట్ అవస్థాపనా నిధిని రూ. 2,000 కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా జాతీయ బ్యాంబూ మిషన్‌కు రూ.1,290 కోట్లు కేటాయించారు. 2018-19లో జాతీ య గ్రామీణ ఉపాధి కల్పన మిషన్ కేటాయిం పులను రూ.5,750 కోట్లకు పెంచారు. మొత్తంగా గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి కల్పన, మౌలిక సౌకర్యాలకు రూ.14.34 లక్షల కోట్లు వెచ్చించనున్నారు.
- 2018-19లో ఆరోగ్యం, విద్య, సాంఘిక భద్రతల బడ్జెట్ వ్యయాన్ని రూ.1.38 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఈ సంవత్సరం ఆయా రంగాలకు అదనపు కేటాయింపులు రూ.15,000 కోట్ల మేర ఉంటాయని అంచనా. డిజిటల్ సాంద్రత పెంపుపై దృష్టికేంద్రీకరించడంతో విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పెరిగే అవకాశం ఉంది. ఈ దిశగా రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల పెట్టుబడితో 'రివిటలైజింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ సిస్టమ్స్ ఇన్ ఎడ్యుకేషన్ బై 2022' అనే కార్యక్రమం అమలు.
- జాతీయ ఆరోగ్య పథకం కింద ఆరోగ్య, సంరక్షణా కేంద్రాలకు రూ.1,200 కోట్లు కేటాయింపు. ప్రపంచంలోనే తొలిసారిగా ప్రభుత్వ నిధుల ద్వారా పది మిలియన్ పేద కుటుంబాలకు రూ.5 లక్షల కవరేజీ కల్పించే 'జాతీయ ఆరోగ్య భద్రతా పథకం' ప్రారంభం. కొత్తగా 24 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులు ఏర్పాటు.
- ఒక అధ్యయనం ప్రకారం 2018-19లో దేశంలో సంఘటి త రంగంలో 7 మిలియన్‌లకు పైగా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. రాబోయే మూడు సంవ త్సరాల్లో ప్రభుత్వం అన్ని రంగాల్లోని నూతన ఉద్యోగుల వేతనాల్లో 12 శాతాన్ని ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో చేయనుంది.
- దేశంలోని ప్రతి జిల్లాలో నైపుణ్య కేంద్రం ఏర్పాటు.
- 2018-19లో రైల్వే రంగంలో మూలధన వ్యయం రూ.1,48,528 కోట్లు. దేశవ్యాప్తంగా 600 రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ.
- 2018-19లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాన్ని రూ.80,000 కోట్లుగా నిర్దేశించారు. 2017-18లో లక్ష్యాన్ని అధిగమించి రూ.లక్ష కోట్లకుపైగా ఉపసంహరణ. జాతీయ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, యునైటెడ్ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లు ఒకే ఇన్సూరెన్స్ కంపెనీగా విలీనం కానున్నాయి.



- దేశవ్యాప్తంగా క్రమబద్ధ బంగార వినియోగ వ్యవస్థ ఏర్పాటు.
- ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్, విలేజ్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్..1,000 హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో పెద్ద పెద్ద క్లస్టర్లు ఏర్పాటు చేసి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాయి. జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన పథకం కింద క్లస్టర్లలో ఆర్గానిక్ ఫార్మింగ్ చేపట్టే మహిళా స్వయం సహాయక బృందాలను ప్రోత్సహిస్తారు. కిసాన్ క్రెడిట్ కార్డుల సౌకర్యాన్ని ఫిషరీస్, పశుసంపదలో నిమగ్నమైన రైతులకు విస్తరిస్తారు.
- 5,000 నగరాల్లోని అన్ని కుటుంబాలకు నీటి సరఫరా సౌకర్యం కల్పించడంపై అమృత్ పథకం దృష్టిసారిస్తుంది.
- మహిళా స్వయం సహాయక బృందాలకు 2018-19లో రూ.75,000 కోట్ల రుణాలు.
- 2017-18లో సవరించిన అంచనాల ప్రకారం వడ్డీ చెల్లింపులు రూ.5,30,842.56 కోట్లు కాగా, 2018-19లో రూ.5,75,794.95 కోట్లుగా ప్రతిపాదించారు. ఈ మొత్తంలో మార్కెట్ రుణాల వాటా రూ.4,38,857.44 కోట్లుగా ప్రతిపాదించారు.

### విత్త యాజమాన్యం

- 2018-19 మొత్తం బడ్జెట్ వ్యయం రూ.24,42,213 కోట్లు.
- ఫిస్కల్ రిఫామ్, బడ్జెట్ మేనేజ్‌మెంట్ కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వ రుణ-జీడీపీ నిష్పత్తిని 40 శాతానికి తగ్గింపు.
- ప్రత్యక్ష పన్నుల్లో వృద్ధి 2017-18(జనవరి 15, 2018 వరకు) 18.7 శాతం కాగా, 2016-17లో 12.6 శాతం.
- సమర్థవంతమైన పన్ను చెల్లింపుదారుల సంఖ్య 2015-16లో 60.47 మిలియన్లు కాగా, ఈ సంఖ్య 2016-17లో 80.27 మిలియన్లకు పెరిగింది.
- సాంవత్సరిక టర్నోవర్ రూ.100 కోట్లు కలిగి.. ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీల కింద రిజిస్టరైన కంపెనీలకు 2018-19 నుంచి ఐదేళ్లపాటు 100 శాతం పన్ను మినహాయింపు. ఆపరేషన్ గ్రీన్స్, సంపద యోజనను ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నారు.
- పన్ను రేట్ల తగ్గింపు వల్ల 2018-19లో రెవెన్యూ నష్టం రూ.7,000 కోట్లు. ఈ చర్య దేశంలో ఎంఎస్ఎంఈ సంస్థల కార్యకలాపాల విస్తృతికి దోహదపడుతుంది.



- బ్యాంకులు, పోస్టాఫీసుల్లోని డిపాజిట్లపై లభించే వడ్డీ ఆదాయపరిమితి రూ.10,000 నుంచి రూ.50,000కు పెంపు.
- ప్రధానమంత్రి వయ వందన యోజన 2020 వరకు పొడిగింపు.
- 2018, జనవరి 31 తదుపరి ఏవిధమైన ఇండెక్షేషన్ ప్రయోజనం లేకుండా 10 శాతం పన్ను విధింపు.
- మ్యూచువల్ ఫండ్స్ ఆదాయాలపై 10 శాతం పన్ను.
- వ్యక్తిగత ఆదాయపన్ను రేట్లు, పన్ను శ్లాబులు యథాతథం.
- మొబైల్‌ఫోన్‌లపై కస్టమ్స్ సుంకం 20 శాతం.

### బడ్జెట్-వనరుల కేటాయింపు

- ఆపరేషన్ గ్రీన్స్-రూ.500 కోట్లు
- అగ్రిమార్కెట్-ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్-రూ.2,000 కోట్లు

| | 2016-17 వాస్తవ అంచనాలు | 2017-18 సవరించిన అంచనా | 2018-19 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|
| 1. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం | 48215 | 55000 | 55000 |
| 2. హరిత విప్లవం | 10105 | 11185 | 13909 |
| 3. శ్వేత విప్లవం | 1309 | 1633 | 2220 |
| 4. బ్లూ రివల్యూషన్ | 388 | 302 | 643 |
| 5. ప్రధానమంత్రి కృషి సించయ్ యోజన | 5134 | 7392 | 9429 |
| 6. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన | 17923 | 16900 | 19000 |
| 7. ప్రధానమంత్రి ఆవాస్ యోజన | 20952 | 29043 | 27505 |
| 8. జాతీయ గ్రామీణ తాగునీటి మిషన్ | 5980 | 7050 | 7000 |
| 9. స్వచ్ఛభారత్ మిషన్ | 12619 | 19248 | 17843 |
| 10. జాతీయ ఆరోగ్య మిషన్ | 22870 | 31292 | 30634 |
| 11. జాతీయ విద్యా మిషన్ | 27616 | 29556 | 32613 |
| 12. సరిహద్దు ప్రాంత అభివృద్ధి కార్యక్రమం | 1015 | 1100 | 771 |
| 13. శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ | 599 | 600 | 1200 |
| 14. రాష్ట్రీయ స్వస్థ్యభీమా యోజన | 1380 | 471 | 2000 |
| 15. పంటభీమా పథకం | 11052 | 10698 | 13000 |
| 16. ఈశాన్య రాష్ట్రాల పారిశ్రామిక మరియు పెట్టుబడి ప్రోత్సాహక విధానం | 170 | 783 | 528 |
| 17. ప్రధానమంత్రి స్వస్థ సురక్షా యోజన | 1953 | 3175 | 3825 |
| 18. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన | 2966 | 5400 | 3800 |
| 19. సహజ్ బిజిలీ హర్ ఘర్ యోజన (గ్రామీణ)-సౌభాగ్య | ---- | 1550 | 2750 |
| 20. సాగరమాల | 406 | 480 | 600 |
| 21. పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం | 3500 | 3950 | 3950 |
| 22. నేషనల్ రివర్ కన్సర్వేషన్ ప్రోగ్రామ్ | ---- | 723 | 770 |
| 23. నేషనల్ గంగా ప్లాన్ అండ్ ఘాట్ వర్క్స్ | 1675 | 2300 | 2300 |

## సివిల్స్, గ్రూప్స్ ప్రత్యేకం

### ఇండియన్ ఎకానమీ




- ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ-రూ.1,400 కోట్లు
- మహిళా స్వయం సహాయక బృందాల రుణాలు- రూ.75,000 కోట్లు
- ముద్రా యోజన రుణాల లక్ష్యం -రూ.3,00,000 కోట్లు
- టెక్స్‌టైల్ రంగం- రూ.7,148 కోట్లు
- అవస్థాపనా సౌకర్యాలకు బడ్జెట్ కేటాయింపు-రూ.5.97 లక్షల కోట్లు
- ఆరోగ్యం, విద్య, సాంఘిక భద్రత-రూ.1.38 లక్షల కోట్లు
- జాతీయ సాంఘిక సహాయ పథకం- రూ.9,975 కోట్లు
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు- రూ.3,794 కోట్లు
- డిజిటల్ ఇండియా కార్యక్రమం-రూ.3,073 కోట్లు
- గ్రామీణాభివృద్ధి -రూ.1.38 లక్షల కోట్లు
- వ్యవసాయం, అనుబంధాలు-రూ.63,836 కోట్లు
- ఎరువుల సబ్సిడీ- రూ.70,086 కోట్లు
- ఆహార సబ్సిడీ- రూ.1.69 లక్షల కోట్లు
- రక్షణ రంగం- రూ.2.82 లక్షల కోట్లు
- భూగర్భజల నీటిపారుదల పథకం-రూ.2,600 కోట్లు.

### మాదిరి ప్రశ్నలు

1. 2.5 ట్రిలియన్ డాలర్లతో ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఎన్నో స్థానంలో ఉంది?
   ఎ) 7 బి) 8 సి) 5 డి) 3
2. ప్రపంచ బ్యాంకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ర్యాంకింగ్స్‌లో భారత్ ర్యాంక్?
   ఎ) 84 బి) 100 సి) 29 డి) 65
3. 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' దేనికి సంబంధించిన పథకం?
   ఎ) బాలికల ఉన్నత విద్య
   బి) మహిళల చిన్నమొత్తాల పొదుపు పథకం
   సి) రైతుల ఒడ్డీ పథకం
   డి) పేదలకు ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్లు
4. 'ప్రధానమంత్రి కృషి సంపద యోజన' ఏ రంగంలో పెట్టుబడులకు ఉద్దేశించిన పథకం?
   ఎ) విమానయానం బి) రైల్వే
   సి) ఆహార శుద్ధి డి) సౌర విద్యుత్
5. టొమాటో, ఉల్లి, బంగాళాదుంపల ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించిన కార్యక్రమం?
   ఎ) ఆపరేషన్ టోపోపీ బి) ఆపరేషన్ గ్రీన్స్
   సి) ఆపరేషన్ ఫ్లడ్ డి) ఆపరేషన్ కిసాన్

### సమాధానాలు

1) ఎ; 2) బి; 3) డి; 4) సి; 5) బి.




డా॥ తమ్మా కోటిరెడ్డి
ప్రొఫెసర్, ఐబీఎస్, హైదరాబాద్

# చదువులమ్మ చెంత అపచారం

- మూసి ఉన్న ఆలయంలో.. అమ్మవారు సేదదీరే సమయంలో..
- బాసర సరస్వతీమాత ఆలయంలో ధర్మకర్త ఆధ్వర్యంలో పూజలు
- మహా అపచారమంటున్న భక్తులు


ఆలయం మూసిన తర్వాత పూజలు చేస్తున్న ధర్మకర్త, నాయకులు

**నిర్మల్:** చదువులమ్మ కొలువైన బాసరలో అపచారాల పరంపర కొనసాగుతూనే ఉంది. అధికారం తమదేనన్న అహంకారంతో ఆలయం మూసిన తర్వాత.. అమ్మవారు సేదదీరే సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో తామేం చేస్తే అదే శాసనం.. శాస్త్రమన్నట్లుగా ప్రవర్తించారు. సరస్వతీమాత ప్రాశస్త్యాన్ని, కోట్లాది భక్తుల మనోభావాలను ఇక్కడి అధికారులు, పలువురు ధర్మకర్తలు తుంగలో తొక్కుతున్నారు.

## సేదదీరే సమయంలో..

నిర్మల్ జిల్లా బాసర సరస్వతీమాత క్షేత్రంలో శనివారం మధ్యాహ్నం ఆలయం మూసివేసిన తర్వాత (అపరాన్న కాలంలో) అమ్మవారు సేదదీరే సమయంలో ఈ పూజలు చేశారు. స్వయాన ఆలయ ధర్మకర్త నూకం రామారావు, మరో ధర్మకర్త భర్త, పలువురు టీఆర్‌ఎస్ నేతలు కలసి ప్రత్యేక పూజలు చేయించారు. ఇన్‌చార్జి ప్రధాన అర్చకుడు ఈ పూజలు చేశారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు అమ్మవారు సేదదీరే సమయం. ఈ సమయంలో దర్శనాలను రద్దు చేసి, ఆలయాన్ని మూసి ఉంచుతారు. ఇలాంటి సమయంలో పూజలు చేయడం మహాపాపంగా భావిస్తారు. ప్రధాన ద్వారాన్ని మూసి, పక్క ద్వారం గుండా లోపలికి వెళ్లి పూజలు నిర్వహించడంపై భక్తులు, బాసరవాసులు భగ్గుమంటున్నారు.

## ఆధిపత్యం తమదేనని..

అమ్మవారు కొలువుదీరిన ఆలయమైనా.. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడిన పుణ్యక్షేత్రమైనా.. ఇక్కడ తమదే ఆధిపత్యమన్న ధోరణితోనే ఇలా అపచారానికి ఒడిగట్టారన్న ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీ నాయకులుగా, ఆలయ ధర్మకర్తలుగా ఉన్న పలువురు బాసర క్షేత్రంపై ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. ఏళ్లుగా తమ పలుకుబడిని చెలాయిస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు సైతం వారికే వత్తాసు పలుకుతుండటంతో వారి పెత్తనానికి అడ్డుఅదుపు లేకుండా పోతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

## గతంలోనూ అపచారాలు..

బాసరలో అపచారాలు ఆనవాయితీగా కొనసాగుతున్నాయి. ఇక్కడి అధికారులు, నాయకులు ఆలయ ప్రతిష్టను మంటగలుపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలోనే స్పీకర్, మంత్రులు ఆలయానికి వచ్చినపుడు వారికి మర్యాదలు చేసే క్రమంలో అమ్మవారికి నైవేద్యాన్ని ఆలస్యంగా పెట్టారు. మరో అర్చకుడు అమ్మవారి అభరణాలతోనే గర్భగుడిలో పూజలు చేయించారు. ప్రాతఃకాల పూజలు ఆలస్యం కావడం, అర్చకులు విధులను ఎగ్గొట్టడం ఇక్కడ సాధారణంగా మారింది. ఇక ఆలయ నిర్వహణను పట్టించుకోవాల్సిన అధికారులు బినామీల పేరుతో నిధుల దోపిడీలో మునిగిపోయారు. ఈ క్రమంలో భక్తులు, బాసరవాసులే ఆలయ రక్షణకు ముందుకు వస్తున్నారు.

### విచారణ జరుపుతాం..

సరస్వతీ ఆలయంలో మధ్యాహ్నం సమయంలో పూజలు జరిపినట్లు నా దృష్టికి వచ్చింది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ఒక్కోసారి దర్శనాలకు అనుమతిస్తుంటారు. కానీ ఇలా ప్రత్యేక పూజలు చేయడంపై విచారణ చేపడతాం. తదుపరి చర్యలు తీసుకుంటాం.

– సోమయ్య, ఇన్‌చార్జి ఈవో, బాసర

---

- ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను విదేశాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. పోలండ్, న్యూజిలాండ్, బహ్రెయిన్‌లో ఎన్‌ఆర్‌ఐ టీఆర్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో ప్రవాసీ తెలంగాణీయుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పోలండ్‌లో, న్యూజిలాండ్‌లో రక్తదానం చేయగా, బహ్రెయిన్‌లో కేక్ కట్ చేసి మొక్కలు నాటారు.

---

# మన రాష్ట్రపతి కేసీఆర్..!

## మంత్రి జోగు రామన్న ప్రశ్నకు విద్యార్థి జవాబు

**శ్రీరాంపూర్ :** 'మన రాష్ట్రపతి ఎవరు? అని మంత్రి జోగు రామన్న ఓ విద్యార్థిని ప్రశ్నించారు. అతను లేచి ఠక్కున కేసీఆర్ సార్..' అని సమాధానం ఇచ్చాడు. శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం తీగల్‌పహాడ్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఈ సన్నివేశం జరిగింది. ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి.. తరగతి గదులను, హాస్టల్‌లో విద్యార్థులకు ఇచ్చిన బెడ్‌షీట్లు పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. 240 మంది విద్యార్థులకుగాను 40 మంది ఎందుకు గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు.

# ముగ్గురు రైతుల ఆత్మహత్య

**మఠంపల్లి (హుజూర్‌నగర్)/కొడంగల్ రూరల్/తొగుట(దుబ్బాక):** అప్పుల బాధతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం భోజ్యాతండాకు చెందిన అజ్మీరా బాలు (40) తన కున్న రెండు ఎకరాల భూమిలో మెట్టపంటలు సాగు చేశాడు. సాగు పెట్టుబడులు, కుటుంబ అవసరాల కోసం రూ.6 లక్షల వరకు అప్పు చేశాడు. అయితే దిగుబడులు ఆశాజనకంగా లేక అప్పు తీర్చే మార్గం కనిపించక శనివారం ఉదయం ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరో సంఘటనలో వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం పెద్దనందిగామ గ్రామానికి చెందిన వెంకటయ్య(45) మూడున్నర ఎకరాల పొలంలో బోర్లు వేయడంతో నీరు పడక వెంకటయ్య నిరుత్సాహానికి గురయ్యాడు. గతేడాది పంటల దిగుబడి రాకపోవడంతో అప్పు మిగిలింది. దీంతో మనస్తాపం చెందిన వెంకటయ్య శనివారం పురుగుల మందు తాగాడు. ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. అలాగే సిద్దిపేట జిల్లా పెద్ద మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన దుద్దెడ మల్లేశంగౌడ్ (35) రెండెకరాల పొలంతో పాటు మరో 4 ఎకరాలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేశాడు. వర్షాల్లేక పంట దెబ్బతింది. రూ.5 లక్షల వరకు అప్పు మిగలడంతో గురువారం మధ్యాహ్నం పొలంలో విషపు గుళికలు మింగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ప్రథమ చికిత్స తర్వాత శనివారం గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించాడు.

# యాదాద్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**యాదగిరికొండ:** యాదాద్రి శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు ఆటంకం కలగకుండా విశ్వక్సేనుడికి ఆరాధన చేసి స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ఉదయం పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపచేసి ప్రత్యేక సేవలో అధిష్టింపజేశారు. ఎదురుగా ప్రత్యేక పీఠంపై ప్రధాన కలశం ఏర్పాటు చేసి శుద్ధ గంగాజలం పోసి పూజలు చేశారు. గర్భాలయం, ఆలయ పరిసరాలను శుద్ధ జలంతో సంప్రోక్షణ చేశారు. స్వామి, అమ్మవార్ల బంగారు కవచాలకు, స్వయంభూ మూర్తులకు కంకణధారణ చేశారు. రాత్రి మృత్సంగ్రహణం (పుట్టమన్ను తేవడం) నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఈఓ గీతారెడ్డి, చైర్మన్ నరసింహమూర్తి, కలెక్టర్ అనితారామచంద్రన్ పాల్గొన్నారు.

---

## తెలంగాణ ప్రభుత్వం
### రెవెన్యూ శాఖ
### జిల్లా కలెక్టరు, వరంగల్ (గ్రామీణ) గారి ప్రకటన
### ఫారం – సి
### నోటిఫికేషన్

భూసేకరణ పునరుపాది పునరావాస కల్పన పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం – 2016 (చట్టం నెం. 21/2017) ద్వార సవరించబడిన భూసేకరణ పునరుపాది పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) ప్రకారము మరియు సెక్షన్ 10–A మినహాయింపు అనుసరించి. (రూల్ 6/12 చూడుము)

వరంగల్ (గామీణ) జిల్లా గెజిట్ నెం. 45/WGL/(R)/2018. తేది: 17-02-2018
కలెక్టర్ ఫైల్ నెం. G/1393/2017 తేది: 15-02-2018

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన వరంగల్ (గ్రామీణ) జిల్లా శాయంపేట మండలం, కొత్తగట్టు సింగారం గ్రామ శివారు లోని విస్తీర్ణం ఎ. 0.29 1/2 గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా, కొత్తగట్టుసింగారం గ్రామములో టోల్-ఫ్లాజా నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన పట్టా మరియు అసైన్డ్ భూములు అవసరము అయి ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / కలెక్టర్ వరంగల్ (గ్రామీణ) గారు భావించినందున భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత పునరాశ్రయ హక్కు, పునరావాస, చట్టం 2013 మరియు సవరణ చట్టం 2016 లోని సెక్షన్ 11 (1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

ఇట్టి ప్రజా ప్రయోజనార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పవరణ చట్టం 2016 (చట్టము నెం. 21.2017) ద్వారా జారీ చేయబడిన భూసేకరణ ద్వారా పునరావాస, పునఃఉపాధి కల్పనకు ...

సం/- భూసేకరణ అధికారి మరియు, రెవెన్యూ డివిజనల్ అధికారి, వరంగల్ (గ్రామీణ). సం/- సంయుక్త కలెక్టర్, వరంగల్ (గ్రామీణ). సం/- జిల్లా కలెక్టర్, వరంగల్ (గ్రామీణ).

---

## ఫారం - సి
(ప్రకటన)
(చట్టంలోని సెక్షన్ 11 క్రింద దీనిలో 10 ఎ మినహాయింపు గలదు)
(నిబంధన 6/12 చూడండి)
### తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ.సే) శాఖ

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జి/2438/17 తేది. 03.01.2018
నెం. ఎ/40/2017 తేది : 19.12.2017
గెజిట్ నెం. 14/2018 తేది. 03.01.2018

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, యాదాద్రి – భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ మండలం, తుక్కాపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ॥ 0.25 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా బునాదిగాని కాలువ నిమిత్తం సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం.108, ఇరిగేషన్ శాఖ (యల్.ఎ.ఆర్ అండ్ ఆర్ / ఎ2), తేది. 31.10.2017 ద్వారా బునాదిగాని కాలువ నిమిత్తము భూసేకరణ, నష్టపరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన, (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం–2013 లోని చాప్టర్–II (సామాజిక ప్రభావ అంచనా), చాప్టర్ – III (ఆహార భద్రత పథకము) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

కావున, పైన తెలిపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ మండలం, తుక్కాపూర్ గ్రామములో భూముల విస్తీర్ణం ఎ॥ 0.25 1/2 గుంటల నిర్దిష్ట కొలతలు, దిగువ వివరాలతో యున్న ...

---

## ఫారం - సి
(ప్రకటన)
(చట్టంలోని సెక్షన్ 11 క్రింద దీనిలో 10 ఎ మినహాయింపు గలదు)
(నిబంధన 6/12 చూడండి)
### తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ.సే) శాఖ

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జి/4665/2017 తేది. 18.02.2018
నెం. ఎ/41/2017 తేది : 13.12.2017
గెజిట్ నెం. 13/2018 తేది. 15.02.2018

---

## ఫారం - సి
(ప్రకటన)
(చట్టంలోని సెక్షన్ 11 క్రింద దీనిలో 10 ఎ మినహాయింపు గలదు)
(నిబంధన 6/12 చూడండి)
### తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ.సే) శాఖ

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జి/581/2018 తేది. 10.02.2018
ఫైలు నెం. సి/33/2011 తేది : 05.02.2018
గెజిట్ నెం. 11/2018 తేది. 10.02.2018

---

## ఫారం - సి
(ప్రకటన)
(చట్టంలోని సెక్షన్ 11 క్రింద దీనిలో 10 ఎ మినహాయింపు గలదు)
(నిబంధన 6/12 చూడండి)
### తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ.సే) శాఖ

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జి/1798/2017 తేది. 06.02.2018
నెం. బి/337/2017 తేది : 29.11.2017
గెజిట్ నెం. 18/2018 తేది. 06.12.2017

---

## ఫారం – 6
(చట్టం – 30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్-(1) రూల్ 19 ప్రకారం)
### తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టర్/సంయుక్త కలెక్టర్/స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ)
ప్రాథమిక నోటిఫికేషన్

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జి/4348/17 తేది. 10.02.2018
ఫైలు నెం. ఎ/103/2017 తేది : 28.10.2017
గెజిట్ నెం. 19/18 తేది. 10.02.2018

సాక్షి స్పోర్ట్స్
ఆదివారం 18-2-2018

## ఇకనుంచి విదేశాల్లో ఆ ఇద్దరు కీలకం: సచిన్



మణికట్టు స్పిన్నర్లు యజువేంద్ర చహల్, కుల్దీప్ యాదవ్ భవిష్యత్‌లోనూ విదేశాల్లో భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తారని బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అభిప్రాయపడ్డాడు. ప్రత్యర్థి జట్లు ఈ ఇద్దరిని ఎలా ఎదుర్కోవాలో అనే అంశంపై ప్రణాళికలు రచించుకుంటాయని అన్నాడు. 2019 వన్డే ప్రపంచకప్‌నకు మన జట్టు సన్నాహాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని సచిన్ పేర్కొన్నాడు. ఆటగాళ్ల ఫిట్‌నెస్ పెంపునకు బీసీసీఐ తీసుకున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయని ప్రశంసించాడు.

# మన ఆటకు ఎదురుందా!

- మరో సిరీస్ విజయంపై భారత్ గురి
- పరువు కోసం దక్షిణాఫ్రికా పోరు
- నేడు తొలి టి20 మ్యాచ్

*కదనోత్సాహం... ఇప్పుడు ఉన్న జోరులో ప్రపంచంలో ఏ శక్తి తమను ఆపలేదన్నంతగా అంబరాన్ని తాకుతున్న ఆత్మవిశ్వాసం... అర్ధరాత్రి మైదానంలోకి పంపినా ప్రత్యర్థిని మళ్లీ చిత్తుగా ఓడించగలమన్న ధీమా. విరాట్ కోహ్లి సేన ప్రస్తుత మానసిక స్థితి ఇది. వన్డే సిరీస్‌లో ఘన విజయంతో ఊపు మీదున్న టీమిండియా పొట్టి ఫార్మాట్‌లో కూడా తమకు తిరుగులేదని నిరూపించుకునేందుకు సిద్ధమైంది. ఈ పర్యటనలో తమ విజయయాత్ర ప్రారంభమైన వేదికపై మరో కొత్త చరిత్రను సృష్టించేందుకు 'సై' అంటోంది. మరోవైపు టి20ల్లోనైనా పరువు నిలబెట్టుకోవడం దక్షిణాఫ్రికా తక్షణ కర్తవ్యం. అయితే ఆసీస్‌తో టెస్టు సిరీస్ నేపథ్యంలో డివిలియర్స్ మినహా ప్రధాన ఆటగాళ్లందరికీ విశ్రాంతినిచ్చిన ఆ జట్టు కూడా ఈ ఫార్మాట్‌లోనూ పెద్దగా ఆశలు పెట్టుకుంటున్నట్లుగా కనిపించడం లేదు.*

**జొహన్నెస్‌బర్గ్:** టెస్టుల్లో అద్భుత ఆటతీరు కనబర్చినా దురదృష్టవశాత్తూ సిరీస్ కోల్పోయిన భారత జట్టు వన్డేల్లో మాత్రం ఎలాంటి పొరపాటుకు అవకాశం ఇవ్వకుండా సిరీస్‌ను ఏకపక్షంగా సొంతం చేసుకుంది. ఇప్పుడు టి20ల్లోనూ తమ స్థాయికి తగినట్లుగా సత్తా చాటితే సఫారీ టూర్ చిరస్మరణీయంగా నిలిచిపోవడం ఖాయం. ఈ నేపథ్యంలో ఆదివారం భారత్, దక్షిణాఫ్రికా మధ్య వాండరర్స్ మైదానంలో తొలి టి20 మ్యాచ్ జరుగనుంది.

**రైనా వచ్చాడు...**

వన్డే సిరీస్ గెలిచిన జట్టునే దాదాపుగా ఇక్కడా భారత్ కొనసాగించే అవకాశం ఉంది. అయితే టి20 సిరీస్ కోసమే ముగ్గురు ఆటగాళ్లు సురేశ్ రైనా, కేఎల్ రాహుల్, జైదేవ్ ఉనాద్కట్ దక్షిణాఫ్రికాకు వచ్చారు. వీరిలో రైనాకు మాత్రం చోటు ఖాయంగా కనిపిస్తోంది. దాదాపు ఏడాది తర్వాత అతను భారత్ తరపున మ్యాచ్ ఆడబోతున్నాడు. రోహిత్, ధావన్, కోహ్లిలతో టాపార్డర్ తిరుగులేని విధంగా ఉంది. వన్డేల్లో పెవిలియన్‌కే పరిమితమైన మనీశ్ పాండేకు ఈ సారైనా అవకాశం లభిస్తుందా చూడాలి. ధోని టి20 మెరుపులు చూపించి చాలా కాలమైంది. వన్డేల్లో పెద్దగా అవకాశం లభించని అతను ఫినిషర్‌గా తనకున్న గుర్తింపును మళ్లీ ప్రదర్శించాలంటే ఈ ఫార్మాట్ సరైన వేదిక. పాండ్యా కూడా బ్యాటింగ్‌లో చెలరేగితే భారత్‌కు తిరుగుండదు. బౌలింగ్ పరంగా టీమిండియా అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది. వన్డేల్లో సఫారీల పని పట్టిన నలుగురు మళ్లీ అదే తరహాలో ప్రత్యర్థిని చుట్టేయగల సమర్థులు. పేస్‌లో భువనేశ్వర్, బుమ్రా... స్పిన్‌లో చహల్, కుల్దీప్‌ల మంత్రం మళ్లీ పని చేస్తే ఈ సిరీస్ కూడా మన ఖాతాలో చేరుతుంది.



కోహ్లి



రైనా
బంగర్

**'ఏబీ'పైనే భారం...**

వన్డేల్లో కుదేలైన దక్షిణాఫ్రికా మరో పెను సవాల్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. భారత్‌తో పోలిస్తే పెద్దగా అనుభవం లేని ఆటగాళ్లు ఎక్కువ మందితోనే ఆ జట్టు బరిలోకి దిగుతోంది. సఫారీ విజయావకాశాలన్నీ విధ్వంసకర ఆటగాడు ఏబీ డివిలియర్స్‌పైనే ఆధారపడి ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. మూడు వన్డేల్లో తన స్థాయిలో ఆడలేకపోయిన ఏబీ ఇప్పుడైనా చెలరేగడం అవసరం. కెప్టెన్ డుమిని, మిల్లర్‌లు సీనియర్లే అయినా వన్డేల్లో వైఫల్యం, స్పిన్నర్లను ఎదుర్కోలేని బలహీనత చూస్తే వీరిద్దరి నుంచి కూడా పెద్దగా ఆశించడానికి లేదు. మిగతా ఆటగాళ్లంతా దాదాపుగా కొత్తవారి కిందే లెక్క. తొలి టి20లో ముగ్గురు దక్షిణాఫ్రికా క్రికెటర్లు అరంగేట్రం చేయడం దాదాపుగా ఖాయమైంది. ఆ జట్టు ఓపెనర్లలో హెన్‌డ్రిక్స్ 9 మ్యాచ్‌లే ఆడగా, స్మట్స్‌కు 6 మ్యాచ్‌ల అనుభవం మాత్రమే ఉంది. ఈ సమీకరణాల నేపథ్యంలో పొట్టి ఫార్మాట్‌లో సఫారీలు ఏమాత్రం పోటీనిస్తారో చూడాలి.

### తుది జట్ల వివరాలు (అంచనా)

**భారత్:** కోహ్లి (కెప్టెన్), రోహిత్, ధావన్, రైనా, మనీశ్ పాండే/దినేశ్ కార్తీక్, ధోని, పాండ్యా, భువనేశ్వర్, కుల్దీప్, చహల్, బుమ్రా.
**దక్షిణాఫ్రికా:** డుమిని (కెప్టెన్), హెన్‌డ్రిక్స్, జాన్ స్మట్స్, డివిలియర్స్, మిల్లర్/ బెహర్దీన్, క్లాసెన్, మోరిస్/జోంకర్, ఫెలుక్‌వాయో, జూనియర్ డాలా, డేన్ ప్యాటర్సన్, ఫాంగిసో.

### పిచ్, వాతావరణం

వాండరర్స్ మైదానంలో మూడో టెస్టు గెలిచిన భారత్, వర్షం బారిన పడిన నాలుగో వన్డేలో ఓడింది. అయితే తాజా పిచ్ కూడా వన్డే మ్యాచ్ తరహాలోనే ఉంది. బ్యాటింగ్‌కు బాగా అనుకూలమైన పిచ్, వేగవంతమైన అవుట్ ఫీల్డ్ కూడా కావడంతో పరుగుల వరద పారవచ్చు. మ్యాచ్ రోజు వర్షసూచన ఉన్నా అడ్డంకి కాబోదు.

**6** టి20ల్లో దక్షిణాఫ్రికాపై 6 మ్యాచ్‌లు గెలిచిన భారత్ 2 మాత్రమే ఓడింది.

రెండు వేల పరుగుల మైలురాయికి కోహ్లి చేయాల్సిన పరుగులు **43**

వాండరర్స్‌లోనే 2006లో తమ తొలి టి20 మ్యాచ్ ఆడి నెగ్గిన భారత్... ఏడాది తర్వాత ఇక్కడే ఫైనల్ గెలిచి తొలి ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది.

**సా. గం. 6 నుంచి సోనీ టెన్-1లో ప్రత్యక్ష ప్రసారం**

# నాకు కిరీటాలు అవసరం లేదు!

## ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తున్నానంతే ● కోహ్లి వ్యాఖ్య

**సెంచూరియన్:** ప్రపంచ క్రికెట్‌లో అత్యద్భుత ప్రదర్శనతో పరుగుల వరద పారిస్తున్న భారత కెప్టెన్ విరాట్ కోహ్లి తన రికార్డులు, ఘనతలను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశాడు! తనపై కురుస్తున్న ప్రశంసలు, అభినందనల గురించి స్పందించే విషయంలో స్థితప్రజ్ఞత కనబర్చాడు. ప్రస్తుతం తాను ఎవరితోనూ పోటీ పడుతున్నట్లుగా భావించడం లేదని కోహ్లి అన్నాడు. 'నా పేరుతో జత చేరుస్తూ పెద్ద విశేషణాలు నేను కోరుకోవడం లేదు. నాపై పతాక శీర్షికలు ఉండాలని భావించడం లేదు. మైదానంలోకి వెళ్లి ఆడటం అనేది నాకు ఉద్యోగం లాంటిది. నేను ప్రస్తుతం చేస్తోంది ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహించడమే. నా ఆట వల్ల నేను ఎవరికీ మేలు చేయడం లేదు. జట్టు కోసం సాధ్యమైనంత కష్టపడి బాగా ఆడటమే నేను చేయగలిగింది. అందుకే ఈ స్థితిలో ఎవరితోనూ నన్ను నేను పోల్చుకోవడం లేదు కూడా. మరొకరికంటే మెరుగ్గా ఉండాలనే ఆలోచన ఎప్పుడైతే వస్తుందో అప్పుడు జట్టు ప్రయోజనాల విషయంలో మనం రాజీ పడుతున్నామని అర్థం' అని కోహ్లి స్పష్టం చేశాడు. తన గురించి ఏమేం రాయాలో, ఎలా రాయాలో రాసేవారి ఇష్టమన్న కోహ్లి... రేపు తాను చెత్త షాట్ ఆడి విఫలమైతే అంతా మళ్లీ విమర్శిస్తారనే విషయం తనకు తెలుసన్నాడు. 'నెల రోజుల క్రితం మమ్మల్ని చెత్త జట్టుగా అభివర్ణించారు. సరిగ్గా ఇక్కడే, ఈ గదిలోనే రెండు టెస్టుల తర్వాత మమ్మల్ని తీసికట్టుగా చూశారు. ఇప్పుడు విదేశాల్లో అత్యుత్తమ విజయం అంటూ ప్రశంసిస్తున్నారు. అప్పుడు, ఇప్పుడు కూడా మా ఆలోచనా ధోరణి ఒకే తరహాలో ఉంది. కాబట్టి ఇప్పుడు పొగుడుతున్నారని ఊహా ప్రపంచంలో తేలిపోను. సరిగ్గా చెప్పాలంటే ఇలాంటివి అసలు పట్టించుకునే స్థితిలో లేను' అని కోహ్లి ఘాటుగా వ్యాఖ్యానించాడు.

## కొత్త డిక్షనరీ కొనుక్కోండి!

కోచ్‌గా మారిన తర్వాత కూడా రవిశాస్త్రిలోని కామెంటేటర్ ఇంకా లోపలే ఉన్నాడు. అతని వ్యాఖ్యల్లో పంచ్ కనిపిస్తూనే ఉంది. తాజాగా కోహ్లిని ప్రశంసించేందుకు మాటలు రావడం లేదన్న ఒక విలేకరికి శాస్త్రి తనదైన రీతిలో బదులిచ్చాడు. 'నీ స్థానంలో గనక నేనే ఉంటే రేపు ఉదయమే పుస్తకాల దుకాణానికి వెళ్లి కొత్త ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ కొనుక్కునేవాడిని. కోహ్లిని ప్రశంసించే విషయంలో ఏదైనా కొత్త పదం ఉందేమో నేర్చుకునేవాడిని. అయినా దక్షిణాఫ్రికా బౌలింగ్‌ను ఎదుర్కొని 6 మ్యాచ్‌లలో 500కు పైగా పరుగులు చేసినవాడిని అద్భుతం అనడంకంటే ఇంకా ఏమైనా చెప్పగలమా' అని శాస్త్రి ప్రశ్నించాడు.

# జైత్రయాత్ర కొనసాగించాలి

సునీల్ గావస్కర్

'విరాట్' అనే పేరులోని విశిష్టతను నిలిపేందుకే విరాట్ కోహ్లి పుట్టినట్లున్నాడు. అతడు బ్యాట్‌తో రికార్డులు మాత్రమే సృష్టించడం లేదు. రోజురోజుకూ భారత క్రికెట్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తూ... అంతకుముందెన్నడూ లేని ఘనతలను సాధించి పెడుతున్నాడు. గతంలో ఎందరో గొప్ప ఆటగాళ్లున్నప్పటికీ మన జట్టు దక్షిణాఫ్రికాలో వన్డే సిరీస్ గెలుచుకోలేక పోయాయి. ఆత్మవిశ్వాసం, సామర్థ్యానికి లోటు లేకున్నా వారికి ఒక్క 'నాకౌట్ పంచ్' కొరవడింది. అలాంటి పంచ్ ఈసారి కోహ్లికి తన బౌలర్ల ద్వారా లభించింది. అద్భుతంగా రాణించి సఫారీ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలు చేశారు. మూడు టెస్టుల్లో 60 వికెట్లు పడగొట్టారు. నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయాల్సి రావడం, ప్రొటీస్ బౌలింగ్‌ను సరిగా అంచనా వేయలేకపోవడం, కోహ్లి త్వరగా అవుటవడమే తొలి రెండు టెస్టుల పరాజయానికి కారణం. కొత్త బంతి బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయగా... స్పిన్నర్ల ప్రదర్శన ముచ్చటేసింది. భువీ, బుమ్రా, షమీల బౌన్సర్లను కాచుకునేందుకు దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ కిందకు వంగాల్సి వచ్చింది. విదేశాల్లో ఇలాంటి పరిస్థితిని గతంలో భారత బ్యాట్స్‌మెన్ ఎదుర్కొనేవారు.

ఇప్పుడిక ఆధునిక ఫార్మాట్ క్రికెట్ సమరం వచ్చేసింది. ఇందులో అనుభవజ్ఞుడైన జేపీ డుమిని సారథ్యంలో దక్షిణాఫ్రికా బరిలో దిగనుంది. వన్డే పరాభవాల నుంచి ఆ జట్టు బయటపడాలని భావిస్తోంది. టి20ల్లో కొన్ని బంతుల వ్యవధిలో ఫలితం మారిపోతుంటుంది. నరాలు తెగే ఒత్తిడిని జయించిన జట్టే ఇక్కడ విజేతగా నిలుస్తుంది. భారత జట్టు ఆటతీరు గర్వించే విధంగా సాగుతోంది. వారి జైత్రయాత్రను చివరి వరకు కొనసాగిస్తారని ఆశిద్దాం. సుదీర్ఘ పర్యటన ముగింపునకు వచ్చినందున భారత ఆటగాళ్ల మనసు ఇంటివైపు లాగి ఏకాగ్రతకు భంగం కలిగే ప్రమాదం ఉంది. అయితే... కోహ్లి సారథ్యంలో అందుకు అవకాశం తక్కువ.

TAKE THE SRMJEEE (B.TECH) 2018
Online Exam Dates: April 16-30, 2018
To apply, log onto www.srmuniv.ac.in
SRM

## రన్నరప్ యూకీ బాంబ్రీ



**చెన్నై:** సీజన్‌లో తొలి ఏటీపీ చాలెంజర్ టైటిల్ సాధించాలని ఆశించిన భారత టెన్నిస్ స్టార్ యూకీ బాంబ్రీకి నిరాశ ఎదురైంది. శనివారం ముగిసిన చెన్నై ఓపెన్‌లో ఈ ఢిల్లీ ప్లేయర్ రన్నరప్‌తో సరిపెట్టుకున్నాడు. టాప్ సీడ్ జోర్డాన్ థాంప్సన్ (ఆస్ట్రేలియా)తో జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో రెండో సీడ్ యూకీ 5–7, 6–3, 5–7తో పోరాడి ఓడిపోయాడు. రెండు గంటల 37 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ ఒక్క ఏస్ కూడా కొట్టకపోవడం గమనార్హం. తన సర్వీస్‌ను ఎనిమిదిసార్లు కోల్పోయిన యూకీ, ప్రత్యర్థి సర్వీస్‌ను కూడా ఎనిమిదిసార్లు బ్రేక్ చేశాడు. అయితే కీలకదశలో థాంప్సన్ గేమ్‌లు గెలిచి విజయాన్ని ఖాయం చేసుకున్నాడు. రన్నరప్ యూకీకి 4,240 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 2 లక్షల 74 వేలు)తోపాటు 48 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## గెలిస్తే... సిరీస్ మనదే

### నేడు భారత్, దక్షిణాఫ్రికా మహిళల మూడో టి20 మ్యాచ్

**జొహన్నెస్‌బర్గ్:** ఓవైపు పురుషుల జట్టు వన్డేల్లో సఫారీలను చితగ్గొట్టి సిరీస్ కొల్లగొడితే, మరోవైపు మహిళల జట్టూ అదే పని చేసింది. ఈసారి పురుషుల జట్టు టి20లు ఆడబోయే సమయానికి మహిళలు పొట్టి ఫార్మాట్‌లో సిరీస్ విజయానికి చేరువగా వచ్చారు. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి రెండు గెలిచి ఊపు మీదున్న హర్మన్‌ప్రీత్ బృందం... ఆదివారం మూడో మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. దీంట్లోనూ గెలుపొందితే దక్షిణాఫ్రికాలో వన్డే, టి20 సిరీస్‌లు సాధించిన తొలి జట్టుగా చరిత్రలో నిలుస్తుంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1.30కు వాండరర్స్ మైదానంలో ప్రారంభమయ్యే ఈ మ్యాచ్ ముగిసిన అనంతరం పురుషుల జట్టు మ్యాచ్ మొదలవనుండటం విశేషం. బ్యాటింగ్‌లో స్మృతి మంధాన, మిథాలీ అద్భుత ఫామ్, బౌలింగ్‌లో స్పిన్నర్లు అనూజ, పూనమ్ రాణిస్తుండటంతో మన జట్టుకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గాయంతో సిరీస్ నుంచి వైదొలగిన జులన్ గోస్వామి స్థానంలో రుమేలీ ధర్‌ను ఎంపిక చేశారు.




మిథాలీ

# మళ్లీ శిఖరాన....

## ఆరేళ్ల తర్వాత ప్రపంచ నంబర్‌వన్‌గా ఫెడరర్
## ఈ ఘనత సాధించిన పెద్ద వయస్కుడిగా రికార్డు

**రోటర్‌డామ్ (నెదర్లాండ్స్):** యువ ఆటగాళ్లకు దీటుగా ఆడుతూ... సమకాలీకులపై పూర్తి ఆధిపత్యం చలాయిస్తూ... స్విట్జర్లాండ్ టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెడరర్ పూర్వ వైభవాన్ని అందుకున్నాడు. గతేడాది అందర్నీ ఆశ్చర్యపరుస్తూ రెండు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ఫెడరర్ ఈ సీజన్‌లోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. గత నెలలో ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను నిలబెట్టుకున్న అతను తాజాగా రోటర్‌డామ్ ఓపెన్‌లో సెమీఫైనల్‌కు చేరుకొని మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి దాటాక జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఫెడరర్ 4–6, 6–1, 6–1తో రాబిన్ హాస్ (నెదర్లాండ్స్)ను ఓడించి సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. తద్వారా సోమవారం విడుదల చేసే అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో ఈ స్విస్ స్టార్ మళ్లీ టాప్ ర్యాంక్‌ను అందుకోనున్నాడు. 26 వారాలుగా నంబర్‌వన్ స్థానంలో ఉన్న రాఫెల్ నాదల్ (స్పెయిన్) రెండో ర్యాంక్‌కు పడిపోనున్నాడు.

- అగ్రస్థానానికి చేరుకున్న క్రమంలో ఫెడరర్ తన పేరిట ఎన్నో ఘనతలు లిఖించుకున్నాడు. పురుషుల సింగిల్స్‌లో నంబర్‌వన్ ర్యాంక్‌కు చేరుకున్న పెద్ద వయస్కుడిగా (36 ఏళ్ల 6 నెలల 11 రోజులు) ఫెడరర్ గుర్తింపు పొందాడు. గతంలో ఈ రికార్డు ఆంద్రీ అగస్సీ (33 ఏళ్లు; అమెరికా 2003లో) పేరిట ఉండేది.
- కోల్పోయిన టాప్ ర్యాంక్‌ను మళ్లీ అందుకునేందుకు ఎక్కువ విరామం (5 ఏళ్ల 106 రోజులు) తీసుకున్న ప్లేయర్‌గానూ ఫెడరర్ రికార్డు నెలకొల్పాడు. 2012 నవంబర్ 4న నంబర్‌వన్ ర్యాంక్ చేజార్చుకున్న ఫెడరర్ ఈనెల 19న మళ్లీ దానిని అందుకోనున్నాడు.
- తన కెరీర్‌లో 2004 ఫిబ్రవరి 2న తొలిసారి నంబర్‌వన్ అయిన ఫెడరర్ రికార్డుస్థాయిలో వరుసగా 237 వారాలు ఆ స్థానంలో ఉన్నాడు. 2008 ఆగస్టు 17న టాప్ ర్యాంక్ కోల్పోయిన అతను మళ్లీ రెండుసార్లు (2009 జూలై 6 నుంచి 2010 జూన్ 6 వరకు; 2012 జూలై 9 నుంచి 2012 నవంబర్ 4 వరకు) శిఖరాగ్రానికి చేరుకున్నాడు.




నంబర్‌వన్ ట్రోఫీతో ఫెడరర్

> "టెన్నిస్‌లో నంబర్‌వన్ ర్యాంక్ అందుకోవడమనేది ఎవరైనా అత్యుత్తమ ఘనతగా భావిస్తారు. అద్భుతంగా ఆడుతున్న సమయంలో అనుకోకుండా అగ్రస్థానానికి వస్తాం. ఆ తర్వాత దానిని నిలబెట్టుకోవాలని తీవ్రంగా శ్రమించే క్రమంలో వేరే వాళ్లకు కోల్పోతాం. వయసు పెరిగేకొద్దీ మళ్లీ ఆ ర్యాంక్‌ను అందుకోవాలంటే రెండురెట్లు ఎక్కువగా శ్రమించాల్సి ఉంటుంది. ఈ విషయంలో నేను మళ్లీ విజయవంతం అయ్యాను. మరోసారి నా కల నిజమైందని భావిస్తున్నాను. తిరిగి టాప్ ర్యాంక్ అందుకుంటున్నానంటే నాకే నమ్మశక్యంగా లేదు. -ఫెడరర్"

## తెల్లవారుజామున టెస్టులా!

### న్యూజిలాండ్‌లో ఆడం: బీసీసీఐ

**ముంబై:** ప్రపంచ క్రికెట్‌పై బీసీసీఐ ఆధిపత్యానికి మరో నిదర్శనం! తమకు ఆదాయం వచ్చే అవకాశం లేకపోతే ఎవరితో కూడా సిరీస్‌లు ఆడేందుకు సిద్ధపడమని భారత బోర్డు తేల్చేసింది. కొత్త భవిష్యత్ పర్యటన కార్యక్రమం (ఎఫ్‌టీపీ) ప్రకారం భారత క్రికెట్ జట్టు 2019 జనవరి–ఫిబ్రవరిలలో న్యూజిలాండ్‌లో పర్యటించాలి. అయితే ఈ టూర్‌లో భారత్ కేవలం 5 వన్డేలు, 5 టి20 మ్యాచ్‌లు మాత్రమే ఆడుతుంది. న్యూజిలాండ్‌లో టెస్టు మ్యాచ్ అంటే భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున ఉదయం 3.30 నుంచి ప్రారంభం అవుతుంది. ఈ సమయంలో మ్యాచ్ అంటే ఆర్థికంగా తమకు గిట్టుబాటు కాదని బోర్డు భావిస్తోంది. దీంతో కివీస్‌తో ఆ దేశంలో టెస్టులు ఆడరాదని బీసీసీఐ విధానపరమైన నిర్ణయం తీసుకోవడం విశేషం. 1967–68 నుంచి 2013–14 వరకు న్యూజిలాండ్‌లో భారత్ 8 టెస్టు సిరీస్‌లు ఆడింది. ఇన్నేళ్లుగా ఇబ్బంది కలిగించని సమయం, కాలమానం విషయంలో బోర్డు ఇప్పుడు ఈ తరహాలో ఆలోచించడం ఆశ్చర్యకరం. కొత్తగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 2018–19 సీజన్‌లో భారత్ మొత్తం 63 అంతర్జాతీయ మ్యాచ్‌లలో బరిలోకి దిగనుంది. 2019 ప్రపంచకప్ సమయానికి మొత్తం 30 వన్డేలు ఆడనున్న టీమిండియా... మరో 12 టెస్టులు, 21 టి20 మ్యాచ్‌లు ఆడుతుంది.

బ్రిటన్‌లోని పురాతన బ్యాంకుల్లో ఒకటైన బేరింగ్స్ బ్యాంకు కూడా కుంభకోణంలో ఇరుక్కుపోయింది. దీంతో 1995లో ఏకంగా బ్యాంకునే మూసేయాల్సి వచ్చింది.

రూ.7,768 కోట్ల మేర కుంభకోణం జరిగింది.

# ఘాటు ఘాటుగా బీరు!




దగ్గు లేదా జలుబు చేసినప్పుడు పాలల్లో మిరియాలు వేసి.. వేడి చేసుకుని తాగుతుంటారు. అది కూడా చాలా అయిష్టంగానే. మీరు కూడా చిన్నప్పుడు అమ్మ బలవంతం మీదనో.. నాన్న అంటే భయంతోనో గుటుక్కున్న మింగేసి ఉంటారు. ఇప్పుడు ఫ్రెండ్స్‌తో ఎంచక్కా ఎంజాయ్ చేసుకుంటూ లాగించేయొచ్చు. ఎలా అంటే.. మిరియాల ఫ్లేవర్‌తో కొత్త బీరు అందుబాటులోకి రానుంది. ఇది ప్రపంచంలోనే తొలి మిరియాల ఫ్లేవర్ ఉన్న బీరు. డాగ్ ఫిష్ బ్రూవరీ అనే కంపెనీ దీన్ని తయారు చేసింది. దీనికి 'ఇన్ యువర్ మేస్' అని పేరు పెట్టారు. ఇలాంటి కొత్త కొత్త ప్రయోగాలకు ఈ కంపెనీ పెట్టింది పేరు. వెరైటీగా అంతరిక్షం నుంచి సేకరించిన దుమ్ము ధూళితో కూడా ఓ బీరు మోడల్‌ను తయారు చేసింది. అయితే వీటిని చాలా తక్కువ మొత్తంలో తయారు చేశారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు శాం కాలాగియోన్, ఎరిక్ క్రాఫోర్డ్ ఇద్దరూ చిన్నప్పటి స్నేహితులు. పలు ఫ్లేవర్లతో బీర్లు తయారు చేస్తే ఎలా ఉంటుందని వీరిద్దరికీ ఓ రోజు ఆలోచన తట్టిందట. ఆ తర్వాత సంస్థ స్థాపించడం.. పాలు, కాఫీ, చక్కెర ఇలా అనేక రకాలుగా బీరును తయారు చేస్తూ వస్తున్నారట.

# పొద్దున్నే లేస్తా.. కొత్త భాష మాట్లాడుతా!



ఉదయం నిద్ర లేచిన వ్యక్తి రాత్రి పడుకునే వ్యక్తి వేర్వేరు అని అంటుంటారు. అలా ఎలా అంటే ఆ రోజు మొత్తం ఏదో ఒకకొత్త విషయాన్ని నేర్చుకుంటాం కాబట్టి ఓ కొత్త వ్యక్తిగా పడుకుంటాం అన్న మాట. అయితే రాత్రి పడుకుని ఉదయం లేచే సరికి అదే మార్పు ఉంటుందా.. సాధారణంగా అందరి సంగతేమో కానీ అమెరికాలోని అరిజోనాకు చెందిన 45 ఏళ్ల మిషెల్ మైర్స్ మాత్రం పూర్తిగా మారిపోయింది! మారిపోవడం అంటే ఆమె రూపురేఖలు మారడం కాదు. ఆమె భాష..! ఆ అందులో విశేషం ఏముంది.. స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసలకో.. లేదా 30 రోజుల్లో వేరే భాష నేర్చుకునే పుస్తకం చదువుతోందో అని పొరపడకండి. అది కూడా కనీసం ఆ భాషలు.. యాసలు ఉంటాయని కూడా ఆమెకు తెలియదట. ఓ రోజు రాత్రి తనకు నొప్పిగా ఉందని పడుకోవడం.. తెల్లారి లేచే సరికి వేర్వేరు భాషలు, యాసల్లో మాట్లాడటం.. ఇలా 2015 నుంచి జరుగుతోందట. ఆస్ట్రేలియన్, ఐరిష్, బ్రిటిష్ యాసలు మాట్లాడుతోందట. ఇలా వేరే భాష మాట్లాడటం వారం.. రెండు వారాల పాటు ఉండేదట. బ్రిటిష్ యాస మాత్రం రెండేళ్లుగా మాట్లాడుతోందట. ఇదో వింత వ్యాధి. దీని పేరు ఫారిన్ యాక్సెంట్ సిండ్రోమ్. మెదడులోని బేసల్ గాంగ్లియాన్ భాగానికి దెబ్బ తగిలినప్పుడు కానీ.. షాక్ తగిలినప్పుడు కానీ ఇలా భాషలో మార్పులు వచ్చే అవకాశం ఉంటుందని షెలియా బ్లూమ్స్ అనే శాస్త్రవేత్త చెబుతున్నారు. సాధారణంగా ఏదైనా వ్యాధి వస్తే బాధపడుతాం.. కానీ ఈ వ్యాధి వచ్చినందుకు మిషెల్ సంతోషపడుతోంది కావొచ్చు.. ఎంతైనా కోచింగ్ లేకుండా.. పైసా ఖర్చు లేకుండా కొత్త భాషలు నేర్చుకోవడమంటే కాస్త అదృష్టమే కదూ! ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి వారు 60 మంది మాత్రమే ఉన్నారని నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ సంస్థ పేర్కొంది.

## పరీక్షల తేదీల్లో మార్పులుండవు

### టెన్త్, ఇంటర్, డిగ్రీ పరీక్షలపై విద్యాశాఖ స్పష్టం

**సాక్షి, హైదరాబాద్:** టెన్త్, ఇంటర్, డిగ్రీ వార్షిక పరీక్షలను నిర్ణయించిన తేదీల ప్రకారమే నిర్వహిస్తామని, పరీక్ష తేదీల్లో మార్పులుండవని విద్యాశాఖ స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహణను ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే నిర్వహించాలని, వసతుల్లేకపోతేనే ఇతర విద్యాసంస్థలపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. పరీక్ష పత్రాల మూల్యాంకనం కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులకే ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. పరీక్షల నిర్వహణపై శనివారం సచివాలయంలో విద్యాశాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సమావేశం నిర్వహించారు. జూనియర్, డిగ్రీ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఇవ్వాల్సిన మొత్తాన్ని వెంటనే ఇవ్వకపోతే పరీక్షలను బహిష్కరిస్తామని ఆయా విద్యా సంస్థల జేఏసీ పిలుపునివ్వడంతో పరీక్షల నిర్వహణపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఫర్నిచర్ బాగుందని, వీలైనంత వరకు పరీక్షా కేంద్రాలుగా వాటినే ఎంపిక చేయాలని ఈ సందర్భంగా అధికారులకు కడియం సూచించారు. పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ప్రభుత్వ, మైనారిటీ విద్యా సంస్థల్లో, సహకరించే ఇతర విద్యాలయాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులనే నియమించాలని, వీటన్నింటికీ సూక్ష్మ స్థాయి ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

## సీపీఎస్ రద్దుపై పాదయాత్ర వాయిదా

**సాక్షి, హైదరాబాద్:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న డిమాండ్‌తో నేటి(18వ తేదీ) నుంచి తలపెట్టిన పాదయాత్రను వాయిదా వేస్తున్నట్లు సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కమలాకర్, భూపతిరావు శనివారం తెలిపారు. ఆదివారం నుంచి ఈ యాత్ర యాదగిరిగుట్టలో ప్రారంభించాల్సి ఉందని, కానీ బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు యాత్రను వాయిదా వేస్తున్నట్లు చెప్పారు.

## 'వేసవిలో టీచర్ల బదిలీలు నిర్వహించాలి'

**సాక్షి, హైదరాబాద్:** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వేసవి సెలవుల్లో నిర్వహించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. సర్వీసు రూల్స్ అమలయ్యే వరకు పాత విధానం ద్వారా పదోన్నతులు ఇవ్వాలని, పాఠశాలల్లో పర్యవేక్షణను పటిష్టం చేసేందుకు నిరంతర తనిఖీ విభాగం ఏర్పాటు చేయాలని కోరింది. ఈ మేరకు శనివారం సంఘ అధ్యక్ష, కార్యదర్శులు జాడి రాజన్న, జాదవ్ వెంకట్రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## 'ఆదర్శ' గడువు 28 వరకు పొడిగింపు

**సాక్షి, హైదరాబాద్:** ఆదర్శ పాఠశాలల్లో 6 నుంచి 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి సంబంధించి ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును ఈ నెల 28 వరకు పొడిగిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కిషన్ శనివారం తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల వినతి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగాలు

**హైదరాబాద్:** సంస్కరణలు, నేరాల తగ్గింపులో భాగంగా రాష్ట్ర జైళ్ల శాఖ నూతన ఉద్యోగాలను సృష్టిస్తోందని ఆ శాఖ డీజీ వినయ్‌కుమార్‌సింగ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ఈ ఉద్యోగాల కోసం జైలు నుంచి విడుదలైన ఒంటరి, వితంతువులు, నిరాశ్రయులైన మహిళలు ఆయా జిల్లాల జైలు సూపరింటెండెంట్‌లను సంప్రదించాలని కోరారు. ఉద్యోగంలో చేరిన వారికి నెలకు రూ.9 వేలు వేతనం ఇస్తామన్నారు. ఈ ఏడాది దాదాపు 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జైళ్ల శాఖ నిర్వహించే పెట్రోల్ బంకులతోపాటు ప్రైవేటు బంకుల్లో కూడా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు.

## 20 నుంచి ఖైదీల స్పోర్ట్స్ మీట్

**హైదరాబాద్:** ఈ నెల 20 నుంచి 22 వరకు రాష్ట్ర జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఖైదీల స్పోర్ట్స్ మీట్–2018ను నిర్వహించనున్నట్లు ఆ శాఖ డీజీ వినయ్‌కుమార్‌సింగ్ తెలిపారు. చర్లపల్లి సెంట్రల్ జైలు మైదానంలో జరగనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జైళ్లలోని ఖైదీలు పాల్గొంటారని పేర్కొన్నారు. 22న జరిగే ముగింపు వేడుకలకు రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి హాజరవుతారని చెప్పారు. మీట్‌లో భాగంగా ఖైదీలకు అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, కబ్బడీ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని అన్నారు.

## బీఎస్ఎన్ఎల్ ఉచిత 3జీ సిమ్

**హైదరాబాద్:** వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ సరికొత్త ఆఫర్లను ప్రవేశపెట్టింది. ఈ నెల 19 నుంచి 24 వరకు నిర్వహించనున్న మెగా మేళాలో ఉచితంగా 3జీ సిమ్‌తో పాటు కొత్త కనెక్షన్ తీసుకున్న వారికి 351 ఎంబీ ఉచిత డేటా అందించనుంది. కస్టమర్ సర్వీస్ సెంటర్లతో పాటు రిటైల్ ఔట్‌లెట్స్‌లో సిమ్‌లను అందుబాటులో ఉంచినట్లు బీఎస్ఎన్ఎల్ అధికారులు తెలిపారు. మేళాలో ల్యాండ్ లైన్, బ్రాడ్ బ్యాండ్, ఎఫ్‌టీటీహెచ్ కనెక్షన్లనూ అందించనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా రూ.110 రీచార్జ్‌తో ఫుల్ టాక్‌టైమ్ ఇవ్వనుంది. మరిన్ని వివరాలకు 18001801503, 1503లో సంప్రదించాలని అధికారులు సూచించారు.

## విమానాశ్రయంలో బంగారం పట్టివేత

**శంషాబాద్:** అక్రమంగా రవాణా చేస్తున్న 920 గ్రాముల బంగారాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ ఈకే526 విమానంలో శనివారం ఎయిర్‌పోర్టులో దిగిన ముగ్గురు ప్రయాణికుల కదలికలను అనుమానించిన అధికారులు.. వారిని తనిఖీ చేశారు. తనిఖీల్లో ప్యాంట్ వెనుక భాగంలో దాచిన 9 కడాలు, 5 గొలుసులు బయటపడ్డాయి. వీటి విలువ రూ.28,90,370 ఉంటుందని అధికారులు నిర్ధారించారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

## 'హోలీమేరీ'కి బెస్ట్ ఎమర్జింగ్ కాలేజీ అవార్డు

**సాక్షి, న్యూఢిల్లీ:** హైదరాబాద్ శివారులోని బోగారంలో ఉన్న హోలీమేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలకు బెస్ట్ ఎమర్జింగ్ ఇంజనీరింగ్ కాలేజీ అవార్డు దక్కింది. ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే విషయంలో పాటిస్తున్న విద్యా ప్రమాణాలు, విధానాలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కిందని ఆ కళాశాల చైర్మన్ డా.అరిమండ వరప్రసాదరెడ్డి తెలిపారు. శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సత్యపాల్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. 2001లో ప్రారంభించిన తమ కళాశాల తక్కువ సమయంలోనే న్యాక్–ఏ గ్రేడ్ గుర్తింపుతో పాటు తాజాగా అవార్డు దక్కించుకుందని వరప్రసాదరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.


ప్రగతి భవన్‌లో కేసీఆర్‌ను ఆశీర్వదిస్తున్న వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థాన పండితులు


సీఎం గురువు మృత్యుంజయ శర్మ ఆశీర్వాదం


తండ్రి కేసీఆర్‌తో ఎంపీ కవిత సెల్ఫీ..

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్


ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బాలమల్లు, శ్రీనివాసరెడ్డి

### తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కవిత

**సాక్షి, హైదరాబాద్/న్యూఢిల్లీ:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. గులాబీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు.. ప్రగతి భవన్, తెలంగాణ భవన్, జలవిహార్‌లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ప్రగతి భవన్ ప్రాంగణంలోని మైసమ్మ అమ్మవారి దేవాలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రులు మహమూద్ అలీ, కడియం శ్రీహరి.. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కేసీఆర్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంకు శుభాకాంక్షలు తెలపడానికి పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, అభిమానులు ప్రగతి భవన్ తరలివచ్చారు.

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ శనివారం కేసీఆర్‌కు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు జీవితం గడపాలని ఆకాంక్షించారు. కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రకాశ్ నడ్డా, గవర్నర్ నరసింహన్, మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు, బిహార్ గవర్నర్ సత్యపాల్ మాలిక్, ఏపీ సీఎం చంద్రబాబు, ఛత్తీస్‌గఢ్ సీఎం రమణ్‌సింగ్, విపక్ష నేత జానారెడ్డి, ఎంపీ జ్యోతిరాదిత్య సింధియా తదితరులు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### తెలంగాణ భవన్‌లో..

తెలంగాణ భవన్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలను టీఆర్ఎస్ యువజన విభాగం, విద్యార్థి విభాగం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 64 కిలోల భారీ కేక్‌ను ఎంపీ కల్వకుంట్ల కవిత కట్ చేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కర్నె ప్రభాకర్, శంభీపూర్ రాజు, ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ మహం కాళి అమ్మవారి ఆలయంలో ఎంపీ కవిత, మంత్రులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. హోమం నిర్వహించారు.

RRB-ALP Fees Rs. 7,500/-
ECET (EEE & ECE)
Coaching by Expert Faculty (IIT / NIT)
Inst of Electrical & Electronics Engg
Opp. Metro Station, SR Nagar, Ph: 6300646676
ieee

### హ్యాపీ బర్త్‌డే డ్యాడ్.. కేటీఆర్ ట్వీట్

కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని ఆయన తనయుడు, మంత్రి కేటీఆర్ 'హ్యాపీ బర్త్ డే డ్యాడ్' అని ట్వీటర్‌లో పోస్టు చేశారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. 'వీరాధి వీరుడు అతడు.. విజయానికి బావుటా అతడు.. ఆవేశపు విల్లంబతడు.. ఆలోచన శిఖరంబతడు'అంటూ ఓ చిన్న కవితనూ పోస్టుతో జత చేశారు.

### జలవిహార్‌లో..

హైదరాబాద్ జలవిహార్‌లో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రి తలసాని కేక్ కట్ చేసి, తర్వాత రక్తదాన శిబిరం ప్రారంభించారు. మహిళలకు చీరలు, వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జె.సంతోశ్ కుమార్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య యాదవ్ పాల్గొన్నారు.

### ఢిల్లీలో...

కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఢిల్లీలో సీఎం అదనపు వ్యక్తిగత కార్యదర్శి అమరేందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానిక తెలంగాణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.

### సీఎంతో చిన్నారి అభిమాని

సీఎం కేసీఆర్‌ను చూడాలన్న వరంగల్ చిన్నారి విఘ్నేశ్ కోరిక నెరవేరింది. అనారోగ్యంతో బాధపడుతున్న ఆ చిన్నారిని.. కేసీఆర్ తన పుట్టిన రోజున స్వయంగా ప్రగతి భవన్‌కు ఆహ్వానించారు. తల్లిదండ్రులతో కలసి ప్రగతి భవన్ చేరుకున్న విఘ్నేశ్‌ను సీఎం పలకరించారు. కరచాలనం చేసి ఉత్తేజపరిచారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాలుడి వైద్య ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు.

# విద్యుత్ వాహనాలదే భవిష్యత్!

- 2030 నాటికి ప్రజా రవాణాలో 100 శాతం ఎలక్ట్రిక్ వాహనాలే
- విద్యుత్ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు డిమాండ్
- ఎస్సార్పీసీ సమావేశంలో ట్రాన్స్‌కో సీఎండీ డి.ప్రభాకర్ రావు

**సాక్షి, హైదరాబాద్:** దేశంలో విద్యుత్ వాహనాల పరిశ్రమ పురోగతిలో ఉందని, దీనికి తగ్గట్లుగా విద్యుత్ సంస్థలు సంసిద్ధం కావాలని దక్షిణాది విద్యుత్ సంస్థల సంఘం(ఎస్సార్పీసీ) అధ్యక్షుడు, తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ డి.ప్రభాకర్‌రావు పిలుపునిచ్చారు. పాండిచ్చేరిలో శనివారం జరిగిన ఎస్సార్పీసీ 33వ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర రాష్ట్రాల విద్యుత్ సంస్థల అధిపతులు వెలిబుచ్చిన అభిప్రాయాలు, సమస్యలు, ఇతర అంశాలపై ప్రభాకర్‌రావు స్పందించారు. కాలుష్యాన్ని బాగా తగ్గించడానికి పర్యావరణహిత వాహనాల వాడకాన్ని అన్ని దేశాలు ప్రోత్సహిస్తున్నాయని, భారతదేశంలో కూడా విద్యుత్ వాహనాల పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. 2030 నాటికి పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వ్యవస్థలో నూరు శాతం, వ్యక్తిగతస్థాయిలో 40 శాతం విద్యుత్ వాహనాల వినియోగం ఉండాలని లక్ష్యం నిర్దేశించుకున్నట్లు వివరించారు. పెట్రోల్ పంపుల మాదిరిగానే వాహనాలకు విద్యుత్ చార్జింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉందన్నారు. ఈ మేరకు విద్యుత్ సంస్థలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. చార్జింగ్ స్టేషన్లకు అవసరమైన విద్యుత్‌ను అందించడానికి ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆయా రాష్ట్రాల విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్లతో సంప్రదించి, విద్యుత్ వాహనాలకు చార్జింగ్ చేసే ఏజెన్సీలను ప్రత్యేక విద్యుత్ వినియోగదారులుగా గుర్తించాలని, వారికి ప్రత్యేక టారిఫ్ నిర్ణయించాలన్నారు. విద్యుత్ రంగంలో సైబర్ భద్రతకు సంబంధించి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ) కూడా అప్రమత్తంగా ఉందని, విద్యుత్ సంస్థలకు సాంకేతిక సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు.

### సాగుకు 24 గంటల విద్యుత్‌పై ఎస్.ఆర్.సి.పి. హర్షం

రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంపై ఎస్సార్పీసీ సమావేశం హర్షం వ్యక్తం చేసింది. సమావేశానికి ఆతిథ్యమిచ్చిన నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ డైరెక్టర్ తంగపాండ్యన్ తన ప్రారంభ ఉపన్యాసంలోనే తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటలపాటు ఉచిత విద్యుత్తు అందిస్తున్న విషయం ప్రస్తావించారు. విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని కొనియాడారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, రైల్వేస్, కోల్ ఇండియా, పీజీసీఎల్ నుంచి వచ్చిన ప్రతినిధులు కూడా అభినందనలు తెలిపారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా కోసం చేసిన చేసిన ఏర్పాట్లపై ఆరా తీశారు. సమావేశంలో ఎస్సార్పీసీ సభ్యకార్యదర్శి ఎస్ఆర్ భట్, ఏపీ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి విద్యుత్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు, రైల్వేస్, కోల్ ఇండియా, పీజీసీఎల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

- ప్రభుత్వ జూనియర్ కాలేజీ ల్లో పని చేస్తున్న జూనియర్ లెక్చరర్లకు పిన్సిపాళ్లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 6వ జోన్ లో 43 మంది, 5వ జోన్‌లో 18 మంది, హైదరాబాద్ కేడర్‌లో ఆరుగురికి పదోన్నతి లభించింది.

SI కానిస్టేబుల్స్ · VRO EM TM
భాగ్యకిరణ్ SI, కానిస్టేబుల్స్
Long term Batches : 19-02-18
భాగ్యకిరణ్
9848056352

RRB-ALP
RRC-GROUP-D
IACE

RRB ALP

SI-కానిస్టేబుల్స్
యూనిక్

S.I. కానిస్టేబుల్
HIP హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్

NEET PHYSICS
10 Days / 45 Hours
Important Concepts Revision
AVR GROUP OF INSTITUTIONS
8978049597

# రాజకీయ 'సహకార'ం!

- ఖమ్మం, నల్లగొండ డీసీసీబీ పాలక వర్గాల కొనసాగింపు!
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి.. పొడిగించిన సర్కారు
- సహకార శాఖ ప్రతిపాదనను పట్టించుకోని వైనం
- రేపు ఉత్తర్వులు ఇచ్చేందుకు కసరత్తు

**సాక్షి, హైదరాబాద్:** ఖమ్మం, నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల (డీసీసీబీ) పాలక వర్గాలపై వేటు వేయాలని ప్రతిపాదించినా.. రాజకీయ ఒత్తిళ్లతో వాటి కొనసాగింపునకే సర్కారు నిర్ణయం తీసుకున్నట్లు సహకార శాఖ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించి సోమవారం ఉత్తర్వులు జారీ చేసే అవకాశమున్నట్లు సమాచారం. వాస్తవానికి ప్రాథమిక సహకార సంఘాల (ప్యాక్స్) పాలక వర్గాల పదవీ కాలం ఈ నెల 3తో ముగిసింది. డీసీసీబీలు, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు (డీసీఎంఎస్), రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్)ల పదవీకాలం కూడా అదే తేదీతో ముగిసినా సాంకేతికంగా శనివారంతో పూర్తయింది. సహకార సంఘాల ఎన్నికలు వాయిదా పడటంతో వాటికి పాలక వర్గ అధ్యక్షులు, సభ్యులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించారు. ఖమ్మం, నల్లగొండ డీసీసీబీల పాలక వర్గాల అవినీతి బయటపడటంతో వాటి అధ్యక్షులు, డైరెక్టర్లను కొనసాగించొద్దని సహకారశాఖ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మంత్రుల స్థాయిలో తీవ్ర ఒత్తిడి రావడంతో అధికారులు వెనకడుగు వేసి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యక్షులను, డైరెక్టర్లనే కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మొత్తం 906 ప్యాక్స్‌లలో 90 ప్యాక్స్‌లపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. వాటి ప్రస్తుత పాలక వర్గాలను రద్దు చేసి అధికారులను నియమించాలని నిర్ణయించారు. వాటి విషయంలోనూ ఒత్తిళ్లు రావడంతో ప్రస్తుత పాలక వర్గాలకే పర్సన్ ఇన్‌చార్జులను నియమించే అవకాశాలున్నాయి.

### ఆసుపత్రి నిర్మాణం కోసం వసూళ్లు

రైతులకు రుణాలు, బ్యాంకు లావాదేవీలు జరపాల్సిన డీసీసీబీ.. ఓ ట్రస్టు ఏర్పాటు చేసి ఆసుపత్రి నిర్మించడం రిజర్వు బ్యాంకు నిబంధనలకు విరుద్ధం. ఖమ్మం డీసీసీబీ రైతు సంక్షేమ నిధి పేరుతో రైతులకిచ్చే పంట రుణాల నుంచి వసూళ్లకు పాల్పడిందని గతంలో జరిపిన విచారణలో వెల్లడైన సంగతి తెలిసిందే. అలా రూ. 8.11 కోట్లు వసూలు చేసి ఆస్పత్రి నిర్మించింది. రైతు సంక్షేమ నిధి పేరిట పెద్ద ఎత్తున నిధులను ఆసుపత్రికి వెచ్చిస్తూ, వాహనాల కొనుగోళ్లకు భారీగా ఖర్చు చేస్తున్నారని సమాచారం. వసూలు చేసిన సొమ్మును రైతుల సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నట్లు పాలక వర్గం ఇచ్చిన వివరణ రిజర్వు బ్యాంకు నిబంధనలకు విరుద్ధమని టెస్కాబ్ స్పష్టం చేసింది. ఓ ట్రస్టును ఏర్పాటు చేసి, దానికి డీసీసీబీ చైర్మన్ పేరు మీదే రిజిస్ట్రేషన్ చేశారని టెస్కాబ్ వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంలోనే ఖమ్మం డీసీసీబీపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి.

## ఆ విద్యుత్ ఉద్యోగులకు జీపీఎఫ్!

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో 1999 ఫిబ్రవరి 1 నుంచి 2004 ఆగస్టు 31 మధ్య నియమితులైన ఉద్యోగులకు శుభవార్త! వీరికి ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్)కి బదులు సాధారణ భవిష్య నిధి (జీపీఎఫ్) పథకాన్ని వర్తింపజేసేందుకు విద్యుత్ సంస్థల యాజమాన్యాలు కసరత్తు పూర్తి చేశాయి. విద్యుత్ కార్మిక సమ్మె పిలుపు విరమణ కోసం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ట్రేడ్ యూనియన్స్ ఫ్రంట్ (టీఈటీయూఎఫ్)కు 2016 జూన్‌లో విద్యుత్ శాఖ మంత్రి ఇచ్చిన పలు హామీల్లో జీపీఎఫ్ అమలు ఒకటి ఉంది. ఈ నేపథ్యంలో ఆ సమయంలో నియమితులైన 4,717 మంది విద్యుత్ ఉద్యోగులకు జీపీఎఫ్ అమలు ద్వారా విద్యుత్ సంస్థలపై పడే ఆర్థిక భారంపై ఓ ప్రైవేటు కన్సల్టెన్సీతో ట్రాన్స్‌కో యాజమాన్యం అధ్యయనం జరిపించింది. జీపీఎఫ్ అమలు చేస్తే విద్యుత్ సంస్థలపై రూ.792.22 కోట్ల అదనపు భారం పడనుందని కన్సల్టెన్సీ నివేదించింది. పెన్షన్ల చెల్లింపులకు రూ.1,068.17 కోట్లు, గ్రాట్యుటీకి రూ.175.49 కోట్లు కలిపి మొత్తం రూ.1,243.66 కోట్ల భారం పడనుందని తేల్చింది.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792